# శరీరమూ .. రెండో దేహ ద్రోణి

నల్లని సమయం అతిక్రమించిన చిత్ర వీధుల దీపాన్ని తాగి..త్రిపట సంధితో పేర్చిన చందన గుట్ట ...

సదా మంత్ర వాదుల ఏడూ స్వర్గాల నిధి.

ఏడవడానికి రాలేదు.కలని తవ్వి పోసుకొని విశ్వ ఋణం పాకిన ఆవిరి గొంతుతో .. పండిన వెడల్పు

కన్నులోని ఎంగిలి చీకటిని నాకిన మాంస నింధస్సు..

బొడ్డులోకి పోసిన నవ్వు ... ఉండ కట్టిన సమయ నలత ...

నరం తెగిన పెదాలతో మాటలని చెక్కి .. తడి పొగ అంపకాల్లా వడలి పోయిన దగ్గు..

ఊరట పెట్టిన గుమ్మాల ఆయుస్సుని తోస్తూ ... కాలి గజ్జెల చంద్రుడు సాన బెట్టిన కత్తి..

అవలీల అమాస కలత.. చెక్క వాయిద్యాల మధ్య నిద్ర కుండ.. శత్రు సమాధి..

దేహం ... పసుపు కొలిచిన కొండ.. దీర్ఘ నైరోహ ఒత్తిడి కొలతలు.. రుణ భావి..నాలికల మేట..

నెమలి పింఛాల పాదు.. పరాయత్త ఫలన స్నానాల్లో ఒత్తిడి నిమిరిన నాజూకూ మిగులు కావెడ..

లోపల నా తల .. నా తల లాంటి తలలు.. ఎత్తు పల్లాల గదిలో మూట కట్టిన చితి మండలాలు..

గమనించి .. రెండు శకలపు మృత్యు వీధుల కట్టడిలో ధ్వని రెప్పలు సరి చేసిన నీ వేలి కొసలు..

నులి వెచ్చని చెమట చప్పుడు ముద్దుగా ... నిద్రపాలని తోడు పెట్టిన చూపరి దోషం …

అలారం నిండుగా పోత పోసిన మృత్యు స్థావరాలు.. ఎడబాటు లేని విశ్వ తాళపు సందడి..

ప్రాగ్దాహ విషాదం కాని .. నీటి భూమి జల్లింతలో తోడు నిల్చిన తనూ..

మృత్యు కొరివిపై ఉడికిన అన్నం.. తోడిన నెయ్యి గెరిట .. చేపల కదులుతున్న గంగాళం..

హంతకుడి చే సంచీలో నాలికల డబ్బా.. కొన్ని జాతక చక్రాలు.. ఉడకబెట్టిన దుప్పటి..

శత్రు స్థూపం వెన్నులో నరికిన ముట్టడి .. ఇది ఆనవాళ్లు వెంటపడే యుద్ధం..

గాలి సాగులో నీటి తుంపర్ల తో తడిచిన సాయుజ్య దండోరా..

అనేహ్యంలో ఏక నిద్ర సమాధి..రంజుగా నులిమిన శ్వాస అయిష్టంలో .. తను ఆ చీరని వద్దంటుంది..

కోపపు నడకతో పులమారిన ఊలింత చిందు ..

నన్ను వెనక నుంచి రాలేవా? అని.. నేను ఎన్నిసార్లు తలడ్డంగా ఊపినా ...

నిర్ప్రాణ చిత్ర ఊలంతో దండ కట్టిన చూపుల నిడివి .. కోరగా చూస్తూ .. మత్తు ఊడల జ్వరం.. సన్నాయి కొండకి చేర్చిన మెట్లు .. లోపల పెదాలు వణికాయని కంగారు పడింది.

శ్రమ బాలింత చెప్పిన ఊరి రాజుల కథలో .. చెలరేగే మట్టి బొమ్మల వీధి కథ నుదుటన మెరిసింది... లిపి చిహ్న మెలికని సరి చేసి.. ఇంకేం వద్దులే అంటుంది.

శరీరమూ .. రెండో దేహ ద్రోణి .. ఈడ్చుకొని వడపోసిన మధ్య గర్భంలోకి ఊసులు వదిలారు.

గాలి పట్టిన జుత్తు.. యవ్వన జార దులిపిన ముఖమూ.. అంటించిన నొప్పి ఊటలో కత్తి పట్టిన జల ...

ఛాయామన రాళ్ళ పూనకంలో .. ఒడి సరిచెయ్యని నిరూప గ్రహాల దేహ జంటలు ... సరిపోల్చని

కవ్వింతని చీకటికి చేర్చి పెట్టిన వికర్ష దర్శన అంపకాల ఆగ్రహం.
శ్రమ బాలింత చెప్పిన ఊరి రాజుల కథలో .. చెలరేగే మట్టి బొమ్మల వీధి కథ నుదుటన మెరిసింది...

లిపి చిహ్న మెలికని సరి చేసి.. ఇంకేం వద్దులే అంటుంది.

శరీరమూ .. రెండో దేహ ద్రోణి .. ఈడ్చుకొని వడపోసిన మధ్య గర్భంలోకి ఊసులు వదిలారు.

గాలి పట్టిన జుత్తు.. యవ్వన జార దులిపిన ముఖమూ.. అంటించిన నొప్పి ఊటలో కత్తి పట్టిన జల ...

మాట జూలు విదిలించిన సమయ చేరిక మరింత ఊరుతుంది.

ఛాయామన రాళ్ళ పూనకంలో .. ఒడి సరిచెయ్యని నిరూప గ్రహాల దేహ జంటలు ... సరిపోల్చని కవ్వింతని చీకటికి చేర్చి పెట్టిన వికర్ష దర్శన అంపకాల ఆగ్రహం. నిహారా మయుగ్ధం .

తలపొంచిన కదలికలు కనిపెడుతూ ఇగిరిన సాంద్రతల మొవ్వ మీగడ...

తలలోంచి దేహంలోకి జారిన నిస్సారపు చీకటి ఖండంలో పుట్టిన మృత్యువే నాదిగా మిగులుతుంది.

Concept ;

నా లోపలి దశలు .. నన్ను కాదని కదిలే మాంత్రిక ఒడి .. ఓపిక పట్టని దుఃఖ సారాలు..

విడమర్చి చెప్పుకొన్న దేహ పులమార్పులు ..శ్వాస కందకాల మాట కూలిపోయాక ..

కంటిని కడిగిన తల వాగులు . భాషణ ముడిలోని కత్తెర పట్టు..

సమయ గండం గడిచిన మునకలు..

వయసు ఓ పరీక్ష నాళిక లో సరిచేసుకున్న అర్థాల సూత్రం.. కనబడదు.. మసకగా ఉండిపోనని

బెంగ పెట్టుకొంటుంది.. సరి చేయని చీర మడతలలోంచి కలువపువ్వుని తీస్తుంది.

నా లోపల నుంచి ఎదిగానా ? మారిగానా? నిలబడ్డానా? కూలిపోయానా? కదిల్చి మళ్ళీ కట్టుకొన్నానా ?

ఇది ఒక విసిగిన చేదు మందు.. కంటి పరీక్ష .. తత్వ జీర .. పొడి స్నానం .. వాకిలి చెట్టు..

సిద్ధ జాతరలో దొరికిన నా పోలికల వాడి నవ్వు. ఇది ఎన్నో జన్మలోని శరీtర వాహికగా నింపుకుని

గాల్లో ఎగురుతుంది.

నిజమే.. అదే సాధన .. ఒళ్ళు విరుచుకొన్న పల్చని దుప్పటిలోని కాటుక రేవులు సుళ్ళు తిరిగి ..

ఇదిగో నేనిక్కడ సరి పోల్చుకొనే ఉన్నాను. కంగారు పడొద్దు. ఆలోచనని రెండో సారి అందుకుని

ఆ పక్కనే నేనుని చూపుని శుభ్రం చేసుకోవాలని..

విపత్తుని మోసుకొన్న చంద్రుడి గదిలో .. తలకి పోసుకున్న నీటి శాపం.... విపత్తుని మోసుకొన్న చంద్రుడి గదిలో .. తలకి పోసుకున్న నీటి శాపం....

ఒంటరి ఎత్తుగడలు ఏడుస్తాయి ... గర్భ వాకిలో తెరిచి పెట్టుకొన్న నిద్రగా ఏదీ లేదు.

అంత నిద్ర ఇంటిలోనూ .. నీ గరుకు కళ్ళతో తన కోసమే మిగిలాను.. రాలాను.. పుట్టాను..

మసక ఎంగిలి తిన్న తియ్య సముద్రంలో గడ్డి పడవని.. మరో మాట అడగకుండా ఎక్కాను..

చప్పుడు లేని నడకని చల్లారబెట్టి కంటి తుది రాతని కప్పి... చెప్పిన దూరంలో ఉక్కిపోయాను.

మృతువు వేలాడుతున్న దేహ చంద్రుడి పరామర్శ దేనికి.....స్థితి ముఖ సంతర్పాణి.....

.విశ్వ చల్లారింపులతో బిగించిన చీకటి దృశ్య మాల మైలని తాగి .. కంటి చెమ్మని ఆర్పుకొంది. నిశ్వ తెంపరి..

పూర్ణమవ్వడానికి ఇక్కడ నేను సంధి చేసుకొని .. వడ్డించిన ఊపిరిని ..

నా విస్తరిలో చూడనే లేదు.. ఏం వడ్డించిందాని ... తనప్పటికే ఆ చివరకి వెళ్ళిపోయింది. పునః స్వంధారి..

కలలని తురిమి .. నిప్పు ఊటనీ పేర్చి.. సమాధి సగం తవ్వినపుడే .. తన పాతపాట వినిపించనుందని వగరు పెదవి గుట్టుని విప్పి తెలిపింది.

ఇంకాస్త శరీర పరిమితిని అడగలేని నేను... గాంధారీ లోయ ...విశ్వ సగంలోని ఊపిరి శాల

నీ ఇంట్లోనే ఉన్నాగా ఇంత సేపు ... నీ ఉనికి చుట్టూ గుండ్రంగా తవ్వుకొని ..

ఇప్పుడు వంతెన అడిగితే ఎలా? మహార్ణవతాయి... చంద్ర జీరల గొంతు.. గట్టు చెమ్మ..

ఇదిగో నా చూపుని పరిచిన విగ్రహాన్ని అందుకో.. గుడి బార్లా తెరుచుకొని నవ్వింది.

నేను నీకు సరిపోనని కొత్త ముసుగుని తీసుకొని అటునుంచి జారిపోతాను.

నీ మర్యాదని భద్రం చేసిన గాజు సీసా ఎంత సేపు గాలిలో అలా ఉండగలదో .. నాకు మాత్రం ఏం తెల్సు... భ్రమ ముఖాల నది.

మాటలు తేలిపోతున్న ఇంటిలో.. గత ఋణం తెంపిన బాధ.. కలంక నిందని బోర్లించినపుడు ..

ఉత్కర్ష దాపుల్లో నిల్చునే కూలిన మర్రి చెట్టు .. బీడు పట్టిన రెప్పల పోటు .. పెద్ద గుడి బజారులో కబురు తెలిసింది.

తను గసిరి .. తిమ్మిరిని సర్దుకొన్నమూల దీపం మెట్లు... శరీర సాయంతో కట్టెలు పేర్చిన గది..

సదా శరీరమూ ... గాలింపు తీర్థాలు...రెండో దేహ ద్రోణి... నిద్ర సంచీలో ఇగిరిన పాలు .. మట్టి గూడు.. అప్పటికే నేను తనలోని నిద్రని..కళ్ళగంతలు కట్టుకొన్న శిఖర రోధసిని ..

ఆందోళన పండించిన ఋతువుని దులపనే లేదు.. కంటి ఋణం అరగదీసిన సేవల యేరు..

కళ్ళు నీటివాక ఋజు రోదనలు.. నాకు నేను నచ్చలేదాని ... తను అడిగే ఉంటుంది.

వినిపించకుండా తప్పించే కార్పొరేట్ తీర్థాల హోరు .. తనేం కలగజేసుకోదు .. ఓదార్చదు..

మాటలని ఇవ్వదు.. రణ ఊలపై వరద గట్టు

గర్భ సూర్యుడి పుట్టుక కలబెట్టిన ధారాగుహ .. చల్లని వర్షన .. నికర తాండవం వేలాడుతూ..

నిప్పు ఊటలునేను మరో ప్రాణ చిత్రాల కాల్చివేతని కలుపుకొంటూ .. ఆ దూరంలో

ఉండిపోయిన కలుపునిద్రల మధ్యనే నా కలనీ పోగొట్టుకున్నాను

కెరటాలని దోపుకున్న చీరల చివర కొంగులో దీపాల అలికిడి .. నురుగు కక్కిన చెమ్మ నవ్వు

తను అక్కడికే పిలుస్తూంది.. ..నేను వెళ్లగలనా?

దుఃఖ సవారీ తొడిగిన నుదిటిలో ఎదురైనా నాలికల దుమ్ము ... ఎండిపోయిన సమాధి చిత్రం..

**************************

పాత్రలు ;

1బెంగుళూరు బ్రహ్మ ...2 గుడి సేవకి.. 3త్రిపుర ముడుల మో ..4 సిద్ధ కల్పపు జాతకి .. 5 ధన్వంతరి .. 6శేషశయ్య పై నిశ్చింతరుడు ...7 నల్ల ఉత్తరం..8 నిశాచర వైణికుడు.. 9 సమయ సేకరుడు .. 10కలవల అర్ధమూర్తి..11 తాగిన వీధుల మాంత్రికుడు...12 హనన శిధిల ... 13 దేహలౌల రూపుడు ...

సందర్భాలు ;

జమ్మూ రైలు.. పుస్తకాల రూమ్ .. తనఖా పెట్టిన దీపం..లోపలి కణత ... లాల పాడిన మాహీనది.. పెళ్లి రంగులు.. నిశ్చింత పాలకుడు .. వాంఛ సమిధలు.. నిండిన పూర్ణమి పడవలో బిడ్డ .. గొడవలు-ఊర్పులు-రాజీలు లేని మంతనాలు... శ్వాస పీఠభూములు... ఆపసోపాలు..తట్టి లేపిన గదులు... హద్దులు లేవదీసిన ఒంటరి గడపలు... యాంత్రిక ఒత్తిడి ... చలన మాంత్రికుడు.. ఆవరించిన దర్శ సూత్రాలు.. వీలుకాని చక్ర ధ్వని... దూర దర్శనాల కన్ను ... చీకటి మంత్రంతో స్నానాల మడి... ఇంకిపోని మెత్తని సగాల దర్శన విగ్రహాలు... శాపాల జూలు విదిలించిన నడక... మొండి బాటలో విచలిత ముఖాలు.. ప్రార్థిత సాచివేతలు... కన్నుని జుర్రిన చీకటి బొమ్మల వేడుక...నిశ్వాస సాయుజ్యంలో గడ్డకట్టిన సముద్రం తను నా రెండు గదుల మధ్య కన్ను ... విలాస సన్నని కంటి విడుపులు... చెప్పి చూసిన నిందలు...

చాప్టర్లు ;

## కథ కాని మూడో వంతెన.....

ముగ్ధ సేవన ... రెండో తెరలోని కథకుడు..ఆవిరి పల్లకీలు 1 , 2 , C – 1-10

వాళ్ళు కాదని తోసేస్తారు.. ఏదో చెప్పరు .. మంగళ తోరణం ... 3 , 5, 9 C- 12

## కలిసి రేగిన సెగ

వాంఛల సాధకి.. మూడు గుమ్మాల మధ్య పూర్వ తవ్వకం.. గడ్డు రోడ్లు 4, 8 ,7 C-13

ఆది భాషణ ... ఏడ్చినా చూడని నగరం.. పూర్ణ తాళింపులు 6 , 10 C- 7 - 8

## రాళ్ల భ్రమణ మైల ... స్థితి గతులు

కచ్చాగా దేహ మిగులు.. తోడు పులుపులు.. ఉతికిన చీకటి రాళ్లు 4 – 6-8

వర్షనే గుహల ద్రోహకి.. లొంగిపోని మంత్ర సాగు.. పుట్టిన వానపైటలు 7-11-6

## సంపారణ- సంహరణ

ఇనుప తలుపులు..వెనక కొట్టిన ఛాయలు ... మొండి గది తమకాలు.. 9 , 12 c- 11-3 7.

7.పగటి గర్భం... రెండోసారి రెప్ప నూగు.. గతి గదుల నిర్వాణ

8.తామ్ర ఛాయమ మసక పోటు ... గొంతు రవ్వ ... వినిద్ర ద్రోణుల్లో శేష దోషి

9.మృత్యు పూర్ణ గంటలు.. ఉబికిన ఊసులు.. జోడు వెక్కిళ్లు

మృత్యు సేవలు .. మూడు జన్మల సెలయేరు .. కథ తిప్పిన ఆత్మ భ్రమ 13, 11, c-8 – 7 -6

10.శరీర ఆహయ  సేవలు..  నిందకి పేర్చిన చూపు.. ఏడేడు ముక్తాల ఇల్లు

11.గాలి మూపురాలు.. పిడుగుల రొమ్ము మునక ... కందిన నిలువు చావు

12.ఊరి పేజీల నింద ... సుడి గంటలు ... మృత్యువు వదిలిన దేహ తీరు

# CHAPTER -1

## కథ కాని మూడో వంతెన.....

మృత్యువు నేర్చిన కొత్త నటన .. దుఃఖ సంధిగా నిండిపోయిన అనుమాన సానునయ రాశుల కలాపంతో నిలువెత్తు గంభీర నడకలు .. తలపడే దేహ సంధిని సరిచేసి.. విపత్తుని మోసగించే శరణు తంత్రీ చుట్టబెట్టిన బిగువుతో.. నిరాకరించిన చీకటి మోడులతో కదిలి .. ఉండిపోయిన వాన ఖండాలలో ఇరుక్కొని .. తాళలేని రాల్పుల ఎండలో.. తన పాటని కావాలని.. అయో భయ నిమిత్తంలోని చేతన గతుల పెద్ద గదిలో కూలిన శవాల గుట్ట.. తడిరాకలు చల్లారబెట్టిన కంటి చివుళ్ళలో మూసుకు పోయిన నిద్ర మితులు.. ఎటు నుంచి బయలుదేరామో దానికి ఓ అర్ధమంటూ లేదు.. ఒడిసిపట్టిన చీకటి రెండోసారి నిస్సాపూచీగా అదే అడగదు.. కదిలిస్తూ .. కూర్చొండిపోయిన నిద్ర ఋతువుల గాబరాని పట్టుకొని.. ఆ లోపలి వణుకుతూ.. .. వాడు నాకై చూస్తూనే ఉన్నాడు. తాను వచ్చి .. ఇప్పటివరకు ఉంది వెళ్లిపోయింది..

ఇక తన కోసం చొద్దని.. ఇక వీలుకాదని చెప్పమంది.. నేను నీ తరుపున ఎంతో బతిమాలినా ... నేను ఓ గర్భ సముదాయ వర్షంలో కూలిన ఇళ్ల దగ్గర కాపలాకి నియమించబడ్డాను.. ఇది నాకు .. ఓ ప్రియుడి ప్రేమకన్నా పెద్దది. సృష్టి సయోజ్య ఏకాంతంలో సరి చెయ్యాల్సిన ఎవరైనా .. వ్యక్తిగతాన్ని వదిలెయ్యాలిగా? మూడు సముద్రాలు ఏకధాటిగా ముట్టడి చేసే దీవి మధ్యలో ఆ చోటు.. మీరు చేరలేరులే? ఈ చేతక్ కి ఉన్నదీ కేవలం చక్రాలుగా?

ఇదొక కంటి నుంచి అర్ధసారంగా పగిలిన వారి నాటు.. సగం ఉడికిన అన్నం.. తొమ్మిదో పిండంగా ఉన్న మాట.. చూపు.. వినికిడి.. నడక.. చేదు మారకాల కంటి సాగు.. పెయిన్ అదిమిన చీకటి.. గొంగళి కప్పిన శేష భూమిలో.. పిలుపికి నోచుకోని శబ్ద భేరి.. ఇంచు మించు కథని కూల్చిన దృష్టి అవకతవకలపై .. పొడుగైన వాన వాడిలో కదిలే కొండల పక్కాగా .. ఆ మొండి గోడల ఇంటిలో ఇప్పటికీ వాళ్ళు వానకి ఆగి నిద్ర పోయిన చోటు అలాగే ఉంది.

ఒరిగిన గొంతులో .. నీలాస దీపం మోగించే దేహ తీరుల అగచాట్లని గుచ్చి.. తడి మిలీతలు కూర్చుకున్న నిద్ర మోపుని .. కప్పుకున్న నటనల మధ్యనే తను నాతో ఉండి .. మరి చోటులేని ఉపేక్ష నిమిత్తాలు లేని చంచర ముఖాలన్ని ఒడిసిపట్టి .. కాస్త దూరం జరిగిన నిద్రతో మడతపెడతారు. ఐనా ఇక్కడ ఆచూకిని నవ్వుతో తీసి విసిరి కొత్త చోటుని అద్దెకి ఇస్తారు. ఏదీ ఇక్కడ ముందే అనుకోని చెయ్యడానికి వీలుకాదు.. విశ్వం మొత్తం తన కబురుని తాగి.. సొమ్మసిల్లి .. కలలో ఊగుతూ నిద్ర దర్శనాన్ని చేసుకొని తప్పిపోయిన లెక్కలు వేసుకొని.. జోడించిన నదుల హొరుని తాగి.. ఆ రొదలోనే కాళ్ళని పాతి.. గుర్తుగా .. ఆ పాత చేతకాని ఆ చెట్టు కింద వాడికై పెట్టి వెళ్లందని.. నాకిప్పుడిప్పుడే అర్ధమౌతూ ఉంది.

కొన్ని నిదర్శన ఛాయలు.. కేవలం మృతు సారం వదిలేసినా చల్లని నిద్ర కనుమల మధ్యలో .. కూర్చొండి పోయిన కంటి నీరుని .. సీసాలోకి పట్టాకా .. నిద్ర విపత్తు క్షమ లేని దేహ సారంగ సరిచేసిన పాటనే ఇక్కడ మనం చేరుకొని.. వినాలనుకొన్నప్పుడల్లా .. చేతక్ పెద్ద సౌండ్తో స్టార్ట్ అవుతుంది.. నల్ల పొగ.. స్టార్టర్ దగ్గు.. చూపు మసకేసిన హెడ్ లైట్.. కొంచెం ఉబ్బిన టైర్లు.. పెద్ద నవ్వు జీరని .. మట్టి రోడ్లో కప్పి ... ధూలిపట్టిన హార్న్ లా నవ్వు.. దండగుచ్చిన సినిమాహాళ్లు.. మాట లేని తేదీలు కలబడి.. నిద్ర వసతిలేని స్మశానంలో తప్పిపోయిన ఇంటి మెట్లు..

అక్కడొక వంట చేసిన ఇల్లు.. ఓ పొగల చెట్టు .. పక్కాగా గాలి చర్యల దేహ శిఖరం ఊడ్చి పెట్టిన శ్వాస సాగుల చెట్టు.. ఇది కథ కాని మూడో వంతెన .. కదిలించిన మహా ధ్రువ కెరటం తాగిన .. టీ చుక్కలు .. ఆ రాత్రి పూట ఆ పాడుబడ్డ ఇంట్లో.. చేతక్ సాక్షిగా.. పెద్దగా వర్షమని కాదు.. రూంకి చేరాము? మళ్ళీ అదే గోల... ఆదే బతుకు.. అదే పని .. అదే తిండి.. అవే మాటలు.. వాడి సంగతి ఎలా ఉన్నా.. నాకే ఇష్టం లేదు.. ఈ రాత్రులలోనే .. వాటిలోని స్వజీర ప్రవేశ మృత్యు జోల ఓ నిద్రలా .. దానిలోంచి .. ఓ పూర్ణ కలశం నా పైకి శక్తిని దిమ్మరబోసినట్లు.. వాడి మాటలు.. ఏ సమయం ఇలా ఉన్నప్పుడే ఎందుకు ఆగిపోదు ?

అది వాడు మాట్లాడ్తున్నట్లుగా కూడా ఉండదు.. ఎదో కనిపించని చీకటి పొంగులని.. తేనే సరస్సులోంచి తీసిన కలువుల పట్టుని కలిపి నేస్తున్నట్లు.. ఓ ఘాడ చిత్ర సర్దుబాటు లేని దుఃఖం ఆరబోసిన శిధిలాల మధ్య తిరుగుతున్నట్లు.. అంతలోనే స్పృహ తప్పి పడిపోతాడు.. చేతక్ నావల్ల ఏం కాదని .. స్టార్ట్ కూడా కాదు. అంతా కళ్ళలో కల్లోల చిత్ర భ్రాంతి ఉడికించిన వంచనల దీర్ఘ తమకం.

తగలడి పోయామనడానికి లేదు.. వీలు చూసుకొని మాటని తాగడానికి లేదు.. రహస్యం మళ్ళీ అరగదీసి మత్తుతో పగిలిన నడకలా ముట్టడి .. కొన్ని ఇల్లు .. వాటి ముఖాలు మారిపోయి .. విశ్వం మడత పెట్టిన దేహ రంగుని కలిపి.. రెండు పరాయి చర్యలతో కాల్చి పట్టుకొన్న నిద్ర దశని మార్చి.. కొత్తగా పరిచయం చేస్తాయి.. అలిగిన అలసటలోని ఉపేక్ష చంద్ర దేహం అనుసరించే మృత్యు సంపదకు నేను కన్నుని చేర్చి అక్కడే ఉండిపోతాను. కొన్ని గదులు .. వాటి తీరిక లేని అవస్థలతో నులిమిన కన్నుని కలలోకి లాగి .. అటు పక్క నేను తనని తడుముకొంటాను.

## ముగ్ధ సేవన ... రెండో తెరలోని కథకుడు..ఆవిరి పల్లకీలు

గతమొక రంగుల కవ్వంతో చిలికిన విరుద్ధ మకిలి ... అటుపక్క తను కూలిపోయిందని తెల్సి.. నీ గదిలో దొరికే దొరకని విశ్వాస సర్గత .. తమోలీతం ... నిషా ముప్పెరల దేహ సయాంగం .. నిరూప దర్శన వేళలు ఒడిపోయి.. రెండో తెరలోని కథకుడు నాకు ఎప్పుడూ వినిపించాడు.. కనిపించదు.. ద్రవ లీల దుఃఖ చెమ్మని కూర్చుతూ.. వెలిగే వెలగని ఉనికిని చాటుకొంటూ ... నీ చూపులు కమ్మిన నిద్ర దోసిలిని మార్చి చేర్చుకొంటారు. కొంచెం అలవాటుపడాలని ఏడ్చి.. పట్టుతప్పిన నిద్ర రుచిని జోజుపెట్టి కదిలించిన సరాసరి చూపులో పాడుకున్న రేవుల బిగువుని అప్పగిస్తారు.

మనోమయ దేహ సారాలతో చుట్టుకొని దేవుని ఉనికిని వెదికే ముందు.. నల్ల చెక్కల్లో కాలిపోతున్నా వినని మాటలతో నీటి గనుల్లో దొరికిన శరీరం .. అదే నువ్వు.. నేను వినని మధ్య రేవుల గండం .. ఒడిసి పట్టిన సమల్యాల యాతన కళ్ళలో అడ్డం పడుతూ .. రాత్రి కథని పట్టుకున్న నిస్సార భూమిలో పగిలిన దీప రేవుల కుట్రలో మునిగిపోయిన చలన కీర్తన .. కంటికి చేర్చి పెట్టిన ముప్పుని కదిలిస్తూ .. ఒడిని పంచిన సందేహ చలన గతికి చిత్రిక పట్టిన మాటలు వణికిపోతూ సరాసరి గుర్తుపడతాను.

ఇది ఇలాగే చెప్పాలని నేనెప్పుడూ అనుకోలేదు.. శారీర దృశ్య విపత్తులో మోసపోయిన దేహ గతిని మార్చి రాస్తూ.. కలలో కనబడే విశ్వ జల అల్లార్పుని కరిగించి .. తనతో ఉండిపోయిన మహాతాయా మూర్చనలు వేలాడుతున్న నేను ... మరో దేహ దీర్ఘంలో నల్లని రుణ బరువుని.. నచ్చని వాడిని .. కదలికనే.. కారుణ్య కళావతంలో మోసుకున్న సాఫల్య తగువులాటని.. అన్ని అర్ధం కావు.. తానూ అప్పుడే పరిచయమవుతూ .. నిర్జన తాండవంలో .. చెమట కుంపటి వెలిగించే శత్రు గుబులు వదులై అడ్డుకున్న నిరాధార కౌగిలిలో కొన్ని అలసట శత్రు గుణాల తెల్ల మడుగు.. ఆవిరి పల్లకీలు చూపించుకున్న మహా ధ్రువ సందడి.. ఇంకా కాస్త

సంధి సూత్రం తప్పి పోయిన చర్యలని దాటుకొంటూ ... పొద్దు మార్చిన కొండలలోనే తన సమాధి ఉత్సవం చేర్చుకొని .. అర్ధాన్ని దాటి .. తన దేహం ఉందని చెబుతాడు.

తాను కావాలనే రొమ్ము విరిచిందా .. ప్రశ్నలని మించి స్త్రీ లోపలి లాగేస్తున్న ఇంకేదో గారడీ కొండలు కూలిపోయి ... కరిగిన నిలువెత్తు పూర్ణ కుండంలో మోసిన గాలింపు నిద్రలేని ... నలిగినా వారాలతోంవు నింపి చిత్ర భాషణ పొగురుల కిందుగా .. నల్ల నీళ్ల చేతులని ఊపుతూ.. తెగిపడ్డ ద్రవ హోమాల తీరుని మార్చి... సరి చేసిన వేడుకలో అరణ్య శౌమితి తీర్చిన నది సముద్ర దేహంతో మీద పడ్డాక ... వద్దూ అనలేం.. ఉండీ నిదానించలేం..విశ్వ పూర్ణ జీర్ణ శ్రేయాలు ఒరిగే చలన ధృతి అంపకంలో వేలాడుతూ.. దేహ హతఃస్రావ ముంపులని కదిలేచ్చే నిద్ర గోళంలో .. పాతుకుపోయిన విశ్వాస దాపుల పరిధిని మోసి .. అదే కథని మోగించిన .. శరీర మోయింపుల అనామహా శుద్ధతకి .. రెండో భుజాన్ని ఇచ్చిన కలాకలంలో నింపి రాసుకున్న జమాఖర్చుల విగ్రహం..

అది ఒక నిర్ఘర కణం చేర్చిన విస్ఫోట ద్రవాల పునః పూనిక .. జోరు పెట్టిన జ్వర దర్శన సగాల ఒత్తిడిని ఊడదీసి .. ఆ పైకి జరిగిన మండలాల కలత కిందనే .. కొంతమంది సాయం అడుగుతారు. ఘర్షణ పడతారు.. కిటికీని చంపేసి మాకేం తెలియదంటారు.. మసక కమ్మిన నిద్ర రాశుల మధ్యలో కౌగిలి పొడిచిన ముట్టడిని దాటి పైకి జరిగి తప్పిపోతారు. ఇంకా కంటి కొసలు సరి కానీ ఉనికితో తోడుగా వస్తున్నా ఐహిత తమకం..

కలబాటుగా నిద్రని సవరించే దేహ గత ఒప్పికని నేర్చి .. కాళ్ళని సరి చేసిన ముంపులతో ఒళ్ళు తడిచిన నిద్ర గుర్తులని ఉడకబెట్టి .. రంగు మార్చుకున్న తడి కాళ్ళ బరువుని జోడించే నడక శ్వాసతో కుమిలిపోయిన చిత్ర మడుగుల పల్లకీని దించి .. శిధిల గొంతు గర్భంలో ఒడిసిపెట్టిన నటనల కవ్వింపు శరీరం మింగేస్తూ .. తప్పిపోయిన పోలికల ఋణం పెద్ద దారికి నోరు నొక్కి ... ఆరూణ్య సగాలు..ఇదొక సన్నని గతి మాయతో తోడు దొరికిన ముట్టడి పాటని జోడించి.. కలతని పట్టించిన దేహ దిగులుని వడపోసి అక్కడే నిలబడిపోయిన అనుమాన వికర్షంలో పాతిపెట్టుకున్న బహు రూపాలు..

పాత్రలు ;

1బెంగుళూరు బ్రహ్మ ...2 గుడి సేవకి.. 10కలవల అర్ధమూర్తి..

సందర్భాలు ;

జమ్మూ రైలు.. పుస్తకాల రూమ్ .. తనఖా పెట్టిన దీపం..లోపలి కణత ... లాల పాడిన మాహీనది.. పెళ్లి రంగులు.. నిశ్చింత పాలకుడు .. వాంఛ సమిధలు.. నిండిన పూర్ణమి పడవలో బిడ్డ .. గొడవలు-ఊర్పులు-

టైటిల్స్ ;

1.చిత్రమూ .. సుగంధ మాల.. వెన్ను తాగిన నలత నేత

2.కథ తెలిసిన మంగళ త్రయం ... పేచీలు లేని పగటి నోరు..

3.డైలామాలు.. స్థిర నిర్ణయాలు.. దాచి పెట్టిన దుప్పట్లు

4.ప్రేమ గదులు...నిద్ర వసతులు.. కన్ను నిలిపిన పాదాలు..

5. దిక్కు తోచని నీటి కంతలు.. ఉరుములు

6. కలల శాపము.. పోలిక లేని నిద్ర గతుల సమాధి సత్రం..

కలవల అర్ధమూర్తి.:

నేనూ నీలోనే ఉన్నప్పుడు .. నా ప్రశ్నని నీకు అనుకూలమే చేసుకొంటావుగా?

నేను ; నన్ను నిర్వచించుకునేప్పుడు .. నేను దేనినైన రెండు ముఖాలతో అర్థం చేసుకొంటానని .. కనిపిస్తానని చెప్పుకొంటున్నానుగా? నన్ను నమ్ము.. ఇది ... ఈ భాషణ అలానే ఉంటుంది.. నీకు ఎక్కడ కావాలంటే అక్కడ బయటపెట్టు.

నేను నిన్ను నిందించడం లేదు.. నా లోపలి నేనే కూలిపోతున్నాను.. విధి లేని దేహ భూమిని కప్పుకొంటున్నాను. అక్కడిదీ .. వెచ్చగానూ లేదు.. చల్లగానూ లేదు.. శబ్దం లేని మాటగా వణికింది.. మాట లేని చర్యగా కాలింది.. శూన్యం మాసిపోయిన చీకటిగా దొరుకుతుంది.

కలవల అర్ధమూర్తి:.గతమనే నువ్వు ఎవరైతే నాకేంటి?

నేను ;

స్పర్ధతలపై కమ్మిన నీలి అగచాట్లు.. కదిలే దీర్ఘ దీపం చెప్పుకొన్న నిసంశయ దారి ఛాయల పుట్టు గొలుసు తెంపినపుడు కందిపోయిన కన్నుని చూసి నేను అలానే ఉన్నానని చెప్పుకొనే .. కరిగే నిద్ర దర్శన వికారాలని వదులుకొని చెలరేగుతాను. నేను .. ఒక మంత్ర దారం .. కలలోకి తెర్చుకొన్న ఊహ .. అది ఉందా ? అనే ఉనికి .. సరిపోలని ఆందోళన .. కదిలే నిద్ర సగాలపై ఊరికే ఉండిపోయిన నడక.. ఎటు చేరాం.. దేని నుంచి ఏది సమాధాన పడింది.. అస్పష్టంలోని ఉండిపొమ్మని ఓ మహానాద సందిగ్ధ స్మరణ గతం కూలుతుంది.. అదే ఉయ్యాలాలు మోగే పుట్టుక.. నేను ముందుది .. ఇప్పటిదీ .. ఇంకా ముందుది ..

కలవల అర్ధమూర్తి ;

ఇది దర్శన విభూతి .. మంగళ దీపం నసిగిన చాటులో కురిసిన వర్షం.. ఆ చీకటి అలానే ఉండనియ్యి.. నాకు నిమిత్తం లేదు.. నేననే చిత్ర దాపుల్లో యధాతథ ముట్టడి కొలిచి రాల్చిన కాళ్ళ ధూళిని జోడించిన అప్పగింతలతో .. కీర్తన ఆయుస్సులని పోతపోసిన గట్టితనం పగలగొట్టలేక .. గొంతు బొంగురుపోయిందని ఊరుకొని.. ఇక్కడ స్థిమితం లేని ఊరి గ్రహణాలు కొండని వెలిగించి .. కౌగిలి రెండో విసుగుని ముడివేసి నిద్ర తీరులని మార్చుకొని చేరుకొంటాను..

అదే చీకటి స్పర్శని ముట్టడించే అణువుల కలయిక .. దాడిని సరిచెయ్యని నిద్ర గతం.. ఉందీ లేదనే క్రమాల దొంతిని పీల్చిన హెచ్చరిక .. ఒక సరళ మూర్చన .. కదలిక .. అక్కడికి ఎగిరిన చప్పుడులోని క్రమం.. దేహ నిర్ధార వికర్షంలోని మెలుకువ.. బాధని కలిపి పెట్టిన రుణాల గతి సవ్వరాలు.. విడి వడి ముసుగుణాల లోపలి ఊసు.. తడబాటు లేని కంపనల ఇరుకు శ్వాసలో సర్దుబాటు.

గుడి సేవకి ;

తను నాకు తెలుసా?

ఇప్పుడంతా అనుమానంగానే ఉంది.. నాకు తెల్సిన వాడు ఇతను కాదు.. దేహపు నిర్జల గతిని సరి చేసే ఆ చేతుల్తో నాకు పరిచయ ముంది.. ఆ రోజు గుడిని తీర్చి .. శ్వాస మంగళ రుతు శబ్దాన్ని సరి చేసి .. మహా నిర్జన దృశ్య విపత్తులో సంకీర్ణ అవహేళ రుణాన్ని కప్పిపెడుతూ.. తను తప్పిపోడు... తనపై నేను నిరసన తెలియజేయడానికేం హక్కు లేదు.. తానంటాడు.. కానీ నాకు ఎప్పుడూ అది అలాగే లోపల ఉందదు.

వాడు పక్కన ఉన్నప్పుడు .. తెలుసుకోవాలని మర్చి పోతాను. మాటలు గుర్తుకు రావు.శ్వాస తీరుబడిగా నిలవదు.. ఆలోచన పైన ఎక్కడో తిరుగుతూ పట్టుకు దొరకదు.. దేహ క్రియల ధ్యాన హోరు కమ్మి .. కమ్మి .. మరి లేని తొందరపాటుతో కలలని మరిగించి వెలుగుని తాగుతుంది.. అక్కడ ఏదీ మరి తిరిగి రాదని తెల్సిన .. వాడినేందుకో .. దేనికీ ఆపలేను.. ఐహిత జ్ఞాన మూర్చన కళ్ళలోకి జారీ వాడిని చోద్దూ్స్తూ ఉండిపోతాను.

నేను ;

అది నువ్వనుకొని వాళ్లకి చెబుతున్నావ్? వద్దు.. వద్దు .. నిన్ను మరెవరో నిలదీయడం నాకు ఇష్టం లేదు. అదంతా ఏం లేదు.. నేను అనేకసార్లు నాతో నేను ఓడిపోయిన వాడినే..

అనంతం లోంచి అంతః  చర్యల ఏకీకృత సంబరం ముగిసి.. ధ్వని చిత్ర కావలింత చెప్పుకొన్న .. చేర్చి పెట్టుకొన్న .. మురిసి చేసుకొన్న .. ఒప్పంద నిద్రని వదిలి కదిలే కొండల్లో ఓ పడవని చూసిన మంత్ర జాలం .. ఈ నేను.

గుడి సేవకి ;

ఇవన్నీ నేను చెప్పలేదని నువ్వేలా అనుకొంటున్నావ్? నీ గురించిన నాకు తెలిసిన పూర్ణత్వంలో అవీ ఉన్నాయి.. నిన్నెవరూ పట్టించుకోరని.. అంతగా పలకరించరనీ నాకు తెల్సు.. ఇంకా నువ్వు చెప్పనివి ఎన్నో నాకు తెల్సు..

1బెంగుళూరు బ్రహ్మ ;

వాడు నాకు బాగా తెల్సు.. రోజూ వాడు పని పూర్తి చేసుకొని వచ్చాక .. ఆ పాత చేతక్ పై ... డుర్రు .. డుర్రు ... మంటూ ... అర్థం కాకపోయినా కన్నడ సినిమాలకి సెకండ్ షోకి పోయేవాళ్ళం.. నేను నిద్ర పోతే వాడు లేపి.. ఆ బండి మీద లాక్కొచ్చి రూంలో పడేసేవాడు.. ఒకోసారి ఎదో మాట్లాడేవాడు.. పిచ్చోడు అనిపించేది.. ఉద్యోగం నచ్చక గొడవలు .. డబ్బు దాచుకోవడం రాదు. గడుసుతనం లేదు.. అన్నీ చెప్పేసేవాడు.. వీడెట్లా బతుకుతాడురా? అనిపించేది.. కానీ లైట్గా తీసుకోవాలేమోనని ఊరుకొనే వాడిని.

1.చిత్రమూ .. సుగంధ మాల.. వెన్ను తాగిన నలత నేత

ఫోటోలు చూపించారు... తెంచి పెట్టిన సిగ్గుని కోసి .. తరిగి.. దళసరి ఉనికి కాటుని దులిపి .. చిత్రమూ .. బయటపడని సుగంధ మాల ... తను నాలో కందిన అడుగులని చూపెడుతూ .. కదిలే విశ్వ సమూహ మూర్తులని మరిగించి .. చలన కూర్పు అప్పగించిన తడి రాత్రుల కల్లోలం పగిలే విన్యాసం గతిని మార్చుకొని ... సరిపోలని విశ్వాస నిద్ర మలిచిన సాయుజ్య కోరికలు.

కైవల్య భస్మం .. విసిగిన సార ముద్రల కలవరపాటు.. ఉండిపోయిన నిద్రా ముఖాల జోడింపు.. పెద్ద కలల ఊరడిలో మోసుకొచ్చిన జ్ఞాన హిత మూర్తుల లేఖీకరణ వాల్చిన సంధి మోతలు.. ఆపైన కాల్చిన దూరాలు.. ఒగిరింత .. తపమా మూర్తుల జల్లింత .. అప్పటిదే ఆ సుగంధ మాల .. విశ్వ సంబంధి చేర్చి పెట్టిన విసుగు పీల్చి.. ఓపిక పట్టిన నిద్ర మార్పుల్లో పడి కొట్టుకొంటూ .. ఇంతేనని రుణ ముహూర్త దర్శన లేని మెళుకువని లాగి .. అక్కడ విరిగిన సంతత ముద్రలు పాకిన ఇంట్లో తాను ఒకడే.. కొంచెం బొట్టు దిద్దిన కదిలికని ఊరడించి ఊరుకొంటాడు.

నలత నేత .. చిక్కుపడ్డ దారాలు.. రంగు తెలియని కంగారు.. రుణపడ్డా సంకెల తాడుని పోగులు పెడుతూ .. దీప వరదని పట్టుకొన్న కంటి క్షేత్రాలు.. కథలు .. ఓ మలుపులో ఊగిన దర్శన దూరాలు.. మెలికలు.. మంతనాలు..  వడపోసిన చిత్రమూ .. పట్టిన శరీర జీర .. మెలుకువల కేక. వరద కధనాలు.. యుద్ధపు ఇల్లు.. పాలు పోసిన నిద్ర ముడుల పడకలు .. ఎత్తి పోసుకున్న బురద.. వాడలేదని ఏడుపు.. పరిచయం లేని ముఖమూ.. ఆ వీధిలో వాలిపోయిన తలలు.. కల గడ్డ కట్టిన వికార మూర్తుల పూనకం.. కొంచెం వివర దృష్టి లేని దూరంలో అంటుకుపోయిన పేజీల సర్దుబాటు.

శిధిల శిఖరి గొంతులో పొడిచిన నగర మోడులా కలకలం ఊడ్చుకొని.. గింజుకొంటున్న స్పర్ధ మంత్రణ అవహేళనతో పడి కొట్టుకొంటున్న నిరూప దేహాయా నాడీమితి.. సమ మధ్య సాధనాలు.. కలబడే నిషిద్ధ మెరుపుల్ని దాటుతూ కదిలే నిద్ర దర్శనాల చెలగాటం ... అల్లాడి చేసిన వడపోతలు.. ఆగామయ పుప్పొడి తలం ... రుణ కల్వాయాలు.. పొడి రంగుల గతన మూర్చన ... ఇదే చెప్పే చెప్పుకొని కౌగిలీ రుతు మృత్యు సర్జన ... కదిలింపు..

విశ్వం నిండా కదిలే నిద్ర ద్రోహాల కనునిప్పుని తిప్పి చెప్పుకొన్న ముద్రల గతిని మార్చి రాస్తూ .. వినబడని ముఖాల ఎత్తేరి నిర్భయం ... తనతో తలపడలేను.. కబురుని అరగదీయలేను.. తను అక్కడే చీకటి చల్లార్చే నిద్ర సాధనాలతో కనిపించి .. రెండోసారి జ్వర మగత కనుమల్లో తప్పిపోయిన ఆచూకీ మంతనాల చంద్ర దర్శన కూర్పుని మళ్ళీ సరిచేస్తారు.

నేను ; వెన్ను తాగిన నలత నేతతో ఏడుస్తున్నాను .. ఎవరూ ఈ దుఃఖాన్ని మార్చి చెప్పారు.. తను దగ్గరైందని వాళ్ళు వంకరగా చెబుతారు.. తను మాత్రం అక్కడే ఆగిపోలేదు. స్మర చిత్ర పొడి బావుల దెయ్యం నన్ను విలాస భూమికి పిలిచి ... విందు పూర్తయ్యాక .. నీ ఆత్మ తాగాలని ఉందని పెద్ద నవ్వుతో భయపెట్టి ఆ కథలోకి కూలిపోయింది.

కథ నా నేనుని మింగినపుడు తాను దూరం జరుగుతుంది.. మసి పూసిన అద్దం విసిరేసిన పుట్టుకలని మల్లి కావాలని అక్కడ రాజీ లేని మహా నాటకం మొదలై .. నేనుని పిలుస్తూనే ఉంటారు.. ఆచూకీ దొరకదు.. శ్వాస తీరిన ఎత్తుల్లో పోసుకున్న స్నాన నీరు ఏదో మగతతో పాకుతుంది. తను ఆ గది మధ్యలోనే ఏడుస్తుంది.. కాళ్ళు పట్టుకొంటుంది.. మసకబారిన నిద్ర మూర్తిని కలిసి రెండోసారి గడ్డకడుతుంది. ఏది ఎటు పోవాలి? ఎందుకు అక్కడే సంధి చెయ్యని దేహ కానుపుని అరగదీసి మాటని పంచుకోవాలి?

గుడి సేవకి ;

వాడొక ఆమ్ల పాయ .. వినపడని జ్ఞాత పీడితుడు.. అజ్ఞాత స్వరూపి.. పై పడగల ఎదురు దాడితో కలబెట్టిన నిద్ర దేహితుడు.. కలలోంచి మాట్లాడి అలానే మాయమౌతాడు.. వంతెన మధ్యలోనే దూకేసి .. నువ్వు వెళ్లేసరికి .. నీ ఇంట్లో వంట చేస్తూ కనిపిస్తాడు.

ఏడ్చే అన్నీ సందర్భాల నుంచి దూరం జరిగి మాయ కమ్మిన చిత్ర ముఖాల పండగలో తన పోలికని ఇమ్మని ... గట్టి ముద్దుతో అడుగుతాడు..

ఐనా నమ్మలేం.. తను ఓ జ్ఞాపకం లోని ప్రవేశ ముఖపు స్నాన దర్శి.. కనపడని నిందలా ముసుగేసుకొన్న దుఃఖ మడత .. కంట్లోంచి రాలిన నీటి బొమ్మ .. అలాఅని వదిలి పెట్టి ఎటూ పోలేం.. అప్పటికే మన చూపుని పీల్చేసి శ్వాసలోకి ప్రవహిస్తూ ఉంటాడు.

1బెంగుళూరు బ్రహ్మ;

నలిగిన తన కళ్ళని తుడుచుకొని ... శ్రద్ధని కదిలించే దుఃఖ ముద్రలతో కీడుని కప్పి... తానొక పెద్ద చాయని వదిలిపెట్టి ఆ పైకి జరిపిన ముంపునలతో తిరగబడి.. వాడు ఆ రోజు..ఆ పాత చేతక్ పైనే ఆ పెద్ద కొవ్వొత్తులు వెలిగే ఇంటికి తీసుకెళ్లాడు.. వాడు అప్పటి వరకు పాడగలడని నాకు తెలియదు. ఆ కొవ్వొత్తులన్నీ మైనపు శిల్పాలుగా మారి వాడినే చూస్తున్నాయి.. ఇంకాసేపు ఆగితే వాటికి శాప విమోచనం జరిగేది.. అప్పుడే ఆ గుడి సేవకి అక్కడకి వచ్చి నువ్వు తొందరగా రా రా ... సముద్రం నిన్నడిగి.. ఏ మాత్రం ఆలస్యం ఐనా ఒక్కో పడవని ముంచేస్తానంటోంది..

అంతే వాడు కొంచెం ఎంగిలైన పడక.. పాడిన గొంతునైనా తడుపుకోక అలాగే వెళ్ళిపోయాడు. నాకా చేతక్ నడపడం రాక ఇక్కడే ఉండిపోయాను.. అప్పుడు వాడి కళ్ళు చేతక్ హెడ్ లైట్ లా ఉంటాయి.. పౌర్ణమి కురిసిన చావు ఇంట్లో నివాళి చేరుకొన్న ఆత్మ వెలుగులా... అప్పుడు వాడి కళ్ళు చేతక్ హెడ్ లైట్ లా ఉంటాయి.. పౌర్ణమి కురిసిన చావు ఇంట్లో నివాళి చేరుకొన్న ఆత్మ వెలుగులా పరిచయం లేని ఉనికితో పోతూ పెట్టే నడకలా మధ్య కుదురుకుని మాటల నీరుని తొలచి.. అక్కడే అనాది దీప చర్యల నిద్ర పొరల్ని కట్టుతెంపి దగ్గరైంది.

2.కథ తెలిసిన మంగళ త్రయం ... పేచీలు లేని పగటి నోరు..

ఆప సోప ఛాయానాలు ... విశ్వం సంభ్రమ ముద్ద కట్టిన దీర్ఘ దేహంలోని చీకటి చల్లార్చిన చిత్ర పూర్వంలోని తను ఇలా లేడనీ .. ఎవరికో చెప్పడం విన్నాను.

అదొక పేచీలు లేని పగటి నోరు.. సానునయ మృత్యు శాసనంలో తొందరపడి కూలిన పునాదులని ఉడకబెట్టి.. చలన గంభీరంలో .. కథ తెలిసిన మంగళ త్రయం.. ఇక్కడే ఎవరూ ఊరికే లేరు..పిరికితనపు నిద్ర సంధిని మార్చి.. హద్దు తడిమిన కొత్త కథనం బిగించిన కౌగిలి మంటల్లో .. ఖాళీ ఎడారి నదిని మింగుతూ అక్కడ అడవులని కాల్చి మనుషులని కలిపే వంతెన కడతామని..

ఇగిరి పోయిన చీకటి సముద్రం ఇంకా అతని కోసం ఆగుతుందని అనుకోను.

అనే దేహాలుగా మారి తాన్ ముందే సమాధిని చెక్కుకొంటునప్పుడు .. దాహ ముంపులు.. సమలయ తీర్ధ రేవుల్లో దేవుని కలత..

గుడి సేవకి;

వాడు అన్నీ ఇలాగే మధ్యలో వదిలేసి ... పెద్ధ గొడుగులా కింద చెట్టుని పాతుతాడు. సమయం మాటున అందిపుచ్చుకొన్న క్షణ నివర్పు ఖండాలు..

తడబాటు లేదు.. చాటుగా ఆగిపోదామా ? అంటాడు.

తపమిత సంఘర్షలో కలబడే లోతులో ...ఈదుకొంటూ పడవలని దీవులతో ... కంది పోతున్న పెదాలని నెమ్మిదిగా సానపెట్టి .. ఉబికిన భయాలు...

10కలవల అర్ధమూర్తి ;

దృశ్య జాతకి .. తలపట్టుకున్న ఐహిత సత్తువులని మోతపెడుతూ ... తోడు దొరకని  అందిపోతల ... నిద్రకల్వంలో విసిరిన గుడారం ... పొద్దు  చాపిన మభ్యతాలు అంటగడుతూ ... సంకోచ తారతమ్యాలకి హద్దులు చెరుపుతూ.. దృష్టి యాతనకి లోపల అడిగిన తలుపుల మధ్యనే తలబాదుకొంటుంది.

వర్ణ నియంత్ర మూర్చ అదిమి పెట్టిన తీవ్రతలు.. లోపలి ఉండిపోయిన చలన భాగాల నిద్రలోంచి కొత్త దేహం ఉడుకుతుంది.. సాధ్య మార్పుల కీ తాడుల ముడి బిగింపు.. వద్దని చెప్పుకొన్న మంతనాలతో కదిలే దేహ శిక్షణ మూర్చిల్లిన కదలికలు నీళ్ళని అడిగి .. ఆవిరి చెమ్మలని చిలికి ... నుదిటిపై బొట్టుని తుడిచి చితి పేరుస్తాయి.

ఇక్కడ కొంచెం తీవ్రత చుట్టిన మేఘ లాంతరు కరిగి వర్ష తలంలో ఊరేగే విశ్వ సముద్రం .. దీవులు మునిగి పాటని చుట్టి పెదాల గస నూరుడు అరగదీసి .. చేర్చి పెట్టుకొన్న తడి మోడులా దేహం స్నాన నిద్రని చావుగా పీల్చుకొస్తుంది. సరళ జోరుని ముంచుతూ .. కదిలే కలల తోడుని అరగదీసి .. సంచిత వర్తనాల క్రియా ధారని కలిపే పెద్ధ వారధిని దాటి బయటనే సంధి చేసుకొన్నా చలన మూర్తుల టర్పెదు వికారాలు చేదు గండిని తవ్వుకొంటూ ఒక్కోసారి ఏదీ కనిపించదు.

గుడిసేవకి ;;

వాడు అలాగే అంటాడు.. వాడికి భౌతిక చూపు చాలా కొంచెం.. తడబడే నిద్ర దోసిలిని వద్దని.. వాన కాళ్ళని మూసుకొన్న గారడి ... వాడు దానికి లొంగిపోతాడు.. అప్పుడే పలవరించినట్లు మాట్లాడతాడు.

కలవల అర్ధమూర్తి;

విశ్వం సంధి సమయంలోకి గుచ్చి చూసిన నిద్ర వాగుల్లో .. తోడు దొరకని చలన చీకటి వర్తమానం .. విప్పి చూపించిన వీధుల్లో .. పాతిపెట్టుకొన్న మృత్యువే తను మోసింది.. నువ్వెట్లా అలా అంటావ్.. అవ్య లేహ్యామి ... సంధి సంఘాల చిత్ర దర్శి.. ఇదొక సగం తెరిచినా దేహ యేరు .. కథలోని పాటల గొంతు.. తన కథ అంతే అని ఎప్పుడూ అనలేదు..

నేను;

కొన్ని లక్షల గంటల చీకటి సముద్రల్లాని చిలికిన అలసట మోగే మధ్య శిలా దృష్టి కినుక మూర్తిని అల్లాడించి .. పాగాగా ఉండిపోయిన హాలుని దీవిలోకి వదిలి పెట్టి.. ఎవరినో బతిమాలి.. చేతక్కి పడవ ఎక్కించి చేరితే .. ఆ దూరం లో గగన సారంగా తోడుపెట్టుకొన్న శ్రమల ద్రోణితో కథల దేహం కాలుతున్న వినికిడి వేదిక వెనక వాడు.. అన్నం మూటతో.. చూసి.. కాస్త ఎంగిలి పాడరా? అంటాడు.. ఆగరా... ఈ నాటకము అవ్వడానికి దగ్గర పడిందని.. నేను వెళ్ళాలిరా... పాపకి జ్వరం .. తాను తీసుకెళ్ళానుకొన్న.. ఇంకా కాలు నొప్పి నుంచి బయటపడలేదు.. నేను ఐనా .. స్క్రిఫ్ట్ ప్రామ్ప్టింగ్ వేదికపై ఉన్న పాత్రకి చేస్తూనే ఉన్నాను ...

ఏం చేప్పాలి.. నేను ఏమీ కాను.. కాస్త నలత పడ్డ చంచల చీకటిలో తప్పిపోయిన హంతకి కాళ్ళ చప్పుడు ఏడుస్తూ .. ఇంకా తెలియని మరో దూరంలో సంగీత చితి పేర్చి.. ఆలస్యం చేయకుండా రమ్మని చెబుతోంది.. ఏది ఎలా కావాలి? ఇక్కడ దేనికి ఆగిపోవాలి?

ఆలాప నిస్సర్ధ కదిల్చిన భౌతిక అలసలో కూర్చి పెట్టుకొన్న చిత్ర దర్శన శిఖరాలు.. పైకీ కిందికీ ఉంచిపోయిన నిద్ర మూర్తుల కదిలిక .. అక్కడనే తన కథ ఆగిపోదు..

నాకిప్పుడు అదే కావాలి.. గారడీ శ్లేయ నిర్గత .. ధ్వని కళాపితాలు ఊరబోసుకున్న ఆ చోటు .. నా ఇల్లు .. మసకేసిన వాన పండిన రాత్రి.. ఊరిపోయిన చకిత గరగరలు..

1బెంగుళూరు బ్రహ్మ ;

మీరంతా వాడి కోసం ఏం చెబుతున్నారో నాకర్థం కావడం లేదు.. నన్ను వాడు.. డ్రైవింగ్ రాని నన్ను వాడు.. ఆ దెయ్యాల కొంపలో అర్ధరాత్రి వదిలేసినా నాకు కోపం లేదు.. వాడు నాకు తెల్సు.. ఒక రాత్రి మేము వెళ్తున్నప్పుడు ... ఆమె ఆపింది.. సమాధి దగ్గరకి తోడు రమ్మని .. వాడిని అడిగితే .. నేను అక్కడనుంచి .. నడుచుకునే సినిమా థియేటర్ కి వెళ్ళిపోయాను... వాడు ఆమె వెంటా.. నాకు అదే సీన్ స్క్రీన్ మీద కనిపిస్తుంది.. అందరూ సినిమా చూస్తున్న అదే స్క్రీన్ మీద.. నాకు అప్పుడప్పుడు కంటి దోషం కలుగుతుందని అమ్మ చెప్పింది.

ఆ రోజు అదే జరిగిందా?

తలవని కీడుతో .. నా కళ్ళలో నీళ్లు.. ఆమె నా భర్తతో .. ఓ విషయం మాట్లాడాల్సి ఉంది.. అందుకే అతని శరీరం ఇక్కడే బంధించబడి.. అతని ఆత్మ తో అనుసంధానం కావడం లేదు..

వాడికి అర్ధమైంది.. తను ఆ గుడిసెలో ఘాడ నిద్రలోకి వెళ్లి.. ఎదురుగా ఉన్న దీపం లోకి తన ఆత్మని ప్రవేశ పెట్టగానే .. దీపం వెలిగింది.. ఆమె భద్రంగా ఆ దీపం తీసుకొని సమాధిలో అడుగు పెట్టింది.. దీపం ఈ లోపు గాని ఆరిందా ... వాడు మనకి దక్కడు.. ఐనా వాడు వెనక్కి తగ్గలేదు.. ఆమె మాట్లాడి .. వాడి ఆత్మని చేరుకోవడానికి ... శరీరంపై దీపం ఉంచగానే శ్వాస చలనం మొదలై.. సినిమా ఐయేసరికి చేతక్ స్టార్ట్ చేసి సిద్ధంగా ఉన్నాడు..

సతాయిస్తున్న అనుమానాల మధ్య కదులుతూ.. గది నిరీక్ష సొగసుని మోసే నిద్ర కేంద్రాల దేహ నిపత్తు బొంగురు దృష్టిని కడిగే కార్య క్షేత్రం .. పది రాలిన జంట రవ్వల ముఖం పండిన అదే చోటులో దీపం తప్పిపోయిన ఆఖరి పాపిత కల..

గుడి సేవకి;;

వాడు వొట్టి దురాశపరుడు.. ఏ జ్ఞానం లేని వెధవ .. ఇప్పుడు నేనుని తెల్సుకొంటానని బయలుదేరాడు. గుడి సేవకి;;. వాడికి ఏమీ అర్హత లేదు.. ఎక్కడికైనా చేరే వరకు .. ప్రాణం ఉంచుకోవాలిగా ? తత్తరపాటు లేని నిర్భితి వాడిని ఏదొక రోజు ముంచేస్తుంది.. కోలుకోలేకుండా... సతాయిస్తున్న అనుమానాల మధ్య కదులుతూ.. గది నిరీక్ష సొగసుని మోసే నిద్ర కేంద్రాల దేహ నిపత్తు బొంగురు దృష్టిని కడిగే కార్య క్షేత్రం .. పది రాలిన జంట రవ్వల ముఖం పండిన అదే చోటులో దీపం తప్పిపోయిన ఆఖరి పాపిత కల.. వాడిలో ఏది నిజమో.. ఏది దూరం జరిపిన నటనా.. శ్వాసని కూడా ఏమార్చి సృష్టి వాడిని నాకు ఎందుకు అంటగట్టిందో ఇప్పటికీ నాకు అర్ధం కాదు.. వాడి ముందు ఎక్కువ సేపు ఆగొద్దు.. యిట్టె మాయచేసి.. తనలో కల్తేసుకొంటాడు..

దేహపు మంగళ మూర్చన్ని కడిగిన శృతి ఛానళ్ల కేంద్రంలో పడి కొట్టుకుపోతున్న ... మాటల దారులు... కలబడి నిర్ణయ వేడుకల్ని.. తాగి ..ఆగిన దృష్టి ... మొదలైన విచార గతం లోని కినుకని మోసగిస్తూ ... చీకటికి స్వయం చర్చని జోడించిన మధ్య ముంపులో పేచీలు లేని పగటి నోరు... ధ్వని కలావిలతలు.. కంటి రాతని మార్చి పెట్టుకున్న ఓ జాగ్రత్తల పెట్టెలో ... పాము చుట్టుకునే ఉంది...

జుగుప్స జాల .. జోరు నొప్పి... కదిలే స్పృహల సమ్మతిని మోసగించిన పగటి గుమ్మం .. తడి రాల్చిన నిద్ర విరుపుల్లో పడి కొట్టుకు పోతున్న అంధకార్పిత సెగలు.. నిద్రని అతికించిన కంటి కునుకులోని రేగిన నలుపు.. నిద్రని అతికించిన కంటి కునుకులోని రేగిన నలుపు.. సమయ బంధన జరగక ముందే .. నీరు పట్టిన పొగగా ఉండి .. రెండో తీర్మానం లేని దూరం.

3.డైలామాలు.. స్థిర నిర్ణయాలు.. దాచి పెట్టిన దుప్పట్లు

నిండు పూర్ణమి నది.. గాలి జాలుని కదిలిస్తూ.. దేహ నిరాగ చలన ముంపునీ కట్టి బిగించి.. పోతూ పెట్టిన శ్వాస తీర్మాన కెరటాలని తాగి... అక్కడనే.. పడవలో పుట్టిన బిడ్డ .. తాను ఓ రక్త శిలగా తడిచినప్పుడే.. శుద్ధ విశ్రాంతి సత్తువని ముడిపెట్టిన వాన..ఒక పూర్ణ విపత్తు కాలిన శరీర జ్వరం సమసి మళ్ళీ ఎత్తి పోసుకున్న నిద్ర రాళ్ళ బరువు.. ఇసుక తెన్నులో దొరికిన దేహాల ఆసరా తమతలు..అంతా ఆవిరి కాకముందే తనలో మిగిలిన చిత్ర వాగుని వదిలి.. కలిసిపోవాలని.. తెలిసినట్లే ఉంటుంది.. తెలియక పోయిన ఆగదు. చలన మూర్తుల కౌగిలి నమిలేస్తూ దేహ తీరుని కూల్చే ఒక సవరణల చీకటి నిండా బరువెక్కి మరో పేజీని అతికిస్తుంది. ఇక్కడే కొంచెం కళ్ళు బరువెక్కి.. నిప్పులు కాల్చిన శ్వాస ఏడ్చి.. సగం కప్పిన స్వేద తీరుని చెక్కి .. తాను మిగిలి తప్పిపోయిన ఆన కెరట దారులు.. నురుగులు.. నిద్ర కాపలాలు..

నిషామిత జిగీషలు.. డైలామాలు.. పెద్ద కొండని ఆవరించిన దేహ నిర్ణయాలు.. కలివిడి ముఖాల ఊర్పుని సరి చేసే నిద్ర రాతల్ని .. తూచి.. జల్లించి.. పొత్తు గాలిలో ఇరుకున్న ఊపిరి.. సరి చెయ్యని పడవల రెక్క .. రెండో చంద్రుడి అమావాస్యలోని మారుటయు తీర్థం.. ఇంకా విగ్రహం చేరుకోదు.. ఐనా ఎప్పటివో స్థిర నిర్ణయాలు వెక్కిరించి .. వర్ణ సవరణల కందకంలో దిద్దిన కాళీ గుర్తులని .. నేను కప్పుకొని తప్పిపోయానని చెప్పుకొంటారు. దుప్పట్లని దులిపి పైనుంచి తన దేహపు మెరుగుతో విడిచిపెడతారు.

గాలి సవరించిన కలల తెట్టు.. పనిగట్టుకొని దేహనీరుని కట్టడి చేసే నదీ రేవులు.. పడవలు గాలి నింపుకొని తప్పిపోయిన అడుగుల కిందనే మసి పోసిన కన్ను.. ఆ గుమ్మము అతనిని చంపేసి తప్పుకొంది .. ఇగిరిపోయిన గొంతులతో నాటకం మొదలుపెట్టి తప్పిపోయిన నా ఉనికిలో .. ఒదార్పు మోసుకున్న చలన ముడి ఎంగిలిని చప్పరించిన గాథలు.. నtiల్ల నుడికారపు దేహాల్లో పట్టుతప్పిన సైగలని అంటించిన కాన్వాస్లో పులిమిన రంగులని నేను జోడించి మాటలు సాగదీస్తాను.

తెలియకుండానే ఇది .. నిర్ఝర గతి.. తలపెట్టిన ముప్పులోని కదిలికని గట్టి చేసిన ఆవిరి రవ్వల దేహ స్థలము.. ఒద్దికగా నీరు పట్టిన గట్ల మధ్యలో .. ఎటు పోవాలనే డైలామాలు .. ఊదిన రెప్పలా మిగులు తనికీలు .. పొడవు నవ్వులు.. చలి పొట్లంలోని గుసగుసలు.. ఒరిగిపోయిన సరళ ధ్వనిని వడపోసి .. సత్తా హోరులో అప్పగించుకున్న మోసపు కంటి పూతలు.. కౌగిలి ముచ్చట్ల రంగుని జోడించే దృష్టికలల మెరుగులు..

విడిగా చిరిగినా కథా ముద్రలు.. ఒప్పుకొని రహస్య దీవుల కంటి మొర .. ఐనా కాలేక పోతున్న దేహ ద్రవాల కంటి క్షేత్రం.. అక్కడనే ఉండిపోయిన శరీర శిథిల అంపకం పూర్తి కాక ముందే .. జోరుగా తిప్పుకొన్న విశ్వ దాపులని పోతపోసి .. తాను కరిగి మనపై కురుస్తాడు. కొంచెం నిర్ణయమూ.. ఐహిత సత్తువు దేహ కణమూ .. విచ్ఛిత్తికి చెలగాట మూర్తులని తప్పించి .. ఆసరా లేని కథాసారం.. తప్పిపోయిన పగటి గోడలు ... ఇక్కడనే శత్రువు పరిచిన దుప్పట్లని దాచి.. పైకి ఆసరా పెట్టుకున్న దేహపు పసిమి కలలు ప్రవహిస్తూ ... అక్కడే ఆగిపోతాయి. చమక దండనలోని దేహపు పులుసు కంపు ... దూరంలోకి ..లాగి దాచి పెట్టిన దుప్పట్లు..

ఆ గది .. సంసర్గ సంపర్క ఒత్తిడిలో దేహ సంక్షోభం .. పోటెత్తిన మహానీల జార .. అనుకోని కలయిక లోని అంత్య సర్వమూ.. తీవ్ర దశలూ... కదపడానికి లేని గదిలో.. తను మృత్యు నిద్ర పీల్చుకొని ... దాచి పెట్టిన దుప్పట్లు ... కథలు మరేమియు చెప్పవని అలిగి తన రాతలో తను ఉన్నప్పుడు .. ఓ దీర్ఘ సంధిని కూల్చే కదలికనే సవరించే చిత్రాల తాగుబోతు సంధి సూత్రాలు.. గొలుసులు సవరించిన మోతాదులని మార్చి తాగుతూ.. గోళ్లు చింపిన కాగితపు బొమ్మల్లా .. దుప్పట్ల కింద శ్వాస మోగించిన యుద్ధ సర్దుబాట్లు.

విడిగా చిరిగినా కథా ముద్రలు.. ఒప్పుకొని రహస్య దీవుల కంటి మొర .. ఐనా కాలేక పోతున్న దేహ ద్రవాల కంటి క్షేత్రం.. అక్కడనే ఉండిపోయిన శరీర శిధిల అంపకం పూర్తి కాక ముందే .. జోరుగా తిప్పుకొన్న విశ్వ దాపులని పోతపోసి .. తాను కరిగి మనపై కురుస్తాడు. కొంచెం నిర్భయమూ.. ఐహిత సత్తువు దేహ కణమూ .. విచ్చిత్తికి చెలగాట మూర్తులని తప్పించి .. ఆసరా లేని కథాసారం.. తప్పిపోయిన పగటి గోడలు ... ఇక్కడనే శత్రువు పరిచిన దుప్పట్లని దాచి.. పైకి ఆసరా పెట్టుకున్న దేహపు పసిమి కలలు ప్రవహిస్తూ ... అక్కడే ఆగిపోతాయి.

పట్టుకొని రాలుతున్న విపత్తు గమనలోని .. రాశీ తమకం చెప్పుకొన్న నిద్ర కథలని దాటించి .. ముఖం తిరిగి వెనక్కి చెప్పి గిలిగించుకొన్న తడి రాతలు.. పొడి పొడి దగ్గు చిత్రాల పోల్చి  చూసుకొన్న .. చీకటితో తత్తరపాటులో ఇంకిపోయిన నిద్రసాగులు.. కాస్త నిస్సంశయ దీప పునాదులే స్థిర నిర్ణయాలు.. వణికిన అవపోత కావలికలపై దీర్ఘ దర్శన సూత్రాల పట్టుని బిగించి కథ తప్పుకొంది.

ఇది మరోలా లేకపోవడమే.. అదే.. నన్ను దగ్గర చేసిన నిద్ర మాటు సన్నిహితాల దీర్ఘ రావం... శంకతో .. తన గది దులిపిన మాట మన్నిన చీకటి వసతితో .. తను ఓ శరీర నిర్గతి ని మార్చి.. కలలేని కబేళాలో ఊరిపోయిన చూపులు.. లౌల తమమైకం .. విశ్వధార కదిలేచ్చ నటనల వేదిక.. పాడుబడ్డ సమాధిని చేరి దుప్పట్ల నిండుగా డైలామాలు.. ఏదీ మరో దగ్గర దారిగా నిండిపోదు.. కళంకితం .. జాహ్న అగాధంలోని సరళ క్రైపులు లేని మగత నీరు.. మూడు మధ్య తేరుల కలలోని పట్టుబట్టిన మృత్యు క్రియ.. తాడాట.. విశ్రుగాథ నీళ్ల ఒంపు.. సరిపోలింపు... అంతే ఆగింది..

1బెంగుళూరు బ్రహ్మ ;

ఇక్కడ నేనే వాడి కోసం సరిగా చెప్పగలిగేది.. నేను హత్య చేసాను.. అని చెప్పాడు..

ఇల్లు లేదు.. సరైన ఉద్యోగం లేదు.. ఉన్నా ఎన్ని రోజులో.. నాకే తెలియదు... రేపు ఎక్కడికి పోవాలని ఉంటుందో నాకే తెలియదు..

నా సమయం .. ఖాళీల్లో తప్పిపోయి ఒకోసారి నాకే పట్టుబడదు.. అందుకే నేనెప్పుడూ ఫోటొ తీసుకోలేదు.. అందులో ఆచూకీగా ఏదీ దగ్గరకి రాదు..

యాంత్రిక యాతన మోసుకున్న చిత్ర బాలింత తాను.. ఒక ఇల్లు.. పెద్ద గది .. పెరటిలో చెట్టు.. దాచి దుప్పట్లతో కలరా ఉండలు.. ఆగారు తోటలు.. తూర్పు వసారాలో నా పుస్తకాల అర .. ఇది నాకు మరోలా తెల్సింది.. అందుకే దూరం జరిగి ఇక్కడకొచ్చానని.. ఆ రోజు నుంచి వాడు.. రాత్రులు.. స్మశానం లో నిద్ర పోవడానికి వెళ్లేవాడు.. వాడి అల్మారా .. నా దగ్గరున్న డూప్లికేట్ కీ తో తాళం తీస్తే .. ఆ లోపల పురుగులు పట్టి ఉన్న పేటిక ... భయంతో పరుగు తీసాను.

గుడి సేవకి;

పిరికివాడై పారిపోయి .. ఇప్పుడీ కథలు నీకు చెప్పాడు.. వాడంతే.. ఏదీ కంప్లికేట్ కాకముందే తప్పుకొంటాడు.. వాడికి రాయడం తప్ప ఇంకేం వద్దు.. ఎరగడు..

వాడు నాకు తెల్సు..

చీకటి సత్రం లో మిగిలిన అన్నం తో ఎంగిలిపడి .. రాస్తూ పాడుకొంటాడు..

1బెంగుళూరు బ్రహ్మ ;

ఎందుకీ మాటలు .. నువ్వు ఎప్పుడైనా దగ్గర నుంచి చూసావా?

గుడి సేవకి;

తన ఆత్మలోనే నా నివాసం ...

బి. ; (నవ్వి ) ఆ ఇల్లు దాటి బయటకి రా ? లౌక్యం లో కుమ్ములాడుకునే వీధులు... ఆ బికారిని ఎక్కడ వెదకాలి నీకు తెలుసా?

కూలిపోయిన ఇల్లు.. ఆగిపోయిన సమాధి కట్టడాలు.. గొంతు మాత్రమే బతికున్న సంగీత శాలలు. ఆరిపోయిన జ్ఞాత రంగుల కలవర మూర్తులు.. అధ్యయన బంధన లేని వీధి బడులు ... నిర్మానుష్య బజారులలో.. చిందు నేర్వని అగ్ని గుండాల దగ్గర..

భయం బిగిసిపోయినపుడు నేననే ధారణ మూర్తిని ఉనికితో కప్పి .. రెండో గొంతుకని వెదికే నేర్పరి తాణాలని వదిలి.. ఆ ఓడిపోయినవాడిని వెదకాలి...

కలవల అర్ధమూర్తి;

లేదు .. ఇదీ నేను ఒప్పుకోలేను.. వాడు సుఖంగా AC రూంలోనే పడుకొంటాడు. రైళ్లు .. విమానాలు.. కార్లూ ... దేహం చుట్టూ కదిలే భయాన్ని తాగి సోలిపోయిన నడకతో ఉన్నా... వాడికి ఇల్లూ .. వాకిలీ అన్నీ ఉన్నాయి.. వాడు బికారి ఎట్లా .. వాడి ఆత్మ ప్రయాణంలో ఓ రోజు మా ఇంట్లో ఉన్నాడు.. రాత్రంతా చనిపోయిన .. తెల్లవారు జామున పాట మొదలు పెట్టాడు.. ఏదో అడివిలోంచి తెచ్చిన ఇన్స్ట్రుమెంట్ ... ఆ తర్వాత గుర్రపు బండి తో నది చేరి .. అధునాతన షిప్ లో వెళ్ళిపోయాడు.

వాడికి ఏం తెలిసనేది మనకి తెలియనివ్వడు ... అంత మాత్రాన బికారి కాదు.

గుడి సేవకి; వాడిని నేను ఎవరో స్త్రీతో గుడి మండపంలో చూసాను..ఆమె పాదాలని కడిగి.. తన

చే-రుమాలుతో తుడుస్తున్నాడు.. భయం లేని గుణ సాంద్రతతో చీకటిని వెలిగించగలదని చెప్పి నమ్మించాలని చూసాడు.. నేను వినలేదు ఆ పైన .. నైవేద్యం టైం దగ్గర పడిందని లోపలికొచ్చాను.. కానీ అప్పటికే దేవుడు ఎంగిలిపడ్డాడు.

బెంగుళూరు బ్రహ్మ ; ఆ తర్వాత ఆమె కనిపించిందా?

గుడి సేవకి; లేదు ..

బెంగుళూరు బ్రహ్మ ; ఆమె శిధిల ఆత్మ అక్కడే ఉండిపోయిందని.. తానూ అక్కడే ఉండిపోయాడు. వాడి మాటలని కూడా ముక్కల ముక్కలుగా అర్ధం చేసుకోవాలి.. పట్టుజారి పోతున్న నిద్ర చోటుని కడిగి.. దేహధారని సరి చేసి పిలిచినట్లు.. ఒక్కోసారి ఒక్క రాత్రంతా కేవలం ఏ ఒక్క మాటతోనో..

గుడి సేవకి;

తన వివరాలు ఇంకెందుకు తెలుసుకోవాలని అనిపించలేదు..

మహా నిర్ధార స్థిర నిర్ణయాలు.. పొడవైన బాటలో అప్పగించిన దేహ రీతుల కల్లోల వికృతిని దాటే గొంతు జారలు.. దోసిలి నిండుగా ఆ మట్టి.. సరిపడని దేహ గతిలోని పాట ... కదిలిన వినికిడి జ్వరాల వణుకు.. గాలి దుమారం లేపిన శ్వాస తర్జుమాల్లో .. పొట్టన బెట్టుకొని విలాసనగా నవ్వే సృష్టి మాయాగతి సర్వంలో ... నిలబెట్టుకున్న కాళ్ళని తగలబెడుతూ ఇంకాస్త నిద్రనే ఊడ్చి కంగారు పడతారు. చలన దేహకి.. పొడవైన దుఃఖ నాడిని సరిచెయ్యక ముందే ... నీరు పట్టిన ముతక రేవులు.. చలన దీపం కొడిగట్టినపుడు .. సరిచెయ్యని నిద్ర రాకని దాటే ఆ శాప మంథనని కొలుస్తూ .. అటు ఇటు కానీ విశ్వ జాతరలో తప్పిపోయిన హత్యాకథనాల చప్పుడు ఊదేసిన మెలుకువ.. ఇక్కడేమి లేదు.. తననే మహా నిర్జన సంధితో .. కదిలే నిద్ర ఊపుల శరీర లోలం..

**వాళ్ళు కాదని తోసేస్తారు.. ఏదో చెప్పరు .. మంగళ తోరణం** ... 3 , 5, 9 C- 12

వివలయ .. వడపోసిన ముద్దలతో .. కలలోకి పట్టి తెచ్చిన .. ఒప్పుకోలేని దాపుల్లో రెండు- మూడు దశల కూర్పుని ... తడి పోగులతో ఇంకిపోయిన అలసటతో పూర్తి కాని నిద్ర దేహాల కలని ఏదో చెప్పరు.. అక్కడే

ఆగిపోయిన శరీర నిర్మాణ ముడులని దాటి పైకి చేర్చుకొన్న .. ఆయాసంజీర.. ధ్వనిసేవారి .. అప్పగించిన జ్ఞాన తీవ్రాల వెలుపటి నింద .. నీరు పట్టిన గుబులులోని తడిమంట.. కలలని ఏమార్చు కొన్నాం .. మసక నవ్వుని విడదీసుకొన్నాం .. కథకి చెప్పుకొని దూరంలో పడి ఊగిపోతూ కలల కాపాడుకొని .. భయ ముఖాన్ని చేర్చుకొని .. పసలేని నిద్ర మూర్తుల కాలనీ తోడుకొన్నామా? లేదా? అనుమాన రాశుల్లో దిగబడ్డ సంకేత నిద్ర ఉరుములని వదిలి వాళ్ళు మరల కనిపించరు.. తెలుసునని చెప్పుకోరు.. రంగు వదిలి.. ఓర్చుకొన్న చలన మూర్తుల దేహ నిందని మిగుల్చుకొని .. దీవించి వదిలేస్తారు.

చెప్పుకోవాలని చూస్తారు.. చెప్పని దానిని అడుగుతారు.. రక్షా సూత్రం మింగేసిన మృత్యు వారధి ని మోసుకొని.. చూశేసిన మంగళ తోరణాన్ని కలిపి పెట్టిన శరీర రాశుల తమకంతో ఓలలాడి.. కదిలే సమయ సంక్షోభ నిలయ రాతని పగలగొట్టి.. పగుళ్ళలోంచి పొగ ఒరిసిపోయిన చూపులో ఇంకుతూ .. నిద్రని తరిమే మంట .. కాదని చెప్పుకొన్న ఊసులోంచి పొడవు కేకని జాగ్రత్త చేసి .. అదిమిన సమయ సారంతో తలపెట్టుకొన్న నిరాశ స్వముఖాల నిందనే సరిపెట్టి స్థితరాత్రం మోగించిన తలవల్లపు గంట.. సమాయ సూత్రం .. నిర్నేహ మంగళ త్రోవలు.. కథల ఊడ్పు..

అదే చెప్పి .. వెనక్కి తీసుకోలేని దేహ సాంద్రతని కరిగిస్తూ .. విశుద్ధ అరమరికలు లేని ఐహిత కంటి ప్రోక్షణ తీరికగా ఉండిపోలేక జోడించిన చేతుల మధ్యనే ఉన్న .. కలగాపులగం శ్వాస దర్శన తీరికలేని ఓడించిన ముట్టడి.. చెరి సగపు నిద్ర తీర్మానం ... శత్రు భావుల అడుగుని వర్షంలోకి లేపి.. తనంతట తానుగా లేవదీసిన అనుమాన దీర్ఘంలోని తడి రంగు మాటల మధ్య కదలికనే జోడించే ఆవిరి పొరల కంటిపోటు.. తుడుచుకు పోయిన విశ్వ ఓర్పుకి .. పలచని నాజూకు శరీర పూచీకత్తుల నల్లని మృత సడలింపులతో జన్మలకి .. దూర శిధిలతో తలల్ని చెక్కుతున్న సమర్ప ఆగ్రాణీలు ... అటు పక్కకి .. ఇటు పక్కకి చేర్చుకొని శరీర నిందని మూసి.. గది రెండు రంగుల కూర్పుని చేర్చి.. ఓ పెద్ద గది శత్రువు కదిలించిన ఆయుధం మెరుస్తూ .. అక్కడ తీరుబడిగా నానబెట్టిన గంటలని కుదిపి.. నడకలు కూరుకు పోయిన నిద్రతాళ్లతో ఊరిన కన్నుని పోసిన .. గట్టు బయట తను మృత్యువుని చేర్చి పాడుతుంది.

అలామ సగం ఊడిపోయిన కాళ్ళని అప్పగిస్తూ.. ఊరించిన నిద్ర శంకాల ఒరిపిడి రాజీయతలో .. కదిలే నిద్ర దర్శన మూర్తుల తలా బరువు కీడుని .. ఖాళీ మట్టి రేవులుగా ఎత్తి.. కలలని జోరుగా వదిలి పెట్టిన వాన చిగుళ్ల తలఒంపు జారాలు వెలిసిపోయి ... కాస్త శ్వాస చిలమని దులిపిన ఊడలు.. పులబోసుకున్న సంతర్ప ముద్దల వడ్డన పెద్ద ఆకుల్లో.. కళ్ళలో దాచుకున్న ముఖాల దాపు..అక్కడే తను నిద్ర గోతాలు విప్పి.. నాకోసమే వచ్చావా ? అని అడిగి రెండో చీకటి నిద్రకాడెని  బలంగా కట్టిన రుణ బంధకి .. రొప్పుతూ .. ఎంగిలిపడ్డ సంబర కంకణాలు వదులై.. శ్వాస రేవులోని .. శరీర కళంకాల దోసిలిలో ప్రోక్షిత వాకిలి కళ్ళు విప్పుకొంది. అలసట చింపి పెట్టిన చీర మడతల్లో కదిలే ఊపిరి రవ్వలు రగుడుతాయి. కొంచెం తెలియడానికి .. ఉండిపోవడానికి .. తేడా లేక తను మరో చప్పటి కాలనీ తనకి వద్దని కాలితో తన్నుతుంది.

వికార కాలో భయంలో .. పోరు పెట్టిన దేహ తీగని సాగదీసి .. అరగదీసి నిద్ర రాశుల్లో కలబడి.. చల్లార బెట్టిన దేహ జోరు.. సరిచేసి.. అక్కడనే అద్దిన ఉనికిని అప్పగించిన రహసయా ఆయన గతులని పలికించే దేహప్రోక్షణతో పోతపోస్తారు. కాఫీ కప్పుల మధ్యలో తెగిపడ్డ తలలు.. ఇంకా చదవని మచ్చల మధ్య మాటలు. అక్కడ దేహమే మరో మాట మార్చిన రుణ కరువుని తేలగొట్టి .. తెల్లారిన ఊపిరి కాష్టంలో ఉడికిన కాఫీ చుక్కలని కన్ను పీల్చి.. పెదాలు దాచిన పొగని .. రెప్ప తింటూ చేసిన సన్నని చప్పుడు ..కలని దొర్లిస్తూ .. పైకి జరిగి కొత్త నలతతో మంచం పట్టిన రోగిని చూసి.. గమించిన వీణ తీగల మెరుపు కలసిపోయి.. కొంచెం గారడీ చేసిన ప్రోపోతల విలయ రార్ధం.. ఉందీ.. ఉండనే ఉందనే నిశామిరాయ గాలింపుని ఆ శత్రువిలాత నల్లగా చూసి ... మాట కలిపి పైకి చేర్చిన అగచాట్లతో రాత్రిని ముంచేస్తారు..

అప్పగించి .. చాటుమాటుగా ఊరుని మల్చుకొంటారు.. భయం తలచుకొని నిద్ర తీరుని సరిచేసి.. అలుముకున్న చీకటి ఒంటిని నానబెట్టి .. చేతులెత్తి తీరికలేని గది ఆడించి.. ఒక దేహ నివాళి తడిపి.. చీరని దాచిపెట్టి.. చలి కుండలతో నీళ్లు పోసి .. ఇక చాలా ? అని అడుగుతారు. భయాన్ని బోర్లించి తాగి తూలినా వదలని చీకటి విపరీతాల్లో .. ఒజ్జగించిన దళసరి అద్దాలతో.. పొగ బట్టిన దేహ సందడి పండిన శకున

మూర్తులని ఎదురుగా చూసి.. కంటి మీగడని చిలికిన దేహస్థలంలో అప్పటికే లేని చీకటి సరి అంచు పీడా కలలని తాగి .. అటుగా వెళ్లే నిద్ర తురుముని జల్లించి కాపాడుకొంటారు.

3త్రిపుర ముడుల మో ;;;

విశ్వాసఘాతం లోని శ్రేయా రాహ్యన ... మంచు కాల్చిన రైల్వే స్టేషనల్ లో ... మందు బాటిల్ తో మో ముందు త్రిపుర.. సంప్రాప్త తిరగమోత ... తగ్గించిన రహస్య తనిఖీలు .. తలుపు చివర ఏడుస్తూ... కథలని రెండోసారి ఊరబెట్టిన మాయల దారిలో.. తప్పిపోయిన కథతో ... కదలని బస్సు దిగి ... ఊరు చేరానా .. అని... చెట్టుకున్న తూలుతున్న ఎవడినో లేపి అడుగుతారు. చిరిగినా లాల్చీ జేబు లోంచి విసిటింగ్ కార్డు తీసి ఇస్తూ... నేను మో ని.. అని .. ఆ కిందికే కూలిపోయి.. ఖాళీ సీసాని దూరంగా విసిరే సరికి అది భళ్ళున పగిలింది..

వాడు నాకు తెల్సు... ఇంకా కొంచెం తెల్సుకొని చెక్కితే .. గుర్తింపు వస్తుంది.. కానీ వాడి నా ముందో .. ఈ మాట విని లోయలోకి దూకుతూ... నిన్నా మాట అడిగానా ? అని అరిచాడు. మరి దేనికి రాస్తామ్... అని నేను.. విధాయ స్వేలన ... దేహ గరిడీలు.. కొట్టి చెప్పిన తలుపు కథ..

త్రిపుర మధ్యలోకి వచ్చి.. నవ్వి.. నల్ల మతాబుల వెలిగి.. చెవిలో గుసతో... " మనలని మోసం చేసుకోవడానికి .. ఈ గుర్తింపు.. " తనకది అవసరం లేదు.

సీసా పగలగొట్టావుగా నేను మొఘల్సరాయ్ వెళ్ళాలి... నువ్వు వాస్తావాని?

ఎందుకు .. నాకో బాటిల్ ఇచ్చి .. వాడిని తీసుకుపోండి.. అని .. మరి కనిపించలేదు.. అక్కడ చెట్టూ లేదు.. త్రిపుర తలని తిప్పి.. ఇంకెక్కడికి ... ఐస్ ... స్మైల్ దగ్గరికే...

5 ధన్వంతరి .. ;

ఆ లోయలోకి కూలినవాడిన జోడించడం చాలా కష్టమైంది.. తీరా స్పృహలోకి వచ్చాక .. ఆత్మ విస్తృతి చలనం ఎలా ? అని అడిగాడు.

నేను వైద్య శాస్త్రమంతా తిరిగేసినా .. నాకు సమాధానం దొరకలేదు..

కానీ వాడు ... ఓ పాడుబడ్డ సమాధి దగ్గర నిలబడి.. ఇంకాసేపట్లో .. ఈ చోటు ఓ నాదీ పుట్టుకగా మారే బోతుంది అన్నాడు.. నేను నమ్మనట్లు చూసాను.. ఈ లోపు అప్పటికే తవ్విన ఆ సమాధిల్కొయి వెళ్ళిపోయాడు.. ఊట మొదలైంది..

3త్రిపుర ముడుల మో ;

వాడంతే .. పొద్దు పొడవక ముందే ఫోన్ చేస్తాడు.. అటు ఇటు ఇంకేం ఉండదు.. కేవలం తన రాతలే మాట్లాడతాడు.. మసాలా లేకుండా కోడి కూర ఎలా ? అందుకే చాలా సార్లు వాడితో మాట్లాడాలని ఉండదు..

9 సమయ సేకరుడు .

.( కోపంగా చూసి ) వాడి సమయ తాపత్రయాలు నాకు తెల్సు.. ఈ సృష్టి చుట్టూ తిరిగి సేకరించిన ఎన్ని సమయాలు వాడి ముందు కుప్ప పోసినా .. చాలదని అంటాడు.. విధాయ స్వేలన.. స్మమ నిఘ్రానీలు ... ఎదురుపోతలు.. నమిలిన ఎత్తు గండి.. .. నేను స్కలన దొంతిని తిప్పుకొని .. పుట్టుక ఆది చలనంలో విస్మతా మూర్తిని మార్చి చూస్తాను.. తను దొరుకుతాడు.. నేనెతో చెప్పాక .. నిద్రపోతున్నాడు..

కథ తెలిసిన మంగళ త్రయం... పట్టుకొన్న గొంతు కిందగా .. నీరు పోసుకున్న మృత్యు గాథ తడబడి .. ఉనికిని జోడించిన సుజల ముఖంతో ... నాకు నేనే అద్దంలో.. క్లిక్ చేసుకొన్నాను.. తనకి పోస్ట్ చేసాను.. ఎప్పటిలానే .. ఏ రెస్పాన్సూ లేదు. ఉండదని నేను ముందుగా అనుకున్నదే.. కందిన గొంతులోని నల్లని నీటి ఊటలు.. చేదు మంతనాలు.. కలగాపులగల నులి నొప్పితో నడకని బిగించి పెట్టి ... అక్కడే కనిపించను.

ముహూర్తం గుర్తొచ్చి... ఇప్పుడే హనన శిధిలని కలిసే సమయమని అనుకొన్నాను..

హనన శిధిల :

హనన శిధిల గుండాల నదిలో బోర్ల పడి నిత్యమూ వెలిగే దీవి.. అరణ్య తాపంలోని క్రూర మృగపు అరుపు.. ఎంత లేపిన లేవని ICU పేషెంట్ .. కోమాలో నింపిన కాన్వాస్ ... వెనక వరదని సీసాల్లోకి పట్టి.. దేహ చిత్రం గుర్తు పెట్టిన మసక ధ్వనిలోని సాగు.. తను నోరు విప్పిందా ... సెగ చల్లిన మాట .. ఎత్తైన దేహ శాసనంలో దిద్దిన మహా నీల సమాధి.. తను ఎప్పటిలానే ఎప్పుడూ ఉందట.. గుర్తు పట్టనట్లుగా ఎప్పుడూ మారిపోతూ ఉంటుంది.

తన కథ ఎప్పటికీ పాతబడదు. విశ్వ నిద్ర కుడి పక్కకి తిప్పి.. రెండోసారి నవ్విన దీపశాలని కడిగి.. మోసుకొచ్చిన అతనిని అక్కడ దించమంటోంది..

హనన శిధిలగా .. ఈ అంత్య క్రియలు నా బాధ్యత అంటుంది. త్రిపుర అలా ఖాళీగా చూసి.. ఆమెతో.. బస్సు నిండి పోయింది .. అందుకే వెనక్కి వచ్చా? అన్నాడు..

ఆమె.. తీక్షణంగా చూసి ... మో కి కబురు పెట్టి .. ఓ పెద్ద చెట్టుని తీసుకు రమ్మను ... అంది. అక్కడే సమయ శేఖరుడి తల తెగిపడి ఉంది. ధన్వంతరి జోడించే ప్రయత్నం చేస్తున్నాడు.. ఆమె కోపంగా ... బయటకి పోయి చేసుకో.. అంది.

పేచీలు లేని మంగళ త్రయం.. కథ తెల్సిన పగటి నోరుతో కలబడి.. తరలింపుల కూర్పుని మార్చుకొని.. ఓ కొత్త పోలిక కావాలని ఆ రైల్వే స్టేషన్లోనే తిరుగుతుంది..

అక్కడే మో ఎవరి మీదనో అరుస్తూ ... నాకు తను కావాలి.. బాటిల్ తో రమ్మను ... అంటున్నాడు.

## 5.విశ్వ జుగుప్స .. నిద్ర లేని కంగారు.. పెళ్లి ఓడలు

కపాల సాంబ్రాణీ కొండలు కరిగే మంచు సొనలతో .. చల్ల బెట్టిన వాలు నదుల గుజ్జుని మరిగించి .. నాలిక తడుపుకొన్న.. అప్పటి కన్నులోని కలని ... అరగదీసిన నల్ల మెట్లని దాచిపెడుతూ .. కలబెట్టిన దేహ జాతర అంపకాల మధ్యనే కాస్త తోడు లేని శరీరాలు.. తాను ఒక్కసారిగా వెనక్కి విరుచుకుపడి.. ఇది.. విశ్వ జుగుప్సలోని వెక్కిరింత .. నీకు తెలిసేది.. కనిపించేదిగా ఉన్నా లేకున్నా .. కట్టి రాల్చుకున్న కళ్ళతో నేను దిగబడి చేరుకొంటాను.

విశ్వ గాంధారాల్లో మతి తప్పిన చీకటి విల్లులు.. తడి మోజు శిలా పూర్టిక .. అసమ మహా ద్రవంలో ఓలలాడే శ్వాస నీరుల గడ్డ.. తాను చూసే ఉంటుంది.. చూడాలని అనుకొంటుంది.. వెనకపడ్డ అసహన తీరిక.. తెల్ల రవ్వల కన్ను.. కొంచం వేరే దగ్గరలో ఉండిపోయిన కథాసారం తట్టి లేపాక .. సరిపోలని విపరీతంలో చిదిమి పెట్టిన ఛాయా మోళన .. రోష తాయ .. పడిగాపులు పది తోచిన నిద్ర పూర్తుల మొవ్వు.. తీయత రాద్ధాతంలా ఉండిపోయిన మన్నికల నడక.. తల బరువు కొండ..ఎవరో పాతి పెట్టి తప్పుకొంటారు. అక్కడ చేతుల్లోనే .. తడబాటు నిరాపులని వడపోసి ధ్వని గదుల్లో వంటి ఇంటిని సర్ది మునుగుతారు.

మహా ద్రవ నిద్ర తదనలోని మొదలుకాని చిత్ర శాల పునాదిని నాకిచ్చి.. కొత్త హద్దులే నిర్వేద చీలికలో తడిచిన విశ్వ జుగుప్స... తమపరి వివిధాలపై గురి తప్పిన ముప్పుని ఇంకిస్తూ .. ఉపరితలంలో పోటుపెట్టిన పోతలతో కదిలించే నా నిద్ర నిర్ణయ సాగాలని అరగదీసి తోడులేని ఊరిలో ఇగిరిపోయిన గోడలు. పరిమళ గగ్గరలో శేఖరి తన వేలకొసలు ముంచిన స్లాస తీరుల నిస్త్యాన సరిపోయి ... ఐనా పెద్దదైన ఆరాయ సాధ్యత .. కంటి తీర్ద రధాన్ని కప్పిన ముంచిన గాల్పు తీవ్రంలో ఒడిసిపెట్టిన మిగతా గొంతులు పూనకం తో చెలరేగే ఒక ప్రధమ తీరుల విగ్రహ తీర్మాన లక్ష్యత వణుకుతూ.. గురి పెట్టిన బీటలు ... ఏడు పొడుగుల నిద్ర పొడి..

కొంచెం తను పక్కకి జరిగి ఇదంతా ఓ నిద్ర లేని కంగారు కదాని ? నిలదీస్తూ .. హోరెత్తిన సరి జాగ్రత్తల కత్తిపోతలు.. నరికిన ఉమ్మడి ఉనికిని జోడిస్తూ ఆ గదిని ఇమ్మని అడుగుతాను. అక్కడ చాలా మాటలు గోడలకి వేలాడుతూ ఉన్నాయి.. తేరుకోలేని నిద్ర వసతి తీర్మానం అడుగంటిన తొందరలో .. ఒరిగిపోయిన విపత్తు మోతాదుల కఠినతని మెత్తుతూ.. లిపి మూర్చనల చంద్ర ఆవర్తనలో పడి కుర్చీలు తేలికపాటి

ఆవలింత మధ్యలోనే సైగ చేస్తాయి.. తరమ్యనా విలాస నిబ్బరంతో ఏక శృయాస .. ఛేదన స్థిత్యంజర ... పరిమళ గాత్రంలో శేఖర నిస్త్యాన...

.గర్వ నిద్ర మాఘాణీలు ,,, అర్థ దీప స్వపరిమితం... తోడు తెచ్చిన కత్తి సంచీని బయట పెట్టి నటనలని ... పైకి వేదిక జాడించిన ఇరుకు ఇసుక బొమ్మలపోతని సడలించిన అపార భూమిలో పోలికలతో ... అప్పగించిన నిండు రాల్పులతో దేహ సగం ... పిడికిలి బిగించిన దృష్టి పూనకాలే మరోసారి వెడల్పు మాటలని తోడు పెట్టారు. చెమట ధనుస్సులా ఎక్కుపెట్టిన ... లిపి తవ్వకాలతో .. ఇంకిపోయిన శకున దీపాలతో తోడు పెట్టిన గదిలో పొగ సవ్వడిని చెవిలో ఆర్పుకొన్న శిఖర ముడులు... గరళ జోల అరిగిపోయిన పాట తోనే దీప ముడిని బిగించిన గది .. మాటల సొజ్జని వడపోయలేక తప్పుకొని.. లోపల లోపలే నవ్వుకొంటుంది.. ఎవరూ చూడలేదని తన అనుమానమే.. కానీ సగం కాదు.. సగం అవును ... ఎలా చెప్పుకోవాలి.. విడిపోవాలి..

సరి లేని నిద్ర దర్శన ముఖాలతో తిరిగే వీధుల్లో .. కనీ కబడని చీకటి మోసిన తిరుగు అలసటతో ఊరేగే చిత్ర నిందలు గాలించినా గడువు.. ఒకే సాధన లోని సాధీకృత మన్నికని దాటించి పోయే భరోసాలాతో .. మూర్తీవు ఊరేగే పెళ్లి ఓడలు.. అటూ .. ఇటూ లేని కంగారు.. తేలినవి.. కాలినవి.. కూలినవి.. వదిలేసి..

గర్భ మంత్రం తెలియని ఎదురుదాడితో కదిలే విశ్వ జుగువులా అంటిపెట్టుకొన్న నీరుకొండ కాళ్లపై కూలుతూ .. సమయ వికర్ష వెలిగిన గురుత్వ మాయల వరం ఊరేగి.. అంతా కలిపి ఊడిపోయిన కళ్ళతో కూలబడిన పగటి రేవు.. కొంచెం గాలి కదలించిన ఊహతని మరిగించి తాగుతూ వాళ్ళు చేరుకొంటారు.. మాట తప్పి అటు పోయిన జాగ్రత్త కట్టిన ఇంట్లోకే చేరతారు..

ఇక్కడ మృత్యువు లేదా ? అని.. పడక గదిని అలంకరించేవారితో అంటే.. ఆ పునరపి చర్యలకేగా .. ఈ కార్యం..అంటారు.. సిగ్గు చీకటిలో కలిసాక దీపం వెలిగిస్తారు.. పెదాల మాదక సముదాయంలో దేహం ఓ నీటి చుక్కాగా మారి ఆవిరై..

అవునని తెలిపే నెలల ఘాటు సంపద.. గర్భ విలీనంలో పురుష జాగీరు .. ఓడించి పెట్టుకొన్న దేహ తీరులు.. కొన్ని అగచాట్లని వడపోసిన పోలికల ఎత్తు గడువులు.. రీతులు.. సాధ్వ తమంతం.. ఎండిపోసిన సముద్రాల కంటి కవ్వింపు.. కలల వెసులుబాటులేని దీర్ఘ ముడి ముప్పిర చలన గుంభనలో ఓడే .. చుక్కల గుమ్మం.. పోటుపెట్టే రుతు పోకడలు.. అలసత నిద్ర కాట్లతో తురిమిన గోడలు.. చిన్న గూడా కూరి నోటితో అరుపులు.. గోటి పంటలు.. మాట వెలిసి పోయిన మెతక మాటలు.. లొంగిపోని శరీరసారం చిక్కబడి.. పోసుకున్న నిర్లిప్త యావళిత తోడు తెచ్చుకున్న మంగళ ధూళి.. పెదాలని వడపోసి.. గొంతు కాల్చిన రంగుల గుట్టలో స్మశానపు దారుల పక్కాగా పెళ్లి ఓడలు తప్పిపోయిన మోసపు వర్ణాలు.. వెలిసిపోయిన కలలతో నిద్ర లేని కంగారు. ఇంకా ఎందుకు అలా పట్టుకు వేలాడటం.. అటు నుంచి .. పెళ్లి ఓడలు బయలుదేరాయి. సమాధి మడుగులని తవ్విన ఆ చోటులేని చోటులోని.. సమాధిని కొంచెం చెమ్మతోనే మూటగట్టారు.

3త్రిపుర ముడుల మో ;

జుగుప్స .. పాము నుంచి ఒలిచిన చర్మ పట్టీలు చాతీకి బిగించినట్లు.. నులి కేక .. దేహ చెమ్మ మునకేసిన దీపం నుంచి మాసి కమ్మిన చూపు.. ఇదంతా ఖాళీగా ఉండిపొమ్మని .. ఆ పై వాన జాడీని దేహంతో అంటుకట్టిన .. తను మాత్రం అక్కడ నిద్ర పోవడానికి ఒప్పుకోదు... చూపు పెరుగుతూనే .. ఎదురు వీధంతా చీకటి కమ్ముకొంది.. హద్దు ఎలానూ కొత్త మోతాదుల కన్నుని తాగి సమస్యని అందుకోదు. ప్రశ్నని అలా వదిలేయడమెందుకు... ఉండనీ .. నీ లోపల అంటాను నేను.

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డప్పుడు ... తను పిలిచిన కలలో నిద్ర లేని కంగారుని తగలబెట్టి .. కథలో ఉండిపోయిన దుఃఖ ముద్రని పట్టుకొని ... తననుంచి నేను నా నుంచి తను మోసగించుకొన్నాం. పదే పదే ఎవరో వస్తారని చెప్పుకొంటూనే .. నటించడం మర్చిపోక .. కలిసి గడపడం మర్చి పోయాం.. స్వలాప శిధిలం.. గుజ్జు చిలికిన నీటి సుడిలో కొట్టుకు పోయిన శ్వాస నిర్మాణాలు .. వదిలించుకొని.. కొంచెం ఆయాస చెమటని అడ్డుకొని ఊరేగాం...

అతనొక మాయని పుట్టించిన శరీరంలా పొడుగ్గా మారి.. అంత దూరంలోని సీసాని ఆదుకొని విసిరాకా .. లోపలి అడుగుతాడు... నీకా చప్పుడు వినిపించిందా? అని..

లోపల నుంచి ఏ సమాధానమూ రాదూ.. అతను ఇంకొంచెం గొంతు పెంచి అడుగుతాడు..

లోపలనుంచి నవ్వు.. గాజుల శబ్ధం పోటీ పడీ మరి .. వినిపిస్తాయి..

కదలికనే ఒడిసిపెట్టి.. వాటర్ బాటిల్ లో తెచ్చుకొన్న మధు ద్రవం పోసుకొని ఎదుటివాడు తాగి .. సోలిపోతాడు..

లోపలి నుంచి ఈసారి బాటిల్ పగిలిన శబ్ధం ఇంకా గట్టిగా వినిపిస్తుంది.. అతను కొంచెం విసుగు.. అంతలోనే సిగ్గు జార్చిన నవ్వుతో లేచి తూలుతూ .. అక్కడే సోఫాలో నిద్రపోతాడు.

కొన్ని నిర్ణయాల అర్ధ వంకర యాత్రని కదిలిస్తూ .. పోలికలేని విశ్వ నిరూప సగంలో అడుగుని లేపి .. కాస్త తగువుపడే... నిద్ర విపత్తుని కాదని.. రక్త మాత్రలు మింగి .. కాదన్నా ఊరుకొని విరగపాటు.. అక్కడే ఆగని చంచార్య వికర్ష.. ధ్రువోపా నిండని మోగించే స్థితి కలయంలో తేలియాడే ముఖాల సంతర్ప నాభీచేలన .. మప్పిన గంటికని నూరి.. నూరి మాయం చేసిన చేతులు తిరిగి ఏడుస్తూ.. బయలుదేరిన పెళ్లి ఓడలు .. తగలబడి గొంతులోని కినుక చుట్టిన నగర ప్రవేశ.. తల వెనక్కి దువ్వి.. కళ్ళలో జార్చుకొన్న నిద్ర మూకల సాంబ్రాణీ తలపాదుని రెప్పలకి చేర్చి .. కథలో ఊరికినే పైకి చేరుతారు.

ఆడపాప అద్దంలో స్త్రీగా మారి .. నిండు బొట్టుని కప్పుకొని లోపలి చేర్చి ఏడుస్తుంది.  ఇది మో చెప్పిన మాట

9 సమయ సేకరుడు;

ఆ రైలుకి ఎప్పటికీ టైం అవ్వదు.. పెద్ధ నిద్రని వదిలి ఆ నదిలోనే ఎవరి కోసమో చూస్తూ ఉండిపోతుంది.. తనకి కొన్ని కొలతలు .. మాటలు .. దూరాలు.. ఎత్తులు అన్నీ వదిలి మరెక్కడో దీవిలో తన శరీరం వదిలి పెడుతుంది.. కానీ ఎవరూ ఆ టైం చెప్పలేకపోతారు.

తను మిగిలి .. చెమ్మ మరకని ధూళితో నింపి .. కదలని ముహూర్త దాపుల్లో పగలబడిన దాహపు సత్తువని అప్పగించి ... అక్కడే దారి కాచిన మెత్తని సత్య దీర్ఘాల వెల్లువలో కొట్టుకుపోయి .. ఋణం తీర్చుకోలేని అవసతః మునకలపై కదిలే దీపమోడుని సరి చేసి .. కొంత అలసటని సవరించిన శ్వాసతో తీరికగా నవ్వుతారు.

సేకరణ ఓ మృత్యు భయం లేని చోటునుంచి జరగాలని సెహెప్పినప్పుడు అతను గోళమంతా తిరిగి అతని పాదాలపై పడి నాకర్ధమైంది అంటాడు.. ఎదుటి రూపం వణికి పోతూ.. ఈ సృష్టి దిశాని మనం పట్టుకోలేం.. నీ నిమిత్తం దానికి అంతగా అవసరం లేదు..

సరిచేసి మృత్యు ధార కురిసే చోటు ఎవరికీ తెలియదు. ఒకవేళ తెలుసుకొన్న చెప్పడానికి తెరిగి రావడం ఉండదు.. వెనక గుమ్మం లేని ఇల్లు .. సాధ్య ముద్రలు లేని గాలి.. ఊపిరి ముఖాలు లేని  కొండా.. దరిచేర్చుకొని నవ్వే నల్ల విగ్రహాలు.. అంతే..

గుడి సేవకి; వాడు నిద్రపోవడం చూడలేదు.. ఎప్పుడూ ఏదో పోగొట్టుకొన్న వాడిలా అటు .. ఇటుకదులుతూ .. రాస్తూ .. గీస్తూ ఉంటాడు.. ఆ రెప్పలని చాలాసార్లు ముట్టుకొని చూసాను .. చల్లగానే ఉంటాయి.. అదెలా సాధ్యమో అర్ధం కాదు.. చాలా విసుగు .. కోపం తెప్పించినా .. ఎందుకో వదలడం వీలుకాలేదు .. ఇప్పటికీ ...

5 ధన్వంతరి .. ;

వాడు నిద్రపోయాక వాడి కలలోకి పోయి .. వైద్య నిర్వహణ అంతా నేనే చూసుకొంటాను.. తనేం కొత్తగా దృష్టిని మార్చుకొని నా కోసం రాడు.. ఎప్పుడూ కన్నెత్తైనా ఏ వైద్యశాలని చూడలేదు.. శాపిత నిద్రభూమిలో కళ్ళు తప్పించిన దేహ జల కప్పుకున్న నిరాశని నేను ఎప్పటికప్పుడు తుడిచి తనలో కలిపేసి తప్పుకొంటాను..

గడుసుతనం లేకుండా ఆరబెట్టుకొంటూ పోయిన ముంపులతో .. కథా సారం మెరుగు దిద్దిన కంటి సాంబ్రాణీ మోతలు తాగుతూ.. ఇంకా కొంచెం దీప వాహన నడకలతో కదిలే చంద్ర దర్శన మూర్తులు.. వీడిని ఎప్పటికప్పుడు పెట్టుకొంటూ ఉండాలి.. వదిలమా మరి దొరకడు. ..

**పెళ్లి ఒడల్లో నిద్ర లేని కంగారు..**

సమ పరిలయం .. పూర్తి కానీ రాశీ పూతలు .. అగ్గోలు ... తడిచిన నిద్ర చావిడలో ఊరుకో బెట్టిన విగ్రహాల పక్కాగా ... ఆవరించిన చిత్ర దశలని అడ్డుకొంటూ .. ఒక నడక .. తెల్లవారురుఘాము మునకలు దారిలో కదిలే ఆశలనే దాటి .. సరి చెయ్యని నిద్ర విపులత రంగుని ఊడ దీసారు. కలగబెట్టిన గుణాల తెర .. వలసత పోయిన నిద్ర ఊడల గుమ్మంలో పండిన ఉప సముద్ర దూరాలు.. కల్లోలాయ శృమన ఒరిపిడి.. మాగిన తుంపర ఒడి.. ఇదే కొంచెం కావాలని ఆగి .. చాటుగా చూస్తున్న వాళ్ళకి కత్తి నూరే క్లైంని ఇవ్వడం. కొంచెం దగ్గరైనప్పుడు తాను నల్లగానే కనిపించి.. అథలోని గోడ చాటులోంచి.. ఓ కన్నుని దిగ్గొట్టి పైకి మాత్రం ఏం తెలియనట్లు గాలి ముగ్గుని కడుగుతుంది.

జార్చి సరి చేసుకొన్న గర్భాలు ఊగి.. స్మర చీకటిలో వాలిన కన్నుని పట్టుకొని .. వివక్ష తీరాలని.. కథన మూర్తుల నిమజ్జనినీ కలిపి.. కూలదోసుకున్న సముద్ర పర్వతాలపై ఊరేగే నిద్ర గతాలని కలిపి.. విడదీసి .. కెరటాల తమకంతో పగిలి.. విసిరినా దేహ ఉరుముల ముట్టడిని కలిపి చుట్టి.. పట్టుకొన్న దేహకొండల నిరూప ధూపమాన్నీ పిండి.. ఆశ్రిత రెప్పలా గుబులుని వడపోసి.. తనకి దగ్గరా .. దూరం కానీ అనుమానంలో తప్పిపోతూ.. ముసుగేసి ఏడ్చినా నురుగులో.. ఆవిరి కట్లని ఊడదీసుకొన్న చీకటి సన్నని వెక్కిళ్ళతో దగ్గరై.. కంటికి దొరకని నిషా దొంతర్ల కంటి మీగడని .. చిలికి.. మరిగించి.. వడపోసి .. మృత్యువుకి దగ్గరగా సిద్ధం చేసాక .. ఊరుకొని విఫల ముద్ర పగిలిచిన కథలతో చెలరేగి ఏడుస్తూ ... మరింత పగలు కావాలని అరుస్తారు..

నిద్రని అతికించిన కంటి కునుకులోని రేగిన నలుసు .. అప్పటిదే వాన .. తన చీరలోంచి బయటపడ్డ .. తెల్ల పొద్దుల గొడుగు.. ఆ అర్ధరాత్రి.. పెద్ద మడుగులో .. పాటని తాగి సొమ్మసిల్లింది. దేహ గుర్రు .. తడిపొత గుణ భుజాలు.. రాగిడిన మోతాదుల చిత్ర జాలంలో పడి కొట్టుకునే .. దేహ మోపుల పడవని ఈదుకొంటూ.. దీవి చేర్చిన సాయంత్ర కలబాటునే వాళ్ళు వెనకనే ఊపి .. ఎత్తి కూర్చిన రంగు కూజాలో చెయ్యి... తనప్పటికీ సిద్ధంగానే ఉన్నది.. పెద్ద కానుకలని అడగలేదు.. బయటనే ఉండిపోలేదు.. సిగ్గుని బోర్లించి పైకి పడగానే విప్పి చూసుకోలేదు.. ధ్వని పరిధిని దాటించే .. ఉపరి రక్షని కాదని రెండోసారి వాళ్ళు దీపం కడిగి వెలగలేదంటారు.. నేను అక్కడనే.. చిందేసిన వాన కీడుని సరిచేసి గుక్క పెడతాను..

తనప్పటికీ సిద్ధంగానే ఉన్నది.. పెద్ద కానుకలని అడగలేదు.. బయటనే ఉండిపోలేదు.. సిగ్గుని బోర్లించి పైకి పడగానే విప్పి చూసుకోలేదు.. ధ్వని పరిధిని దాటించే .. ఉపరి రక్షని కాదని రెండోసారి వాళ్ళు దీపం కడిగి వెలగలేదంటారు.. నేను అక్కడనే.. చిందేసిన వాన కీడుని సరిచేసి గుక్క పెడతాను.. కొంచెం సమయం ఇలానే అడ్డుపడి పైకి మైకం కమ్మిన దేహ నిరీక్షని ముద్దా చేసి కంటిలో రాల్చుకున్న శిఖర నిద్రని కౌగలించుకొని.. ఇక చాల్లే అంటుంది.. ఉడకబెట్టిన భయాలు.. కీడు జల్లించిన నిద్ర తూగులు .. వెలిసి పోయిన ఓ మొస్తరు కాలనీ వాళ్ళు పలకరించి రంగు మార్చేశారు.

సమాధార భూమి ముద్రాలని కడుగుతూ.. ఇంకిపోయిన ఆశ్రిత ఘాములని దాటిస్తూ .. కొంచెం వీలుచూసుకొని నమిలే చీకటి బిగుంపుని సరి చెయ్యక తన గాలి ముంపులోని జోడింపు.. త్వరపడడానికి లేని హద్దు.. చోటులోని అప్పగింతలతో తడిచిన నాలుగు తంత్రుల వేడి గదిలో ఊరిపోయింది ఆవిరి పట్టు.. లేవదీసుకొన్న మోతూదుల ముడి కంపన .. చెలరేగిన విశ్వసాధన తో కూలిపోయిన దూరాల లోయ.. మరిన్ని కొండలు... సరళ ధ్వనితో మొత్తుకున్నాననే ... సూత్రంతో గుచ్చిపోయిన పూరక చీకటి మళ్ళింతలు ... స్వయాల ఆర్ద్రతని పట్టించే కెరటాలని పట్టి తెచ్చిన... పగల గొట్టిన ... హోరుని మింగే స్వలన తాడన పోత పెట్టిన పిసుగుడు వెసులుబాటు.

కంగారు పడినప్పుడు రాలిన ధూళి నడకలతో.. తోడుకొన్న జహిత ముగ్గాల కంటి కునుకుని కలిపి పొగ పెట్టిన మంచు వాకిలిలో నీళ్లు నిండి.. శ్రమ విభ్రమ మరకాల వికార ముఖాన్ని.. తీర్చి.. అక్కడే గట్టు కూల్చిన నిర్వాణ ముద్రల పోలికని ఒరిగించి.. మసిలినా వదలని దేహ రేఖని మార్చి .. తుడుచుకొన్న మంగళ

వర్తనలో వడపోసిన మత్తుని సరిచేసి .. చిక్కగా వడపోసిన చెమట దోసిలిలో కాల్చిన నుదుటిని చదివే ఉలిక్కిపాటుతో మీదకి దూకే తాను మరో మాటని జోడిస్తుంది.

సమాధార భూమి ముద్రాలని కడుగుతూ.. ఇంకిపోయిన ఆశ్రిత ఝాములని దాటిస్తూ .. కొంచెం వీలుచూసుకొని నమిలే చీకటి బిగువుని సరి చెయ్యక తన గాలి ముంపులోని జోడింపు.. పెళ్లి ఒడలు .. ధ్యాన మోకారంలోని పెద్ద గొడుగు చలన శాపాలు.. అనుకోక ముందే .. అంతా సరిపలేదనుకొన్న .. ఇంతకు మించి ఏం చేయలేమని.. వర్ణ స్తలాయతా .. నీటి బొంగురు కుడితిలో మీద విరిగిన పోటు .. కొంచెం ఇక్కడ తీరిక చేసుకొని చిక్కుకొంటారు. కలివిడి వీధిలో సూర్య స్తంబాలు పాతిపెడుతూ.. జుగుప్సగా ఉమ్మిడి రెప్పలా చీకటి తొడుగు.. అలాంప గతి మూర్చనలు.. చింది నిద్ర వారధిలోకి చొచ్చుకొని వచ్చిన ముద్ర జాగారాల తోడుని విప్పుకొంటూ దేహ పోలికని మార్చి పెట్టుకున్న మాటలు..

## సరి చెయ్యని గతి మండలం .. దీర్ఘ భూమి అలక .. తోడిపోతలు

కులాసా నీరుని వదిలిన గాజు సీసాల్లో .. రొమ్ము సావళించిన శ్వాస ధనులు.. పెద్ద రాద్ధాంతాలు.. సగాలు దులిపిన మాదక సంశోద .. మెలికలు తిరిగిన నిద్ర హెూరు.. ఎక్కి రాల్చిన నడక గుట్టు.. ముడిచిన కన్ను.. కలిపి చేసుకున్న దారి రాతలు.. రోత పెట్టే కథన మూర్తుల కల్లోలం.. ఇంటి ముందు కూలిన చెట్టు.. నిండిన నది.. ఊరిన కొండ .. దాహ చెలమ నింపుకున్న శరీర రక్షలు.. విడదీసి కట్టుకొన్న వంతెనలు.. పొగల మాటలు జేవురించిన హాలులో విరిగిన కుర్చీ

ముద్దని చుట్టి సరి చెయ్యని గతి మండలం .. పల్చని దేహ మంథనిలో ఊరేగే విగ్రహం.. సగాలు దులిపిన మాదక సంశోద .. మెలికలు తిరిగిన నిద్ర హెూరు.. ఎక్కి రాల్చిన నడక గుట్టు.. ముడిచిన కన్ను.. కలిపి చేసుకున్న దారి రాతలు.. రోత పెట్టే కథన మూర్తుల కల్లోలం.. సమయ స్కలిత కూరుకు పోయిన నిల్లోల ముంపులో .. నీరు కాల్చిన దోసిలి పొడిని అరగదీసి .. నిద్ర సంచయ ముసురుని కప్పే అపక్షేమ మంతనాలు కలిపి పెట్టుకొన్న జేర్చి .. కళావిలయంలో ఊగిన చేతుల కౌగిలి.. బిగించిన శ్వాస నానిన చూపు..

ఊరు మారిపోయి.. నిద్ర కన్ను వాచిపోయి .. శిధిల ముడులు వదులై.. కల తీరికలు కప్పుకున్న నిద్ర ఊతాన్ని పీల్చి.. మడి పెట్టుకొన్న గోడల్లో వంతెన ఊడదీసుకొన్న దూర నటనలు.. పేజీలు.. ఒంటరి మూటల కన్ను .. దులిపిన ముహూర్త కథలు.. వెలిగిన గ్లాసులు.. ఇప్పటికిప్పుడు ఏ అనుమానాలు లేని చీకటి వెలిసిపోతూ .. సవరించలేని శ్వాస దట్టమై .. కదిలే నీటిగతిని చేర్చి ఒడిపోయినా నిరాకార సంధి సూత్రం కాదని ఊసుని చేర్చి .. ఆనక కూలిన గుడి ముందే నలత పడ్డ దేహం .. అనుకోకుండా విగ్రహమై..

తీరికల కల్చివేత ..కంగారుని ఊడ దీసుకొని .. చప్పుడు లేని ఇక నిగ్రహంలో పోరుపెట్టిన పై యేరు.. ఉంచిపోయిన ఇంట్లో.. గాలి మోసిన చీకటి తడిచిన గోడలని తాగి.. ఆ పడక గదికి చెప్పకుండా రంగు మార్చానని దీర్ఘ భూమి అలక.. మృత్యు ధీర కనిపాయినా ఆగని ఆ వలయంలో .. వణికి చేరదీసారు.. అంతా మామూలుగానే జరుగుతుంది.. కలిపి పెట్టుకొన్న గోడల్లో తీర్చి.. చూన్చుకోన్న నిద్ర పరదాలు.. దుప్పట్లు..

నిర్మాన ఆవరించిన దండన పూతలు.. అలవాట్లు.. గది నిందలు.. ఆవేశాలు.. అగచాట్లు.. నిలువగతి మోసుకొన్న చీకటి ఆనుపానులు .. వేలాది జరుపుకున్న జోడింపులు.. ఒంద్రించి తీర్చిన నటనలు.. గాలి వార్తలు.. కథలు మోసుకున్న సంకెల గూడు.. తలపాటు.. నిలువరించిన కాంతిని ధూళి రాల్చి .. పగగా ఉండిపోయిన మునకల మట్టిబొమ్మలు.. పేర్చుకొన్న చీకటి తర్జుమాల బట్ట.. బిగుతు రవికెలు.. ఒలిచి పెట్టిన నీటి కుండలు.. ఆవిరి కూల్చిన నిద్ర మూర్తులు.. కథ మార్చిన పెద్ద నోరుల కలయిక తడిపి.. ముసుగేసిన గుమ్మాల రాజీపై ఊరుకున్నా వినని మగత మన్నింపులు..

ఖాళీ కుండలు.. విరిగిన నిచ్చెనలు.. కాలిన పాత వైర్లు.. పుచ్చిపోయిన తలుపులు.. మాట తేరుకొని ఆ దూరంలో నెత్తిన మోసుకొనే చరణ మునక ఉండిపోయింది.. అంతా తానే సర్దుకొంది.. లోపాలకి రావొద్దని కోప్పడి.. దూరంలో చూస్తుంది.. తాను తేలాసాడని గోల పెట్టింది.. అంటుపోసిన దాహభూమిలో వేరుకాని నిద్ర రీతులని సరి చేసి.. కొంచెం గారడీ ముడులని వెలిగించి .. మాటు వేసిన కన్నుతో కలలకి జేర్చి పెట్టిన గోడలని వదలగొట్టిన ముఖాలతో వీధి సరిచేసుకొంటారు.

దేహ మిశ్రమ అవ్యయాల శూన్య కత్తెర .. ఇంకా కొంచెం పొడి బావుల ఇసుక .. మాట గడ్డకట్టిన ఇంటిలో .. దీప సాయాలు లేని చర్యలని పట్టుకొని .. ఇరికించిన దేహ ముద్రలు కడిగిన నొప్పితో .. తీరుబడిగా ఉండిపోయిన పగటి గుమ్మం లో సాగిలపడ్డ శరీరం కూర్చిన వడపోత ముడుల కలవరం.. దాటిపోయినా వీడని రంగుల ముసుగుతో .. తీర్చిన నిద్రలే చాలని .. బక్కగా తన కథల నిద్ర ఊపుని సరిచెయ్యలేని అలమరించే మూర్తుల వేడుక .. నిండిన భయ రాత్రులు కదిలే ఊరి కథనాల పట్టు రాతలు తుడిచినా పోనీయని రష్మీముంపులు. ఆగదాయక నిర్మాణ గతులు.. నిలువు భావులు..

మెత్తని విలాస మిఖాల్లోకి చెమ్మరించిన పేజీలని ఒత్తి .. దులిపిన నిద్ర .. ఇక్కడే తను రెండో తాళం వదిలేసుకొంది.. దేహ తమతత తెలియని నిద్ర ఊర్పుని చప్పరించింది.. కన్ను చిట్లిన శరీర మూర్తుల కథని జోడించి పిలిచి గదుల మధ్య తీరికని కట్టి ,, తుడిచినా హోరు గాలిలో పొగైన బొమ్మలని కాల్చి చితిని తాగుతుంది. వెనక్కి విరుచుకుపడి కలలోకి వెళ్ళింది.

6.నాలుగు ముఖాల ఒంటరి.. ఆవేశ ద్వీపం.. కొత్త పేజీల హత్య

చలన ప్రేమికుడి రెండో కాన్పు.. అక్కడే ఆ ప్రసవ దీవి.. సముద్రాన్ని కాదని.. తన ఎగిరే నిద్ర చూలుని తెంపి.. నాలుగు ముఖాల ఒంటరిగా మిగులుతుంది. మరోసారి చెప్పడానికి ఏమీ లేదు. ఆవేశ ద్వీపం చెల్లా చెదురైనా హద్దులే బైటనే ఉన్న .. ఖాళీ విగ్రహాల ముట్టడి ని ఉడికించి రెండో సమయంలో ఊరేగుతుంది. అగామయ నిద్ర ధర్షితాలు వెంటాడి .. వెంటాడి.. కదిలిక లేని సృష్టి కాన్పుని దుప్పటిలో ఊరేగించి..పెచ్రేగుతున్న నిద్ర దర్శనాల పోలికలని అతికించి.. ఇక్కడే కాస్త ఆగమని .. రెండో సూర్య నిద్రలో కదలికనే మూసేస్తూ.. కదిలే విశ్వ చలన మూర్తులతో కథ విన్నానంటుంది.. అంది ఒక హెచ్చరికని తనకి ముందే తెల్సు అంటుంది. ఐనా ఏం జరుగుతుందో చూద్దామని...

ఆ నాటు పడవ అప్పుడే ఆగింది.. కొత్త పేజీల హత్యని కాదని .. కొంచెం నలత పడ్డ కంటిలో.. నొప్పి.. ఇంకా ఎవరూ అదే యేసుని చెప్పుకోరు..చలన ముట్టడిని రాల్చిన దుఃఖ తమరతని ఒడిసిపెట్టి లోపలి ముంచుతారు. చెట్టుని తాపీగా తాగి సొమ్మసిల్లిన పడవని చూసి మీదకి దూకినా.. దగ్గరకి చేరనివ్వని కెరటాలతో ఇరుక్కొని .. తడబాటు ముంపుల జోడింపుని కనిపెట్టి.. ఆత్ర తమక ఊడలతో అల్లుకు పోయిన నిద్ర తూగుని వడపోసి.. ఆ లోపలి చీకటి నూగుని అరగదీసి.. కాస్త వీలుకాని ఒత్తిడి మోసాలని గురిపెట్టి .. తను వద్దనుకున్నా గది నన్ను చూడ మంటోంది.

అయస్కాంత జాలన మింగేసిన ధ్వని భావి.. ఆ పక్కాగా తోడే చేద .. డొక్కా తాడు పురిపెట్టిన గొంతులు బొంగురు జలన .. తడి పొలమార్పు పంటతో.. దేహ చిలుముని నలిపి... నలిపే నలిపి.. దుక్కు తీసిన చెమట పక్కాగా .. శరీర పెట్టెలో దాచిపెట్టిన నిఘా మూర్తుల కన్నెర్ర తీరులు.. కథల కూర్పు.. నాలుగు కొత్త పేజీలతో ఇది ఎప్పటికీ ఇలాగే ఉండాలని నేను అనుకోలేదు.. తనతో ఇలా మొదలుపెట్టానో లేదో .. మరో అనర్ధ చకిత విసుగుని జల్లించి నిద్ర పొరల ఇసుక కలతని ఆర్పి ఆర్పక .. కొంచెం కలబెట్టిన నిద్ర మోడుని కత్తిరించి.. గడుసుగా పెద్ద కదిలికని దాటించి కొండ కాళ్ళ ముందు వాలుతుంది. అవి అప్పటికి తడబాటు బొమ్మకళ్ళు.. ఊదర రొమ్ముల చిత్ర జాలిక .. ఉండిపోయిన వర్ణ కలిక .

ఇక స్వయాన .. కదిపి చెప్పుకొన్న చెవుల నిండుగా బరువై.. నీటిలోకి కూలుతూ... కల జోడించిన నడక తూలి.. అటు వేపు కుడి చేతి అందుకొనే ముందు.. దేహ తీరుని రంగుల్లో పండించి .. ఉనికిని తోసి పెట్టిన నోటితోనే ముడిపెట్టి.. విలోమ శిధిల మోజు.. ఇంతకీ తరగని చీకటి నీటి కెరటాల నడుము పట్టుకొని శ్వాస రెండో చరణం పాడుతుంది.. అక్కడే గడువు అడుగుతుంది.. నిశ్శేష కూర్పుల మెతక నడత .. అంతా తెలిసినట్లే.. సంచీని చేతిలోకి తీసుకొని.. కంటి ఊళల మన్నిక .. ఇసుక కెరటాల దీర్ఘ చిందుని .. సరిచేసే సాగిలపాటు. .. కుళ్లిపోయిన దేహ ఛాయలోని దుడుకు రంగుల పాట ...

నిలువెత్తు జాడ కుదిర్చిన నడక వెల్లువలు .. ఇరుక్కొన్న తీర్ధ బాగోగుల సర్దుబాటుతో కలబడి.. ఉనికి సత్తువని తిప్పి రాసి.. నిలదొక్కుకొని స్నాన చర్యల్లో అందిపోసుకున్న చీకటి మాటలు. ఒంటరి ద్వీపంలో ఆవేశ స్థలం ఎప్పటికీ తనది కాదు.. ఊరట లేని ఏక స్నానం .. అంత తొందరలోనూ మర్చిపోక వీలుకాని ఉనికి మోడుని తవ్వి .. దీర్ఘ చినుకు ఒరిపిడి నడకలా కునుకుని సర్ది.. సాధించిన నిప్పు పుట్టుకని తిరిగి

కలిపే రంగుల క్షేత్రంలో ఊరేగుతూ ఇంకిపోయిన దేహ తీరుని పట్టి చూపించి .. అలుముకొని తూగు గట్లు .. అప్పటిలా కాక తెంచుకున్న కొండలు. కాని అతను గుర్తుకు రావడం లేదనే అంటాడు. 1బెంగుళూరు బ్రహ్మ ;

వాడు ఎప్పుడూ నిజమే చెప్పాడు.. ఆ రోజు నేనే అనవసరంగా వాడి మీద అరిచాను.. అంతే ఆ రాత్రి పూట .. ఒక్కడే చేతక్ పై వెళ్ళిపోయాడు.. మూడు రోజులైనా రాలేదు... నేను ఆ మాహి నది దగ్గరే పడిగాపులు పడ్డాను. ఏ స్కూటర్ సౌండ్ విన్న వీడే అనుకొనే వాడిని.. కానీ జునిదారి .. ఆ గ్రామం వాళ్ళు.. నన్ను వివరాలు అడిగి .. ఫోటో తీసుకొని .. ఊరంతా జల్లెడ పట్టి.. చివరకి ... నన్ను వాడి దగ్గరకి తీసుకెళ్లారు.. నేను ఆశ్చర్యంతో నోటి మాట లేకుండా ఉండిపోయాను..

అడ్డుకొన్న కన్ను ,, చలన ఊళ మిడిసిపాటు.. కంటి సెగలో కాలే లావా గొంతు.. మాట ఇగిరిపోయిన దాహ తందనలో నాకు తప్పిన స్పృహ.. లేచే సరికి వాడి ఒడిలో ఉన్న ... నేనేం చూసాను.. పెద్దగా కాలుతున్న చితి.. వాడు మంటని ఎగదోస్తూ... ఒక్కసారిగా పెద్ద కర్రతో శవం తల మీద కొట్టాడు.. కపాల మోక్షం నాకు జరిగింది..

ఏంట్రా ఇది? అంటే... వాడు నన్ను సూటిగా అడిగాడు..

నేను ఎవరిని? అని..

` చేతక్ స్టార్ట్ కాలేదు.. ఊరివాళ్ల కారులో వాడిని రూంకి తెచ్చుకున్నాను.

జ్ఞత ఛాయల సందోహ నిద్రలోంచి కదిలే కలకి .. నిజమనే దుఃఖ తాండవ మెరుగులు పెడుతూ.. లోపల కదిలిన శ్వాస నిషామిత కౌగిలికి చేర్చుకున్న మృత్యువుని .. ముందే ఏ అనుభవం లేకుండా సాగనంపడం .. ఏదో తెలియకుండా ..తానే నిప్పుని మింగిన శిధిల జాతర విగ్రహం లా మెరుస్తూ.. మిరుమిట్లుగొల్పే గొంతుతో అరిచి.. దేహం లోపల అడ్డుపడుతూ .. దీర్ఘ సందూల మోగిన చీకటిలో ఇలా తప్పిపోవడం ఎంతవరకు అవసరం.. అది వాడి స్పృహలో లేదేమో..

7.ఒళ్ళు విరిచిన మధ్య రాత్రి .. చీకటి నిండు శాపాలు ఒడి .. వదిలేసినా రైలు పట్టాలు..

వదిలేసినా రైలు పట్టాలు..వెంటే వస్తాయి.. విలోల బాయ నిర్భయ దశమి కప్పి.. అటు రాలిపోయిన ముఖమే శత్రువుగా మారి అద్దాన్ని ఆక్రమిస్తుంది. ఇంకేం అనలేననే తన ఊపిరి పండిన సగం సత్తువతో సమయ రాపిడిని తోడు పెడతారు. తోడు పెట్టిన నిరాకార దీప నెమ్మి .. శ్వాసలో తిరిగి .. ఆవరించి పెట్టిన మాటకి జోడిస్తూ .. కదిలే నిరూప పడవ ఒడ్డుకి చేరాక .. లేదా చేరక ముందే తన పేరుని వినమంటుంది.

తోసి వదిలించుకొన్న మధ్య రాత్రి .. కలిపి పెట్టుకొన్న నిద్ర సాధనాల కవ్వింపు ముడుచుకొంటూ చలన సంకేత ఉడుపులు వదలగొట్టి .. కనపడని నిషా మూర్తుల చీకటికి వలవేసి ఒర్పుకి .. ముద్దకట్టిన వర్ష శాలలో పోటెత్తే దేహ నిర్మాణాలని కప్పి .. అంత దూరంలోనూ మసకబారిన చిత్ర లసలసని మునగబెట్టి .. ఆపసోప గతి ముఖాలని తొందర చేసి కప్పుతూ .. పైకి సర్దుకొంటారు. విసిగిన బరువుతో ఇంటిని వేలాడదీసాక గుక్క పెట్టి కదిలే నిరూప ముంపుల కినుకని .. ఏమార్చి చెప్పుకొన్న దేహ లీల .. సరిపోని మహా రాత్రి కదలికనే ఊపి.. కెరటాల మధ్యనే ఉన్న చెక్క పడవల దీవిని విడిచి.. అక్కడే ఆగి పోయిన శాపాల్ ఒడిలో విరిచిన మధ్య రాత్రి.

ఇక్కడా నీరు తప్పించిన దాహంలోకి దొరికి .. విశ్వ నిద్రలో ఊడిపోయిన రాత్రి కళ్ళలో పట్టుకొని ఈదుతూ.. సాయుజ్య శ్రమ మోసిన పదవులకి.. కెరటాలు దువ్వి .. లాల పోసి నిద్రపుచ్చాక .. రాత్రి గడుస్తూ .. తెలియని ఊపు రేఖల్లో మిగిలిన సిద్ధ జాతకి మోహరించిన కథనాల పట్టుని ఊపి.. ఆ పైకి చేరిన దీవుల మధ్య తలకిందులు మమేక తలలు కదులుతూ ఇంకో స్మర గతి కాల్చే చోటు.

రైలు పట్టాలు .. ఒళ్ళు విరిచి.. పొగ తాగిన పడవలు.. మంచం పై పడి .. కబురు పెట్టలేదని అలిగి.. సమాధి చూపుని వడపోసుకొని.. జనః గాథాలో శ్వాస చిత్రం .. వదిలిన రంగుల్లో చెలరేగి.. ఉన్నదే ఉందని.. లేనిదీ ఎలాగూ రాదని.. కప్పిన దేహ చిందుని మార్చి పెడుతూ.. గాలించినా విశ్వ శృతి సమయంన్ని వేలాడ దీసిన

చీకటితో సంధి చేసుకొన్న మృత్యువుల పెళ్లి. ఆ ఒడలో కదిలే కెరట స్థలాల నిద్రనే కాదని మరెవరో చూడక ముందే దూకేస్తారు.

అప్పటికది .. ఒళ్ళు మరిచిన అర్ధరాత్రి.. కొంచెం మాటని ఒడిసి పట్టుకొని .. కుంపటిని మోసి .. రెండో ఊపిరిలేని దారి కవ్వాన్ని చిలికి .. అంచులోని మెదిలే పొగని పీలుస్తారు.. ఇదే అదే కథన ముద్రలోని ఒంటరి బిగువులా వ్యతిరేక దీపం.. రెప్ప కప్పిన నిద్ర మోడులా ఉండే గర్భ సంధి.. ఉన్నప్పుడే కదిలింది. వసలత లేని దేహ నింపాలత కరిగి.. నురుగు చేరిన భయ తొందర సగం కాల్చిన నిద్ర సాగుల్లో నిండిపోతూ .. కలిపి పెట్టుకున్న దృశ్య చిత్రికల ఊసర గాథని గడ్డకట్టించే కలుస్తారు.. ఎంత వేడుకున్నా వినడానికి సిద్ధంగా లేరని తనతో చెప్పుకొంటారు.

తను తిరిగి వెనక నుంచి నవ్వినప్పుడు తెల్సింది ఏదో .. అదే నిద్ర ఋతువుని ఏమార్చి కదిలి .. ఎంగిలి చూసిన  చీకటి నిండు శాపాలు ఒడి ... అంతలోనే తప్పి చూయించుకొన్న విసుగుల గుర్రు.. శత్రు పలకరింపులు లేని దేహ నిండా.. కౌలిలో హుంకరించే దేహ చప్పుడు .. శరీరం తాగిన నిద్ర గదుల్లో కూలబడింది.

హనన శిథిల :

 తానొక శిథిల బొమ్మని మళ్ళీ చెక్కుతానని.. ఎందుకలా ?  కొత్తదే చెక్కితే ఏమవుతుందని నేను .. యిదంతా ఒక మయా గడపాలి మధ్యనే రోజూ సర్దుకున్న ముప్పులతో .. తిరగబడ్డ .. సన్నని ప్రతి చలన దుఃఖ మాల తొడిగిన గొంతు..

చిత్రం .. కొన్ని రోజులు నాకు పాట రాదు.. నేను చితిని కాగాలి ? అన్నాడు..

అంతా అయోమయంగా .. ఏం విన్నానో అర్థం కాక నించొని అలా ఉండిపోయాను. మిగతా తొందరలు ముసుగు పెట్టుకొని వానని తాగుతున్నాయి.

నాతో రావొద్దు .. తిరిగి వెళ్ళలేవని చెప్పాడు..

నాకు నీ పాట కావాలిగా? అన్నాను.

అదొక మట్టి అద్దుకున్న కన్ను ... చలన ఊళల మిడిసిపాటు.. కథని తరిమిన గొంతులోని తేట ఊట.. కదలదు.. కదలకుండానూ ఉండదు.

3త్రిపుర ముడుల మో

మొఘలాసరాయిలో హోటల్ రూమ్ అంటే ఒప్పుకోలేదు తను.. గొంతెత్తి పాడాలిగా ? అన్నాడు.. స్టేషన్ కి దగ్గరలోని ఓ పూరి గుడిసె .. ఎవరో తాగేసి పోయిన ఖాళీ బాటిల్స్ అన్నీ ఓ పక్కకి సర్ది.. అతని వేపు చూసాను.

స్త్రీ ని నేనెవరిని అడిగినపుడు.. పొగలు రేగుతున్న సముద్రాన్ని చూపించి.. అందులోని చీలుకొస్తున్నా పడవ.. దానిలో ఓ నిర్జీవ దేహంతో నేనే ...

అంటే .. ఇంకేదో అని నేను అడిగేలోపే తను లేదు. ఇంతే చెప్పి తను పాడుతున్నాడు.. శ్వాస సాయుజ్య మమైకంలోకి తొంగి చూస్తున్న అనుమాన పునాదుల ఒత్తిడిలోంచి.. అనుమతిలేని సృష్టి జీరలోకి తప్పిపోతున్న చింతన గాథగా తురిమిన సన్నాహా సమితి.. తను..

అప్పుడే మాకు సమయ సేకరుడు  ఎదురయ్యాడు .. ఎలా చెప్పాలి?

నేను తనకి .. ఇక ఎంతో సమయం ఇవ్వలేను.. సృష్టి చలన కారణాలకి నేను సేకరించిన సమయమంతా ఖర్చు ఐపోతుంది.. కొంచెం ఉడికించిన దేహ ముద్రలు .. పల్చని కలలని వడపోసి .. పైటనివదిలేసి దూకుతాయి..

మృత్యువు .. చలన పురుషుడి విశ్రాంతి కుదుపు.. దానినలా ఉండనివ్వలేమ్.. ఆపనూ లేం.. ఆ పాటలూ ఎప్పటికి పూర్తి కావు.. శ్వాసని సర్ది నేను వెళ్ళిపోవాలి..

టీ షాపులో కూర్చొని.. వాడి పర్మిషన్ తో   పైపుని వెలిగించినపుడు.. అక్కడికి ధన్వంతరి వచ్చాడు.. నేను చూసుకొంటాలే .. తను ఎక్కడికీ పోడు .. నేను శ్వాసని మరింత బలంగా పీల్చి.. టీ మరో కప్పు అడిగి.. నిజంగానా? అన్నాను.. తను కొత్త చీకటి పైకి లాగి.. అతనిని దానిపై పడుకో బెట్టి తీసుకెళ్ళిపోయి.. మర్నాడు నేను తనని ఎక్కడ కలవాలో చెప్పాడు.

9 సమయ సేకరుడు:

గత్యంతర దండనలోని మృత్యువు దాచిపెట్టుకున్న సరళ ధ్వని .. ఇంచుమించు దూరం జరిపిన లోలక సక్రమాలు ఊరుతూ.. దేహ భాగ్యతలోని కొన్ని శూన్య చలన మాత్రలు మింగిన ... వృత్త సంకెల ఊడ్చేసిన చీకటిని తడుముకొంటూ .. రుద్దుకున్న మూల ధాతు చిత్రాల కొండకి మెట్లని చెక్కుతూ.. అలవాలపు కీడుని జోడించే ముహూర్త సవ్వడికి కన్నుని పొదిగి .. అటుగా తప్పిపోయిన చలన ధ్వని ఒకింత హోరు పెడుతుంది..

వికార దర్శన పిడుగులు.. కొండలని కలిపి బిగించిన ఆనవేత్తల ధిక్కార త్రివిధ రాత్రంలో పడి తిరుగుతూ .. ఒకింత చలన కీలని మింగేసిన ఇప్పటి సమయాన్నే తిప్పి పెట్టి కిందనే మాట తీసుకొంటారు. అక్కడే ఆగి అరుస్తూ .. ఇదంతా కథా మిళనం .. అందిపోసుకున్న సమలయ కన్నెర్ర.. తవ్విపోతల నిడివి..

లోపలి నిద్రల చెరువులో కదలాడే చెట్ల పడవ.. బొమ్మళించిన కన్ను.. శ్వాస సవరించిన పాటని నుదిటిపైకి ఊది.. మసక పోటుతో నానబెట్టిన పొత్తిలి మొవ్వ .. ఇదంతా ఒక పారామితం.. నిండిన విశ్వ రక్షలోని జ్ఞాన వేదిక .. అక్కడనే ఆగిపోయిన నడకలా ఉండి .. కదిలే కలల మహా దర్శనకి .. మొదలైన రథం.

5 ధన్వంతరి .. ;

ఆపాయ సేకరణ .. కంటి తుది రాతలో కానుకని వదిలిపెట్టి.. యాంత్రిక మాయని లాగదీసిన నుదిటిలో పోరుపెడుతూ .. ఇంకిపోయిన ఆందోళన .. కలబడే సమాధి రంగుని .. వానలో తడిపి .. కొంచెం చలన ధృతిని సరిపెట్టిన అప్పగింత. ... పరామితం..కొట్టి చెప్పిన దేహ సంధిని ఎక్కుపెట్టే మృత్యు దీవి..

కొట్టి చెప్పిన దేహ సంధిని ఎక్కుపెట్టే మృత్యు దీవి.. ఊరస్థితా ఆనుపానులు.. కలబోతలు.. కట్టుకథలు.. అందిపోసుకున్న నిద్ర తమరింతలపై నింపి పెట్టుకొన్న ఆఘ్రాణ దొంతర్ల ఎండా.. ఛాయల తోపులో కలిపిపెట్టుకొన్న రహసిత దేహ చందన మూర్తి పోలికలని దాటి పైకి జరిగారు.

కొంచెం పాటని సాగదీసినపుడు .. కథన మృతిని కదిలించి కలపాలని మాట తీసుకున్నప్పుడు .. చంచర్ల నిజ్ఞారుణా వేహ్యతి .. పెద్దదైన దేహ కథన విస్మృతి ఒడిపోయి.. కీడు తలల నిద్ర దాపుల్లో .. కదిలిన శరీరాల వేడుకని కాదని ... కదిలే దేహ రంధి పమిటలు.. చెప్పీ చెప్పకుండా జారే బరువు.. కంటి అలత .. నలత కమ్మిన చీకటిలో తన గదిని మరొకరితో చూడలేను.. కప్పుకొని తప్పిపోయిన శిఖర మోతాదుల మంత్ర జపం.

నల్ల సముద్రంలో.. పడాలని ఊయలూగించి.. దీపపు పాలని తోడు పెట్టి ఊరేగే కాన్పు దీవి..

## కొత్త పేజీల ఆవేశ ద్వీపం ... నాలుగు ముఖాల హత్య

స్వమాయ తత్తారాలు .. ఇగిరిపోయిన నీరుదల ...దేహ అవమూర్ఛనలోని సంకెల వాగు .. రెండో కన్నులేని విపరీత చూపులు.. లోపల సర్దిపెట్టుకొన్న నటనల ధూపం కమ్మి .. అక్కడనే ఉండిపోయిన పోలికల సంతాప ముఖంలో దిద్దిన వంకీల నవ్వుని మిసిగించి.. కథలోకి తెరిచిన పేజీలు.. అదే అలాగే ఆగుతూ కొత్త పేజీల ఆవేశ ద్వీపం.. లోపల ఉండిపోయిన మొత్తుదుల కంటి క్షేత్రంలో ఉడికిన గుర్తులు.. మరి చెప్పుకోలేని దేహ చలన కంపన నిద్రని దాటిస్తూ అప్పటికే తప్పిపోయిన నాలుగు ముఖాల హత్య .. చేతక్ ఇంజిన్ చెక్క బండి లోపల గుర్రు పెట్టి ఏడుస్తుంది.. కథ మార్చుకోవడం చేతకాక దొర్లుతూ .. దీర్ఘ వెసులుబాటు కాని శరీర శూలాల చిక్కులు అడ్డం పడి .. పైకి చేర్చిన చెమట ధారలతో .. ఉబికిన హెచ్చరిక

సృష్టి కలతల్లో  పుట్టిన అయోమయం.. చిత్ర నిద్రల శిలని చెక్కి.. మరిగించిన టీ ని పోసాక తాగే గొంతు చప్పుడు.. ముద్దు దాచిన పేటికని .. తనకి తెచ్చి ఇమ్మని అడిగి .. ఆ శిలా అతనితో కలలో ఏదో చెబుతుంది.. దాని మారె ఆచూకీలేని దేహ బిలం ఊరేగించి సృష్టి ఆనవాళ్ళని కలిపి.. ఇగరబెట్టి.. పోతపోసి.. కలబెట్టి.. రుచి

చూసి.. చిటెక వేసి.. కన్ను కొట్టి.. చీకటికి గుర్తుగా ఓ బొట్టుని పెట్టి సాగనంపని తాను ముందే చెప్పింది.. నాకే అర్ధం కాక విసుగుతో ఉండిపోయాను.. ఇది కొంచెం దగ్గర చేసుకోవడానికి వీలులేని దేహ జారాలోని మునకలు.. బొడ్డుకోసిన కెరటాలు.. మూవాలు పూచిన చీకటి దుప్పట్లు.. పెద్ద ఊరు చెట్టు కింద నిండిన గాలితో .. పూనకం పట్టిన వాన.. ఆ పక్కాగా చిలుము పట్టిన వంతెన..

పొగ కారిన ఇల్లు.. దేహ సగం చెక్కిన బెంగతో శ్వాస దృష్టిని కదిలించే చీకటి పెకిలిస్తూ .. ఒక్కడుగు .. ముందుకు జారని ఇల్లు.. కిటికీలు పారబోసి మూల రాతలతో జ్ఞాన సంతకి చేరదీసుకున్న నిద్ర కథలు పైకి చేరి .. వీలు దొరకని మాటలతో పొద్దు మార్చేసిన ముఖాలు.. వినపడని వీధుల్లో తప్పిపోయి ... చూపుని మార్చుకొని వెంట వస్తామంటారు. సమయ స్నానం ఊరబెట్టిన నది.. పెద్ద గదిలో నిల్చొని వణికిపోతున్న సాధ్య దృష్టి శీతల ముద్రతో ఊరటాలేని గది..పాము తాకినా పాల కుండ..శ్వాస లలాటంలో ఒద్దికగా ఉండిపోయిన ఆనవాళ్ల కథనే తిరగరాశారు. అక్కడే దాహం నీరుని విడిచి.. చూపులోకి రమ్మని సొమ్మసిల్లుతుంది. కథ ఒక బంధన శిధిలాల ముట్టడి రేపిన ప్రశ్న .. కొంచెం వీలుచూసుకొని జవాబుగా నిద్రని కదిపి .. పైకి చేరుకొని పాటని పంచుకొంటుంది.

నీటి పొడి మాగిన కలనారం.. కథన మెట్ల ఆరడి .. పైకి కిందికి మార్చి తీసుకొన్న కిటికీ చాటులో .. లోపల పండిన వాసనా తాగుతూ.. ఇంకా చెప్పుకొని ఇంటి రుచి తాను గుప్పెట్లో దాచి కన్నుని పొడుస్తుంది. మాటకి ముందూ .. వెనకా లేదాని మందలిస్తూ .. ఒడిలో కనపడరు. సందర్భ సంధి తెలియని అసాధారణ నిద్ర క్రతువులో ఉంది .. ఒదిగి .. కూర్చో బెట్టిన రంగు తొట్టెలో .. ముంచి అద్దిన బొమ్మలన్నీ తనవే.. తాను ఏమైనా చేసుకొంటాననంటాడు.. నాకే ఎందుకో.. గొంతు దిగే అలసట లేక తూర్పు నిద్ర రాశుల్లో పడి .. మాట తప్పి తిరుగుతూ.. ఇంకెవరో తిట్టి వెళ్ళిపోతారు.. నాలుగు ముఖాలు.. మూడు యాత్రలూ.. రెండు పుట్టుకలో... ఒకే ఆత్మ సమ్మతి లేని తీర్ధ గోళం లో సుళ్ళు తిరిగే దుఃఖ విముఖ గతిని సవరించే.. శ్వాస సాగుల ఇసుక ముద్దాలలోంచి కురిసే పోలికలు.. ఆ పాడుబడ్డ ఇంటి నిండా శిల్పాలే..

కొత్త శిధిలాలు.. ఆవరించి పెట్టుకొన్న నిద్ర ఖాళీలు.. సరి చెయ్యని మసక మూర్తుల కలకలం లేని దేహ తీరుని పట్టి చేరుకొన్న చీకటి వసతికి .. రెప్ప సాగునీ అంటగట్టి .. సాధన నిర్గతి లేని కళోలింపు.. సాధ్యత పండిన చెమట రొమ్ము.. పాల పొంగులో జారిన నురుగు పొరల జాకీటుని బిగించి.. నలత కుమ్మిన సాగిలపాటులనో.. తీర్ధ గతి పట్టుకొన్న జోడింపు.. కొంత మాట మార్చిన అక్కడనే అలిసి కాదనలేని దేహ సొబగు ఊడ్చిన నాలుగు మూలాల కథ మోసిన నిద్ర బరువు రాతలు..

అవును అలాగే ఉంది.. కదలక నిద్ర దూరంలో ఆ దేహం అలాగే భయంతో ఉంది.. స్పృహలకి దూరంగా మిగిలిన వీధులు.. ఆ ఇంటిని అలాగే నింపి పిలుస్తున్నట్లుగా ఉంది.. తడిచిన కళ్ళలో గట్టు పట్టుకొన్న జారపు నడకతో దీర్ఘ చలన ముడిని వాదులు చేసినట్లుగా ఉంది..

అలా ఉండాలనే ఉందా? ఉండకూడదనుకొన్న ఉందా?

ఇదొక అనుమాన రజిత .. గర్భ పరికరం.. నిస్తేరేపపు మృత్యు ధారణ.. అక్కడే మిగిలిన ఆవేశ ద్వీపం.. మీదకి పట్టుకొన్న చలన మూర్తి కలవేళాపాటు.. నిజ నిర్ధార వెకిలింపు.. పొడవు గాలి..

అప్పటికే ఆ ఇంటిలో మూసినా కథల వెనక నాలుగు ముఖాలు.. ఓ దర్శన వెలిగించిన నిషాద దమనిక .. పోతూ పెట్టిన మునకల తోడు .. తోసుకొచ్చి కలిపేస్తూ ఆ పక్కాగా హత్య ..

ఇక్కడ కొంచెం తను .. కాగితాల లోపల గట్టిగ తాగించిన దృష్టిని ఊపుతూ ... నిశ్చయ మూర్తుల దాహ కీడుని ఒంపిన నిద్ర ద్రోహాల అంపకంలో .. పొడవైన దేహ నిర్జర గొంతులోని తాండవ అనుకృతిని కప్పిపెట్టుకొంటూ .. ఊడిపోయిన గుప్పెడు నీరు కొత్త మాటని పోతపోస్తుంది.. ఎవరు అతనిని గుర్తించక పోయిన గాలి సముద్రాలపై ఎగురుతాడు. విశ్వ సముదాయ మూర్ఛనలపై కదలాడే కలలని పట్టుకొని నేను కొంచెం అనుమతిలేని గదిలోకి దూరిపోయాను..

గుడి సేవకి;

తరలించిన దేహ భుజాలు బరువెక్కి ... చీకటిని తొక్కుకు పోతున్న ఆపసోపాల ఒత్తిడిని మరిగించి.. తోడు లేని విశ్వ సహకార జన్మ ఊళనలో గడ్డకట్టిన సంచార బజారుని వెదికి మరో సామ్య సంధిలో ఆగిపోవాలని..

ఎవరూ అతనిని గుర్తించక పోయినా గాలి సముద్రాలపై ఎగురుతాడు..విపరీత నిద్రని కలలో వెలిగించి.. ఇసుక మూడేసి పడవని కావాలని అడుగుతాడు.. విశ్వ సముదాయ మూర్ఛనలపై కదలాడే కలలని పట్టుకొని .. శ్వాస తలంలో దుఃఖాన్ని ఉడకబెట్టి ఒడిలో కూలిపోతాడు.. అక్కడే ఆగిపోయినట్లుగా ఉండడు .. కానీ ఆగుతాడు.. మాటలని తుడిచి సంచీలో వేసుకొని.. పొట్లం కట్టిన విందుని విప్పి.. ఇది.. నీకే .. అని చెప్పి అటు పక్కకి తిరుగుతాడు.

బేల నిగూర్పుల పుట్టుక .. తడిచిన చీరలో ఉండిపోయిన సాంబ్రాణీ ముద్దలా దేహ సంపదని కరిగించి మరో దిక్కుని వదిలి కలిసిపోతారు.. అలా ఉండిపోవడానికి తను మరో చలన దివ్వెని ఉడకబెట్టి .. యాంత్రిక ధ్వని చంచరగా నిండిపోవాలని... చలన దీక్షలపై కంటి లాలన ఆవరించిపెట్టిన నిండు మోతల కీడు. విపత్తు బావులు.. రెండో ఎండా .. కరిగిన మంచు ఛాయల్లో ఊరేగే నిద్ర గట్టు.. పైకి పొగ రాల్చిన దుఃఖ శిలని ఆవరించిన కదలిక .. ఉండిపోయిన కక్ష నిలుపుదళాలు.. పై మారకాల హెూరు.. శ్రమ ద్రవ గడపలో దూరం జరిగిన ఒత్తిడి పొద్దు.. కంటిలోని జాలు విదిలించిన రాకాసి గొంతు.. కళాపిత ఆయుఃరాళం ... సమా దివం ఊరుకోలేని విశ్వ సగారిమ్పుని మోసే గొంతు నాదంలో ఊరడించిన నిద్ర శూలాల మత్తుని చుట్టే పథకాన్ని కాదని .. కాటు వేసే దూర గ్రహణ చిరాకులు..తను కాలిపోడు ..కరిగి పోడు.. ఊరుకోదు.. ఉసిలిపోడు ... ఉండిపోడు .. శిధిల మవ్వడు ..ధ్వని చెయ్యడు..మాట తిప్పడు ... పుట్టి నిల్చిపోడు .. గిట్టి దూరం జరగడు

*************************

## CHAPTER 2

# కలిసి రేగిన సెగ

విడిపోయి ఉన్న మత్తు రెప్పలా ఊగే .. శిలాజ నిద్ర పోలికలని దాటి.. పైకి జరిపిన మాటకి దగ్గరగా .. మెత్తని తెప్పలు జోరులో జ్వర సమాధి మడుగులు.. ఊరట గీరల పాకుడు.. జారిపోయే సమయ అల్లాలపై .. గిలిగించే పెదాల రుతు తాలినాల వేధింపుని మదించిన సముద్రం.. దూరం నుంచే కలిపి పట్టుకొన్న కొండల కిందనే నెలల కుదుపు.

నొసటి చెమ్మలో ఊరడిల్లే నడకలా సూచూకీ .. కదలనిది కనిపించదు,.. వదలనిది వెళ్ళిపోతుంది.. ఉండనిదీ కుదుట పడింది..అలాఅమితా సంవర్షనం.. కీడు వడపోసిన చిత్ర పాతర్లు బయట పెట్టిన నిద్ర మూటలు.. జల జల పూడికలు.. సంధి చెయ్యని విశ్వ రాత్రంలో చలన మాంగ్లత లోని తడి రుణాల వేడుక కూర్చుండబెట్టిన మాదక దండింపుల ప్రోక్షణ గాలి లుంగల వేడి.. తడి రాళ్ళ పేర్పుని మోసే ఖాళీ గదుల వినూర్పు..

పగతో కదిలాను.. దేహం పలికిన మాటనే మార్చి అద్దంలో బిగించాను.. తడబడ్డాను.. చతికిల బడ్డాను.. తొందరపడ్డాను.. భయం కలిపిన నిద్ర సాగులో వాంఛ ఉడుకుతున్న చప్పుడు.. ఘనా లవం.. దిద్దిన విశ్వజాలంలో ఊడిపోతున్న అడుగుల నెట్టుడు మగతని వినిపించే రైల్లోంచి రాలే బొగ్గు బొమ్మల కౌగిలి .. సమాధి దీపం సరి చేసిన పుట్టుకలని కడిగి .. అర్ధ రాత్రి స్టేషన్లో ఏనుగు .. ఇంకో పక్క నేను.. తాను రానని.. నేను లేకుండా ఎలా అని.. నువ్వు వదిలించుకో లేనప్పుడు నన్నెందుకు పిలవడం అని .. నిలదీత ..

పొందిక లేని శ్వాస శ్రమలో అద్ది తీసిన తూఫాన్ గొడవలు..

రాలేవా? అని.. నిస్సబ్ధ సన్నిహితంలోని దేహ క్రతువులు మోసిన పోలిక ...

అంతే బాధగా .. ఏ అద్దంలోనూ దాచి ఉంచే బరువు కాదిది.. ఏదైనా ఇక నీ ఇష్టమే..

తలవని సత్య ధృవాలలో ఊపిరి రాల్చిన కంటి తూగుని నింపుకొని.. గోడలు కప్పిన పగుళ్లలో నింపిన శ్వాసతో కలబడే ఉండిపోయిన ముఖాలు.. చిత్ర పోలికల తిరుగుడు రంగుల క్షేమన .. ఒడ్డు దాటని నిద్ర తాళ్ల బరువు.. గడుసుగా నెట్టి రాల్చుకొన్న దేహ తీరుని కరగబెట్టి.. కిందగా ఉండిపోయిన దేహ గడువు నికిత బంధన క్లిష్టత ఊగిపోతూ తనతో కలిసి ఆవిరి గేలాన్ని పంచుకొంటుంది. అప్పటికే ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ వినరు.

శరీరమే కంటి నూతిలో తేలియాడే దుఃఖ ముంపుల కలనీ విడిచి .. దూర పొడవుల విపుల పోటుని ముట్టడించే శ్వాస తీరికలు.. చెమటల కలగింపు.. మాట తుడిచినా పోనీ .. అదో రంగు తమకంతో .. చల్లార్చి ఇంకిన తాండన .. ఛాయాలీనం.. మంచు సాసర్లో టీ పెదాలు.. నిలువు పడవల ఎదురు నది.. కథకి లాగిన భయ మునకల వేడుక .. తోడు తెచ్చుకొని నల్ల జెముడు మంచాలు.. రొమ్ము నీరు.. విశ్వాస కవ్వింతలు .. నిలువనీయని సాధన తడిచిన స్పర్ధలు.. చెమట కాలిన శ్వాసలో ముగ్గిన రంగుల స్థిమిత గొంతు..

కిటుకు తెలియని భయ మూర్తులు సెగలో తగలబడి.. ముంచేస్తూన్న చెమట .. కళ్ళు తిప్పిన వెర్రిబాగుల నిద్ర పాదాలని అంటించుకొన్న సిగ్గరి తనపు .. నిర్ధారిత వెక్కిళ్లు పడుతూ.. దీర్ఘ సమయ నిదానపు శ్రేయ వంతుల తీరికని కడిగి .. పోసుకున్న నిద్ర ముద్దల కలువ తుళ్ళిన వేగిరపాటు ఊరుకోక నిద్రల వేరు గది రంగుల్లో తడుపుతుంది.. ఇక్కడ కొంచెం వాల్చిన వెన్నుగా మీటుతూ తను మరోసారి ఆగాలని.. బావిని రోజూ అడుగుతూ .. నేను తడుస్తూనే ఉన్నాను.

తానుగా తాను ఏదీ చెప్పాడు.. ఐహిత గొంతు పీడన మోసుకున్న శరీర వాకిలిని తెరిచి కలబోసుకొన్న శ్వాస ఊర్పుని ఊది తన కథన ముహూర్త ధారని వెలిగించి .. చటుక్కున తప్పుకొంటాడు. ఇంకేం తెల్సుకోవాలి.. వీలుకాని సఫలతని తాగుతూ తూలిపోయాక.. బిగించి మోసిన శరీరాల తీరికని కదిలించి పైకి పోసుకున్న నిస్సంతు దుఃఖ తదన మంద్రత కూలుతూ .. పేరు తెలియని ఊరిలో ఎవరో పిలుస్తారు. నువ్వు ఫలానానా ? అని అడుగుతారు. అంతా మాసిపోయిందిగా అనుకొంటే ఇది ఇలాగే మారకుండా ఉంది.. ఏమార్చిన గుస గుస ఏడుస్తూ గసలాడింది. నెట్టి పోయిన ఇళ్ల కిందుగా ఇంకాకొన్ని రాత ముడులు కనిపిస్తూనే ఉన్నాయి.

బహు మిలాయన .. తీరుబాటు లేని పాకుడు రాళ్ళ కౌగిలి.. చెలిమడుగు కూలిన కుంపటి మొత్తాల తల .. ఆదమరచి దేహ గడువుని జోడించి పెట్టుకొన్న తీర్థ రాతల బిగువు.. మీదకి తెచ్చుకొన్న జ్ఞాన కేంద్రాల కల్లోల హితవు.. పైన ఏదీ ఉండిపోదు. ఊరట కూడికలు .. ఒత్తిడి పాటల జల్లింతని మోసుకు తిరిగే కల పూడికలు .. కాలు కదపని నిద్ర ద్రోణుల్లో ఊడిపోయిన ఇరుకు గదులు.. దుప్పట్లు మోకరిల్లినప్పుడే గాలి సల్లింపుల్లో చెమట కాల్చిన దేహ చిలుము .. కలబడే నిద్ర దోషాల చూపుని తను లోపలి పీల్చి .. తడబడింది.

**వాంఛల సాధకి.. మూడు గుమ్మాల మధ్య పూర్వ తవ్వకం.. గడ్డు రోడ్లు** 4, 8 ,7 C-13

అడిగినప్పుడు తన గోడుని వదిలి పెట్టింది.. శరీర సతాయింపుని మరిగించి జ్ఞాన శీతల ముంపునీ ఇరికిస్తూ .. కదిలిన ఊపిరి రవ్వల అద్దకం పట్టిన అడుగు కదిలి .. మెట్లని పొడుగ్గా చాపి .. నల్ల నొసటలో వాంఛ కడుగుని దిమ్మరబోసారు. అక్కడే ఆగి రెండో చలన చిహ్నా లేని కత్తి మెరుగుని కాల్చి .. దోసిలిలో చేరుకొంటాం. రైలు బొడ్డులోంచి నల్ల

జెముడు మత్తుల ముద్దు.. స్టేషన్ లో అందరూ చూడక ముందే చేతులు చాస్తూ.. దేహపు అసమ తలన ఉపేక్ష సవ్వడి చేస్తూ .. దీర్ఘ రాజీయత లేని ఒడ్డుని కుదిపి.. చేర్చుకొని గంటల స్తంభం ఊరేగే చలి బజారులో ...

కుంపటి ముఖాలు .. దోరగా పండిన కాళ్ళ జాగీరులు.. శీతాయ పదికట్లని ఏమార్చి పెట్టి వెనక నుంచి పాటని తోడుకొని తాగాక.. స్నాపు చప్పుడికి .. లేచిన గోడ సిగ్గుపడి.. ఇక చాలు .. వెళ్లూ అంటుంది. కథ ఊరిపోదు.. చప్పుడిని మోసి తలంటుకుని సరాసరి నవ్వుతుంది.. తవ్వకం మొదలైంది.. నే వెళ్ళాలంటాను.. తను ఏడుస్తుంది..  నేను చూస్తూ.. రైలుని పట్టుకోవాలంటాను.. కానీ చివరకి.. వెళ్ళిపోయినా రైలుకి.. వెయిటింగ్ బెంచ్ మీద మేము..

నేనే సగమై నడిచే గడ్డు రోడ్లు.. తాను వాటర్ బాటిల్ కానీ వెళ్లి తిరిగి రాలేదు. తన మొబైల్ నా దగ్గరే ఉండిపోయింది.. ఆమె కన్ను మాత్రమే తెరవగలిగేలా?

దూరంగా సంధి ధూపంలో పూనిన వాగు.. అక్కడంతా కీడు చెల్లించిన నది నీరు.. ఇసుక శిల్పం .. మడత పెట్టిన న్యూ పేపర్ .. మంచు కొండకి వేలాడుతున్న కళ్ళజోడు .. హ్యాండ్ బాగ్ నిండా లిప్స్టిక్లే .. ఇంకేం లేవు.. ఏదో చెప్పాననుకొంది.. కానీ , ఇచ్చి వెళ్ళిందంతే... ఎవరో అడిగారు.. మళ్ళీ వస్తుందనా ? రోజూ ఇక్కడ కాపుకాయడం..

నేను నవ్వి.. రాదని తెలుసు కాబట్టే ...ఇక్కడ నా నేను ...

గత విడిదిలో స్నాన బొరియల గాలి ఒంపు.. పెద్ద దీపపు కన్ను ఛాయా ఏడ్చిన కాన్వాస్ ఇంకా తడిగానే ఉంది.. ఉంటుంది.. ఇది .. తియ్యని నిఘూర్ప చేలన .. కొంచెం దిష్టి తీసిన చేతులు..

గుహలో ఊగిన కాళ్ళ చితి .. ఎర్రని పొగరు.. రంగు విప్పిన దేహ తలుపుకి చివర బొట్టు సవరించిన  కల పూడికలు.. వర్తన క్రియకి రెండో సాధ్య సూత్రం మార్చి పెట్టుకొన్న అనుమాన ద్రవ ముఖాలు.. లలంతా ఛాయావి ... ఊయలల దంపుడు శ్వాస ... కథని కలిపిన దేహ రుద్దుడు.. వినబోయాం .. అందుకొన్నాం.. చేర్చుకొన్నాం.. అలసిపోయాం.

చిత్ర వికరేమాలు .. కలల గడుసు అద్దకంతో నడక చల్లిన కంటి ఇరుకు.. చూపుని వదలని రెండో దాటవేత ఊరటలేని గదిని కాల్చుకొంది. ఇప్పుడిక సిగ్గు పడాలి.. కొత్తగా తెలిసేదేం లేదని వాళ్ళు చెవులు కొరుక్కొంటారు. మూడు గుమ్మాలు మోసిన ఊరు.. పెదివి కొరికిన ఉప్పుని మంట .. దొంతుల ఛాయలో పొగ నులిమిన మరో గుమ్మం దొరకక .. ఆ మూలకి తిరిగి ఏడుస్తూ .. ఆ రైలుతో పాటు తప్పుకొందా?

ఎత్తు పీటలు సర్ది దూరం చేసుకున్న మసక దూరంలో పిడుగులు కురిసి.. సాధ మెరుపు.. పెద్ద ముడిని తిప్పుకొన్న గుడి.. విరిగిన సైకిల్ తో పట్టుకొన్న ఇల్లు.. నిఖద్వని లేని మెరుగులు చావిడి...

వాంఛల సాధకి కలబడి ... అక్కడే ఉండిపోయిన శరీర రంజింపుల పొగ మోస్తూ .. తిరిగిన చెమట కాళ్ళని చుట్టి లాగేస్తూ గడ్డు రోడ్లు.. అతకని గది ఆవర్త మందలింపుల్లో పొరబడి తిరుగుతూ .. నిన్న కథ తెలియని నిండు కల. దడ పుట్టించే తడి గాటు మంత్రసేరు .. విడి ఘాట్ల తవ్వకంలో పూర్వ వాంఛలు.. చెప్పుకొన్నట్లే ఉంది.. తిరిగి రాదు.. ఉండనే ఉంది. నులిపెట్టిన విళయ సేద్యంలో పొగ ఉసురు తగిలి కూలిన చెట్టు.. కప్పిన మట్టితో ఊరబావి ప్రసవిస్తూ.. వెలిగిన గడ్డిమేటు..దోసిలిలో కొసరిన మృత్యు దోష లయ..

పరిమిత విపరీతంలో కలబెట్టిన నిద్ర .. ఇక బంధన కదిలే దేహ ముహూర్త మంద్రత మూసేసిన నడకతో .. ఎదురేగిన ముఖాలు.. పొదిలిక .. సమాధి చెదలు.. కాలుతున్నా కాలువల్లో ఆవిరి మూర్తులు మోసిన పడవ.. గడుసు మూటల పందిరి.. లోపలికి  గుప్పిన కన్ను తాయిలం.. అలసినప్పుడు .. మూడు గుమ్మాల మధ్యనే పూర్వ తవ్వకం.. ఒరిగిన సరాసరి నిద్ర మడతల హేళన.. తడి జారిన దేహం ఏడ్చుకొంటూ .. అవతలకి నెట్టి వదిలిన పోలికలు దూరం జరిగి .. ఇంకోసారి నా మాట చూడని గర్భ దోషం కలుపుకుందామా?

..4 సిద్ధ కల్వపు జాతకి...

చంచర్య దీవుల్లో .. పడి లేచిన కాళ్ళని .. తోసి పెట్టుకున్న కదలికల మెట్లని కడుతూ.. తీస్తూ.. మాట నింపుకున్న చేదు కొండల దాహ పూనిక చెలగాటంగా .. నిండిన ముడి రాశుల చిత్ర కదలిక చేర్చి పెట్టిన నీటిని సరి చేసే గదులు..

తాను చూస్తున్నట్లు ఉండడు.. మనతో ఉన్నాడా? లేడా?

ఇప్పుడీ మాటకి బదులిస్తా ? లేడా? అన్ని అపార్ధ గంభీరాలపై వణికే నీటి పుట్ల గట్టు..

తన ఉనికిని నిర్వచించమన్నప్పుడల్లా .. అర్ధ రాత్రి .. అపరాత్రి .. స్మశానంలోకి పరుగు పెడతాడు.. చిన్న చెట్టు కొమ్మని విరిచి.. సన్నాయిలా వాయిస్తాడు..

వాడిది మూడు నుదుర్ల దేహ పాపిడి.. చెల్లా చెదురైన శ్వాస .. కంట్లోకి మసకబారిన కౌగళీ మాత్రలు.. మింగక ముందే ముంచుకొచ్చిన నిద్ర .. రైలు మళ్ళీ తప్పిపోయింది.

తను మరేదో కలనీ నాముందు ఉంచి .. సిద్ధ సాధన లోని రెప్పలు ఊడదీసుకొన్న పగటి మోతాదులతో సరిపడే నిద్ర జిగురులతో పాటని సరిపోల్చుకొన్న బొట్టు ముడి చుట్టిన కలాపాలు కప్పెట్టి నాలోకి చూస్తాడు..

7 నల్ల ఉత్తరం..: ఇలా నన్ను వాడు అడిగాడు ...

తను కడిగిన కంటి లోపల ఇంద్రధనుస్సుల నీరుని కలిపి .. గింజుకొని రాలిపోతున్న ఉసిరిపాటు ఈ నేను .. నీ నేనులోని నేనా?

అక్కడ మొదలైన చీకటి .. నేను నీ లోపల చీకటితో కలిసిపోయానా?

నీవైనా నేనులోకి నేను మరోసారి సర్దిన నేను లోని .. ఏకాంత ముద్రల జాగ్రత్తని ముంచి పోయిన నేను.

మృత్యువు దగ్గరైనప్పుడు .. నిలదీసిన నా నేనులోని ... నేను ... నేనెవరు?

గర్భ శిలని పిండుకొన్న ఒంటరి తవ్వకాలు.. నీరు పోసిన హాలులో మధ్యాన్న భావి.. మంచు పాతర లో దొరికిన చంద్ర దీపం.. కొరికేసిన దేహ గడువు.. ఇగిరినా ఉందని చెప్పే నవ్వు.. పుప్పొడి మెట్ల అద్ధకం.. సమయాయ లౌలతంలో సర్దిన పడక.. ఊరబోసిన మగత .. కప్పుకున్న శేష భూమి కలత .. నివ్వెరగాటు.

. ఓ గంట గడిచి పోయిన ... వాడు అక్కడే నేను దగ్గరే ఆగిపోయాడు.. వదులుకోలేని.. కలుపుకోలేను.. తీసుకుపోలేను.. వెంట నడిచే ఓపికా లేదు.. అంతా ఎలా జరుగుతుందో తెలియడం లేదు..

7 నల్ల ఉత్తరం..:

చలన దండన కలిపేసుకున్న మృత్యు లీల .. నేను నువ్వనుకొంటే అప్పుడు మాత్రమే ఈ నేను .. లేదా దీనికి మరో స్థిమిత అర్ధమంటూ లేదు. నేను ఓ సమయ కక్ష్యలో ఇదంతా చేర్చుకొని సిద్ధపడే లోపు అతను మరో వేపు జరిగిపోయాడు.. వాన కంకుల తీర్ధ గతి వేలాడిన చోటులోనే నేను ఓ మహా దర్శన మాత్ర కలనీ పాడి .. అలారా గోళం పండించిన రమన కక్ష్య .. ఉంది లేకపోయినా గురుత్వ సాపేక్షంలో ఓలలాడే సమయ చితి..

స్పష్టతని ఎంగిలి పడలేను.. నిర్భయ దేహ చిత్రం రంగు పలచబడింది.. ఉంచిపోయిన చిరాకులు గుప్పెటలో మోగుతూ .. కొంచెం ఇంటి వివరాలు అడుగుతారు.. శ్వాస తీరికల్లో చల్లారిన టబ్.. సదీయరా మోతాదుల నిద్ర పూర్తిని కలుపుతూ.. చలన కీడుని తప్పించి.. మిలాప సగంలో ఊదర దీప మొక్కలు.. ఒంటిగా ఉంచిపోయిన నిద్ర జాగారాల పెదాల గీరుడిని అరగదీసి.. గ్రస్త ధ్యాన మొగిలింపు.. గెడ పెట్టేసిన జాకెట్ల గుట్ట. సమయం చెక్కిన ధ్యాన గోళంలో .. చూసిన చోటికే వచ్చి .. వాళ్ళు ఇంకేదో చోటు ఉంది .. వస్తావా అని.. నేను ఏదైనా చెప్పే లోపే స్పృహ తప్పాను.

కంగారు పడి చెప్పుకొని జారిపోయినా తనేం దొరకదు.. ఉన్న చోట ఉండడు .. నేనులోకి తప్పిపోయి ఉనికి నుంచి దూరం జరిగి .. ఎప్పుడో ఈఅవరో చూసి వివరం చెబుతారు.. తన కోసం ఏవో విన్నా .. అవి .. ఎలాంటివైనా .. నాకు బాగానే ఉంటుంది.. ఎందుకంటే .. భూమి మీదే ఉన్నాడని తెల్సి...

8 నిశాచర వైణికుడు; అతని నేను .. ఓ చీకటిలో తిరుగాడే నిద్ర కథ.. అతని నేను అతనిది కాదు .. చాలా సార్లు.. కానీ నా ఆబ్సెర్వేషన్లో అర్ధం చేసుకొన్నది.. విశ్వ నేనుల నేనులో తిరుగాడే మాయా దర్పణ లోంచి బయటపడ్డవాడు..

పలికిన నిద్ర దేహంలో మసక బారిన బరువు కాళ్ళని ఈడుస్తూ .. కళ్ళలో తిరుగాడే పొడి మధ్యాహ్నపు ముద్దలా కరిగిన దేహ తీపి.. పరగడుపు తలుపుల వెనకా తానే ఉన్నాడు. వెళ్లినా ప్రయోజనం ఏదీ లేదు.. ఎటూ దొరకడు.. అంటాడు..

కానీ అది నిజం కాదు.. కానీ చెబుతున్నప్పుడు సత్యమనే నమ్ముతాడు. అంటూ తన వీణని శృతి చేస్తున్నాడు. గర్భపు నిండు బాటలో కదిలే నిద్ర చరణాల చేతి వేళ్ళని కదిలించి .. వీణని శృతి చెయ్యడమే ... సంగీతమొక నిశా మర్మం లోని పురాతన సమాధి..దానిలోకి  ఆత్మ అక్కడే సంతులన గాలిని పిండుతుంది..శబ్దం మొదలైంది.

నీకింకో తమాషా తెలుసా? అతను నీకు ఎలా కనిపిస్తున్నాడు? అని...  సిద్ధ కల్పపు జాతకి వైపు చూసింది..

నిశా ; ముందు అంతా బాగానే ఉంది.. నువ్వు నీ సంగీతం మొదలుపెట్టాక .. తను కనిపించడం లేదు.. ( ఆందోళనగా అంది)

నేలపై పాక్కొంటూ దేహ లౌల రూపుడు వచ్చి .. ఆయాసంతో

సత్యం నమ్మకాన్ని మించిందేం కాదు.. ఒక చలనశీల సూత్రానికి అంటూ కట్టిన మారో ద్వారపు ఇల్లు.. అదే కథ,, ధృష్టి నీలంలో రాజేసిన చితి నిప్పు.. వాంఛ  రెండో గాధలోకి కుమ్మరించిన నీరెండ మునకల కీడుని దులిపే రజనుల ముద్దా.. తెల్ల కుండ .. నిద్ర కావెడ.. ఖాళీ నదిలో ఊరేగి.. కాలుతున్న పడవ. ఆగడుసు కోపం..ఒత్తిడితో రాయించుకొన్న పాటల గ్రీష్మ గురిని చూసి గంటలు రాల్చిన నాజూకు ముడులు..

దేహ ;  నాకు తెల్సు .. తన నేను.. నా గది దాటి ఎటూ పోలేదు.. అతను ఆమ్ల చిత్ర విస్మృతుడు ... నన్ను దాటి పోలేడు.. లేదా మరునాటికి కాలి కరిగిపోతాడు. వెళ్లాడా .. తెల్లారేసరికల్లా  భస్మమే ...

1బెంగుళూరు బ్రహ్మ; వాడు చెప్పే సత్యం వేరే ఉంది.. తన మాట ఎవరు విన్నా .. వినక పోయినా ...

మేమిద్దరం ఓ మంచు కురిసే రోజు అర్ధ రాత్రి సెకండ్ షో చూసి చేతక్ మీద ఇంటి కొస్తూంటే .. కాలువ ఒడ్డున అడిగా .. ఎవరు నువ్వు? అని..

వాడు తెల్సుకోవాలి అన్నాడు..

బ్రహ్మ ; ఎవరు నువ్వా / నేనా?

వాడు .. ఇద్దరమూ అన్నాడు.. కానిప్పుడు నువ్వు ... అన్నాడు..

అని .. చేతక్ ఆపి నన్ను దిగిపోయి  వెళ్తున్న తనని చూడమన్నాడు.. ఆ చలిలో అలాగే దిగిపోయా.. వాడు ఒక్కడే వెళ్తున్నాడు.. కాసేపటికి మంచులో కలిసిపోయాడు.. నేను ఎలాగో రూమ్ చేరాను .. తలుపు కొట్టాడు..

వాడు;  నీకు అర్ధమైందా?  అన్నాడు. నేను కోపంగా చూసా..

వాడు; నీ కన్ను చూడ గలిగి.. నీ చెవి వినగలిగినంత సేపే నేను.. కానీ నేను నువ్వు చేరాల్సిన చోటికి చేరిన తర్వాత కూడా నేను ఇక్కడ ఉన్నాగా?

సత్య ప్రయాణం చెయ్యాలి.. ఎవరికీ వారే.. నేనుకి... అన్నాడు.

వీళ్లంతా ఎంత సేపు ఎదురు చూసినా .. ఆరోజు గుడిసేవకి రాలేదు.

నేను అలిసిపోయానని.. మందు ఎక్కువైందని .. ఆకలిని దంచేస్తుందని.. వాళ్ళు చూసి అనుమానించి దగ్గరకి రావడ మెందుకు?

సాఫల్య ఉష్ణ మోకరి.. ఎండబెట్టిన కాళ్ళు .. చిత్ర భస్మం లోని పొందికలేని దేహ స్వాదం... పురుష సేవల ధిక్కరి .. తాను రెండోసారి అదే వినపడకుండా చెప్పింది.

**7.ఒళ్ళు విరిచిన మధ్య రాత్రి .. చీకటి నిండు శాపాలు ఒడి .. వదిలేసిన రైలు పట్టాలు**

చేతి పూర్ణాల నిగ్రహ దొంతి.. చలన మోసపు వ్యతిరేక  దేహాలని లొంగదీసుకున్న ఒళ్ళు విరిచిన మధ్య రాత్రి.. విసిగిన ముట్టడితో ఇంటికి చేరి.. నల్ల కొండల్లో ఎర్ర నదుల నుదురు.. ఏకైక దిగరాళ్లు .. నిద్ర మూటల్లో కల గట్ల ఆనకట్ట..చీకటి తలలో పోసుకున్న నిండు శాపాలు ఒడిని చెదరగొడుతూ.. నీరు పట్టిన చెమట మూర్తులని కాల్చి .. శ్వాస గానుగలో ముంచి పోయిన దుఃఖ మునకల ఎండు గొంతుక ..

అక్కడికక్కడే వదిలేసినా రైలు పట్టాలు.. కదిలే దేహ శ్రమలోని విపత్తు మరిగించిన ఆది చరణాల మాయతని మెలిపెడుతూ ... అక్కడ స్టేషన్లో ఎవరూ లేరు .. రారు.. కొంచెం ఒలిచి చెప్పుకొన్న శ్రమ పేచీలు.. దుఃఖ స్మరించే దేహ సాధన మెరుగు పెట్టిన చూపులని కదిలించి రెండో నిద్రనే అప్పగించి .. బరువుతో రైలుని లాగుతారు.. చీకటి నిండిన రైలు పట్టాలు.. ఊయశాల .. వంట గదిలో గుడి గోపుర శిధిలాలు.. స్వధా జొనుపుడి కాటు.. పెద్ద నొరులఁ గుర్రు.. తడి గొడుగు చలి మంటలో .. నిప్పు మోసిన ముడి దీపాలతో కలిపి పట్టుకొని లోపలికి  వచ్చిందనే అనుకొనే లోపు చాటుకి తప్పుకొని నేను నిను చూడను.. అంటుంది..

విపుర దేహ మంద్రిత సెగల కసి తొర్రు ... నీలాయ నల్ల మోళీల గుర్రు .. తల పండిన మసక హద్దుని దాటిపోతూ .. లోపలి పిలిచినా వదలని నిద్ర గుర్రాల సకిలింపుని సాగదీసి .. ఇంకిపోయిన కొండల మీదుగా తను చేరుకొంటాడు. ఆమ్ల సంధిలో శత్రు మోహర .. కలగపాట్లు.. నీరుపోటు .. గొంతులో గరగరని అరగదీసిన చిహ్న నాలికపై .. పగటి గొలుసుని కట్టి లొంగిపోని తేదీలు.. అనుమతి లేని చీకటి సరంజామాతో తగలబడి .. ఒళ్ళు మరిచిన మధ్య రాత్రి తన శరీర తలంలో ఒడిని నింపి తడబాటు.. ఒప్పుకోలేని నిద్ర దర్శనాల కలతో మునిగి.. భూమి పోటుని రప్పించి .. చితికిన నిండు శాపాలు దేహాన్ని ఏమార్చి లాకెళ్లిపోతూ .. వాంఛ కాల్చిన ఆ చివరి గదిలో .. శిలగా మారిన తను.. విందు చేసుకొన్న గోడలు..అప్పగించుకున్న పడక తీరాలని కడిగి .. ఆ పైననే కూర్చొన్న నిద్ర పూడికలు కలవరం..

ఉగ్గబెట్టిన హేళారజ .. కదిలి ఒంచిన రైలు పట్టాలపై పట్టుదప్పిన నిశానీ దండన కీడుతో ఆవరించిన మత్తు దారాలు బిగించిన ఊలతో .. నియుక్త వరద గూళ్ళు.. పండిన దీపాల కింద మాటని పేర్చుకొంటాయి. కదలికలు .. నిద్ర ఛాయలు.. పైబడిన దేహ చోటులు.. ఖాళీ తీరులతో చెలరేగే నిర్భయ వర్తన గజ గజలాడూతూ .. కనిపెట్టిన సత్య తీర్మానా ముప్పులతో జోడించిన కొత్త కథల మధ్య నేను తీరిక లేని మృత్యు దశ .. సెగ ఊదుతున్న నివాళి మంత్రాల కంటి పొగ చెలరేగి .. పట్టు పట్టిన ఉపరి తలాల విసుగుని రాల్చుకొని .. తడి పట్టుని పిండి కదలికల్ని గుచ్చుతోంది. ఆయాస సగం లేని నిద్ర రుచిని కాగబెడుతూ .. ఇంకిపోని నిరాశ మూర్తుల బిగువులోంచి పుట్టుక చెప్పుకొని .. సగం సర్దుకొంటాం.

అనుమతి లేని చీకటి సరంజామాతో తగలబడి .. ఒళ్ళు మరిచిన మధ్య రాత్రి తన శరీర తలంలో ఒడిని నింపి తడబాటు.. ఒప్పుకోలేని నిద్ర దర్శనాల కలతో మునిగి.. భూమి పోటుని రప్పించి .. చితికిన నిండు శాపాలు దేహాన్ని ఏమార్చి లాకెళ్లిపోతూ .. వాంఛ కాల్చిన ఆ చివరి గదిలో .. శిలగా మారిన తను.. విందు చేసుకొన్న గోడలు..అప్పగించుకున్న పడక తీరాలని కడిగి .. ఆ పైననే కూర్చొన్న నిద్ర పూడికలు కలవరం.. స్వరాలవం .. దీర్ఘ అనుకారం ఆ పక్కాగా ఒరిగిపోయిన నిద్ర తూగుల ఒంటరి గాలింపు.. పొడిగా రాలుతున్న చీకటి నిర్వాలయ తీరురాతలు..  ఉడకబెట్టిన కాళ్ళు.. గడువులేని సన్నాహాల తీరుని కప్పుకొంటూ..

అనావిడుపు రంగు రాళ్ళ వాసన .. అదే ఒళ్ళు మరిచిన మధ్య రాత్రి.. అక్కడ కొంతమంది డీకోసం మాట్లాడే ఉండిపోతూ.. శ్వాస పక్కలో చెమట మల్లెల నల్ల ద్రవమూ.. చిత్ర బాలింత ఉరేగింపు మనగ దీసుకొన్న నిద్ర కూపంలో ఒడిసిపెట్టిన దేహ తీరుని అప్పగించిన సంకలిత సర్దుబాటు.. ఒప్పించి.. హద్దుని జోడించి చెప్పుకొన్న కంటి చెమ్మర వాన .. కొత్త గుండ్రాల భూమిని పేర్చి.. అక్కడే తన నిద్రని ఖాయం చేశాక దొరికిపోతాను.

గుడి సేవకి;

తనలో తను .. ఓ బిక్షగాడైన తను పర్య మంద్రతల శ్వాస సాంద్రతని కట్టడి చేసి తను నాలోపల ఎప్పటికప్పుడు కనిపిస్తాడు.. గుడి సేవకి;

సవరించిన ఛాయలతో తేలిపోయిన దేహ రీతుల బరువుతో చుట్టి.. పడగొట్టుకొన్న చలన ముంపులతో తనో మరో దేహసంధాన సాజ్ఞతో నన్ను కలుస్తాడు.

వాడు .. నాతో.. వాంఛ రహస్యం చెబుతున్నప్పుడు కూడా .. తన లోపల నుంచి .. ఓ నిద్రకి పూచిన .. ఛాయా వర్ణ పరిమళం .. దేహ గతిని సరిచెయ్యక బిగించిన ఓ శరీర శృతి.. స్త్రీ తన అన్ని స్పృహలతోనూ నిండిన వరదాయ కల్పనా కృతి ఏదో మనలో నిండి పోతుంది..

వాడి శరీరమంతా ఓ భాష పండిన చిత్ర ధ్వనిగా నిండి కలలని నింపుకున్న జన్మల తదాత్మాయత నిండి మనలోకి కురుస్తుంది..

మాటనే కల్పించని శ్వాస వరదని ముంచుతున్న శిధిల ముఖాల కలబాటుని కలుపుకునే సజల చీకటి ..నులివెచ్చని తెల్ల మంటతో లోపల నిండిపోతుంది.. తనని కలిసినప్పటి ఆ నిద్రల కథ మనలో పదిలంగా ఉండిపోతుంది.

నేను వాడి గదిలో ..వాడు లేనప్పుడు కూడా వెళ్లేంత చనువు ఉంది.. ఎంతో వెదికాను.. చదివాను.. గోడలని.. దుప్పట్లని.. లోపలి గాలిని .. నీరుని... తేమని .. నిప్పుని.. ఇంకిపోయిన చీకటి తలగడని మెత్తన చేస్తూ .. ఉన్నా లేకున్నా ... నాలోపల అరమరకల చూపుని మోస్తూ .. కదిలే కెరటాల తూగుతో.. నిలబడే దీవికి కళ్లజోడుని పట్టి .. ఉబికిన పాదాలపై చిత్ర ముఖాలపై.. తోడు పెట్టిన భయ తీర్మానాలతో అడ్డగించిన నెలలు...

8 నిశాచర వైణికుడు;

అదొక సంగీత వాస్తవంతో నిండిన తేమ మడుగులో.. కిందికీ - పైకీ చేర్చి పెట్టిన గోడల్లో .. మెట్లని అందిపుచ్చుకొని ఆ గది నీకు ఎలా తెల్సు.. నువ్వు వచ్చినప్పుడు .. తను వదిలిన పాటతో నేను అక్కడే ఉన్నాను.. కానీ నువ్వు నన్ను చూడలేకపోయావంటే.. అతనిలోని నేనుని నువ్వెక్కడా చూడగలవు.. అతని నేను ఎప్పుడూ ఆ గదిలోనే ఉంటుంది.. బయట అతని వ్యవహారమంతా కేవలం భోజనానికి సంబందించినది అంతే ...

సరళ విషాదమూ .. పలికించి పెట్టుకున్న దీర్ఘ దేహాల కలవర చిత్రమూ.. కౌగిలి కరిగించిన నిద్ర కూర్పులో .. వేడెక్కే నిద్ర గొంతులు మైకమూ .. వినర్వ శ్రమల గొంతుని దాటుతూ నిండి పోయిన శ్రమ ముఖాల దండంతో నేను అక్కడే ఉండిపోతాను.

వీణపై .. నువ్వు ఉన్నంతసేపు.. నీకు సంగీతం పరాయిగా ఉంటుందనే గుర్తు పెట్టుకో.. సంగీతం సృజించేవాడికన్నా .. విని దానిలో ప్రయాణించేవాడే ఇంకా పైకి చేరతాడు.. వాంఛ గర్భ వాకిలి నీటితో నింపి సరాసరి పోసుకున్న వెసులుబాటు కథలు ఊరుతూ.. శ్వాస ఆహనాలకి పైన ఉన్న లోయ.. కింద ఉన్న పర్వతం.. మన కళ్ళు తెరిచే ఉన్న చూస్తున్న కల .. మృత్యు సముదాయం లోంచి తప్పిపోయిన సమాధి ముద్ర.. స్త్రీ ధారబోసిన వాంఛతో లేచిన నది.. పట్టుకొని వదలని కొండలు ఆ వాలులో.. అదే సంగీతం.. వాడితో ఓ రోజు అదే అన్నాను ...

నా సంగీతం లాగే నువ్వు నిశాచరుడివి. అన్నప్పుడు.... వాడు ఔననలేదు .. కాదనీ అనలేదు.. ఖాళీ శూన్యంలో తలపడుతున్న కథనాల చప్పుడు.. ఒలికిన నిద్ర పూనకాలతో ఇంకిన చేదు ముద్రల పోలికలు .. తెలియచెప్పలేని భయాలపై వాడితో ఓ రోజు అదే అన్నాను ... నా సంగీతం లాగే నువ్వు నిశాచరుడివి.. వాడు ఔననలేదు .. కాదనీ అనలేదు.. ఖాళీ శూన్యంలో తలపడుతున్న కథనాల చప్పుడు.. ఒలికిన నిద్ర పూనకాలతో ఇంకిన చేదు ముద్రల పోలికలు .. తెలియచెప్పలేని భయాలపై తడబడే ఉండిపోయిన చీకటి సంతర్పి నిండిపోతలు..

4 సిద్ధ కల్పపు జాతకి ;

వాడి జాతకమంతా నాకు తెల్సు.. తెల్లార్లు వాడు దేని కోసం ఏడుస్తున్నాడో నాకు తెల్సు.. మీకేం తెల్సు.. వాడి అలజడులు వాడి మృత్యువు వరకు ఆగేవికావు.

నన్ను ఈ రేఖలు నడిపిస్తాయని నేననుకోను.. ఎప్పుడో ఆగిపోతాను లేదా వెళ్తూ ఉంటాను.. మృత్యు వాంఛని సరిచెయ్యని దేహ గుణం తనలో కలుపుకొని .. శరీర చిత్రంలోని రంగులు వదిలిన నవ్వు ఆ ఎత్తులో ఎగురుతూ .. చిదిమిన మహా నిద్ర సంపూర్ణతల మధ్యనే తడుముతూ .. కదిలే నిద్ర దారుల చలన మూర్తిని వెదుకుతూ ..తిప్పి రాసుకొందాం.

ఏది తెలుస్తుందో.. అది తెలిసే ఉంది. కొంచెం చోటులేని గంభీర శ్రుతికి .. సాయం చెయ్యని దేహ గ్రహణాలు కప్పిన వాన జోరుతో .. తన పాటని తనలోనే ఉంచుకొంది.

ఎప్పుడో తను కనిపిస్తుందని నాకు తెలుసు .. మాట తీసుకున్నప్పుడు .. ఈ చేతి రేఖలు ఆమె ఆయుస్సుని మూసేయలేవు..

తనని కలవడం నాకు ముందు నుంచీ తెల్సు.. తనని నేను ఎప్పుడూ నా శ్వాసతో ఈ దూరంలో చెక్కుతూనే ఉంటాను.. ఇంతకంటే భయమూ నాతో లేదు.. ఇది ఆశ కాదు.. అనంత దర్శనాల వెనక అందుకున్న వరం.

ఏది కాదో అదెప్పటికైనా అవ్వాలనే కొట్టుకొంటాను. ఇదొక కంగారు లోపల తిరుగుతూ .. ఇంకాస్త అలసటని తిప్పి నిద్ర తమకంతో ఒరిగిపోతుంది. తెలియాల్సింది ఉండటమే .. మన నడకని నిలబెట్టే వెన్ను.. చూపు మరో స్మరణ కథలోని చివరి పేజీ..

7 నల్ల ఉత్తరం..:

తలపడుతున్న కినుక .. చీకటి తనతోనే అర్థమవుతుంది.. సాన పట్టిన బానిసల మత్తు ఉడుకుతూ .. దీర్ఘ మంతనాలు పట్టుకున్న ముడి సరుకు దేహంగా మారి ఆ చివరి నిద్ర కూర్పుని జోడించే యాతనే ఆ నల్ల గడుపు తీరంలో శ్వాసల చెట్టుని పాతి .. దేహ చలన మంత్రం విధిని దాటించి కలుస్తుంది.

నా దేహం తన చీకట్లో ఉందేమో ? అన్నాడు..

నువ్వు వదలలేవా? అన్నాను..

యుగాలై పోయింది.. ఈ ప్రయాణం మొదలుపెట్టి.. ఈ నల్ల ఉత్తరపు రెండో చివర దొరకడం లేదు. అక్కడికి చేరగలిగేతేనే నీ ఆత్మని నేను చూడగలిగేది..

నాకా నల్ల ఉత్తరం కావాలి? నాకూ కావాలి.. నా మృత్యువు ఆదేశించిన పెద్ద కార్యం అదే .. అదెప్పటికీ అక్కడే ఉండిపోదు. తడిచిన వాన గడుపులోని చంచల మూర్తి మంగళ రుణాన్ని ఇంట్లో సర్ది వెళ్ళిపోయారు.

కలని ఎంత పిండి బాధ పెట్టిన దుఃఖం చేరుకోదు.. విశ్వంలో సాధ్య ముద్దలా చేసుకొని కురిసిన వాన ఇంత నల్లగా ఉన్నప్పుడు .. నాకెందుకో దగ్గరయ్యాననే..

భయం వడపోసిన స్వేద భూమి సంతకం నిందలు కలబడి.. పైకి చేరిన దేహ ముద్రని తుడిచి.. కథ విడిచిన సమయ పూర్ణంలో తను కనబడుతుంది.

1బెంగుళూరు బ్రహ్మ;

నేను చీకటి దారుల్లోనూ .. మా చేతక్ హెడ్ లైట్ కాంతి.. వినోద శాలల్లో .. హూరుపెట్టే పూర్ణ యజ్ఞ వాటికలో ఎదో మహా కార్యం చేసే సేవకుడిలా వెలగడమే చూసాను..

బెంగళూరు బ్రహ్మ: అంత ఎత్తైన రెండు కొండలని కలిపే .. ఆ సన్నని వంతెనపై చేతక్ ఎట్లా నడిపాడో .. నాకిప్పటికీ అర్థంకాదు .. ఆ తర్వాత కూడా ఆ చోటు వాడు లేకుండా నేను ఎన్నిసార్లు చూడాలన్న కనబడలేదు.. అటు వైపు ఓ చోటుని.. ఊరిని.. గుడినీ.. నదిని.. చూపించి.. అక్కడే సగం కూలిన ఇంట్లో చతికిలబడి .. చాలాసేపు ఏడ్చి .. తర్వాత నవ్వి.. ఇది నా గత జన్మ జరిగిన చోటు.. అన్నాడు..

నాకిక నోట మాట రాలేదు.

మనం దేనికి ఇక్కడకి వచ్చినట్లంటే .. వాడు పెద్దగా నవ్వి.. భయంగా ఉందా ? అన్నాడు.

నేను తల ఊపక పోయిన అర్ధమై..

నీ జన్మ ఇక్కడే ఉన్న.. నీకా వివరాలతో పనిలేదులే .. అన్నాడు.

నువ్వు మాత్రం ఎందుకు తెల్సుకోవాలి..

వాడు దిగులుగా.. నేను నాకై తెల్సుకొన్నది కాదు.. నా కలలు .. అన్నీ గత జన్మవి.. అవి నన్ను వదిలిపెట్టవు.. అవే నన్నీ రాతలకి పురిగొల్పుతాయి.. అందుకే రెండూ కలిపితేనే నేను.. అందరిలా కాదు,,

పచ్చి మీగడ చిలికిన నిద్ర దర్శన అద్దాలు.. తగలబడి కన్ను ... కప్పుకున్న నిరాశ చీకటి కమ్ముకొన్న శరీర శాలలో పోగొట్టుకొన్న కంటి రాతలు.. అలవాట్లు..

పచ్చి మీగడ చిలికిన నిద్ర దర్శన అద్దాలు.. తగలబడి కన్ను ... కప్పుకున్న నిరాశ చీకటి కమ్ముకొన్న శరీర శాలలో పోగొట్టుకొన్న కంటి రాతలు.. అలవాట్లు.. ఎప్పుడు నిద్రపోతాడో ఎప్పుడూ చూడ లేదు.. శ్రమ తెలియని కంటి నిర్మాణం అతని కళ్ళలో .. బలమైన నిద్ర వాకిలిని పోతపోసిన ముడిసరుకు పుట్టుకలు..

సందర్భాలు ;

జమ్మూ రైలు ..... నెలవాగు సమాధిలో సంగీతం...

జమ్మూ రైలు..;

కథలు విడి విడిగా చనిపోతాయి .. తేల్చుకోలేని దేహ తీరుని కలిపి చుడుతోంది.. పోతపోసిన పొగల మధ్య చితి కాలుతున్నట్లు నలువైపులా పొగ మంచు కమ్మిన పట్టాలపై .. ఛుక్ ఛుక్ మంటూ ...సరిహద్దు గుహల్లోంచి .. దుఃఖ విముఖ కనిపెట్టిన సమరం ఛాయాముంపునీ .. కలనీ.. కంటి రక్షనీ... పోసుకున్న శ్వాసల నిరక్ష దాడిని ... గుంపుజంపీలా వీలుతీరులు మారి... కణత దగ్గరగా .. బులెట్ పోయినప్పుడు కూలిపోయిన తోటి ఎంప్లాయ్ ... అర్ధరాత్రి ఏ మాత్రం కేక కూడా లేని చావు.. బావురుమంటూన్న అభయాల ఎర్ర ఎండలో.. కొరికే చలిలో.. నిలువునా పాతుకుపోయే వానలో తిరుగాడుతూ.. మృత్యువు అచ్చమైన మిగులుభూమిలో... ఛుక్ ఛుక్ పెట్టెల బండికి వంతెన .. పెద్దగా బొట్టు రాల్చని కుంకుమ రేవులో మట్టి మోగించిన వేడుకల చేతి రాతల ఆయుస్సు బలమా? వేలాది రక్త దేహాల మాగన్ను పంట సరిహద్దు .. కంటి వార్చిన జనః శిఖర ఓరిమిడి దుల్లగొట్టిన సమాధి దీపాల వంతెనపై తాను నాలుగు పక్కలా ఆరబోసుకున్న అయత్న సంధి గాథగా ఎంగిలిపడ్డ అణుకువ.. నీటి ఊపులు దేహశిల ఒలికిన అయస్కాంత రాశుల కౌగిలి .. ఎత్తు మడమల నడకలోకి కూలిన మంథన ..

చలి కొండ శ్వాసని తెరిచి లోపలి చేరి గడ్డ కడుతున్నప్పుడు .. తాను అదివిని కాల్చి చలి కాగమంటుంది.. దేహం తరిగిపోయిన విశ్వ చలనంలో పోటెత్తే కంటి రాళ్ళని సర్దుబాటు చేసి చూపికి చమ్కీలు అద్ధి .. పెదవి కూర్పుని జోడించిన చీకటి తర్జుమాలతో ఇల్లుని పరిచయం చేసి .. నే వెళ్ళనా ? అంటుంది.

నెమలిలా అడవిలో కన్నుకి పట్టిన వర్ణ స్పృహ గడ్డకట్టి ఊపిరికి రెండో చరణం దొరకని పాత ఏడుస్తూ .. దీర్ఘ సంతులనం తెలియని శరీర మితిని తప్పి చూపిస్తూ .. కదలిక లేని ఒంటి శిక్షణ రాల్చుకొన్న దీప రంగుల సమాధి మునిగి.. తన తోడులేని ఉపేక్ష ఊరిన దృష్టి చలన ఆయుస్సుని జోడించి .. తాను ఎంతవద్దన్న ఊరుకోక.. చలన దాపుల్లో ఉండిపోయిన శరీర మూటలు.. విప్పి చూసినప్పుడు మిగలని మాటలు.. వెక్కిళ్లు..కలల తీరు మార్చిన కదలికల కాల్చివేతలు..

నెలవాగు సమాధిలో సంగీతం...:

ఎప్పటికప్పుడు ఏదో మాట్లాడాలనే.. తాను వినదని తెలిసినా.. రెప్ప కదలదని వాళ్ళు గోల పెడుతున్న .. ఆయాస సమ్మతికి వద్దనుకున్నా దీర్ఘ వీధి సక్షోయతని జల్లించి .. ఆ వారగా ఉంచిన దేహ శిధిల ముఖాన్ని

గుర్తు పట్టి.. జ్ఞాన ఛాయ మరిగిన భూమి సందుల పక్కాగా .. ఆ బరువును దించి.. సంభాళించే నెల వాగు సమాధిలో సంగీతం..

ఇది ఒక అనాది సంచారం.. ఎగుడుదిగుడు మంత్రం ధూపంలోని వాల్పుల పులకింపు పరిమళ నేసిన చీరలుగా .. చీకటి వడపోసిన నది ముద్రలు చాటుగా .. కలబడే దేహ మన్నికతో రంగు తొలిచిన మంత్రం స్థలంలో .. మాట వదలని తలగడ పై .. లోపల నిండి పోయిన గత పేజీల కొండని చేరి వాళ్ళు అలసటతో తిరగబడతారు. కొంచెం ఒప్పుకోలేని దేహ ఒప్పందాలు సరిచేసి .. కాలబెట్టిన తీరిక రాశుల్లో ఉండిపోయిన వాచీలని గుట్ట చేసి తగలబెడతారు.

సంగీతమూ అక్కడిదేనని ఆమె నెమ్మదిగా మూలుగుతూ చెబుతుంది.. అనికొని తేలిక దుప్పట్లో కప్పిన చలి విసిరినా నాళికలని తాగి .. అలసటని మెదుపుతూ .. ఉడికిందా ? లేదా? అని చూస్తుంది..

8.ICU అప్లికేషన్లు ... శ్వాస రంకెలు.. అలా లేకుండా రేగాణీ మంతనాలు

నిద్ర మాల తెగిపడ్డ తెల్లని సందర్భ మగతని దాటుతూ .. వెకిలి రాతనీ .. వణుకునీ.. మీదకి పోసుకున్నా వదలని.. జ్ఞాన సూత్రం కన్నుని కొరికి.. విసిగిన .. చలన దీప కొరుకుడు తలనీ .. కాటేసి.. అప్పగించిన శరీర దాపుల్లో ఇంకిన దృశ్య విగూర్పు నడతని పెదాల్లోకి కప్పి.. తెలీ తేలని నియార్పు సాదృశ్య సగంలో పికిలిన చూపుని .. వడపోసి...ICU అప్లికేషన్లు..

యంత్ర సమాధి సగంలో హోరుపెట్టే నిద్ర దర్శన శిధిలాల మన్నిక అసలు ముడిని విప్పక ముందే.. దాపు గుహల్లో సరిచెయ్యని నిరాతమక సరి జోడింపులని వదలక ఊరిపోయింది నడకలా మధ్య తెల్లారిన నిద్ర చాటుని కదిల్చి .. అదే మాటని చేరుకోవాలి.. సిలైనులో రంగు నీరు.. కలలని ఎక్కిస్తూ .. దణ్డితా కత్తుల మారకాలని ఒడిసిపట్టి.. అప్పగింత లేని స్వాధీన మూర్తి కంపనని .. మోగిస్తూ .. చలన .. నిశ్చలంగా ఉండిన సమయ గతి చప్పుడు మరిగిన భద్ర వాకిలిలో నాకు నేనే చేసుకొన్నా వీలునామాల మధ్యనే తన కథ రెండో చరణ పాటని తప్పించారు.

అదే ఇల్లు .. రెండోసారి వధ్ధించమని అడిగి .. శరీర సంకల్ప ముద్రాలకి ఆవరించిన తీరికలతో .. ఉందీ లేకపోయినా దర్శన మునగాల చెదురు మదురు పోలికలని ఎదురు ఊరేగించి .. కొత్త దీపం ఊరిన కొండల మధ్యనే వదిలేయమని.. శ్వాస రంకెలు.. ఓదార్పులు లేని జోడింపు మునకలతో తిరిగే నిద్ర తమకాల మూర్తిని అప్పగించిన చలన రాశి తో ఇంటి ముద్రని తుడిచేస్తారు. అంతా అనుకున్నట్లే ఆగిపోదు. భయ ఆగమంలోని చిత్ర కన్నీరు జాలంలో పడి నిలుదొక్కుకోలేని .. సమాధిని కప్పిన దేహ వాలులో జ్వరపడ్డ పుట్టుకతో నిండిన కదలికనే ఏమార్చి .. పొరపడని ఛాయా శరీర రమింత మోసుకున్న నిద్ర దర్శనాల కంటిని రాల్చి.. ఊరికినే అందించి పెట్టుకున్న శ్వాస రాశిని నెమ్మిదిగా లోపలి కలిపి.. ఒడ్డునే ఉండిపోయిన గడువు తీగని .. లాగిపెట్టి బిగించి .. వివాస వ్యతేరేక ...అలా లేకుండా అప్లికేషన్లు ... మంతనాలు .. తీరిక లేని తెరల చాటు మయా వాహనాలు.. కూల్చిన దీపాల వేడుక .. కంటి జ్వరంలో వణికే కల .. అంతా ఇంకా ఎటూ తెలియని రంకెలని సంచీలో వేసి .. అటు తిరిగి అలిసినా..

ఇంటిని తుడిచి.. కిటికీని పీల్చి.. వంటని కప్పి.. విందు మాటని దాటించి.. తీరిక లేని విశ్వ రాద్ధాంతం ముడి చుట్టి.. కదలికనే మండించిన కినుక ఊరడిల్లి .. నిరాభయం గస గస లాడుతూ .. తీరికలేని చెమట గొంతుకి ఆవిరి పట్టి .. ఆ లోపల ఛాతీకి గొలుసు బిగించాక నేల అరగదీసిన ముంపుతో తగలబడి .. మరింత చల్లార్చిన చెమట కణం పగిలి ఏడుస్తుంది.

తను మెత్తని మన్ను తాగి .. కొండ అంచున కూలడానికి సిద్ధంగా ఉన్న ఇంద్ర ధనుస్సులా .. కలలోంచి నాపైకి రాలిన చేతులు.. కోస్తూ సరి చేస్తూ.. ఉండిపోయిన మసక రేవుల్లో ఈదుకొంటూ చేరిన చలన మాత్రంలో .. ఉడికిపోయిన ముద్దలా .. పీల్చి పెట్టుకున్న చీకటి మెలికని దాటి .. కొత్త సమాధిని తీర్చి పెట్టుకున్న మిగులు రాశుల వాటిక.. సిలైనులో రంగు నీరు.. కలలని ఎక్కిస్తూ .. దండిత కత్తుల మారకాలని ఒడిసిపట్టి.. అప్పగింత లేని స్వాధీన మూర్తి కంపనని .. మోగిస్తూ .. చలన .. నిశ్చలంగా ఉండిన సమయ గతి

చప్పుడు మరిగిన భద్ర వాకిలిలో నాకు నేనే చేసుకొన్నా వీలునామాల మధ్యనే తన కథ రెండో చరణ పాటని తప్పించారు.

నిద్ర పాతాళంలో సమీక నిస్సత్తు ఉడికిన పాత్రలని బోర్లించి మోగిస్తూ.. మొత్తంగా ఏడ్చే దేహ గుడి ధ్వజ నిరూపంలో వెల్లకిలకి గాంఢ్రిస్తూ.. మృత్యు మన్నికల తీరుబాటుని వదిలించుకొని.. పొడుగ్గా ఉండిపోయిన ధ్వని దోష సర్ప మూర్తుల కుబుశం విడిచిన చోటులా .. దేహాన్ని కొలుస్తూ .. పై వరుస మొత్తంలో శ్వాస రంకెలు.. కుదురుకోవు.. మాట వినవు.. గొంతు మూయవు.. వెన్ను కాల్చవు..చీకటిని తినవు.. ఉప్పు పట్టిన కోతల మధ్యలోకి .. రైలు వచ్చి . చుట్టుకొని నిద్ర పోతుంది.. సంధి సన్నతలు.. పాస్వర్డ్ గుండించిన ఫోన్లు.. తలగడ కింద నుంచి  లేచి చూస్తున్న పాము.. కుబుసం విడిచిన చీకటి.. వీధి పారబోసుకొన్న గాజు గదిలో కాలుతున్న శత్రు నిద్రల వీధి కేక. అడ్డదిడ్డపు తెరల వీధిభాగోతంలో దొరికే స్నానాల వదులులు.. ఇక బిజినా కురిసిన వానలో శంక మూర్ఛనలు పోయే గొంతు..

జోడించిన చీకటి శిలా వేళ్ళు .. తడి రాత కెరటాల ఒరిపిడి ముద్దలా ఉండిపోయిన గోడలు.. చాటున తవ్వుకొన్న ముట్టడి యుద్ధాల కంటి పొగ .. దీప ఊంజన కెరటాల నొప్పి రూఢీలు.. అంతా మంచు చల్లని కట్టడిలోని నిండిపోత తమానతలు .. గర్భగాలిలోని తేమ .. వర్ష పూనికల ఎద్దడి.. ఇనుప మెత్తకాలు.. తలుపు చివర గొళ్లాన్ని లాగి.. ఉంచిపోయిన వరద దీవుల్లో కూరుకుపోయిన నిద్ర పైటలు బయటపడి.. వీలుపడని ఇసుక కొండల నడక.. అలా లేకుండా రేగాణీ మంతనాలు ఊడిపోయిన పెద్ద నడకలా .. ఉంపోయిన ఇంటి బయటనే.. చెట్టు నరుకుతున్న చప్పుడు.. లేవ లేను .. ఆరవ లేను.. బొట్టు కార్చాను.. చూపు వార్చను.. నుదురు నింపను.. పదునైన కత్తి కప్పిన నవ్వు రాతని .. తిరిగి చదవక ముందే .. తన చీర ఉతికిన చోటులో రక్త మరకని రొమ్ముపై అతికించుకొని.. సమాధి ముందు...

**సందర్భాలు ;**

వాంఛ సమిధలు..

మరో చోటు నుంచి కాలుతున్న మహా నిద్ర పొడిగింపు .. నే వెళ్ళాలి .. ఎలానైనా వెళ్ళాలి..

ఆముఖం దర్శన లో కందిన భూమి కాగడాని వెలిహించి దాచి .. కనిపించకుండా పడవ దగ్గరకి చేరిపోవాలి.. మృత్యువు .. స్పష్ట స్పృహతో వెలుగుతున్న దీవిలో .. తాను పడుతూ.. నా కోసమే ఈ పావడవని పంపింది..

వాంఛని గురించి చాలా దీర్ఘాంగా వెసులుబాటు చేసుకొందామని.. చితి సిద్ధంగానే యుగాల నుంచి ఉన్నప్పుడు ఇక మరో ఆలోచనా ఎందుకని .. మసక జారిన ఉనికితో .. కలబడే యుద్ధ ముద్రని తుడిచి .. కనుసన్న తీరికలేని కలదిప్పి .. అటు మూలకి ఒరిగిన చీకటి దస్త్రాలపై సంతకం చేసుకున్న శరీర తీరికలు పడిపోయిన గాలి సంతులనం.. పడవ అప్పటికే .. ఆ పెద్ద కెరటం లోపలి గుహలోకి వెళ్లి తలా కిందులై .. నన్ను వదిలిపెట్టకుండానే మళ్ళీ సరి అవుతూ...  ఆ కెరటాల పొంగులోనుంచి ఓ గొంతు.. చేరదామనేనా ?

నీకేం అర్హత ఉందని.. అక్కడకి చేరేప్పటికీ స్పృహలో ఉండడానికి..

నాకు మాట రాలేదు.. నా కోసం నాకు అప్పుడే తెలిసినట్లుగా ... జులిపించిన కేక నాలోపల వినబడింది.. తనకై అరిచాను..

కానీ ఆమె నుంచి ఏదీ వినబడలేదు.

రెండు ఇళ్ళని నరికిన ఆనకట్ట [poi8u7654

ఇది మరో ప్రయత్నమేమో.. అంతగా తెల్సి రాదు.. లోపలే ఇంకి ఉండిపోదు.. తాన్ ఇరుక్కుని కప్పెట్టి .. మాట తీసుకొని నిద్ర తీరికని వడపోసి.. ఉన్నాననే జన మూర్ఛనని కడిగి .. సంధీకరించినా తొలగని  జ్ఞాన తీర మాసిపోయాక రెండు ఇళ్ళని నరికిన ఆనకట్ట.. ఎవరూ నమ్మరు.. తోడు రారు.. కథలని తోసేస్తారు.. వినబడక కూలిపోతూ .. సమయ చక్రాన్ని తోసుకు తిరిగి పైకి చేరిన కాళ్ళని వద్దని కూరుకుపోతారు.

ఆ దిశాని కొత్తగా కనిపించి .. నా కళ్ళని చూసి.. నీ  చూపు మిగిలే సమయం దగ్గర పడిందంటారు.

ఇది మరో ప్రయత్నమేమో.. అంతగా తెల్సి రాదు.. లోపలే ఇంకి ఉండిపోదు.. తాన్ ఇరుక్కుని కప్పెట్టి .. మాట తీసుకొని నిద్ర తీరికని వడపోసి.. ఉన్నాననే జన మూర్చనని కడిగి .. సంధీకరించినా తొలగని జ్ఞాన తీర మాసిపోయాక రెండు ఇళ్ళని నరికిన ఆనకట్ట.. ఎవరూ నమ్మరు.. తోడు రారు.. కథలని తోసేస్తారు.. వినబడక కూలిపోతూ .. సమయ చక్రాన్ని తోసుకు తిరిగి పైకి చేరిన కాళ్ళని వద్దని కూరుకుపోతారు. నీ

ఆ దిశాని కొత్తగా కనిపించి .. నా కళ్ళని చూసి.. నే చూపు మిగిలే సమయం దగ్గర పడిందంటారు.

చెప్పుకోవడానికి ఎవరూ లేరు.. మసక పట్టిన దేహ సంధి సూత్రం మారుతూ .. కదిలే కలకి దగ్గరలో నీరు పట్టిన దీవుల పొద్దు గడువుని మార్చి ... నేను ఒక్కడినే ఇలా దోసిలితో మట్టి నింపి ఆనకట్టని ఎప్పటికి కట్టాలని ... వాళ్ళు వెకిలిగా నవ్వుతారు.. నా లోపలి దేహం లోంచి కురిసిన వానలో వాళ్ళు కొట్టుకుపోతున్నారు.. నాకు మరో మాట లేదు.. కన్ను తెగదు.. పెదవి చీరదు .. ఊపిరి కారుతుంది.. మట్టి పొంగుతుంది.. మహా పార్థమేదో కూలి .. ఈ ఆనకట్ట వేపుగా వస్తూంది.

8 నిశాచర వైణికుడు; 1బెంగుళూరు బ్రహ్మ; 7 నల్ల ఉత్తరం..:

చీకటి నిండుగా ధ్వనిరశ్మి పూడికలు .. ఒద్దనుకొని ఉండిపోయిన చలన భూమి కన్నుని తడిపి.. వరించిన దేహ ఝూములోని కత్తిరింపులు లోయశాలు.. నిద్ర నురుగులు .. సమయ కౌగిలి అంపకంలో తడిచి చెప్పుకొన్న నిఘా పాటలు.. చప్పరించిన శ్వాస గతిని సరిచేసి ..మరో సమయ సగం తుడిచినా వదలని ... కొన్ని కుండల దహనీరు పెట్టుకొన్న అర్జీలు.. లోపల తనిఖీలు..

8 నిశాచర వైణికుడు; తాను నాకెప్పుడూ ఏదీ చెప్పలేదు.. వినేవాడంతే.. ఆ కాళ్ళని చూడటం నాకో ఉత్సవం లా ఉండేది.. ముందుదేదీ గుర్తు లేనట్లే తన ముఖం తేరుకోక నిలబడే తన అద్దిన స్మర కలతో .గొంతులో పండిన వివక్ష కెంపుతో ఆ నవ్వు మరో దృశ్య విపత్తుని కదిల్చేది.

1బెంగుళూరు బ్రహ్మ;

వాడు నాకు దీనికోసం చెప్పాడు.. కలిపాడు.. నా గొంతులోకి పోసాడు.. అదీ ఎంత బలంగా అంటే.. నేను పొగ వదిలి.. అలసటతో చేతక్ అరుస్తున్న .. అంతా ఆగిపోయి ఓ నిరామయ గండం దాటిన ఒత్తిడితో మసలుతూ.. చేతక్ చప్పుడు ఆగిపోయి .. నిలువెల్లా ఆ సంగీతమే నాలోపల నిండిపోయి..నేను వివశుడినై.. అరిచేవాడిన.. కానీ చేతక్ వెలుతూనే ఉండేది..

వాడి నుదిటి నుంచి ఓ మహా చిత్ర ధ్వని పగిలిన ఉరుముతో .. మెరుపు రాలి.. ఆ వంతెన కింద నీరంతా తెల్లగా మెరిసి.. అలానే ఎన్ని గంటలు ( చేతక్ నిద్ర పోతున్నంత సేపు) అలా నుంచొని ఉన్నా .. ఆలా ఆ మెరుపు కనిపిస్తూనే ఉండేది .

7 నల్ల ఉత్తరం..: వాడు మీకు సరిగా అర్ధమయ్యాడని నాకు నమ్మకమే కలగడం లేదు.. వాడికి సంగీతమంటే ఓ జీవ సమాధి.. నిర్యాణ మహా కరణ.. తడిపిన ఉనికిలో మరణ కలిమి.. విశ్వ సాయుజ్య తమకంలోని విసుగు దులిపిన పునః జన్మ ... ఆలావోల సమ్మతి.. కంటి గడువుని మార్చి చెప్పుకొన్న నీటి కల .. అలిమిన ధూళిలోని ఆ చేతులు.. స్వజీల కనుతర్పణ..

నా నల్ల అమ్ముల కొండా ... నువ్వు రెప్ప విప్పితే.. చీకటిని తాగి .. నన్ను ఆక్రమిస్తే .. అదే సంగీతమనే వాడు.. కనిపించినప్పుడు వినిపించదు.. వినిపించినప్పుడు కనిపించదు. వినబడి .. కనబడి వెసులుబాటుని కోరుకోదు. నా సమాధిపై మన్నుని తీసుకొని .. ఓ కలశంలో వేసి .. ఆ శూన్యంలోకి విసురు.. నేను సంగీతమై కమ్ముకొంటాను అనేవాడు. కొంచెం ఆగి .. ఆయాస తీర్చుకొని...

నాకు నమ్మకమే కలగడం లేదు..... వాడు మీకు అర్ధమయ్యాడని...

9.కపట ధ్వని సంభాషణలు... ఐదు లయల జ్ఞాన ఊజ్ఞత .. నదులు పూనిన ఊరు

కొండలని నూరుతున్న ఉరుముల మధ్య .. తాను ఓ ఏకాంత మృత్యు నీలంగా మారి.. రాత్రి కాల్చిన శవాల బూడిద ఎగరేసి.. దుఃఖ చలనం ఊరించి పోసిన మాటలని కరిగించి.. తన ముందే నేను గ్లాసుని ఎత్తి గడా గడా తాగి.. తూలే రెప్పలని జోరుగాలితో కప్పి.. ఉండబట్ట లేని కదలికనే అద్ది తీసి .. ఊడదీసుకొన్న ముఖాలపై శూన్య సమైసన నిరాసత్తు ...అశక్త ఖాళీయ రథాలు.. నది బోర్లించిన విసుగుని వడపోసి.. ఉనికి మొత్తం జోడించిన కూల్చివేత పట్టుని మోసి.. ఇంకిన మంత్రం తావీజులు..గొంతులోని నల్ల గడువు పూనకాలు.. విసిగిన రెండో అలారపు జ్ఞాన కథ ఊరడించే మన్నికల ఎత్తుగడ .. చిత్ర జాలం..

ఇప్పుడు చెప్పు అంటాను.

చిత్రం .. తాను లోహ గది లోంచి బయటకి తీసిన మాత్రా శిలలా ఉంది ... గొంతు ఇలానే .. అని నేను అనుకొనే లోపే.. కొన్ని లేఖల శంకాలతో నిండిన మహాబావిలోంచి పలికినట్లు.. వెయ్యి యుద్ధాలకి ఆవల అలిసిపోయిన స్మశాన భూమిలా కూర్చొని.. మొదలైన కపట ధ్వని సంభాషణలు... అలాతలు.. అంటుకోపపు నిద్ర మూతలు.. తగవులు..కలి గుమ్మాలు.. మాయా బిగువులా కైవార్యం .. హయర దణ్ణితాలు.. విసిగిగా పట్టుబడిన రంగు మూటలు.. అప్పగించుకొన్న దేహ నిందలా కావలిక .. కదలిక .. ఊరడించే కలత .. ఒర్పుల సేఖరీత .. పెదవి ఘాటు.. చిన్న నిద్రల కీడుని మోసే నీటి తలుపు.. దొంతి నుదురు చెప్పేసిన మృత్యు బిగువు.. సరిచెయ్యని దేహ కల వాంఛలో తడిచి. ఎగిసిన పొగల ఒడిలో కూలిపోతూ..

మాటకి .. కారం అద్ది .. పిలుపులో నానబెట్టి.. రంగు కడిగి.. దుఃఖం ఉడకబెట్టి.. నీరు వార్చి.. కుత కుత మనే గొంతులోని నొప్పికి కాపడం పెట్టి.. దగ్గు సైగలు చేసి.. వణికి.. ఆయాసపడి.. వేడిని ఊదుకొని.. గదిని సర్దుకొని.. తలని ఒంచుకొని.. ఇరుక్కున్న నిద్ర తాళం తో కలనీ పాడుకొని.. సరిచెయ్యని దేహకల వాంఛలో తడిచి.. ఎగిసిన పొగల ఒడిలో కూలిపోతూ.. ఒలికిన కుంకుమ మోపుల్లో దేహ చికిత్సా మోయించిన సెగలోంచి గుభిల్లున దూకి.. శరీర సమస్తమూ శ్వాస గుడిని నెట్టించిన కథలతో ఊరేగే చెమటపోటు... వాళ్ళ మాటలు ముగిసాక .. చాప చుట్టి కుండని బోర్లించాక .. తడిసిన ఇళ్ల మధ్య కూలిన పురాతన చెట్టు.. శ్వాస లోయ కనిపించే నీటి కొండలు..

అన్నీ .. చేతులు దాటిపోయాక నా దగ్గరకి వచ్చావ్? అంతేనా ... మంచు సరస్సులోకి దూకిన నిద్ర శిల తను.. గుప్పెడు మంటని పెదాల చాటున బిగించి.. నీతో తన నలతని పంచుకుంటే .. నువ్వు కాలితో తన్ని.. బయటకొస్తావా? పరాయిగా మారి.. విశ్వ సకలత అంటుకుపోయి.. నుదిటి తీరు మారిపోయి.. దేహ తక్కువలు పులకిత తేలికలని దాటుకొని.. నిందలా కలవరదాపుల్లో కలబడి పగటి భుజాలు కూలుతూ.. ఊరడించిన చిత్ర స్థలాలు కన్నుని కప్పి.. తవ్విన నిద్ర కథని తాగి.. ఎర్రగా చేస్తూ మాట నిడివిని పట్టుకొని నవ్వుకొంటారు.

ఐదు లయల జ్ఞాన ఊజ్ఞత ఊర్కేనే దొరికేది కాదు.. సవ్వడి కాల్చదు.. మసకబడిన ఓపికని మెత్తదు.. కథని కొరికి రెండో సవరింత చంద్ర ధనుస్సుని ఎక్కుపెట్టదు.. కనికరించదు.. .. ఇప్పుడిక నీలో ఎండిపోయింది.. నేనూ ఏం చెయ్యలేను.. అసలు మాట్లాడలేను.. చూడలేను.. దగ్గరకాలెను.. ఇంకా వినలేను.. వదిలేసి పొమ్మనడానికి .. ఈ భూమి నాది కాదుగా ? రాళ్ళని జోడించే వాన దంపుడు చప్పుళ్ళు మోగుతూ.. ఉండబట్టలేని విసుగుని కాల్చి.. తప్పిపోయిన దేహ తర్జుమాల కౌగిలి వేడిని ఊది.. చలన డోలా మరిగించిన రుణ తీరులు.. పొడిగా ఉండిపోయిన చీకటి గొంతుల్లో రెప్ప దొరుకుతుంది. కంటి కింద లేచిన పల్చని కుచ్చిళ్ళ సాగునీ దున్నుతూ.. పారబోసుకొన్న మెలికలు..దూర గ్రహణ మన్నిక..

మోకరపడ్డ దేహ శోష .. కదిలే నిద్ర తాళం మార్చి మోగిస్తూ .. అవతలాగా మార్చేస్తున్న రణకిడి ..కథా ఋణీయ మోసిన మగత కక్ష్య .. తెల్లరాబోయే చలన మండలాలు..అక్కడే ఆగి పోలికలని కడిగి .. శిక్షాబిగువు.. తలా ప్రార్థన ఆ మూల కొండలు పూనిన ఎత్తులో నదులు పూనిన ఊరు .. ముంచి పోయిన సగం విసుగు చిత్రం ఆచూకీ అర్థం కాక .. నే యజ్ఞ సమాధి ముందే కప్పుకున్న దేహ ధూళితో తిరుగుతున్నారు.. కొంచెం చెమ్మ ఊదిన కంటి జ్వరంతో వణికి .. రెండు సార్లుగా తీర్థ నిద్ర జోకొట్టి తప్పిపోతారు.

సందర్భాలు ;

పుస్తకాల రూమ్....

వేల పేజీల దొంతర్ల మధ్యనే కూర్చొండి పోయిన నిరాశ పగలబడి దూకుతూ.. లోపల తిరిగిన బానిస విగ్రహాన్ని అరగదీసి.. కాస్త నలత కలదిప్పిన మట్టి కుండని పగలగొట్టి.. పుస్తకాల రూమ్.. వాడేం చెప్పుకోదు.. విసుగూ వడపొయ్యడు.. యాసత నిద్ర గుంజాటనలో ఆవరించి పెట్టుకున్న దేహ సాగు తీవ్రల్లో పడి .. లేచి .. తిరుగుతూ..కదిలిపోని రుణ శిల్పం ఒంగి తనతో రమ్మని .. కొండలపైనా ఉన్న శాసనం చూపిస్తుంది.. విశ్వ వికర్ష కాంతిలో తిరిగి .. రమిత స్వేద గోళం...

అక్కడే తాను వినిపించినా ? అంది.. ఇక్కడా అని నేను..

ఎక్కడంటే అక్కడేగా ? అంది.

కలబడుతున్న వికర్ష ఎత్తుగడలు.. నివాళులు .. పొడవైన నిద్రలు.. లేవదీసిన ముహూర్తం.. మోస చరిత కథన రీతులు.. కైవల్య తమకం పట్టుకొన్న తీరికలు.. పేజీలు .. కంటి ముహూర్త వదులులు.. పాట కట్టిన మోహజారల గోడలు.. హిళకింతలు.. శిధిల జాడలు.. అప్పగింతలు.. తడబాట్లు.. వాడెవడో నిద్రిత ఆవలింతని ఖాళీలోకి ఒంపి తీరికగా నవ్వుతాడు. వర్ణ సాయుజ్య అంతః తర్పణ .. లేనిపోని గొడవలు..

ఒళ్ళు మరిచిన ఉనికి మొత్తమూ సర్దబడి కొత్త మాటని జోడిస్తుంది . కబురు పెట్టాలని.. కంటి వాదులు చేసి.. కొంచెం దాచుకోవాలని.. ఎవరూ వినరు.. చదవరు.. పలకరించారు..వదులుకోరు.. చెప్పి ఊరుకోరు.. ఆలోచన కొత్త శాపాన్ని కడపదు.. నిద్ర దరికి రాక కన్నుని పొడుచుకోదు.. అలవాటు లేని పై స్థలపు గట్టు కూలి మన మాటకి అందదు.. అక్కడనే ఉంచుకున్న నడక ఊరిపోదు.. అలసటనీ పంచుకోదు.. అక్కడే ఆగి వాళ్ళని గుర్తు పట్టదు. వికర్ష దశలు ఎదురెదురుగా నిండిన మత్తుతో .. ఇరుక్కుపోయిన శిలాతలం ఊరడించే గంటలని చల్లారబెట్టి .. కదిలించిన శ్వాస తీరికలేని మెత్తగా అరగదీస్తూ .. పొందిక లేని చీకటిని చిలికి .. పై ధూప చంద్ర వర్తన ముఖాలన్ని కట్టగట్టి ఓ చోటికి చేర్చాక వాళ్ళు దగ్గరగా చేరి గాలి తిప్పుతారు.. పుస్తకాలూ ఎగిరి నడక దారిలో వెనక వస్తూ ఉంటాయి..

నిండిన పూర్ణమి పడవలో బిడ్డ.......

ఉరిమిన దేహ సముదాయ మాత్రంలో మాదక మోతాదులు.. ఉందీ లేకపోయినా అరుపుల లెక్కలు .. కదిలికలు ఉంచిపోయిన హద్దులే మాటలని వదిలి .. కాళ్ళని కదిలించే నడక చుట్టూతా బిగించిన దేహ కోతలు ఇరుక్కొని .. తలపట్టుకున్న నిషా మెరుగులు జల్లించిన కన్నునే వద్దనుకుని ఆ బయట ఇంటిని కాస్త వివిధ మంత్రాలతో చుట్టి బంధించారు. స్థల ఊళన లేని కంటి రోతని నమ్ముకున్నాను.. అడిగారని పదే పదే అదే చెప్పి పడవని చేరాలని మొత్తుకొన్నాను.. కథ ఓడిపోయిందని దేహ శిక్షకి తెలియని దూరాన్ని పెట్టి మళ్ళీ అక్కడే పడిపోయాను.. స్పృహ మసకబారి చేతన ముద్రలు ఒణికిన జాతర దీపాలు కొండెక్కి .. కాసేపటి చీకటిలో.. వాడి వెక్కిళ్లు.. కలలోంచి హూలుక్కి ... సమయ మీమాంసకి వదిలి పెట్టిన దేహ ముద్రల పలాయన గతి వృత్తాల్లో పడి అటూ .. ఇటూ తిరిగి నేను కొంచెం ఓపిక లేదని ఉండిపోతాను..

ద్రవ జారలు కుదుపుకొన్న గాజు పాత్రల్లో .. ఇంకిన దేహ చుక్కల మరకలు .. హాయి తెలియని శరీర గాలింపు మోసిన కౌగిలిలో చిక్కనై ఉండిపోయిన ఆనవాళ్ల పచ్చికని ఆరబోసి .. అప్పటికే సిద్ధమయ్యే గుమ్మల్లో .. శత్రు శిల ఒరిగిపోయింది . పూడికలు.. దేహ వర్తమానాలు.. ఇప్పటికి చెరిపిన నెత్తురు రాతల్లో ఊరేగించిన మసక మోడులు .. శ్వాస బిక్ష పోసిన బీరువాలో ఇంకేం తెలియని బిడ్డలా అరుపులు.. తూలినా నడకలు.. ముద్ద కట్టిన మాటలు.. పాల కళ్ళలో ఒరిగే రబ్బరు పడవల ఆట.. సముద్ర నోరుని తెరిచి ... చీకటిలోకి దూకిన నురుగులు గోళం.. నీరు పట్టిన గంట..

కీ తిప్పిన జత చేతుల దోసిలి పడవని సిద్ధం చేసిన నది చోటులోంచే.. వద్దనని దేహ సారం ఉడకబెట్టి.. రంగు ముంచిన కుంచె తడిచి.. జోడు రొమ్ముల కలిగితే సంకెల ఊడిపోయిన ఉమ్మెర.. దేహరీతుల్లో మరిగించి బయటకి తీసుకున్న బిడ్డ.. ఒప్పుకొని నిద్ర మోతాదుల రాతని దులిపి .. కధాసారం ఉండిపోయిన నలతల తీరుని ఉడకబెట్టే రంగు గిన్నెలలో ఉంచిన కన్ను.. ఏడూ నెలల ఊసు.. అన్నే అని చెప్పుకొన్న అడుగులు.. లాలారాయాల దేహ జోరిమని పట్టుకొని ,, ఒడిసిపట్టిన శరీర మోపులు..

పాత్రలు ;

4 సిద్ధ కల్వపు జాతకి ;

మోసాల ఆక తాళన .. రాయి గొంతులు.. చీకటి భయ నయా మొండాలని .. తిరిగించి.. దూకేసి.. పట్టుదప్పి .. అవసాన ముఖతలంలో ఊరడిల్లాని ముద్ర రాకడ.. నుదిటిలో సాదిల్లన కుంకుమ గని.. నేల పేర్చిన ఇల్లు.. తనదని దేహ నింపుట రాత్రత ... ఎంత చెప్పినా కదలని కొండ.. ఏక రూప్మాణ .. శరీర ఒంపుల్లో తర్జుమాలేని అయస్కాంత మిలీయజాలు.. పైకీ-కిందికీ తడిమిన నిద్రాహా రాత్రంలో పడి లేచిన కంటి శిక్షణతో ముడి చుట్టిన మంగళాలు .. అక్కడ అంతే జరిగింది ..

వాడి మాటలన్నీ నేను వినగలను. వాడిలోకి చూడగలను.. కానీ ఆ లోపలి పోతే వెనక్కి రాగలనా ? అనేది యుగాలుగా నన్ను కమ్మే అనుమానం.. ఇప్పటికి నేను ధైర్యం చేయాలని.. తేల్చుకోలేను.. ఉందీ కుదురుగా ఎదురుచూడ లేను.. ఎదుటపడినా ఏమాట్లాడడు .. నివ్వడు.. ఏం తింటాడో .. ఎప్పుడు నిద్రపోతాడో .. నాకూ తెలియదు .. ఎవరైనా అడిగితే అలా చూపిస్తానంతే.. రేఖల చదివే నేర్పు ఉన్నట్లు.. వాడి కళ్ళతోనే అంతా చదివేయొచ్చు.. మాటని తాగి .. అటు వేపుకి తిరిగి ఏడ్వానూ వచ్చు.. తనకి తెల్సింది ఏదీ లేదంటాడు. ఉన్నా మాటలు వినలేదంటాడు.

రాబోయే దానిని అలా ఉండనివ్వు.. ముందే ఎందుకు? చలన మాత్రంగా కమ్ముకున్న.. గాలీవానలో ఎవరికీ కావాలె .. ఈ వివరాలన్నీ .. అంటూ .. మరి కనిపించడు

సూత్రం తిరుగుడు పట్టి తెచ్చిన పగటి వాచీలో కరకుగా తగిలే ముల్లు .. ఎక్కడా మాట దాచుకోని శరీర స్త్రీ మితి.. ఆలోమా కర్వత .. చదివి.. దూరం జరిగి.. నిదానించి.. ఎదురు నెలల ఉక్కిపోతలో మోగే నలత కలలు

గుడి సేవకి ;

నేను ఎప్పుడూ చూసేదే .. వాడు ఎప్పుడూ ఓడిపోతూనే ఉంటాడు.. చూసాగా .. ఎక్కడికి వెళ్ళిపోతాడు.. చెట్టు.. నదీ ... ఇసుక .. మట్టీ .. కథా .. పాటా అనే ఊసులతో ఇక్కడిక్కడే తిరుగుతాడు. శ్రమ దీపాన్ని ఆర్పకుండా .. ఆ ఉబ్బిన కళ్ళతో ఇంకేదో రాస్తూ ఉంటాడు. నేను చూడగలను.. పట్టుకోగలను.. వాడి శ్వాసని నేనెప్పుడూ వింటూనే ఉంటాను.. కొంచెం కూడా మాటని పాతబడనివ్వక కంగారు పడతాడు.

అనుమానించకుండా దూకెయ్యడం.. నీరు పోసుకున్న కంటి నిద్రతో ఊరేగడం.. తన మాటల అద్దకపు బొమ్మతో చీర బిగించుకోవడం.. అలసట మొరిగిన రాత్రిలోని కలలోకి తప్పిపోవడం.. శ్వాస ఊగిన రొప్పుతో కథన మూర్తిని భద్రం చెయ్యడం.. చెల్లా చెదురైనా తేరుకోని దుప్పటి కింద మడుగులో కూరుకుపోయి .. చలన దొంతిని సర్ది.. చీకటి మోసుకొని నదుల వరుసని తిప్పి రాయడం .. ఇదే తెల్సు వాడికి..

వీటివల్ల నీకేంటి ఉపయోగం అని అరిచానని నా మీద అలిగాడు.

వదిలిపెట్టేయడానికి  కొత్తగా నాదగ్గరేం లేదు.. ఏది నా దగ్గర లేదో అది వాడి దగ్గర ఉండదు.. ఉండే అవకాశమే లేదు.. ఇదే నా నమ్మకంగా ఉండాలని తానే చెప్పాడు. ఇది మీరు నమ్మాలని కాదు.. కానీ నేను ఇలానే నమ్ముతాను.. ఎందుకంటే వాడు నాకు యుగాల నుంచి పరిచయం .. మృత్యువుని మించి దగ్గర.. జన్మని మించి తేలికల నడక.. నా ఇల్లు తనలోని శ్వాస శుభ్రం చేస్తుంది..

7 నల్ల ఉత్తరం..:

సేవిత కకల్లం .. వినబోసిన మెతక తీరులు.. ఇంకిపోని నవ్వు తీర్థాల కాల్చివేతలు.. శరీర మోపులు.. నిద్ర గుండీల రొద .. గుయ్యమని తిరుగుతున్న నిద్ర వానలు .. నిండి జార్చిన బొమ్మలు ముసిరినా బజారు.. కంటికి పాడనీయమని అడిగిన సంగీతధారకి కొత్త నడతని పట్టి తెచ్చిన ముసిరింపు పోలికలు.. ఒత్తిడి.. పోల్చిన మసక రాత్రుల్లో ఇరికించిన భూమి తవ్వకాల నిద్ర శోధన.. కలబాటు..

చీకటి నుంచి చీకటికి .. చీకటి లోపలి చీకటికి .. నిండి దుమికే జలధార తమకపు ముడి గతుల మెరుగులు దాటికి .. ఉండిపోయే నీటి రాతల కలకీ .. కథలకీ..దేహం నల్లని విగ్రహమై .. ఒక్క రాత్రిలో మారినప్పటి కంగారుకి.. ఇల్లు మొత్తం చీకటి పండి.. అద్దం లో కాగడాలని వదిలి పెట్టి నవ్వినా వినిపించక .. నన్ను

తడుముతూ .. విశ్వ వ్యాకులం మోసిన తల బరువు మృత్యు గుడి .. ధ్వజ తీర్థ మధ్యంలో చీలుతూ ... మరింత కమ్మిన చీకటి..

నేను ఏదీ మార్చ లేదు.. ఈ మాటలే మళ్ళీ మళ్ళీ చెబుతూ ఉంటాడు.. అందుకే నాకు అంతగా గుర్తు.. గుక్క పెట్టి ఏడుస్తాడు.. నేను ఎంత వెలుగు బయటనుంచి తెచ్చి పోసినా .. నీ చిక్కటి నల్ల ఉత్తరంలో .. ఒక్క వ్యాక్యమూ పట్టి చదవలేకపోతున్న అని..

రాసిన నేనే నీ ముందు.. ఉన్నాగా? అన్నా వినడు.

కనబడని నిద్ర జాగిలపు నాలికని అద్దే చీకటితో.. వాన గుజ్జుని పీల్చిన గోడలు.. చీకటి ఉడికిన దేహ మంద్రతల సమాధి స్మరణలో ఊరేగి.. స్థలన అయోమయాన లేని దూర గ్రహణాలు పట్టుకొన్న చిక్కని చమురు.. మెదిలిన దీపం ..కానీ దొరకదు.. వదలదు.. ఉగ్గబెట్టిన కలల తురుముని వడపోసి .. రెప్పల వెనక నల్ల గుడ్డతో చుట్టి వేలాది దీసి వెళ్ళామా? అని.. అన్నప్పుడు.. నేనెవరో తెలియనట్లే చూసాడు

**ఆది భాషణ ... ఏడ్చినా చూడని నగరం.. పూర్ణ తాళింపులు** 6 , 10 C- 7 - 8

ఆది భాషణకి చేర్చి పెట్టిన సావకాశపు నిద్ర గతులతో... తోడు పెట్టిన అనుమాన రాత్రులతో పట్టుబడిన స్వరాత్రియా అసతి.. నిరూప ధ్వనిలో చేర్చుకొన్న సవరణ గతి మునకలు.. చలన బొమ్మలు తడిచిన ఆది భాషణల నగరంలో..ఊరించి తిప్పుకున్న వాంఛ తీరాలని దండకట్టి .. ఉడికిన నిర్మల దేహ కథని పట్టుపట్టి .. ఒక నడతలోకి వడపోసి .. నిద్ర పోలికలతో కలిపినా వదలని దీర్ఘ కళంకాన్ని ఇంటికి చుట్టి.. కనిపించని బరువు మునకలతో కదిలే శూన్య వికల్ప ముద్రని తిప్పికొట్టి.. రాజీ లేని పోలికని సరి చేసి.. కాస్త ఆ మూలగా ఉంచిన దేహ రీతి చెక్కి .. కొత్త బరువుల చీకటి పూర్ణాలని కప్పుకొంటారు.

ఎప్పటికీ చూడని నగరం .. విస్మయ దేహ నీరుని కలిపినా వదలని రంగు ముంపులతో తేరిన నడకని జోడిస్తూ .. మహా మార్దవ కౌగిలిని వడపోసిన వణుకుతో.. పాతబడిన దేహ మూర్తుల వివాస తడి మోసుకున్న చలన కందకంలో ఊరేగే మాటలని .. అప్పగించి .. సాగిలపడి.. జోడించిన కథనాల ఒరిపిడితో గుప్పెట తెరిచీ .. వదిలేస్తూ ... శిధిల మాటల కల్లోల విశ్మతి మోసిన దేహ నిద్రకి అవతల ఉండిపోయిన కరకు దీపపు నిండని మోసే లోపలి నింద కరిగి వాళ్ళు వశ్య చలనకి పైకి చేరతారు

కలకి బొట్టు పెట్టిన .. మార్చి పెట్టిన .. కదలని .. వదలని.. కూరుకుపోని.. ఏడ్చినా చూడని నగరం..తలపట్టుకున్న విశ్వ శృతి కంపించిన సాయాలు... తొలిగిపోని కలతతలతో.. నిండి పోయిన చీకటితో పల్చన చేసేసుకున్న నిర్మాణ మాత్రికలు... తలపొగరు చీకటి పడబోతలు. బిరుసెక్కిన నవ్వు.. కాపడం పెట్టిన నడక.. మూలకి సర్దిన చాప .. భయం మోసిన చీకటి బల్బ్ లో ఊరబెట్టిన శ్వాస .. నీరెళ్ళబెట్టిన దేహ సాధ్యం ఊడిపోయి అప్పగించిన సమయమితి

విశ్వ దీపం కదిలించిన అడుగులతో .. స్మర మోహనాల శ్వాస పట్టుని బిగించి.. కదలిక లేని శరీర శృతుల గాలి మంత్రాన్ని తాగి .. సొమ్మసిల్లిన నిద్ర దర్శనాలు.. కొరికిన మహా శ్వాస ముంపులతో చెలరేగి .. తలారా బొమ్మల నీటి గతిలోని చోటు.. కొంచెం తిరిగి కలుస్తూ ధూప మున్కని వెచ్చజేస్తుంది. అదే దోసిలి మరిగిన చీకటి చాటుల నూలు గుట్ట .. పై గొంతుని దాటించే వంతెన.. కలుపుకున్న పాట .. కోలుకొని నిద్ర దర్శన శిఖర మోపురాల స్థలబాటు.

**ఓడించి పెట్టుకొన్న రాశీ స్తమకాల సన్నిహిత అపార్థామిగుళ్ళు..**

రుణ జాలీయ రీతుల కైళింపు .. గజ గజల ఉరి.. తడి రాతలపై తడిపిన నిద్ర కదలికలు .. పోలికలు.. అలిగి తప్పించి పెట్టుకొన్న గంటలతో బిగిసిన ఎండ... గుమ్మరించిన వాన .. ఏక కొప్పుల చలితో నిండిన కథలతో.. కలాప జోరడి ..కంటి ఆన ... మూర్చనల వాన .. క్షేత్రంలో పైకి చేర్చిన జాగారపు కదలికలతో నిండి ... పగటి రంగునే మార్చి పోసుకున్న సంకలిత చచ్చుబడిన మూల మూర్తుల ఖండం.. వాంఛ నులిమిన భిక్షా గోడు తలపడే శ్వాస నీరు కట్టడి కాలేక .. ఊరిపోయిన దీప పోరుని అప్పగిస్తూ కొన్ని ముఖాలు మారిపోతాయి.. మసి రాజేసిన నవ్వు.. కీడు చప్పరించిన జోడు గొంతులు కలకలం.. అప ముంపున జారుడులోని కంటి రుజువు పోతలు ..చేతి గుర్తులు.. దేహ మూర్తులు.. కదిలే తీర్థ రాతల్లో ఒదిగే మంత్ర మూర్తుల కేలన ..

శరీర బిక్షగా ఉండిపోయిన ఖాళీ పత్రాలు.. పై గదులు.. ఊపిరి పోసిన నల్ల అడుగుల గతుకుల్లో వేలాడే కంటి రాతలు .. బీడు బంధన అరికాళ్ళ మధ్య పూర్ణ తాళింపులు.. ఊయంపే సాయతాలు.. సాయంత్ర మూర్చలు .. పరిధి చుట్టుకుని తిరిగే దేహాల తీరుని పట్టి .. తెగించిన రాతల మసక రాళ్లు.. అందాలనే కథ .. కూర్చునే కూలిపోయిన దేహ చంద్రుడు ఆవరించిన లోయలో పండుతూ.. నెల గంటు..ఎటూ తిరిగి రాని కేలండర్ .. అద్దర ఊడిపోయింది..పాత గోడలు కమిలిన మృత్యు నోంపిక .. దేహర గ్రహణ శాలలు.. అన్నేనని అనుకునే లోపు ఆగిపోతాయి.

కూర్చిపెట్టుకొన్న .. దీవించి చెప్పుకొన్న.. మాట దాటి విని పోయిన .. నిశానీ చీకట్ల మూటలోంచి.. వాదులు బట్టల అల్మారాలో నన్ను చూసి దూకిన పాములా .. ఉందనే నిద్రవాకిలి సమాధిని కూల్చి .. నడక వెసులుబాటుని సాగదీసి .. కిందినుంచి ఎగిరే కంటి రాత్రుల ధూళి.. మరో మన్నిక తెలియని ఎత్తు నడక.. కౌగిలి సంతర్ప మోదనా మృతిలోని పేజీలు.. తలపడి కూల్చుకున్న భాషణల నగరం .. ఏడ్చి చెప్పుకున్న దేహ గడువు చిత్రాలు .. కదలిక పట్టి తెచ్చిన మూర్చనల కంటి ధారణ .. ఉందీ .. లేకపోలేదు .. లేదా .. ఐనా ఉంది.

అలిమిన క్షితీజ తలంలో ఊరేగే సమాధి శ్రోయమలో కోపగించిన తెరల మడి .. కలవర జాతర జోడించి పెట్టిన మునకల స్పర్శని సరిచెయ్యని ధ్వని.. కీడు తెచ్చిన నాలుకపై మళ్ళీ తిప్పుకున్న అడుగు .. దూరంలో ఉండిపోయిన దేహ చప్పుడు తిరిగి కలిసి .. ముడిపడ్డ తలుపులు.. ఎవరో వెనక్కి వెళ్లారని కదిలే గాలి.. ఊసులు పడే దీపం.. గంటలు చప్పరించిన దుఃఖ ముద్ర .. ఆ కాస్త కలనీ వద్దని వెళ్లిపోయే ... వంతెన కింద ఇళ్లు .. లోపల దుప్పట్ల కింద మట్టి పుట్టలు.. అప్పుడే మొదలైన నీళ్ల తీర్ధం.. రెండో చోటులేని నీదీక్ష కణతల్లో వేలాది చెమర్చిన అలారా చెమ్మ .. అక్కడే దిగబడి .. తెల్లార్లు నీరిచ్చిన నదీ స్వాధికాలు..పైకి లేచిన అప్పగింతలు .. బరువెక్కిన నిషా ఋణం.. సఫలత జంట రాత్రుల హడావుడి.. ఇక్కడనే ఊరడి మంతనాల పొందికలు చెక్కి .. రంగు పోసి ఆ దూరంలో నడకని సరిచేస్తారు. ..

6శేషశయ్య పై నిశ్చంతరుడు ...;

వాడు ఒకసారి మనలని కలిసాడా ? ఆ తర్వాత రోజూ మాట్లాడ్తున్నట్టే ఉంటుంది.. ఏదో ఒక మూల నుంచి ఆ గొంతు విన్నట్లే ఉంటుంది. ఏదీ దాచుకోక పోవడం మనకి ఓ పిచ్చోడిని చూసినట్లు ఉంటుంది,,హ .. హా.. చూసినట్లేంటి .. నిజంగా పిచ్చోడే ?

మాట దాచని ఏకాంతం పై నీరు కమ్మిన అవస్థల ముద్ద.. కలవడం- విడిపోవడమూ మనకి నిమిత్తమేమో.. వాడికి కాదు.. మనకి విసుగూ.. ఒక్కోసారి చిరాకు వస్తుంది.. విశ్వ లయని తిప్పే కంటి రాత్రంలో .. మనః స్పృహ నింపిన కథల మన్నిక తేల్చి .. తేలాక .. తేలిక చేసిన చూపుల మధ్య దేహ నిర్జన మాయని కడిగే మహా రాత్రి మన గుర్తులపై కనిపించినా .. మనం అనుకున్నప్పుడు మాటకి దొరకడు.. అది వాడు అనుకొంటేనే..

నిప్పుల విషాధిని మార్చి పెట్టుకున్న రెండో ఇంటి గుమ్మంలో ఉత్తర క్రియలకి బావిని తవ్వి.. ఎవరో శూన్యాన్ని వరమడుగుతున్నప్పుడు.. వాడు గుక్క తిప్పుకోకుండా నవ్వడం .. నాకు ఇప్పటికీ ఆ నవ్వు వినిపిస్తూనే ఉంటుంది.

ఆకాశం పైన సుజల మహా సరస్సు .. ఉరుమలని.. మెరుపుల్ని తాగి.. నిద్ర ఆవహించిన దుఃఖ ముద్రతో కొన్ని కోట్ల కలల గుచ్చంగా మారి.. వానై నాపై కురుస్తునట్లు.. ఆ పరిచయం..

10కలవల అర్ధమూర్తి.. ...

వాడు .. నిన్ను ఎప్పుడు కలిసాడో నాకు సరిగా తెలియదు.. నీ కంటే ముందా ? తర్వాత? అని..

నువ్వు చెప్పే ఈ మాటలేవీ .. వాడికి వర్తిస్తాయని నేననుకోవడం లేదు.. వాడంతగా మాట్లాడేందే లేదు.. ఏటో చూస్తాడు.. గదిలోకి పోయి తలుపేసుకొని గంటలైనా రాడు .. ఫార్మల్ మర్యాదలు ఏవీ పాటించడు.. వాళ్ళు .. పురుషులు.. స్త్రీ లైనా?

ఒక్కోసారి మాట్లాడినా.. వాటిలో సగం కూడా అర్ధం కావు..ఒకటో .. రెండో మాటలు తప్ప..

లేదా అడగడు.. వినడు.. కప్పుకోడు..

చీకటికి సృష్టికిచ్చిన వరాన్ని .. ఛాలెంజ్ చేసే వాడిలా.. దాపరికాన్ని ఒప్పుకోకపోతే ఎలా?

అనే అనుమానం మనలని తొల్చుతుంది... అదొక వెర్రిబాగులతనమంతే..

నిజానికి వాడు పరిచయం కాకపోవడమే మంచిది .. అని మనకి చాలా సార్లు అనిపిస్తుంది.. సమయం చుట్టూ సంధి చేసుకొని .. ఓ నిరంతర ఘర్షణ మనమెందుకు వాడికి దగ్గరై భరించాలి?

ఏం అవసరం ఉందని.. ఐనా ఎప్పుడూ అదే గోలా?

విస్మృత లేని రాజీల్లో పడి నేను తప్పిపోయానని వాడు భాదగా నన్ను చూసి అన్నాడు.. చిత్రం .. నాకు వాడిని చూసి అదే మాట చెప్పాలనిపించింది. కానీ ఇప్పటికి చెప్పలేక పోయాను..

7 నల్ల ఉత్తరం..

సమయ నిసమయ అనంతంలో కూలిన శ్వాస రాశుల గుట్టల పక్కగా .. ఒడి గుప్పిన వేల దొంతర్ల చీకటి చనిపోయి మళ్ళీ పుడుతూ.. విశ్వ వ్యాకుల ముద్రని కడిగే .. చేర్పులు.. కదిలే నిషామిత కలివలపాటుకి దగ్గరగా జరిగి.. తన లోపల మాత్ర గతుల ముట్టడిని లాక్కొన్న .. దగ్ధత గతిలో శృతి తప్పిన దేహ నీరు గడ్డ కట్టి నల్లబారింది..

వాడి మాటే అప్పుడు .. సమక్షత విపులతంలో హోరుపెట్టే దమన కణతల వేడిమి .. కనిపిసాడు.. కనిపించడు .. విని ఊరుకోడు .. చూసి తప్పుకోడు .. లోపాయికారి పనులు తెలియదు.. లోకం అసలే తెలియదు..

ఎంత నలుపో .. ఐనా నా చెయ్యి ఎప్పుడూ వదిలెయ్య లేదు.. అంత లోపలి వచ్చి.. మరిన్ని యాత్రలు ఎలా చేస్తూ పోతున్నాడో.. అర్ధమే కాదు..

కానీ ఏదీ నేను వాడితో పట్టుబట్ట లేదు.. వాడి ఇదే కావాలని అడిగిందీ లేదు.. వాడి చెప్పేదేదీ మనం చెయ్యలేం.. అలాని వాడిని వదిలెయ్యలేం..

అదొక కోత .. దేహ నాటు .. పొడుగైన యుగాల గతం.. పిడుగుల భావి.. అప్పుడే దుప్పట్లోకి వాలిన ఇంద్రధనుస్సు..కథని చూపిస్తున్న అద్దం .. సుజల యజ్ఞ భూమిలో దొరికే సమాధి..

8 నిశాచర వైణికుడు..

నాకు ఖాయంగా .. ఓ సంగీహ సందర్భం కన్న సంగీత తర్పణలోని .. శిధిల కణం అనిపిస్తాడు..నా గానం మధ్యలో దొర్లే ఖాళీలని .. అవలీలగా దాటే .. శ్వాస ఋణం... పరగడుపున మృత్యు రసాయనం తాగి దారి తప్పిన పలవరింతల్లో .. ఏదో రాగం గునిస్తూ .. ఇదేగా ? అంటాడు.

అలా ఎన్నో నేను దాచుకోని ... ఆ తర్వాత నావాణి చెప్పుకొని .. ఎక్కడైనా పాడితే .. వాడు మురిసిపోతారు తప్ప .. తనదని చెప్పుకోడు .. నిందించడు..

పొట్లిన గదిలో.. నిండు సాధనకి కలిసిన శూన్య ఛాయలా... ఆవిరి దట్టించిన దేహ సాగాయి గతమై.. కలుసుకొని గర్వ అయస్కాంత రేవుల్లో .. తనతో తనే ఉంటూ .. సరిపెట్టుకున్న రక్షా ముద్ర తల తీర్పులని జోడించి తిప్పుకొన్న చలన క్షపాత మూర్తిని నాకు దగ్గర చేసి .. పరిచయ ముద్రలోని .. అనుకోని ఖాళీని మోసే నిరూప సంధి.. అనసీకరణ .. వాదులాట లేని మహా సాధ్యం లోని కక్ష్య ని సరళ దృష్టితో చూసే పాట..

వాడు సంగీతంలా .. అనాదిగా పరిచయం.. కానీ.. పాడేప్పుడు అంతే మెరుపు..మరుపు .. ఎప్పటికీ పూర్తి కాని ఓ తవ్వకం.. ఓ నిరాశ..

కదలిక .. నిశ్చలం.. రెండూ ఒకేసారి మనలో కదులుతాయి.. ఏది వాడు?

1బెంగుళూరు బ్రహ్మ ...

మీ అందరికీ ఎలా తెల్సో .. నాకు మాత్రం అదేదీ కాదు..

అర్ధరాత్రి పూట .. ఆ డొక్కు చేతక్ పై.. మా భాష కాని సినిమాకి .. అదీ ఆ కింది క్లాస్ కి పోయినా.. తప్పట్లు కొడుతూ.. మధ్య మధ్యలో అరుస్తూ.. కేరింతలు పెడుతూ.. ఒక్కోసారి కళ్ళలో నీరు తిరుగుతుంటే తుడుచుకోక .. అలానే చూస్తూ..

ఏదో మహా యజ్ఞం చేసే శ్రామిక మూర్తిలా .. దీని తర్వాతా సృష్టంతా సర్దుకొంటూఉందని నమ్మి చేస్తున్న వాడిలా .. ఎంతో శ్రద్ధగా చూస్తాడు.. మాటా .. పలుకూ.. చూపూ.. నడకా ..శ్వాసా.. కధనా .. అప్పుడిక అన్నీ ... అన్నీ .. సినిమానే.. అన్నట్లు..

ఉడక బెట్టిన చిలగడ దుంపలు .. చేలల్లో పీకి కాల్చుకున్న వేరుశెనగ గింజలు..పుల్ల మామిడి కాయలు.. ఇవన్నీ దారిలో తెంచుకొని తింటూ వచ్చే వాళ్ళము ..మళ్ళీ  ఎప్పుడు నిద్రపోయాడో తెలియదు.. తెల్లవారుఝామున లేచి ... రాసుకొంటూ కూర్చునే వాడు..

వాడి నిద్రని నేనెప్పుడూ .. అన్నీ ఏళ్లలోనూ చూడలేకపోయాను..

ఓ టాబ్లెట్ మింగడమూ.. ఈవేళ వద్దులే అనడమూ ( అది ఎక్కడికైనా సరే.. చివరకి .. నా ఐన వారికోసం స్మశానానికైనా సరే..) ఎప్పుడూ లేదు..

2 గుడి సేవకి..

వాడికంత సీన్ లేదు.. ఆడది అర్ధమే కాదు.. ఎప్పుడూ నిరాశ పరుస్తాడు.. కంగారుగా ఉంటాడు.. ఓ మర్యాద .. మన్నన .. సర్దుబాటు.. ఏదీ తెలియదు.. ఎప్పుడు ఈ మూడ్లో ఉంటాడో ఊహించలేం.. ఎక్కడికీ కదలడు .. ఎవరూ లేనప్పుడు.. ఒకలా ... ఎవరైనా ఉజప్పుడు ఒకలా ఉండాలనీ తెలియదు..

చీరల గుట్టగా తలపట్టుకున్న శరీర తాకీదులు .. ఆ వివరాలు ఎప్పుడూ గుర్తు పెట్టుకొన్నట్లే ఉండడు .. ఎప్పుడూ అదే యావ.. సమయం- సందర్భం లేదు.. అవతలి కష్టం....నష్టంతో పనిలేదు.. తేలికగా నవ్వేసి .. పద .. అక్కడికే వెళదాం అంటాడు..

అన్నీ .. గుస గుసలు .. తడబాట్లు.. కంటి రాతలు.. దీర్ఘాలు.. కలతలూ .. కప్పిపోయిన దుప్పట్లు.. రొప్పులూ.. విడివడిన దేహ తంత్రీ కథన మూర్తి రెండో అడుగులో బోర్లించిన ఇల్లు.. ఆ వెనక ఆగని నిందలు.. ఇనుప కమ్మెల్యేతో ఒంచిన విగ్రహం..

నోరు విప్పిన మధ్య రాత్రి రోడ్డుపై తప్పిపోయిన చెట్ల చలిమంట ... విసిగిన చూస్తున్న రేవులు..

**10.చిత్ర సువిధాలు.. ఆధార మహా స్నానం.. కొన ఊపిరి జల్లు**

శ్వాస హేళనలో ధ్వని మెరుగులు.. అల్లుకు పోయిన చిత్రాసువిధాలు.. వెల్లి - ఉండిపోయిన దేహ రాక చూయించుకొన్న విహామాల పొడి ముఖాలు .. గాలించినా దొరకని కౌగిలి.. వేడుకొని .. దూర ముట్టడి గొంతుతో మొదలయ్యే ఆధార మహా స్నానం..నస్త్రనీలత... వదిలేసుకున్న దేహ పడవ .. అంతులేని ఎదురుచూపు.. ఇంకిపోయిన ఇంటిలోలో శత్రు గది తాళం దొరకక .. తాను నాపై కోప్పడటం.. జోడించిన చీకటి అనుపానులపై కన్నుని చిలికి.. కాస్త చోటులేని.. ఒద్దిక ఏడుస్తూ కలిసిపోయే దూర నిందలు.. కనలేని గోడలు.. కాళ్ళు లేని కుర్చీలు.. నోరు మెదపని అద్దాలు.. ఒడ్డు కోసిన నదులు.. వద్దని వదిలి పెట్టిన గాలి సమాధులు..

ఆయుః కంటి మూలల మృత్యు వేడుకలో సరిచెయ్యలేని దీర్ఘ నలత .. కొంచెం అద్ది తీసుకొన్న నీళ్లు కరిగి .. చీకటి దేహ పరిధుల్లో పడి తొందర పడనీయని .. ఆయాస నీరం.. తనతో ఉన్నాను. సమయ నిండా తరిగి పెట్టిన జాగ్రత్తలు.. ఎక్కినా ఆగిపోనీ కొండలు.. దళసరి నిద్ర కూర్పులు లేని శకున ధరలు.. వెక్కిళ్లు దొంతిని మారచి పెట్టుకొన్న శిధిల తీరులు.. గత్తరలు.. కత్తెర పట్టిన కిటికీలని జేర్చి .. తాను ఉండిపోయాడా ? తప్పిపోయాడా? అర్ధం కాక అడ్డం పడే దేహ ఋతువుల గానుగని తిప్పి.. ఇంకో కన్నుని ఆరబోస్తారు

కథని ఎలానూ మల్లి తిప్పి చెప్పుకోలేను.. మధ్యాహ్నం కొన ఊపిరి జల్లు కమ్ముకొని .. ఆ మహా దీపాల వరదలో కొట్టుకు పోయిన చలన మంత్రం .. గడుసుగా నింపిన రోజుల శ్రమతో పూడికలు..

వేడి నీటిలో మునిగిన గుడి.. కల్లోలం అప్పగించిన చూపు చక్రాలు.. ఇరుకు చప్పుడు.. కలకాలు.. పైకి జరుగు.. కింది బెర్తికి మారు.. మధ్యలో దిగిపో.. అది నీ దుప్పటి కాదు.. ఆ చెమట నువ్వు చేరలేని నదిది.. మాటని చలిలో ముంచి .. ఫోర్క్ దించి తిను..గొంతు పట్టిందని అరవకు.. కారమేసినదని పెదాలని చూడకు.. కిటికీకి తెరిచానని చెవులకి ఏదీ కట్టుకోకు.. గ్లాసుని బోర్లించి దాహంనాకే ఎలా ? కన్ను వివరం లేని దేహ తంత్రిని పొడుగ్గా సాగదీసి నేను చూపు సాధుకొంటాను.. ఆ చీరని ఇప్పుడు ఇవ్వొద్దని అంటాను..

నిండు చెమటకి పొంగిన దేహం ఒరిగాక .. దుప్పట్లో చేపల గిల గిల .. ఆ పక్కాగా లేచిన నాచు కొండలు.. తలుపు కొట్టిన పడవ.. సాధ్య మన్నికని కాదని .. విలాస కంటి పోగులు.. సమయం సాగిలపడ్డ విశీమరుప్పు దుఃఖం తాగి .. సొమ్మసిల్లిన కథన ముద్రాలపైనా గోరు గుచ్చిన శరీర వలసని సిద్ధం చేసి .. నువ్వు ఉండే శిధిల నాదై ... ఆ పాడుబడ్డ ఇంటిలో అతుక్కుపోయి.. నిర్యాణ తాపకాలతో జోడించిన నిద్ర ఘాతులని లాక్కొని .. అప్పటి చీకటి ఉరిమిన శ్వాస శిక్ష మరకలని కడిగి.. ఆ కాస్త నలతని సర్దుకోలేని పడకలు.

నల్లని మెతక జ్వరం.. దేహ విగ్రహంలో స్నాన నాచు.. కలివిడి సంతర్ప విధులు.. పోయిన దూరాలు.. ధారణ కలతల్లో ఆవరించి పెట్టుకున్న చెమ్మలు..ఊదిన మంచు పక్క ... దేహజాలం గడ్డ కట్టిన నడక.. కుండలో కాల్చి నిండిపోయిన  చేప.. దీవి నుదిటిని సర్దిన కరకు మాటలతో కుదిర్చిన నిద్ర ముఖాలని కప్పుతూ.. తిరిగి చుట్టుకున్న చీకటి దుప్పటిలో మంచు ముక్కలు.. కలబెట్టిన కత్తి.. బయట ఆయాసపడుతున్న అలారంలో .. కళ్ళు పెట్టిన వణుకుతో చేతులు  ఊడి.. రంగు జాలంలో పడదోసుకున్న వరద మూటలు..

భూమికి కట్టిన మంగళ ముద్దు తనదే .. నాలోపలి దూరాన్ని జరిపి .. పై కొండల్లో దూరిపోతుంది.. చీకటి ఊరబెట్టిన కళల సమాచారంతో .. నేను ఉండిపోయిన శ్వాస రేఖ గుండ్రంగా తిరిగి .. మరో హద్దుని పెకలించిన గోళం.. నిద్ర భ్రమణంలో హోరిమి పోసిన స్నాన గండాలు.. సమయం చిరాకు పెట్టే ఆశ్రయ మూడ్డగింపులని తుడిచి ... మళ్ళీ చేరుకొన్న విలాస దర్శన ముసుగులని కప్పి.. ఇంకోసారి ఉంచిపోని ఖాళీలని కదిల్చి.. ఎక్కీ ఎక్కని అనుశాసన ముక్కలని అతికించి .. దగ్గరికి జరిగిన దేహ వసతులు.

పొగరు ముడి కాల్చుకున్న దేహ ద్రవాల ఒరిపిడికి రెచ్చగొట్టి .. సరి చెయ్యని నిద్ర మోతాదుల్లో కలిపి పెట్టుకొన్న దేహ తీరికలు.. వలవేసిన కాళ్ళ నడక .. చంద్ర జాతరలో నీరు పెట్టుకున్న ఆయురథాల గుహలు.. లోపలికి చేరుకున్న గందరింపులు.. గాంధ్రింపులు .. గవధ నోటిలో నిద్ర చూడని గొంతు మసి దారాలు.. అల్లికలు.. అరుపులు.. అసమ్మతి నిద్రలు.. అనుకోని అలసటాలు.. అనర్ధ నిషాలు. కొంచెం కౌగలించుకొని వదిలేసినా చిత్ర చలన నిచ్చెనలపై ఊగుతూ.. ఊరిన కంటి క్షేత్రంలో కూలిన పాత పునాదులని పగలగొట్టి.. నిద్ర సాయుధుడి దర్శనాలని దులుపుకొంటాను. ఐనా ఇక్కడా వీలుకాని మృత్యువు జోడించిన నటనలతో తెల్లార్లూ రంగు మార్చుకొంటాను.

విపత్తు చర్యల్లో ఇరికిన నాజూకు నజ్జుల మునకని ఒప్పించి .. కళ్ళు తాగిన నల్ల గడువు ముఖాలతో ఊరేగి.. తడిచిన చీరల మాటల దారిలో .. కదిలే మృత్యు సర్దుబాట్ల సాయం.. అంతేనని దూరంలో ఆగే ఆలోచనలని నలిపి వాళ్ళు వెనక్కి వెళ్లిపోయారా? గదిలో ఇంకెవరో గోడపై ఈదు తున్నారు.. స్నానాల గదిలో పై కప్పు తెరిచి వానలో తడుస్తున్నారు.. కిటికీలని శవాల గుడ్డలతో కప్పారు.. కలకలం.. నిద్ర భా నేనొక కథని పట్టుకొని సాగిపోతాను..మాట తీసుకొని తిరిగి పోతాను.. విశ్వ వర్షం కమ్మిన దేహ నిద్రలో కరిగిపోతాను.. స్మర తట్టడిలో కలిసి ఆపై నిల్చిపోయిన శరీర గతాన్ని తాగి సోలిపోతాను. నువ్వు కనిపించినా గుర్తు పట్టనట్లుగా .. ఆ దూరం నుంచే చాటుగా జారుకొంటాను. వి.. ఉనికి చెల్లిన మోత.

సందర్భాలు ;

తనఖా పెట్టిన దీపం..లోపలి కణత ...

చీకటి నిద్ర పోగొట్టుకొన్న నిరాశని కదిపి .. బొట్టు దిద్దిన కథల వేర్వేరు రంగుల గోళంలో తిరిగి .. మాటలు మరిగించిన నిద్రల వయసు.. వీధిలో కలుస్తారు.. తీసేశారంట కదా? సాగదీసిన ఆరాలు.. నిష్ఠుర ముంచిన వడ్డనలు.. గాలి పట్టిన దెయ్యాలు.. ఊరిపోయినా ఉందని బొట్టు కథల తూర్పు వానలో డొల్లుకొని.. ఇంగిత మూర్తుల కలవర దాడిని కొల్చి .. అక్కడ లేనిదే ఉందని అప్పగిస్తూ తప్పుకొని .. ఇక చాల్లే వెళ్ళిపో... అంటారు.

బాగానే కూడబెట్టి ఉంటావులే? పిలగాడికి ఇంకా ఏం దొరకలేదంటగా ? సూదులు ఒలికిన చప్పిడి మాటలు.. క్రియా ముఖ్యాలు లేని తమాషాలు.. గాలి మంతనాలు.. లోపలి కణతని సెడేషన్ లేకుండానే కోస్తూ .. నల్ల నవ్వుతో .. గొంతులో డ్రిల్ల్ చేసి .. మరో ముఖాన్ని వేలాడదీసి.. ఇంకెప్పుడొస్తావ్.. అక్కడే ఎగిరే టైం ఐపోతుందిగా ? శ్వాస సరిపెట్టుకున్న చెంప దెబ్బ సరిపోలేదా ? అని నిలదీసి .. ఉత్తర కన్నుని పాలల్లో ముంచి .. శరీర చలన తదనలో ఊరేగే వివిధ బాటలు .. అక్కడే ఒడ్డులో సీసాలు నింపి.. కథ మరో చలన కీడుని అప్పగిస్తుంది. మారిన సందర్భాలతో కూరుకొని .. దేహ ఋతువు పిలుస్తూ శూన్య ఆవాహన చేస్తుంది.

లోపలి కణత ఉబ్బినపుడు .. కారిపోతున్న కల .. గుక్క పెట్టిన నిద్ర మూర్తుల బజారు.. కావెడ నింపని ఆకలి.. ఊరికే ఉండిపోయిన చూపు.. జోడించిన కలలో పడవ గూళ్ళు.. కలిసి పోదాం.. కొండా గుహలు నిద్ర పోతున్నాయి.. నదులు తమక ఎత్తులని వదిలి.. సరళ ప్రవాహిగా .. తాడు కలిపి పెట్టిపోయిన కోచెమ్ వెసులుబాటు మృత్యు రీతిని చెక్కి.. రాత్రి వడపోసిన దూరంలో పీల్చిన నిద్ర ఊరటాలని అప్పగించి .. ఏమార్చి పెట్టుకొని .. ఆ కాస్త చీకటిని అడిగి శత్రు ముట్టడిని జోడించి లోపల చెలరేగుతుంది.

ఎక్కడని తిరగాలి.. ఎవరేనని కలవాలి.. ఎందుకోసమని ఆగాలి.. తెలిసినట్లే ఉండిపోయాం.. తెలియక పోవడం .. తెలిసిన దూరంలో ఉండిపోయి.. తన మాట కలపక ముందే.. నువ్వు నాకు తెలుసని .. అంతలోనే ఏడుస్తూ.. ఆ రాత్రి నీకు గుర్తుందా ? అన్నప్పుడు.. వాళ్లంతా మరోలా కన్ను చిట్లించి లోపు .. ఆ రైలు వచ్చేసినదని నన్ను లోపలి లాగేతే... ఆ చైవాలో న్ కన్ను అంచునుంచి గమనించిన వాళ్ళ చూపు ఇప్పటికీ వెంటాడుతుంది.

మెట్లు కడిగిన దేహ గేళిలో గన్నేరు మొక్కలు.. ఊడిపోయిన దీపాల నెలలో పండిన ముఖాలు.. తొలచి పెట్టిన రంగు ముడుల కల్లోల స్థావరంలో ఊడిపోయిన కాళ్ళ రేవు.. పడవలకు కట్టిన నూనె చీరల వాసన ..తెరచాప నిండుగా కాగడాల దండా .. అలిగి మూయించుకున్న కింది తెలుపులో ఉడికే అన్నం .. పులుసు ఘాటు.. తాడు తెంచుకున్న కెరటాలపై.. రంగు చీపురుతో తుడిచినా వదలని పొంగులు.. శ్వాస సరిపోల్చుకొన్న ఇంకిత సత్తువుల కేంద్ర నర్తన కలబడే నిద్ర సాగులు .. ఊరి గడపలు.. చలి మంట మాటలు.. టీ చుక్క ఒలికిన చేతి రుమాలు.. జేబులో దొరికిన ఈగ .. కారే జుత్తు పల్చనై .. వెన్నులో కట్టిన సీసాలు.

గొంతు జాతరలో మసకేసిన చూపుల గింగిరిత.. తొక్కిపోయిన గోడల్లో ఆజ్ఞ వాటిక .. పొట్టి నడక..

## 11.వీణ గర్భంలో వెదురు జడ ... గులాబీ రేవులో కత్తుల సంచీ ... సేద్య మతి

కాదని వదిలేసిన గదిలో .. నిల్వ ఉండిపోయిన దేహాలతో చర్మ పేటిక .. అసంగత నివాళి ముద్దని చేసి .. నల్ల బొమ్మల చోటులో ఆగి వింటూ .. ఆ లోపలి జారుతూ ... వీణ గర్భం లో వెదురు జడ అల్లుకొంటూ.. శ్వాస శిధిలం అంటూ కట్టిన నస భూమిలో కొంచెం పక్కకి తప్పుకొని.. మహారవ నినాదాలతో ఊరేగి.. ఆ ఎత్తు కొండల్లో ఇరుక్కుని .. అటున్నుంచే దూకాలని దేహ పూనిక .. సరాసరి యుద్ధ భూమిలో చెలరేగిన అతుకు సమయాల కట్టడి.. నేను సరిపోలేను.. సర్దుకొన్నాను. గాజు దోసిలిలో మొదళ్ళయ్యే వర్షంతో గన్నేరు కాపులు.. మాట తీరికల నిలువు రాతలు.. అల్లుకు పోయిన పోలికలని పక్కన పెట్టి .. చీకటి కొయ్యలు పేర్చిన మంటతో దేహం దొరక బుచ్చుకొన్న సాధ్య మంత్రాల చెమట..

వాకిలి మార్చిన సాయాల పట్టుని కదిల్చి.. శరీర సంధి ఆకట్టుకున్న చీకటి గోళంలో శిలాపలక.. కంటితో చదవక పోయినా గొంతులో ఆడుతుంది.. వర్ణ విలాసం లేని సమాధి.. తాను ఓ కథ కాదు.. ఓ రంగు తలుపుని

చెక్కి చెక్కి .. తగ్గిపోదు. ఓ గది ముంపునీ కూల్చదు.. రెప్పల్లో నుసి రాల్చిన గొంతు తేమ .. వణికిన నాడి .. కెలికిన శ్వాసకోశం .. తూలిన కాలు.. రేగిన నిద్రలోంచి పోసిన చీకట్లో నల్ల మొలకలు..

అక్కడెవరూ తొందర పడలేదు.. కన్నుని సాగదియ్యలేదు.. కొరికిన చలిలో కూలిపోలేదు.. అయినా చెప్పుకొని.. చెప్పుకొంటూనే ఉంది.. మసక తీరాలని ఏమార్చి.. ఉనికి ముద్దలా పండిన చిత్ర బావుల లోతులోకి .. విసిరి నడుస్తూ ... అక్కడే.. గులాబీ రేవులో కత్తుల సంచీ .. ఊరుతుంది. దేహ ఊరటతో చనిపోయిన పలుకుల కుండ..నిషా జ్వలం ... తీవ్ర అతీగతి చుట్టి తిప్పిన చోటులోనే.. నది బోసిపోతూ.. చివరిసారి తెచ్చుకొన్న ఎర్ర పడవ... కలపోసుకొని .. నీరు చాటు చేసుకొని.. వెన్ను పొగని ఉడికించి ... సంభారాలన్నీ నిద్ర అవతల పారబోసుకొన్న పడవ పాట.. రుణ భారంతో తడి చాటు నీటి స్తంభానికి చేరి ఆగాలనుకొంటారు.. అలా జరిగిందా?

శత్రు విపత్తుకి రెండో చరణ మిచ్చిన నలుగురు పాటని కనిపెట్టి .. కాస్త తంత్రీ రుతు మోడుని చెక్కారు .. ఎవరూ లేకుండా చూసి.. లోపలనుంచి తెరిచినప్పుడు .. చీరలో గర్భ సీసాలు.. నల్లని కణాలు లోపల ప్రాణాలతో ఈదుతూ.. ఆటే తిరిగి .. పైకీ .. కిందికీ కాదని తిరిగే వదులైన గాలిలో ఎగిరే కల .. తత్తరపాటు.. ఇరికించిన నుదిటి రశ్మి మోగిన దీపాల గంట.. మెట్లలోకి కరిగి పోయిన కొండ .. శ్రమ తెలియని అగచాట్ల కూడలి..ఉండుండి పెద్ద నోరుని ఆ గోళంలోంచి తీస్తారు. పాడగా విప్పిన నిరాశ ఊరేగుతూ .. గాలి పట్టిన దేహ మంథన చీకటిలో చక్రం తిప్పి పైకి చేర్చుకొంటుంది.

తాను మాట సాయం అడిగి .. ఆ రాత్రి అక్కడే ఉండిపోయింది.. నీటి గదిని అడిగి వర్ణ మాయం చేసింది.. ఆయుస్సు చివరి వరకు నిలబడే కలల భాషణగా అదే ఎప్పటికీ ఉంది.. ఆత్మని గాలి సంచీలో పోసి వెలిగించి అక్కడే వేలాడదీసింది.అనుకున్న చోటే చతికిలబడి నూనె నది ఏకం చేసిన మంటతో .. చెక్క పడవ ఉత్తర చితిని ఊది.. బూడిదని ఎత్తిన చూపుతో పెదాలని తడిపి.. ఉడికిన దేహధారతో లోపలికి జారుతూ .. పొద్దుగుప్పిన శరీర లాల కని పోసుకున్న చలన మూర్తుల కైవార దర్శనకి సిద్ధమయ్యాం. కొంచెం సరిచేసుకోక అక్కడ త్రిగుణ చలన ముద్రలో కూరుకు పోయాం.

గుప్పెటలో బరువెక్కిన మాట .. ఇంతకీ వదలని ఎదురు గొళ్ళెం తీసి అటు తోసి నవ్వుతారు.. వివరం తెలియని ఎత్తి పోతలతో ఊరేగి .. నేను చంచల శిక్షని కుదిపి సర్దుకొంటాను .. అయస్కాంతీక మూర్ఛనల తెల్ల గుట్టుని ఎత్తేస్తూ .. నిద్ర రసతుల ఉక్క లోపలి చేరుకొంది. పొడి నెలల కథలో మోసిన పట్టూ విడుపుల నిద్ర వారధిని తెగ్గొట్టి .. తన వివరం లేని దేహ కబురు ఏడుస్తూ .. కల మోగించిన శ్వాస వరద ముంచేస్తుంది.. గర్భ సౌధం మిటకరించే వర్తన నిద్ర కాగలింతలు ఊరేగే .. చిత్ర కలతలో పుట్టి ఊగిన సరిహద్దు తమకాలని దండిస్తూ.. కదిలే కదలికనే నొప్పితో తీర్చి.. కథన రాశుల చిత్ర కల్మషంలో ఉడుకుతూ .. అక్కడ మార్చుకున్న బట్టలన్నీ విసిరేసి గాలి అలలు నవ్వలేక.. తీరిక లేని దుఃఖం ఒడిసిపట్టిన గుబులుతో.. కాస్త నిద్రని గోకి .. మాట సర్దుబాటు లేని ఊరేగింపు మొదలై.. ఎటు పోవాలో తెలియక.. పడవలకై గట్టునే అలిసినప్పుడు .. ఓ మహా నిర్దేశం శరీరమంతా ముద్దాడి .. ఆ చప్పుడుని గాలించినా అనన ముడి వదులుల కల ఉందీ .. కాదని .. చెప్పుకొంటారు.

వీలు పడదు.. మాట నిలవదు.. కన్ను కలవదు.. వాన తడపదు.. వెన్ను నెరవదు .. పలుకు దొరకదు.. నొప్పి కొలవదు.. ఐనా వెళ్తూనే దర్శన మంత్రాలపై కదిలే గాలి పొడి తంత్రుల మంత్రం సెగ్రోని ఊపి .. రెండో శిక్షలేని దహన మూర్తుల ఒడంబడిక ఒడిపోతూ.. కనపడని నిద్ర సంతులనం మోసిన దీప ముద్రని వాళ్ళు కడిగేసి .. ఇక్కడేం లేదంటారు.. సత్య స్తిరణ లేని ఒంటరి గదుల్లో .. కాల్చి రాసుకున్న తీర జ్ఞాతత మోసుకొన్న నడకనే వాళ్ళు మళ్ళీ వనకనుంచీ చెబుతారు.

ఆరార్పు పట్టుని బిగించిన ముఖాల నిద్ర కరువుని సరి చేసి.. అప్పగించిన దేహ పోరుని కదిలించి .. ఋణం తీరిన చీకటి రొమ్ముని చీకుతూ .. దేహ నిరోధ ఊళన కప్పిన యుద్ధ రేవులు..కథన కౌగిలి చిత్ర జీరని సాగదీసి .. నేను ఉండిపోయిన క్లుప్త ముద్రల సమాచారం పట్టుతప్పింది. తాను ఒక నల్ల బారిన చూపుతో .. నా ఇంటి చితిలో స్మశాన వాన తిరిగి కురుస్తుంది.. నువ్వు రావొద్దని.. కంటిని మూసి .. తెల్లగా నవ్వి గస పోసుకొని చెమటని పండిస్తారు.. వెనక్కి రారు.

సందర్భాలు ;

లాల పాడిన మాహీనది ....

దిగులు గదిలో వర్ణ మాయ చనిపోయిన అనుభవాలు.. కొట్టి తీర్చుకొన్న ముఖాలని తాగి.. మాహీ నది గుప్పిన వంట సామాన్లు.. లోపలి గట్టుపై బిగిసిన కంపన .. ఏటి పాటని సర్దిన మాటలతో కొల్లగొట్టిన దేహ నీరు చిక్కబడి.. ఉయ్యాలలో లాల .. పోతపోసిన తలంబ్రాలు.. పసుపు ముద్దలా దేహ యేరు.. పడి లేచిన కెరటాలని ఊపి .. ఆ కొండల్లో అంతు చూసిన కలవరం.. సగం చనిపోయిన భూమి కిందనే నిచ్చనలు కూల్చిన వీరప్రవాహి.. పట్టుకొని రాలాం .. ఎవరూ సాయం పిలవరు.. కన్ను తడిచిన ఎండలో కథని తప్పించిన దేహ రుజువు.. కబురు లేదు..

కంపిత చీకట్ల వెనక దేహం కాల్చిన చలి.. కౌగిలి మాసిపోయిన గుర్తులతో.. తెగిపడ్డ శ్వాస ధారని వడకట్టి.. తోడుపెట్టి.. నిషా రేణు ముంపుల శరీరశాలలో మూసుకున్న పుప్పొడి చలన స్పర్శలని వెన్నక్కి పిలిచి .. ఆహూనుత కాలి నడక కందిపోయాక .. చిట్లిన దృష్టి చమక్కుని మోసుకొని .. అద్దిన శరణు శాపానికి చేరగిలి .. రెండో నగరంలో వాలతాం.. ఎవరూ గుర్తు పట్టారు.. వెనకా నవ్వరు. అక్కడ సృష్టి కలల సర్దుబాటు.. నీదైన నగర వాన .. నది పొంగు.. విశ్వ కీర్తత తప్పించుకున్న గొంతులో దిగబడ్డ గునపాన్ని మోసుకొని.. పడవ రాతలు బిగించిన రాతతో .. దూరం దగ్గరై.. కదిలే నిద్ర దశల ఓడింపుని జోడించి.. కదలిక నిరూప చెదురు మదురు నడకలని అద్ది.. దీపమనే లాసా ఇంటిని ఊరించి కళ్ళలో పెట్టుకొని .. అక్కడ మరింత మారిన కథలపై కూర్చుని వెళ్ళిపోతారు.

కుదుట పడని దేహ విందు సర్దుకున్న నొప్పిని సరిచేసి.. నొసట తీర్చిన చీకటిని అలికి .. తోడు రాని కళ్ళలో చూపుని వికారంగా తెల్సుకొని.. ఇక్కడ వేరే తేరుకోలేని మసక రాతల్ని జోడించే ముంపుతో కదిలి అటు పొక్కున్నా ముఖాలని గుర్తు పట్టలేక .. దగ్గరగా వెళ్లి దొరికిపోతూ.. సమాధి మోసుకున్న చిత్ర రుణాల కసిని ఆరబెట్టి.. అక్కడే ఉండిపోయిన పుట్టుకలతో ఇంకో జన్మ గుర్తుని దిద్దుతారు. నిద్ర కూలిన సమాధిలో కొంచెం చాటుగ జరిగి ... పెరిగిన పొట్ట .. ఆంతీలన .. క్షేమ తామత .. సరి లేని పరుగు.. మోయలేని ఉక్క .. ఊపిరిపై రాలే రాళ్లు ... హటాత్తు చీకటి నిద్రలో.. కదిపే నపాజం.. ఊరడింపు చెప్పుకున్న బెంగ తో చీరని దులిపి .. అడ్డుగోడల స్నాన ముంపు.. కలహిత .. ధ్వని కంకణ కాళ్ళని పట్టి .. ఇంట్లో కురిసిన నిద్ర వంటల మెట్లు.. అతిథి రాలేకపోయాడు.

## 12.చిక్కని అప్పగింతల కోలాటం.. స్వంధాన కలకలం .. సంక్షోలన

గొడుగు పట్టిన సముద్రంలో పడవ పాట... పరా ఖండిత చలన గతిలో.. ఇంకాస్త నలుపు పూసిన దేహ నిద్రలు ఊరడించి.. స్వంధాన కలకలం... గంటలు బోర్లించిన గాలి గుడి.. త్వర స్పర్ధలు కొండల వెనక నీటి చక్రం తిప్పిన ఆ పెద్ద చేతుల పొగతో కమ్ముకొని విశ్వం బోర్లించిన వాన... శరీరం తడవ లేదని గాలి ముద్రలు ఏడుస్తాయి .. కంటి నలతలు ఉబ్బి.. నరాల తవ్వకం జోడించిన కథలతో .. అక్కడే ఉండిపోయిన పోలికల శరీర సాయుజ్య రాతకోతలని మార్చి .. పడగొట్టిన నిద్రల మధ్యనే కూర్చుకొన్న వర్ణ శిలని దిద్దుతారు.. ఊరడించిన మసక నవ్వుతో తాగి తూలిన చీకటి సర్దుకొని.. సమాధిని అలుకుతారు.

సమర్ప దీపాల వీధిని కదిలించే చలన మగతతో నిలబడి పోయిన నాజూకు శరీరాలు.. తడబాటు లేని దేహనాదం కప్పుకున్న విలాస నగర ముఖాలని పట్టి తెచ్చి.. వడపోసిన కన్నుతో .. న భయమూ.. భయమూ వేలాడే దుఃఖంతో కమిలిపోతుంది. నేను ఉన్నాను.. లేను.. కదిలాను.. ఆగాను.. విడిచి పెట్టాను.. కదలిక లేదని కొండ చివర కట్టుకొన్న తీర్థ రధాలతో కదిలిన ఉత్సవ కందకాల్లో తేలుతూ.. కట్టి పోయిన దేహ సరస్సుని .. శుభ్రం చేస్తూ .. దేహ క్రతువుని సరి చెయ్యని శాప తోపుల్లో దొరికిన నిద్ర గతులు..

ఆ మాటలని తొక్కుకు పోయిన చిక్కని అప్పగింతల కోలాటం.. చల్లారిన వీలునామాలతో కదిలే కథ... విశ్వ సమాధిని తవ్వుకొని ఉండిపోయిన సన్నాహ మూర్తుల సంహారం.. సంక్షోలన సగం నీరు పట్టిన కల్లోల చిత్ర దీపం మోసిన తలబాటు చిత్రం ఏమార్చిన వసతి నిద్రనే పట్టుకొని.. కాస్త తీరుబాటు లేని కథనాల ఊపుని తాగుతూ .. వేలాడే చీకటిలో కదిలే అరచేతుల కలవర మూర్తిని కప్పిపోయిన అహం శ్రుతుల శరీరమూ.. రెండు భయాల నడకని కలిపిన వంతెన ..

విసిగిన నిద్ర విందులతో కోలాట బొమ్మల వీధిలో .. శత్రు ముడిని వదులు చేసిన చీకటి ఋణం పట్టుకొని.. దూరం జరిగి.. కాళ్ళని దులిపి నిశ్శ్రేష కలత .. నీరు కాచిన సంధి తమకాల ముంపు.. అవన్నీ అలాగే జరుగుతాయి.. తెలిసినట్లే జవాబుని అడుగుతాయి.. దేహం శిలాజ ధారణలో మిగిలి .. పిగిలి .. ద్రవలి .. పోతపోసుకొన్న మృత్యు సంధాన రీతులు.. ఆనుపానులు.. అగచాట్లు..

ఉబికిన శంఖాల గుట్టలో హోరుని విని తలకిందులైన ఆ గది.. జంటగా మిగిలి పోయిన చావు .. కదలిక లేని ఉపేక్ష దృశ్యంలో ఉడికిన చిత్ర రాల్పుల కలిమిడి నడథాని మోసగించి .. తప్పుకున్న మాలిమి పూతలతో కూలిపోయిన వికార రాత్రులు వదిలేసిన ముహూర్త చలన గర్గత.. కలిసి తీర్చుకొన్నాం. కప్పిరాల్చుకొన్న సిగ్గు.. దేహ ఊయన సాగ దీసిన ముహూర్త దేవళంలో పడి లేచిన నిర్ణయ కారణాలు కప్పుకొని .. పల్చని మాటల మూతని బరువుగా తలపై మోస్తారు. తలలో కంపించిన నిద్ర తానులు మెలికపడి .. నిద్ర తోరణ మునకలు తేలిపోయి.. విశ్వ సరి ధార ముఖాలు చిట్లిపోయి .. పోతపోసిన చీకటి కళ్ళు ఆ దూరంలో ఆరిపోయి .. పరాయి ఛాయల దశని తిప్పి రాస్తూ .. అద్ది తీసిన కలవరం పీల్చిన అడుగులు.

కొన్ని చిత్ర కాగితాలు.. హారతి వాగులు.. పొట్లం కట్టిన శిధిల ప్రాణ పొడిని వానలో తడిపేసి .. సారీ చెబుతారు.. ఏదీ ఇక తిరిగిరాదని తెలిసినా ? ప్రాణ శూలతో దిద్దిన దేహ స్వరం.. పోతపోసిన నలుగురు ముఖాల వివర్ప నిద్రగతిని కదిలిస్తూ .. మాటకి రెండో నాలికని చెరచని శత్రు పాతకాలు దొల్లి దొల్లి ఏడుస్తూ .. కదిలే దేహ నిర్మాణ మూర్తుల బిగువుని .. తలకి చుట్టి కదిలించిన చీకటి వివో నిర్మాణ రాశుల మధ్యలో చిక్కుకొన్న పుట్టుకలు.. వావివరసలు.. పుట్టు ముడుల పిండపు సంచీలు.. దొరక బుచ్చుకొన్న మంగళ క్రతువులు.. పాట గాలించినా దొరకని నైరాశ్యాలు.. పొడిబారిన గొంతులో తన్య తీవ్రాల కలతని ఊరించే వాలు మునకలు.. దేహాలు.. సర్ది చెప్పుకొన్న దూరాలు.. ఒంటి ఖాళీల మెత్తని చర్మ పోలికలు.. గడువులు..

కోలాట కలకలం.. ఆతని తోలి చీకటి లోలం .. పడి లేచిన కాళ్ళ జ్వరం పుట్టిన వణుకు.. జోరు బొట్టులా ఊదిన నల్ల కలువల యేరు.. పైట తీసిన నిచ్చెనల కొండా.. ఆ పై కాలిన చెట్టు.. కడగాడ్పు మునకలు వేలాడదీసిన జార్చన .. కదలిక లేని ఊహిత ఆర్తన లోని అనుమానం.. పొగ చేరిన గొంతులో వికార మండలపు సాధ్య వర్తన .. ఉండీ .. ఉండక .. నిలబడని దేహ మొదలుని కడుతూ.. కలుపుతూ.. ఇంకిపోయిన మూర్చనల తాడుని పేని.. ఏడేడు ముఖాలని కలిపి.. అంతా సరేలే అని కలుపుకొని .. కొత్త పాటని తాగి వెళ్ళిపోతారు.

సంక్షోల అప్పగింత ఊడిపోయిన పడవలో.. ఇంకా రేవుని చేరని చీరల గుట్ట.. పాతబడ్డ కంటి లాలలో తొలచి పెట్టిన పెద్ద గడువుల దీవి.. కుంకుమ సాగు.. నేల పరిచిన పోలికల బరువుతో.. కదిలే నిద్ర శకునాలు ఎదురై .. ఆనక సరిచెయ్యని విరుద్ధ దేహ ఊళన కప్పిన దండన మాత్ర బిగి తగువులని చుట్టుకొని.. జోడింపులు లేని విపరీతంలో పట్టు తప్పిన మహా ఋణం .. తిరిగి చెప్పుకొన్న ఆలాయాస మోహరింపులు పగలగొట్టి.. పొరపాటు లేని దీక్ష చిత్రాన్ని తిప్పి రాసిన నడకలు.. లొంగిపోలేను.. ఎదురు తిరిగి దూరం కాలేను.

దేహం నిషామితా తరుగుల పట్టుని ఓడించి .. కదిలే నిద్ర తీరుని హద్దుగా పట్టుకొని .. తలలో కూలిన ముట్టడి ముఖాల దండన కలిపి ఆ పక్కాగా ఉండిపోయిన కథన హద్దులు.. అప్పటిదే ఈ దేహమూ .. కొన్ని సంధి కుదర్చని అనుమాన దీర్ఘాల కలుపుడు ఒంపులు .. ఐహిత తీర్ద రాత్రంలో పోగొట్టుకొన్న రుతు భ్రమలు.. ఒరిగించి పెట్టిన గదుల్లో .. ఆపుకోలేక పోయిన ఉపరితల ముట్టడితో ఒరిగి పోయిన అలవాట్లు .. పెద్దగా దిగులు వడపోయని .. ఆది అంచులపై.. చెలగాటపు నిద్ర తీరికలతో గది తెరిచిన అలార శరీరాలతో వాళ్ళు మోసుకొని సరి దిద్దిన అంచనాలతో ఒప్పుకొని మళ్ళీ దగ్గరవుతారు. కన్ను పూచినా .. పూయకున్న .. చెలరేగే మంచు దుప్పటి కిందుగా ... కల గన్నేరు నిద్రల ఆధార ద్రోణి... పట్టుతప్పిన నిద్ర పూతలతో కూలిపోయిన ఒడ్డు ... అటు జరిగి.. ఇటు జరిగి దాటాలని.. ఊరికినే రొప్పుతూ....

సందర్భాలు ;

గొడవలు-ఊర్పులు-రాజీలు లేని మంతనాలు

నివాళి పూలతో మునిగిన పడవ .. దృష్టి కమ్మిన ఒడ్డులేని దీప గొంతులు ... శరీర సారం అరగ దీసిన గుమ్మంలో స్నానించిన రెండో పుట్టుకల నిందతో కేక. ఇంతకీ ఇది అలానే ఆగిపోదు. కట్టి రాల్చిన

దేహముంపుతో శ్వాస గడించిన ఆనవాలత.. కదలని దేహ రాల్పుల కొత్తడి పొంగు.. తననే భద్ర నికార్సపు వంతెన పై కదులుతూ . ఎంతనుకొన్న ఆగక .. కలల ముద్దలపై అడుగు కూరుకు పోయి.. పెద్ద కేకని పంచుకొన్న గొంతుని ఆవరించి.. చేతుల వరుస తప్పిన నిద్ర వికార తర్పణ కాళ్ళని తీర్చి.. చెప్పుకోలేని అవధి చూపులని .. ఒడిపోతలో పంచి మరి కనిపించరా?

స్కలిత కథా సత్యం ఊరేగే విస్ఫుర మంత్ర దీపాల అడుగులో ... కాళ్ళని అమర్చి పెట్టిన దేహ రాశుల దండన అప్పగించిన రెండో క్షణమ్ తో కణం పగిలి.. పుట్టుక సరి చేసిన మోతాదుల మందుని కలిపి ..రాజీ లేని మంతనా విధులు కలిపి పెట్టుకొన్న నిరాశ స్తిమితని పెనవేసుకొని అడ్డంగా ఆగిపోయిన బస్సు తో .. ఆ రాత్రంతా ఆ తూఫాన్ గాలిలో ఇరుక్కొని .. విశ్వ తీరుని చెప్పమన్నప్పుడు .. తాను మరో కల్పిత మునకలోని సంకలిత చాయని ఉడకబెట్టి.. అటు .. ఇటూ తిరిగి నిద్ర సోదాలతో కదిలే దేహ తీర్మానాన్ని వదుల్చుకొని.. నటన రాదని .. ఆ రాత్రి పూటే కనిపించకుండా పోయాడు.

రాజీలు లేని మంతనాలు కూర్చుకొని .. దేహపు నలుగురు దారిలో .. ఊల పెట్టిన శరీర నకలుని తడి చేసి .. ముద్రలు పట్టి.. నుదుటిలో కూర్చొన్న తలకిందులు ఒడిని అప్పగించి.. పిలిచినా కలల తీరికని సర్దిపెట్టి .. పై నిద్ర చిహ్న మునకని నల్లగా పలికి.. అంతా చెప్పుకోలేదని .. అలిగి .. ఆ అలుపుతో .. చిట్లిన చీకటి స్మశాన సమయ ముఖాన్ని తడిపి.. ఒదార్చి చెప్పుకొన్న చలన గతిని తిరగ రాసి.. ఉండిపోతారు.. స్థల ముడులు లేని దేహ తాండవ ఐక్యంలో పట్టుతప్పి తిరుగుతూ .. తీరు మార్చిన దేహ ఋణం తీరిపోయిన బరువు కదలికని సరిచేసి తోచిన రంగు పూనకాలే విపరీత దృశ్య నిర్మాణం జోడించిన మోతాదు మంటలు..

పోత పోసిన వారధి ఏడ్చి.. కంటి రాతని .. రాళ్ళకి కట్టి లాగి .. ఊరేగిన నిద్రకమ్ముతూ .. కలల బిగువుని చల్లని చేసి .. మళ్ళీ తలచుకొన్న మృత్యు రాశిలో ఆడిన మాటని వెనక్కి ఇమ్మని కాళ్లపై పడ్డాక.. కలిసిపోయిన విపరీతంలో కమ్ముకుపోదాం.. ఇప్పటికే ఓడిపోయినా నకలు మూర్తితో పొంగిన ఇంటి గది.. ఆ మూలకి తోసిన బుక్స్ రాక్ .. కలబడిన నిద్ర తీరికలు.. బాగా బలంగా మోగిన బరువు అడుగులు.. సంతన లేని కొత్త సవ్వేరా మూయించిన చీకటి తడి ఊడికలు పూడ్చి.. జ్ఞాన కణతలు వేలాడే తీరికలు.. మాటి మాటికీ అవే గొడవలు.. తీరికలు.. భయ మేటలు.. ఉప్పుని నవ్వులు.. గజ్జెలు ఆయువు పోసిన చీకటి జాలం చెట్టు మోడళ్లలో నది మొదలు పెట్టిన ఆరంభ తీరికలు..

పాత్రలు :

1బెంగుళూరు బ్రహ్మ ...

ఎడారులూ ..కాలువలో పడవలు.. గుళ్ళూ గోపురాలు.. స్మశానాలు .. సత్రాలు .. హొటళ్ళూ .. బోర్డర్లూ ... మంచు ఖండాలు.. పీఠ భూములూ .. మెట్రోపాలిటన్లూ .. రోడ్డే లేని పల్లెటూళ్ళు.. కొన్ని ఊర్లు నీళ్లలో మునిగి పోయినవి.. కొన్ని ఊర్లు నీటి చుక్క దొరకక అల్లాడేవి .. ఘర్షణతో సరి చేసుకొన్నవారు.. యుద్ధంలో చచ్చి పోయినవారు... పరువుకు వేలాడిన ఉరులు.. అక్రమ దారుల అడ్డదారుల్లో మరి వెనక్కి రాలేక పోయినవారు.. అప్పుల ఊబిలో తల తాకట్టు పెట్టిన హత్యలు.. రాత్రి రాత్రే జెండా ఎత్తేసిన భయాలు.. చెయ్యీ .. కాలు వదుల్చుకొన్న రోగులు.. అన్నీ చూసాం .. అందరినీ కలిసాం...

వాడు టైం టేబుల్ అంతగా మారదు.. రాస్తూనే ఉంటాడు.. ఎప్పుడో తింటాడు.. నేను బండి మీద వాడిని పట్టుకునే నిద్రపోతే.. వాడు మాత్రం బండిని నడుపుతూనే ఉంటాడు.. ఒక్కోసారి ఆపినా ఏదో రాయడానికి .. లేదా సినిమా చూడడానికి అంతే.. కొన్ని సందర్భాల్లో వాడు బండి ఆపి ఏం చూస్తున్నాడో .. ఎందుకు వాడి కళ్ళు మెరుస్తాయి.. తడుస్తాయో .. అలుస్తాయో.. అర్ధమే కాదు.

ఒక్క రాత్రి మాత్రం .. ఓ గుడి దగ్గర నేను నిద్రపోవాలి అన్నాడు.. నేను చాలా ఆనంద పడిపోయాను.. బోరున వర్షం ..ఆ మండపానికి సరైన కప్పు లేదు.. అయినా వాడు లేవ లేదు.. నేను గుడి లోపలి జరిగి కూర్చుంటే .. వాడు అలా తడుస్తూనే నిద్రపోయాడు. చాలాసేపు వాడిని అమాయకంగా చూస్తూనే ఉన్నాను.. వీడిని ఎలా అర్ధం చేసుకోవాలనేది అప్పటికే పెద్ద ప్రశ్నగా ఉంటే .. తెల్లారే సరికి అది మరింత పెద్దదిగా మారిపోయింది..

అది కాదు .. నా ఆశ్చర్యం.. నాకు తెల్లవాఋ ఝాము నిద్ర పట్టింది.. నేను లేచేసరికి .. వాడు అదే బట్టల్లో ఎంతో పొడిగా .. అందంగా .. ఆహ్లాదాంగా ఉన్నాడు.. వర్షం ఇంకా వస్తూనే ఉంది.. నాకు వాడిని ఏం అడగాలో కూడా అర్థం కాలేదు. నాకు అప్పుడు మరో విషయం గుర్తొచ్చింది.. ఆ బండి ఎక్కడా ఎప్పుడూ పెట్రోల్ కోసం ఆగలేదు.. మేమెక్కడా దానిని నింపనూ లేదు.

కొన్ని ఆశ్చర్యాల మధ్య ఓ తడిచిన సత్యం.. కొన్ని నిద్రల మధ్యలో దిగబడ్డ దృశ్యాలు.. అగపడని సత్య పీఠం పై చీకటి పోల్చిన దేహ దారుణాలు.. తిప్పికొట్టి రాల్చిన దర్శన కథలో .. తలుపులు తెరుచుకొని గుడి.. వాన రాపిడి.. ఉనికి మొత్తం తడిచిన .. పొడి నవ్వు తీర్చిన విస్మయం.. అవసరాలు లేని దేహరునపు మహా కృతిని సాగదీసి .. నాలుగు ముఖాల అందుబాటుతో కొత్త రాధని రాసుకొని ఓపిక.. ద్రుష్టి.. కథనత.. మార్చి పెట్టుకొన్న నిరాశ తమకాలు.. ఒప్పిల్లత .. తరుణ మొవ్వులు కాల్చుకున్న శరీర దీక్ష.. అనన మూర్తి కిందుగా ఉండిపోయిన ఖాళీలు..

2 గుడి సేవకి..

వాడి కోసం చెప్పడానికి ఏం ఉంటుంది.. మందమతితో శూన్యంలోకి తప్పిపోయిన అనామక ఆత్మ.. రంగులని.. నవ్వుని.. కలుపుగోలు మాటనే.. ఉత్సాహాన్ని అందుకోలేని అర్భకుడు.. తనకోసం ఏం తెల్సో దాని పట్ల స్పష్టంగా ఉంటున్నట్లు కనిపిస్తాడు .. కానీ కాదు.. ఉండిపోతూనే మారిపోతాడు.. మారిపోతూనే ఉండిపోతాడు.. వాడిలోపల ఓ కథ .. ఆ కథ తన కథలోనిది కాదంటాడు.. ప్రయత్న దారిలో తన లోపల మరోసారి మెరిసే దేహ తరుణాలు కనబడి .. కనబడని అయోమయోగా తిరుగుతాడు.

గుడి సేవకి ; ఐతే ఇప్పుడు నువ్వేమంటావ్? నా దగ్గరే ఉండలేవు అంతేగా ?

అతను; ఈ భూమి మొత్తం చలన శీల ,, ఎవరూ ఎవరి దగ్గర ఉండిపోవడం జరగదు.

గుడి ; అది ఇద్ధరకీ సమానమైనప్పుడు .. ఇద్ధరం ఒక్క చోటుగా ఉంటాం..

అతను ; ఉందాం .. ఉండ లేం.. నేను అనామకుడని.. నువ్వు సృష్టికి అనునాద కక్ష్యలో తిరిగే అర్హత ఉన్నదానివి.. ఎలా ఒకటే?

గుడి ; ఇది నన్ను వదిలేయడానికి నువ్వు చెబుతున్న మాట?

అతను; ఇదే సత్యం.. నేనెప్పుడూ ఏదీ పట్టుకోలేదు.

గుడి ; పోనీ .. నేనా కక్షనే వదిలేస్తాను.. నీ కోసం వచ్చేస్తా?

అతను ; అది సృష్టికి ఊహించని నష్టం.. నేను భరించలేను.

గుడి ; నాకు నీ గురించి అసూయగా ఉంది..ఏ బాదరబందీ లేకుండా ...

అతను; నాకున్నా బరువు ,, నువ్వెప్పటకీ తెల్సుకోలేవు..

గుడి ; నన్ను వదిలేసినట్లా?

అతను ; అసలు నేనెప్పుడూ పట్టుకోలేదు.

తన లోపలి మహా విశ్వంలో గుదిగుచ్చిన దేహధార మొదలైనప్పుడు.. విడిచిన మరుపుని తీసుకొని సదా విన్యాసం .. మన్నికల నవ్వుని చెరుపుకొని.. దేహఋణం తీరిపోయిన విశ్వాస యజ్ఞతని వదిలి .. ఆ లోపల చిదిగిన కంటి రాధని తుడిచి .. కలలో రుణపడ్డా వీడిపోని మాటలతో తిరిగి చేరుకొంటుంది.. స్త్రీని వాడు ఎలా చూస్తాడో అలా ఆమె ఉండటం ఆడో పెద్ద శిక్ష.. చప్పుడు లేనితనంతో చల్లారి .. పైకి తేలిన నురుగు కెరటాలని జోడించి .. చూపు బొమ్మని వదిలేసిన ఏ దీవుల్లోనో అనామకంగా తిరుగుతూ ఉంటాడు. నేనెప్పుడూ వాడిని పిలవ లేదు.. వాడే ఉండుండి నా గుమ్మం ముందు తిరుగుతూ ఉంటాడు. అది దీనమో. అధికారంలో.. గతి లేకనో అర్థమే కాదు.

చీకటి స్వయానా విచ్చిత్తి లోని ఇంటి తలుపుని మోసే శ్వాస రార్జతో మూసుకొని.. అటుపక్కకి తిరగక ముందే దగ్గరయ్యే రంగుల విడిది.. కథ వాడితో లేదని చెప్పి విసుక్కుని వెళ్ళిపోతాడు. గాఢత తూలిపోతూ అదంతా సర్దుకోలేని సధోమయం.. విశ్వ అను లేహ్య పూతతో దేహ కృతజ్ఞత నిల్చి నీటి ముద్దల గతిలో పెట్టలేక ఊరేగే

జత మంత్రాలు.. వాడికి తెల్సిన తెలియనట్లే.. ఏదీ గుర్తు పెట్టుకోడు.. అన్ని వాడి వెంట పడతాయి.

ఒకటి కావాలని .. ఇది వదలాలని.. అక్కడే ఉండాలని లేని విశుద్ధ క్రియా వర్తన స్పర్శతో కదిలి సర్దుకొంటూ .. సమయార్రైందని ఒడిసిపట్టి .. అక్కడనే కాళ్ళని విడిచిన నుదురుని లాలించి సరిపోలని ముఖాలతో మాయమౌతాడునిద్ర పోతూ కదిలించే గట్టుపైనా తలవాల్చిన నొప్పి.. చీకటికి లాగి .. నిద్రగా విడిపోయిన శ్వాస వాకిలి తురిమిన నిండాలని కదిలిస్తూ .. పరిగెత్తే దేహ పరంపర ఊడదీసుకొని .. వంతెనల పొగ నిండినపుడు మంచు తనిఖీలు మొదలవుతాయి.. అంతే అర్ధమైంది.. కొంచెం కదలికనే తట్టి లేపింది.. త్వరపడని నిద్ర పూర్ణ గతిలో మరిగే మెరుపుల్ని సర్ది..కలలని వదిలిపెట్టి పోతాడు.

**********************************

CHAPTER 3

## రాళ్ల భ్రమణ మైల... స్థితి గతులు

విశ్వ సంఛాయర కట్టి లేపిన దేహ గ్రహణ నిద్ర పుంతలలో ..ఫలించని కలల దోసిలి నింపుకొని ...కరగదీసిన మార్ధవ మూర్తుల అర్ధజతి కూర్పుని కాదని .. పైకే చేరాక ...మరేదో లేదనే ఖాళీలు.. ఏడ్చినా తీరుబాటు మండలంలో కాళ్ళు కాలి తిరిగిన అసహన గతిని తిప్పి రాసిన పెదాలతో నలిగి.. హొరిమి ఒడిలో కాకపెట్టిన మునకల గుట్టు.. ఇక్కడే ఉండిపోవాలని .. ముందుకీ వెనక్కీ ఏదీ లేని స్థితి గతులు.. శరీరమంతా ఆలోచన పండి..దుఃఖం పడిగాపులు పది కూలిపోయాక లోపలి చుట్టేసిన రాళ్ల భ్రమణ మైల... విశ్వశూల గుచ్చిన మట్టి గోళం..

స్వేదభూమి .. పులకిత రాశుల ఇల్లుని ఎవరో తీసుకుపోయి .. ఆ ఎత్తులో బిగించి చేతనైతే రమ్మంటారు.. శ్వాస పులిసిన సమాధి కదిలి.. దీపం వణుకుతున్న చలిలో .. తను ఎదురొచ్చి.. ఇదంతా వదిలెయ్యి .. అక్కడ క్షేమం లేదు.. ఇక్కడనే .. నాతో పాటు ఈ సత్రంలో ఉండిపో.. ఇక్కడంతా అలవాటవుతుందిలే.. నిషా ముంపర తరుముకొచ్చి ఇక్కడా తాను నిన్ను నిద్ర పుచ్చుతుంది.. కథలు చెబుతుంది.. ఆ పడవ ఉండదంతే ... ఉన్నప్పుడు మాత్రం నీకేం ఒరిగింది... ఈడ్చుకొని అలిసిపోయావంతే ... నీ ఈ పాతి పెట్టిన దేహకమురుని మళ్ళీ తవ్వాలనుకోవడం ఏమంత మంచి విషయం కాదు. అసమిథ సంచారణ

శ్వాస చిత్రికల పట్టుని సర్ది.. విషయ సరంజామాని .. జాగ్రత్తగా కూర్చి.. నిరాహా విమర్ధ సల సలలో మరిగి ,, నీకు నువ్వు అపరిచితమయ్యే ఆ ఎత్తులో.. ఉనికిని వదులుకొని.. నులిమిన చిత్రవాలుల్లో .. ఎప్పుడు కూలిపోతావో తెలియక ఎదురుచూస్తూ.. ఆ కంటి కలకలల నిర్జనలో .. ఉన్న ఆ ఒకరిద్దరిని పోగొట్టుకొని.. అవసరమా? సరి చెయ్యని కణతల్లో .. మరిగే సెగల రొచ్చు.. దేహసంశోధ పూనికలో ఒరిసిపోయిన రంగు రొమ్ముల డబ్బా... కిందకి .. పైకి ఎంత తిప్పినా తరగని యోచన ముద్ర కలిపి పెట్టిన చీకటిని సానపెట్టి విశ్వ సానుగ్రహ ముడుపుని అందించి.. మంచు లయాలు.. నీ ఊపిరి జాడలేని అల్లి .. నదిని ... నదికి జోల

పొడుతున్న పడవని.. తెచ్చుకోవాలని.. ఆ ఎత్తులకీ .. ఇవేవీ పనికిరావు.. ఈలోపు అమాంతం .. ఆ కలల బిళం నిన్ను మింగేస్తుంది.. గుహల చెమ్మ దీపన వాచి .. మాట దొరకని కటిక చీకటి కేకలు..

కరిగి వేళ్ళాడుతున్న .. త్రిజ్వర మంగళ తీర్ధంలో ..మోగే ఆటుపోట్లు.. స్థితి అంతః గతి మూర్ఛనలని కాదని.. దాచుకొని.. నలకల కన్ను .. నుదిటిలో పోటెత్తే శరీర కలలక ... మైల చుట్టిన తిరుగుడు చల్లారి పోతూ .. గమన నిర్దేశ ముఖాలపై కదిలే గంటలని కప్పి.. విసిగిన నిరూర స్పష్టయాలు.. నిర్ధారణలు.. ఒడిపోని దీప రంజిత కథలని తాగి తూలిపోయిన నిష్ఠుర తేదీలు .. మరకలు.. తెచ్చుకొన్న నిరూప ముతకల సాధ్యతని లాగి .. ముగ్గిన అవ్యగ్దన దరిదాపుల్లో కోలాట గుయ్యింపులు .. చెవుల్లో నిలబడే .. కదులుతూ.. మోత పిడుగులు.. కలబాటు రంగుల కోతలు.. ఊపులు.. నీరు విడిచిన దేహ స్థలంలో మోసుకొన్న పగటి జోలలు.. ఉయ్యాల శయ్యలు...కంటి సూత్రం సరిచేసి విపరీతాలు మీదకి చేరి.. ఉండీ లేకపోయినా శరీర జ్వరాల దేహ కొలువు.. భయం కూల్చిన నిద్ర రీతుల తలపట్లు.. భారమిత రాళ్లు.. ధ్వని దీర్ఘ లోయకాలు.. పాదం చెరిచి పెట్టిన నడక.. మెరుగు పుట్టిన ఆయుః తేమ .. దేహపూతలు వదిలిన విడిచిన చేర్చుకొన్న కేకలతో ఉండిపోయిన శ్వాసయా తీపులు...ఎంతమాత్రమూ ఒప్పుకోలేదు.

ఒంటిని కడుక్కున్నాం.. దేహం తాగి పోయాం.. విసుగుని నరికి .. తెలియని దేహ సహకార ముంపునీ కాపాడుకొన్నాం.. నిరాహనత .. పోగుట్టుకొన్న రుతు కీర్తన .. సారళ్య శుభ్రమితి.. అందిపోసుకొన్న గారడీ చేతుల కలలో ఊడిపోయిన నిరూప .. నిర్దేశ సగంలో ఒంటరిగా తరుముకొన్న నిద్ర ఖాళీలు.. కంటి పొగని మింగేసిన పైటల్లో తడి రెప్పలు.. కలాప నిద్ర ముడులు వదులై వెదికి పోయిన నిండు ముఖాల తిరగపోటు ... పోగుల . పోగులుగా ఎగిరే మాటలు అంటుపోసుకొంటూ.. పాడుబడ్డ శరీరాల శ్రేయపు పోకడ గడువుని సాగదీసి .. కంట్లో రాల్చుకొన్న ముసుగులు .. కాస్త దేహ స్థలాల కుదుపు.. వెలిసిపోయిన పెదాల చల్ల ముంత...రాళ్ల భ్రమణ మైల... ఆవహించినా వదలని గుబులు శరీరంలో మాటలని తూచి .. కలలో నీళ్లు పట్టిన దూర దర్శన ఎత్తుల్లో .. ఉంచిపోయిన సరళ కన్నులోని వేడిమి ...

కథ చెప్పాను.. కన్ను చూపించాను.. మలుపులు ఒప్పుకున్నాను.. దేహ స్థితిని కదిలించి .. నేను చేరుకోనా ? అని అడిగాను.. నీరు పోసాను.. పొగని కోసాను .. మంచు పూతలో కాలనీ కలిపి.. దూరంలో ఉండిపోయాను.. మరింత నల్లని అడుగుని తిప్పి.. మైల లోయల దారిలో దేహం వదలాలంటే.. తను ఎదురుగా ... ఆ ఈతు చేర్చి పెట్టుకొన్న చెమట తోడుపెట్టిన స్పృహరేపణ గదులని చేర్చి.. చీకటి కూల్చిపోయిన చూపు మసకల నిందని ముంచి.. లోతు చప్పుడు.. శబ్ద తీవ్రాలు .. ఆలవాలపు కథన తీరిక .. విసిగి వెళ్లిపోతానని.. కట్లు తెంచుకోలేక ధీనంగా చూస్తూ.. అపనిత రంగు తెరల జోడింపుని లాగి .. అప్పటికే నేను దొరకక .. తడిచిన నిరూప దర్శన కందిపోయి.. నిద్రని తాగిన అసమాస అనవేత్తలని కదిలేచ్చే రుణఖండం.. దేహసంగానితల కట్టు రాత .. గాలి కనికట్టు.. తూచి పోయిన రగడతో పోటెత్తే మాటలని ఆరబోసి .. తడి గట్లపైనా మొలిచిన ముఖాలు..

## కచ్చాగా దేహ మిగులు.. తోడు పులుపులు.. ఉతికిన చీకటి రాళ్లు 4 – 6-8

కచ్చాగా దేహ మిగులు.. తోడు పులుపులు.. ఉతికిన చీకటి రాళ్లు

తెచ్చి పెట్టుకొన్న నిర్జీవ మథనాల్లో తిరుగుతూ .. కాళ్లపైనా పడి వదిలించుకొన్న .. జాస్య ఛాయల కౌగిలి పోసిన బరువు గోడలతో.. కట్టీ కట్టని ఇల్లూ .. నింపీ నింపని నీళ్లు .. తోడు మొలిచిన దీర్ఘ సంతర్ప ఘర్ష .. తోడుకొని .. పొడుగు దర్శన కదిలే అడుగులతో తెల్లారిన సోదాలు తేరుకొని.. వడపోత శిథిలాల మధ్యనే దేహం పొదిగిన .. తోడు పిలుపులు.. విశ్వ లవ లేహ్య .. నీటి ముద్దలు గతిలో పెట్టలేక .. ఊరేగే జత మంత్రత .. చప్పుడు లేని వివాసస్పర్ధ .. అప్పటికి పుట్టిన తొమ్మిది రాత్రుల ఋణం.. కచ్చాగా దేహ మిగులు .. కదిలే నిద్ర నిరూప దండన అందుకొని.. పెద్ద కొండా మింగిన చీకటి.. ఉతికిన చీకటి రాళ్లు ..

పోను పోను .. ఉండిపోయిన హెచ్చరికలు వదిలిపోతూ .. కదలిక లేని చిత్ర శూన్యంతో తోడుకొని.. స్నాన జీరా లేని చిన్ని దేహపు నీటిజోల.. పెదాలు జార్చిన ముంపుకొండల్లో.. నలుగు పెట్టి .. తలంటి పోసిన నిద్ర

దర్శనాల కిటుకుని తీసి.. చావు బురద.. ఇంటిని కత్తిరించి వెళ్లిన తోడు పిలుపులు.. గుర్తుపట్టి ఆ సందులోకి ఏం తెలియనట్లు తప్పుకొంటాయి.... కొండల బజారు.. ఉరిమిన హంతకి.. హమల్యా స్థాపన .. నిరాకర మత్తు భూమిలో బొట్టు చప్పరించిన విగ్రహాల నుదురు.. కదిలే పెదాల మధ్య మంత్ర స్నానం.. కచ్చాగా రాళ్లు .. బోలు గొంతు.. గాలించి పెట్టుకొన్న నీటి స్వాహేన ధారణతో.. పురెక్కిన నిశ్వాసలోని ప్రతిధ్వని.. కదిలే విపరీత సర్దుబాట్లు.. తరగలు .. చిత్ర పొడులు.. విరుపులు .. పట్టుకొన్న జత ముద్ర కవ్వింపులతో ... ప్రతిధ్వని కాటువేసిన ఆయాసం...

నిలువెత్తు చెమట పోతల్లో దేహం పుట్టిన చెమట కెరటాలు.. చలి తూగు .. కచ్చాగా మిగిలిన దేహ నవ్వు మునగాల దీవి .. కొంగు కప్పిన ఒడ్డులో ఇంకిన శరీర పలుకుల వేడుక .. నిద్ర విలపై సరి చెయ్యని సాయుజ్య భూమిలో... కథని మాట వినక ముందే చేర్చక .. చేర్చి.. దేహ కొండని కొరికే నాలిక .. చీకటి కూరిన గొంతు .. సలపరం పట్టుకొన్న శ్వాస ధునిలో పొగ చుట్టిన రంగు గాధలు.. పల్చని చీరల వాన .. గసపోసుకున్న మృత్యు జంపాలు.. కథలో పోసుకున్న నీటి రాళ్ళ మునకని .. చేరుకొని.. నిస్త్ర ముఖాల కథన మితిని సరిచెయ్యలేక.. సాధ్య మూర్ఛనపై చెలరేగి.. ఆయుతః తొవ్వల గతి మూర్చన కొలిలో బిగిసి.. ఏడుస్తూ.. ధుని కమతాలు .. చెట్టు కూలిన ఇంటి మధ్యం లో శత్రు చితి.. అంటూ భోగం.. విరాళ శృతి యాతన మోసిన గోడలలో కూలి .. విస్తుపోయే .. నిద్ర స్ఫురణాల దేహ చిగురు కాలిపోయిన అడుగులు..

నిశ్చలీయ ఆనసాగు..మృత్యు మంత్రం తిరగ బెట్టిన చోటులో .. శ్వాస విభ్రమ మంథనని కదిల్చి.. చేర్చిచేర్చని మహా దేహధ సంతులీనలో వగరుస్తూ.. సాధ్య ఉరుము విప్పలించిన తెగదెంపులతో ఊరేగి.. కచ్చాగా దేహ మిగులు .. ఉండీ లేకపోయినా ఉసురుని తాగుతూ .. లోయలు కూర్చిన పాటనే తాను వినడానికి వచ్చింది.. సడి గాడ్పులు.. ఇంతకూడా చెవిని చేరక ముందే .. ఏదీ తెలియక ఆగిపోతాను.. ఉనికి మరి ఏ చూపుకి అందదు. లోపలనే దీర్ఘ వలస సద్గతి అంచుల్లోకి చిదిమిన అలసటతో తలుపుల మధ్య కదిలే దేహ రుణాల బరువు.. తోడు మలుపులు.. సగం అలిసిన వికార భయేళిలో మోసిన పులుపుల సత్య విగూర్పు మాటువేసి హత్యతో కదిలి.. రెండుగా చీలిన ఆయుస్సుని తాగి.. అరచేతుల దేహ యజ్ఞత .. వాటికలని పురా నిద్రతో కూల్చి .. కొంచెం కబురుకూడా లేని కొండల పై ఎత్తులోకి చేరుకొంది.. ఇప్పుడిక ఏదో జరుగుతుందని చెప్పుకొంటారు

అలుముకొన్న సమాధి పొగని పీల్చి.. ఒరిగిన కెరటాల దీర్ఘ విలోమంలో పడి తిరుగుతూ.. మెరుగు పెట్టని గొంతు తాకిడి భాషణ మాటని మోగించాక .. తెలియని రక్షామూలాల కంటి తాడుని కాళ్ళకి కట్టి... సమయం తొందర పెడుతుంది. సమయం బద్ధలైనప్పటి బాహ్యత ఒడిపోతూ .. కదిలే దృశ్య మహానీత సూర్య శక్తులని మరిగించి.. తలపడడం.. చెదిరిపోవడం.. పట్టుబడటం.. కూలి చెలరేగిపోవడం.. నలిగి సిగ్గుపడి లోపలే ఉండిపోవడం.. చలన తీరికలపై కబురుని వదిలి.. కలిత ముద్దుని రాల్చిన తోడుని విరగదీసి.. కదులుతూ వెళ్లాం. పుప్పొడి నలకలు .. కారపు నవ్వులు.. నూనెకి జారిన కలల సంచీ .. భద్ర తవ్వకంలో ఎరగా వేసిన కొండలు.. ఆవిరి సత్రాల్లో కనిపోసుకొన్న దేహ రుజువు దృష్టి ఊపులు సరిచేసి మునకలు.. ఒద్దు పగిలిన అర్ధ రాత్రికి దీపాన్ని ఇచ్చి.. ముఖం చూపించకుండా వెళ్ళిపోతారు. సయుర్య గడువు అలుసుగా పేర్చిన మాటలు.. తన్మత అసహన గంటలు వేలాడిన యానంలో ఒరిసిపోయిన బొటనవేలు..

ద్రవిష్ట ఎత్తుగడలని చూపుతో కాదని .. చర్యలని ఎత్తిపోస్తూ .. ఉతికిన గోడల మధ్య కదిలే నీరు తురిమిన కథనాల మోయరింపు.. అలుపు పుట్టిన పునాదులు.. అక్కడే ఉండిపోయిన పగటి జాము ముడుపులని ఖాళీ చేసి .. ఇంకో నిద్రస్థలంలో ఊరేగే దేహ ముడులని విప్పి.. రాళ్ళ గుర్రం చెప్పుకొన్న కంటి ధూళుల వరద కమ్ముకొస్తూ ... తెలియనప్పుడు .. నాలుగు గదుల మధ్యనే వేలాడదీసిన సీసా .. దుప్పట్లు మడత పెట్టిన మంచు గోళం.. గుండ్రని శ్రమణ కొండల్లో .. రాటుదేలిన శ్వాస పిడుగులు.. లోయలకి దోచి పెట్టిన నిద్ర అడుగులతో కాపుగాచిన నడకలు ఎగురుతూ.. ఇంకెవరికి చోటు దొరకక నీరుని ఇచ్చిన మెట్ల దగ్గరే ... బొట్టు ట్టైరుచుకొన్న నుదిటిపై చల్లార బెట్టిన నకిలీ అచ్చులు.. . ఉతికిన చీకటి రాళ్లు..కలియబెట్టిన నిండుపోటుల అర్జీని వెదుకుతూ.. మీకు కొట్టిన తూలుపుల దగ్గరే కేకలు వింటూ సలీల మాయార పట్టుకొన్న వలస కోతలు .. దశమి మార్చి.. ఏమార్చిన తలరాతని చెరిపి.,. కన్నులోకి చప్పరించిన ఛాయా నలత కుడుపుకొన్న ఐహిత సత్తువని మరిగించే ముఖాలతో తీరిక చేసుకున్నాం.

పాత్రలు ;

ఘటన సాంద్రతలు చిక్కనైన గొంతు చెమటతో… ఆరారగా పగిలి పండిన నాటు కాళ్లతో ఎక్కిన కొండ .. వదలని భయ ఆవరణ తీసి పెట్టుకొన్న పునాదుల నడుమ ఊరేగే చిత్ర కథనాల ఒబ్బిడి శాపత్రయాలు. తను మోసిన దేహ ఝూములోని కత్తిరింపులు చీకటి నిల్వలు.. ఎటూ పగలు చూడని గుమ్మం.. పాత్రలు..

4 సిద్ధ కల్వపు జాతకి:

వాడు నా దగ్గరకి వచ్చి ఆయుస్సు వివరాలు కావాలన్నాడు..నాకు లోపల .. ఇప్పటికి వీడు లొంగిపోయాడుగా అని ఆనందం … అదే అర్ధంతో ఓ చూపు చూసాను..

వాడు.. నాది కాదు .. తనది..

నేనిక వెళ్లిపోవాలనుకొంటున్న ? తాను ఎప్పటికి వస్తుందాని.?

నాకు కోపమొచ్చి.. ఈ జాతకికి గురించి తెలుసుగా.. ఎవరు నా ముందు ఉంటారో.. వాళ్ళ చేతిని చూసి .. వాళ్ళ వరకు మాత్రమే చెబుతాను.. ఏదీ నీ చేతిని చూపించు అన్నాను..

వాడు .. నా పెపు లోతుగా చూసినపుడు.. నేనోదో తెలియని శూన్యంలోకి కూరుకు పోయినట్లు అవుతుంది… సరిగా ఇదీ అని తెలియడం లేదు.. కాని నా మీద నేను పట్టుకోల్పోతున్నానని తెల్సుతుంది.. చేతిని చాచాను .. వాడు నా చేతి అందుకొన్నాడు.. మెత్తగా నవ్వి.. తన చేతి ఇచ్చాడు..

నేను అలా చూస్తూ ఉండిపోయాను…

6శేషశయ్య పై నిశ్చింతరుడు ;

ఏం చూసావ్? ఏదైనా తెలిసిందా ? ఇంకేవైనా నువ్వు చదవడానికి వీలులేని రేఖలు ఉన్నాయా? మృత్యువుని గురించి చెప్పినప్పుడు వాడేమన్నాడు..

సిద్ధ కల్వపు జాతకి:;

ఆమె నవ్వి ;; ఎందకంత తొందర … వాడి చేతిలో ఏ రేఖలూ లేవు..

6శేషశయ్య పై నిశ్చింతరుడు;

అదేంటి? నేను మొదటిసారి వింటున్నాను .. రేఖలు లేకపోవడమేంటి? అనువ్వసలు సరిగా చూసావా?

4 సిద్ధ కల్వపు జాతకి:;

అవును చూసాను.. నువ్వు కొంచెం ఓపిక పడితే.. నేను వాడిచేతిలో చూసింది .. ఏ రేఖలూ కాదు.. వాడి చెయ్యి అద్భుత తేజస్సు మెరుస్తుంది.. నా శరీరమంతా .. ఏదో తెలియని .. తీయని వెచ్చని పులకితల విద్యుత్ ప్రవాహినట్లు.. నేనోదో .. కలువల చెరువు గట్టున కూర్చొన్నట్లు.. వాడి చేతిలో..నీళ్లలో తేలుతూ.. సప్త వర్ణాలతో నిండిన కలువ పువ్వు.. ఆ నీళ్లు ఊగుతున్నాయి.. నేను తాకాలని చూసాను.. స్పృహ కోల్పోయాను.. అంతే ..

కళ్లు తెరిచి చూసే సరికి వాడు లేడు..

6శేషశయ్య పై నిశ్చింతరుడు; ఇదేదో .. కణికట్టులా ఉంది..

సిద్ధ కల్వపు జాతకి:;

ఏ అద్భుతమైన .. అంతకంటే గొప్పగా మనం ఎలా అంచనా వేస్తాం.. ఇలా కిందికి లాగటం తప్ప..

దేహం సాహరించిన చీకటి వెల్లువలా మధ్య .. సప్త వర్ణ విగ్రహాలు దొర్లిపోతూ .. నిర్జన మృత్యు చాపం ఎక్కుపెట్టిన ఖాళీలని దాటి… సఫలత చేర్చి పెట్టుకొన్న తేటనీరు కొండల్లో జావరించిన గొంతులు తదార్యత .. ఉండీ లేకపోయినా ఆచూకీ నిద్రల కొలువు.. వలస పోయిన మృత్యువు..

నిశాచర వైణికుడుని తీసుకొని బెంగుళూరు బ్రహ్మ అప్పుడే అక్కడికి వచ్చాడు. నువ్వు చెప్పు అన్నట్లు చూసాడు..బెంగుళూరు బ్రహ్మ .. అతని వైపు ...

నిశాచర వైణికుడు;

నేను ముందు నమ్మలేదు.. కాని అతని పాటని అనుసరిస్తున్న నా వీణలోకి .. ఆ తంత్రీ జారన లోకి ... వేల రాత్రులుగా నిద్రలేని శరీరంతో అలిసిపోయినట్లు.. నేనతని పాటలో కలుస్తూ .. నా ఉనికి స్పష్టము వీణ పరిచిన దారుల వెంట వెళ్ళిపోతున్నట్లుగా .. కొంచెం ఎక్కడో తెలుస్తుంది.. నేను కలలలోకి వెళ్ళిపోతున్నానని.. ఆ అనుభవం నేనిక్కడ చెప్పలేను.. ఇప్పుడే కాదు .. ఎప్పటికీ చెప్పలేను.. నా మొత్తం కళ కి అదొక్కటే మహానుభావం అన్నట్లుగా నేనా కలలోకి  కరిగి కలిసిపోతున్నాను.. నా వేళ్ళు ఎలా కదులుతున్నాయి అనే స్పృహని దాటి .. ఇంకేదో ఎత్తులోకి నేను ప్రయాణిస్తున్నాను..

ఇది నమ్మాలి.. నమ్మాలి.. అనే పస్పృహలోకి వచ్చాక కొన్ని వేల సార్లు నాకు నేనే అనుకొన్నాను.. అది.. కొట్టి కొట్టి విడదీసిన శరీర  రుణ కవ్వాలతో చిలికిన విశ్వాస నిందల గడువు తెగి.... అనిద్ర గతి మూర్చనల మధ్య వెలుగుతున్న కంటి సెగ .. ఒక్కసారిగా మీదకి దూకినట్లు.. శంఖాల దేహ ద్రోణిలో నిండిన ఆయుః స్వరూప నిశ్చయ తీవ్రత మరిగి.. కెరటమై నాపైకి దూకుతూ.. రుతు బంధన తేలిక చేసిన నడక గాల్లో తేలుతున్నట్లు.. నా దేహం నాకే ఆ దూరంలో కనిపిస్తున్నట్లు.. విపుఉత్తు ముద్రలు దొరకని సమయమేదో నాలోపల అంటిపెట్టుకొని తిరుగుతున్నట్లు.. దేహ రాజీతలకి అందని స్వచ్ఛ కదనత నాలోపలకి చేరినట్లు.. సృష్టి ఐక్యం లోని మెరుపులు పండిన మహా సముద్రం నాలో పొంగుతున్నట్లు..

నేనిప్పటికీ .. ఆ అనుభవాన్ని సరిగా చెప్పలేకపోయాననే అనుకొంటున్నా...  ఇదే ఆ వీణ .. నేనిప్పటికీ .. ఎప్పటికీ దీనిలో కలిసిపోయే ఉంటాను. ఒక పడవ అప్పుడే  శేషశయ్య పై నిశ్చింతరుడుని తీసుకొని వాళ్ళ మధ్యలో ఆగింది.. సరిచెయ్యని అభయ ముద్రతో పెనవేసుకున్న దీపపు ఛాయలా అతను..అది అతని మృత్యు శయ్య. కష్టపడి ఒక్కో మాటని తీసుకొని ఊపిరిని తోడుకొంటూ వెళుతున్నాడు. అతని లోపల అప్పటికి చూసిన అనేక అనుభవాల వాళ్ళ అంతగా అనుమానం లేకుండానే వింటున్నాడు..

నాకూ కావాలనేది..చివరి కోరికగా ఉండకూడదా? అన్నాడు.

1బెంగుళూరు బ్రహ్మ; (అతని కళ్ళలో నీళ్లు..)

 వాడు ఇప్పుడే వస్తానని .. నన్ను ఇక్కడే ఉండమన్నాడు.. కాని ఇప్పటికే వాడు చెప్పిన గడువు ఐపోయింది.. వాడి ఫోనూ వాడి దగ్గర పెట్టుకోడు.. అదీ నా దగ్గరే ఉంది..

అన్నిసార్లు .. నేను వాడితో ఉండాలని వాడు అనుకోదేమో అనిపిస్తుంది.. నేనూ వాడికి బంధన కాకూడదనే అనుకొంటాను.. కొన్నిసార్లు ఏదో చెబుతాడు.. కొన్నిసార్లు చెబుతున్నట్లుగా ఉంటుంది  ..కానీ ఏమీ వినపడదు.. కొన్నిసార్లు ఏదో చెప్పాలనుకొని చెప్పలేకపోతాడు.

వాడిని దేనికీ .. ఎందుకూ .. నిందించలేను.. నిలదీయలేను..

వాడిని ఇష్టపడకుండా ఉండలేను.. ఇష్టపడటమూ అర్ధం కాదు.. మ్లానత ఎక్కుపెట్టిన శరీర రాశుల గుట్టలలోంచి.. ఎవరో .. ఎవరికో ఏదో చెప్పి ఉండిపోయినట్లు .. ఆగక నిలదోసుకొన్న నిజరాత కూర్పులు.. మహాసంధికి ఒడిసిపెట్టిన అనుమాన నలతలు.. కాల్చి పెట్టుకొన్న ఆపసోప ముఖాలు..

 ;6శేషశయ్య పై నిశ్చింతరుడు;

 సరే.. వాడు వచ్చేలోపు.. వాడితో కలిసినప్పుడు ఎదురైనా ఏదైనా అనుభవం నాకు చెప్పు  ఇప్పుడదే నాక్కాస్త ఆదమరపునిచ్చే మందు..

1బెంగుళూరు బ్రహ్మ;

మేమిద్దరం ఒక అర్ధరాత్రి చేతక్ పై వెల్తూ.. ఒక ఊరి చివరకి వచ్చాక.. సడన్ గా ఆగిపోయింది.. నేను దిగి బండి చెక్ చేస్తుంటే ... వాడు ఉండి.. బండికేం కాలేదు.. మనం ఆ ఇంటికి వెళ్ళాలి .. అని ఓ పాడుబడ్డ ఇంటిని

చూపించాడు. ముందు తలుపు తీసే ఉంది.. వాడు నిర్భయంగా లోపలి అడుగు పెట్టాడు.. హాలంతా వెలుగుతూ ఉంది.. ఏంటా ఆ వెలుగనుకొంటే.. ఇంటి లోపల ఓ పెద్ద చెట్టు .. చాల ఏళ్ళ వయసు ఉండొచ్చు.. అదేమంత చిత్రం కాదు.. ఆ చెట్టుకి .. ఫలాలుగా .. దీపాలు వేలాడుతున్నాయి.. ఇల్లంతకీ అదే వెలుగు.. దీపాలు కాచే చెట్టు.. అవి నూనె దీపాలు కాదు.. చిన్న మామిడి పండులా ఉన్న దానిలోంచి .. చిన్నా ఒత్తిలా బయటకి పొడుచుకొచ్చి అది వెలుగుతూ ఉంది.. ఆ అందం మీరు ఎంతైనా ఊహించుకోండి.. అది అంతకంటే అందంగా ఉంది.. వాడు నేరుగా లోపలికి వెళ్ళాడు.. అక్కడొక పాతది .. చాలా పెద్దయిన పట్టె మంచం .. అక్కడ మూడు ఆ పళ్ళు వెలుగుతూ .. గాల్లో వేలాడుతున్నాయి..

వాడు వెళ్లి .. దగ్గరలో ఉన్న . మోకాలిపీఠ పైన్నుంచి ఎక్కి .. మంచం పై కూర్చొని .. ఆమె తలా నిమిరాడు.. ఆమె కళ్ళు తెరవకుండానే .. వచ్చావా? అంది.. వాడు ఊ .. అనలేదు .. తల ఊపాడు. నేను ఏదో చెప్పాలని దగ్గరకి వెళ్ళబోతే .. వద్దని .. కళ్ళతో సైగ చేసాడు.

ఆమె; నేను సంపూర్ణ మయ్యానా? అంది

వాడు; ఎంత నీ వయసు.. ఇంకా సగం ఆయుస్సు కూడా నిండకుండా...

ఆమె ; మళ్ళీ .. అదే ప్రశ్న .. సంపూర్ణ మయ్యానా? అని..

వాడు ; ఏ సఫలతని చూడకుండా.. ఎలా ?

ఆమె ; విఫలతే పూర్ణం .. నీకూ తెల్సు..

వాడు ; ఇంత స్పష్టంగా ఏదీ .. ఈ భూమి మీద లేదు.

ఆమె; నువ్వు నన్ను ఒప్పుకోవాలిగా?

వాడు ; నేనే ఎందుకు.. ఒకవేళ నేనే ఐతే .. ఇది నేను ఒప్పుకోను..

ఆమె ; నాకు తెల్సు.. కానీ జరగబోయే సత్యమదే ...

ఆమె అతి కష్టం మీద ఒక వేపుకు జరిగి .. తలగడ  కింద నుంచి ఓ ఫ్లూట్ ని తీసి అతని చేతిలో పెట్టింది.. ఆమె అతని వేపు బాధగా చూసాడు..

వాడు; ఇంత బరువు మోయలేనేమో..

ఆమె ; ఇది .. నా కోరిక .. కాదనవుగా ?

వాడు మొదలు పెట్టాడు.. కాసేపటికి ఆ దీపాలు ఆరిపోయాయి.. ఆమెకి మేము ఆ ఇంట్లోనే చితి పేర్చి అంత్యక్రియలు చేసాం.. ఆ చెట్టు మా ముందే కూలిపోయింది..

వాడు; పద వెళదాం అన్నాడు.

సగంలోకి తెగిపోయిన త్యాగితం .. ఒక వెదురు బొంగులోంచి .. దాన్నిండా కన్నాలే ఉన్నాయి.. శూన్య సంయోగ నిర్జనని కదిపే నిద్ర శ్రమ .. ఎన్ని రకాల వాయిద్య దాహాలని దానిలో కలిపి వాడు ఆమె ముందు ఒంపాడో .. ఆ కాసిన్ని క్షణాలని సంపూర్ణత దిశగా లాక్కెళ్లి పూర్ణం చేసాడో.. ఆమె అతనికిచ్చిన అనుభవం గొప్పదా ? ఆమె నుంచి అతను మరో తాదాత్మ అనుభవాన్ని అందుకున్నాడా? వాళ్ళదరనీ అలా చూడటం వలన నేనేదైనా .. చెప్పలేనిది అందుకున్నానా?

6శేషశయ్య పై నిశ్చింతరుడు ; ఆమె దేనికో అర్హత సంపాదించింది..

నాకో అనుభవం కావాలని తహ తహ లాడుతుంది లోపలనుంచి.. ఆ అర్హనీయత నాకు కావాలంటే. ఇప్పుడు నేనింకేం చెయ్యగలను.. ఈ డెత్ బెడ్ మీద ఉండి..

1బెంగుళూరు బ్రహ్మ ... ; నాకు మాత్రమేం తెల్సు..

వాడిని ఎంతమంది ఎన్ని ముక్కలు చేసినా ..వాళ్ళు వాడికి పంపిన సందేశం అందిందా .. వాలిపోతాడు .. అదేంత కష్టమైనా? ఇప్పటికీ .. నన్ను చేరతాడనే ..తొందరలోనే .. నేను నమ్ముతున్నాను. అప్పుడు నేను వాడికి ఏం .. చెప్పక్కర్లా .. ఇదంతా .. వాడిలోపల ఇప్పటికే మోగుతూ ఉంటుంది..

...2 గుడి సేవకి.. ; వాడి కోసం ఇలా ఆలోచించాలా? ఏది ఎలా ఉన్నా.. తనేం పట్టించుకోడు.. తన గోలలో తాను ఉంటాడు.. ఆమె ఎన్నిసార్లు పిలిస్తే అతను వెళ్లకుండా .. ఇప్పుడిలా .. చివరి నిమిషంలో వెళ్ళాడో ? ఐన వాళ్ళు .. బయట వాళ్ళని లేదు.. ఎవరు .. ఎంత దగ్గరైన .. ఏ శుభ కార్యాలకి పిలిచినా వెళ్ళాడు.. నేనే ముందే ఆ విషయం వాళ్లకి చెప్పినా .. నా మాటనే కొట్టేస్తారు.. ఎందుకంటే.. వాడు .. వాళ్ళకి అంత దగ్గరని అనుకొంటారు.. కానీ వీడు వెళ్ళడు .. చిత్రం .. నామాట పట్టించుకోని .. వీళ్ళేవరూ వాడి గురించి చేదుగా చెప్పరు.. అందుకే నాకు కోపం... అసహనం.. కానీ వాడు ఒక ఫోన్ చేస్తే చాలు.. మళ్ళీ అన్నీ తుడిచేసుకుని .. నేనూ అందరిలానే ఎదురు చూస్తాను..

1బెంగుళూరు బ్రహ్మ ; వాడు తిరుగుతూనే ఉన్నాడుగా ? ఆ చేతక్ అలిసిపోతుంది.. ఐనా వదలకుండా తిరుగుతూనే ఉంటాడు.. నేను అలిసిపోతాననే .. నన్ను మధ్య మధ్యలో ఇలా వదిలేస్తాడు.

సంవృత పరావర్తనలో మునగదీసిన దేహ నిమోర్తాల పట్టూ విడుపుల చీకటి తర్జన.. ఒక యాత్ర .. రెండు మొదలు .. తుది దూరాల కౌగిలిలో విడి విడి దీవుల కల్లోల ప్రయత్నజాలంలో పెనవేసుకున్న మంథన కంటి సూత్రాలు.. ఉండిపోయిన జ్ఞాత ముఖాల వరుస నిలిపిన గొంతులో.. ఊరుతూ.. గది.. చెప్పుకొని దూరమూ .. నిలేహ దొంతరలో పడి కొట్టుకొన్నా ... కాలుతున్న తన్యాయ మూర్ఛనలు.. మోసిన రంగుల నిష్ఠత .. కదిలే దేహ మధ్యంలో కన్ను చిదిమిన కబురుతో.. జంటగా పోసుకున్న నిరాశ ముద్దలని కలిపి.. కళ్ళలో సర్ది.. ఇంకా నిద్ర పోవా? అంటారు. సంధి బిగిసిన చంద్రుడి నిసత శ్వాసని లాగే పెద్ద నిరోప మూర్తిని తాగి .. అటు .. ఇటుకాని కల దర్శనలో చేరుకోవాలని..

## 1.విముఖీయ జంట రాత్రులు.. సాఫల్య గోళం .. సవ్యక్త గోష

వినాస్త్ర సాయంలో కదిలే దేహ పరాకులు ..భయం చల్లార్చిన విముఖీయ జంట రాత్రులు .. ఉమ్మడి గతుల దీర్ఘ మంట ఊరేగే సాధనలో .. ఉండిపోయిన చలన మూర్తుల కవ్వింపు.. చిత్ర బంధకి దొరికిన సాఫల్య గోళం ఒప్పిరికి చుట్టుకొని ఎర్రబడ్డాక తనని వదిలేయమని.. నంజుకొని తినమని.. తెల్లార్లు మాసిపోయిన దేహ ఋతువుని తాగమని.. అందుకోలేని విఫలిత కంటి తీరుని వెలిగించమని.. సవ్యక్త గోష ... సమయ ఢిలాస .. ఒంటికి పూసుకొన్న నిద్రజిగురుల చిక్కని చీకటిని తాగి.. నీరు పట్టిన గొంతులో ఒద్దికగా దాల్చిన .. కుదిపి జల్లించిన శ్వాస దీర్ఘలా .. ఒలికి ఉండిపోయిన శిథిల సమ తాడనల గుర్రు.. ఏక సారం.. కలల సంధాన ఊరేగే చిత్ర మిలారంలో.. హెూరు పెట్టె చెమట పొట్లాల మంట. అక్కడే ఆగక .. చేజారింపులని అవతలకి నెట్టి .. కన్ను పొడిచిన స్వరాలను కలికితలు..

విశ్వ సమ ప్రాయంలో పడి నిలదొక్కోలేని అసమ దీపాలతో .. కంటి పూసలని దండ గుచ్చిన అనుమతికి పెనవేసుకున్న భ్రమర చేతులతో .. ఈదుకొంటూ పోయిన సవరణ చిత్రాల మధ్య ఇరుక్కుపోయిన ముఖాలతో తడి చేసిన వాన గొడుగులు..అలాస మందన పలుకులని సరి చేసి .. ఆ ఛాయల గుమ్మంలో తోడిపోసిన అనుభవం ఏడుస్తూ... కనిపోసిన దేహ రంధిత చేతుల మధ్య కూలిన సాధారణ పొడిగింపులు వద్దని వాళ్ళు దూకేస్తారు.

ఆమంగ చాలీనత.. దేహం నిండుగా చోద్యం చెప్పుకొన్న ఖాళీ గదులు.. సరిపోని జాగ్రత్తలతో ఒబ్బిడిగా కదిల్చిన రుణ పడ్డనప్పుడే నది.. విపరీతం కాని చీకటి సహలింత మరిగే నుదురు.. నిరూప ఆవందేహ సమ్మతిని కదిలించే .. కదిలించని చూపుని మోసగించి .. తడిచే ముడి వదులుతూ .. విసిగిన నిద్ర చూపులతో తోసుకొచ్చిన కలలని .. శరీర అనుమతితో రెండుగా చీలిపోయిన నల్ల గుబురు వాన జారలని తుడిచేస్తూ .. విప్పిన కళ్ళని కాపలాని పెట్టిన అలుముడు నిద్రలో.. పెనవేసుకున్న స్వాస్థత...

రంగుల్లో తిరిగిన హతాశ నిందల సెగజోరులు.. మధ్య సూత్రంలో మరిగే దృష్టి కథలు ఊపుకొంటూ చలన మారకాల అద్దంలో పరిచయంలేని దగ్గుతో దగ్గరై.. ఆ పక్కనే పడవ సిద్ధంగా ఉందని .. నాకు మాత్రమే వినపడేలా చెబుతుంది. అప్పుడూ మధ్యలో ప్రవహించిన గాలి సంగతి ఎంతనప్పుడు.. వేణు నాదం మొదలై .. ఇల్లూ .. ఒళ్ళూ .. నిండిపోయింది.. వినిపోయిన వికార ముడుల పోటుని సరి చెయ్యక ముందే కదిలిన బొమ్మల పల్లకీ ఊగుతూ చలన మూర్తిని కప్పిన మాటని తీసుకొని వెళ్ళిపోతుంది.. ఇదొక విస్తరించిన సాఫల్య గోష .. పనిలేని అలంకారం.. ఎత్తిపోసుకొన్న దాహ నిదానమూ.. కన్ను చిట్లిన మోతాదు పొరలతో పట్టుబడిన నడక.. తీరిక లేని శబ్ద మూలంలో హొరెత్తే వీలు బాటలు..

అతనొక శత్రు నిద్రని కలిపినా వీడిపోని శరీరం తనది కాదనుకొని .. ఉంచిపోయిన విశ్వ తలంపు సమేత సాఫల్య రాత్రులు.. విడిపోయి ... దుఃఖ నలుసులు వేలాడే నిద్రని తాగి .. సొమ్మసిల్లి.. విముఖీయ గోషని అందుకొని.. ఇరుకైన చీకటి అలవాలపు రంజన గాలించిన తర్వాతే వాళ్ళు రెండోసారి కౌగిలిని తల్చుకొంటారు. పీడన దేహ పీలికలు.. కలత ముగ్గిన దుప్పట్లలో నాని .. కథని మరిగించిన టీ చుక్కల చివర కంగు మంటూ మోగే శ్వాస ఛాయల మెలుకువ ఒడిసిపట్టి.. రుంజు మంటూ ఆయాసపడే ఇహిత మూలఒంపులు.ఒడిలో కూలి .. పక్కన పెట్టిన చిత్ర చిలువలు పాకుతూ .. కాస్త గదిని బదులివ్వమని అడిగి .. అంతలోనే కాళ్ళ మీద పడతారు.

రుణ పడ్డాను.. చీకటి ఎగిసి నిద్రని తప్పిస్తూ తర్పితాల నేల బొమ్మలు.. కడిగి పెట్టుకొన్నవిశ్వ బిక్షలోని ఆనవాళ్ళని కుదిపి.. ఒరిగిన రక్షా గనుల్లో ఉండిపోయిన గదులు.. సాగిలాపడ్డ జ్వర రాత్రుల్లో పొగ చీరలు కమ్ముకొని వచ్చిన ముఖాలన్ని అడ్డుకొని ... వాళ్ళు దూరంలో ఆగిపోతారు. స్మరా అయత్న కథని మోసుకొచ్చి తీర్ద బజారులని గుడిలోకి ... వీధి చూపులోకి.. చెరువు గర్భపోటులోకి చుట్టి తెచ్చారు. కల బరువు.. శ్వాస కరువు.. చిత్ర కనుపుని సూదులతో గుచ్చి సరిచేసాక .. తనదే ఈ పాటని ఒప్పుకొని వాళ్ళు వెళ్ళిపోతారు.

ఓ పక్క చాటుగా పూర్తి చేసిన బొటనవేళ్ళ అద్దకం ... కన్ను పొడిచిన మంచు తలుపు నిర్మాణంలో గుట్ట పడిన మాటలు.. తడబాటు కలవరపాటు తో నిద్ర సంగతిని ఊపిన ఊ కొట్టుడుతో.. తన చీర బిగించిన తలుపు ఏడుస్తూ ... పీల్చి వదిలేసినా శ్వాసకోశంలో వర్ష బొంగురు నడకలు.. చే గంటలు.. తూలిన ముదుర్లు.. చెవిలో మోగిన తూఫాన్లు.. రెండు గదుల్లోనూ కమ్ముకొన్న సంకెల పోటు బిగిసి.. ఏడ్చినా స్వరాయ నిందలతో ఊడిగం చేసే గారడీ మాటలు ఊరేగి .. చిట్లిన మత్తుని సరి చెయ్యక ముందే కదిలిన మసక రాత్రుల జోగార కలిపినా రంగులు.. కలిపి రాల్చుకొన్న దేహ వికర్ష ఎత్తుగడల దేహ సరాశం..

ఉన్నప్పుడే చెప్పుకొన్న ఖాళీలని మోసి .. ఒరిగి పోయిన విశ్వ స్తమలత పట్టుకొన్న దీర్ఘ దశ కవ్వింపుని దాటేస్తూ .. జంట రాత్రుల గోళం.. కమ్మేసిన నిద్ర గదుల వేడికి కరిగిన విముఖీయ రహస్య నిద్ర తన కలల ఒడంబడికని తోసి.. దేహ మహా నిందని మోసుకున్న జత ముద్రల కలవరీత ముడిని అప్పగించిన ... అద్దుకొన్న నటనల మధ్యన కళ్ళు పాతుకొన్నమగత రెప్పలా గోషని మడిచి.. సాఫల్య దేహ రుజువుని సరి చెయ్యక ముందే .. చెలరేగిన నిద్ర స్తూపాల పుట్టుకని నిలదీసి .. కలలని మడిచి పెట్టారు.

సందర్భాలు ;

ఆపసోపాలు..తట్టి లేపిన గదులు ఆపసోపాలు..తట్టి లేపిన గదులు

తడిచిన దేహజ్వరం వణికిన కేకతో .. తను నూనె గదిని అరగదీసి గంధంతో వచ్చి.. ఖాళీ అరచేతిని ఉంచినప్పుడే .. ఇదే చాలని నేను అన్నా .. ఊరుకోక ... నుదిటి.. ఛాతీకి .. అరచేతులు.. అరికాళ్ళకి పూసి .. నేను నిద్రలోకి ఎప్పుడు వెళ్ళానో .. ఎప్పుడు ఎన్ని గంటల తర్వాత నిద్ర లేచానో.. చూస్తే .. న మంచానికే కాదు.. ఆ గది గోడలకి కూడా గంధం పూసేసి ఉంది. నాకంతా కులాసా ఐపోయిందని బయటకొచ్చి ఆమె కోసం అడిగితే .. ఎవరూ రాలేదు.. మాకేమీ తెలియదు అన్నారు.. కాని నాగది వెనుక ఓ గంధపు దుంగ అలానే పడి ఉంది.. దాని నుంచి ఇప్పటికీ నూరే గాజుల చప్పుడు వినిపిస్తూనే ఉంటుంది..

వచ్చినవాళ్లు ఆపసోపాలు పడిపోతారు.. తాయెత్తులు కట్టాలంటారు.. అంజనం వెయ్యాలంటారు.. అది మరుల మందు ఆమె నిన్ను ఇదొక రాత్రి తీసుకెళ్లి పోతుందన్నారు.

నేనిప్పటికీ తలుపులు .. కిటికీలు తీసే నిద్ర పోతున్నా .. అతని ఆ మాట తెలుసని నన్ను ఎవరో తట్టిలేపే గదులు..

కథ తెరిచిన మృత్యు స్థలాల వాగులు.. అక్కడి వరకు చేరాక .. నిర్థమాల దేహగాందీని తెగ్గొట్టిన శాసిత ఛాతీ గ్రహణ ముద్దలతో .. వాళ్ళు గుసగుస లాడుకొని .. దూరంగా ఇల్లు కట్టుకున్నారు.. ఓ రోజు నా దగ్గరికి వచ్చి.. మా ఇల్లంతా గంధపు పరిమళమే.. మీరొకసారి రాగలరా? అన్నారు.

నే వెళ్లాను.. నిజమే.. నేను స్పృహ కోల్పోయాను.. లేచేసరికి వాళ్ళ బెడ్ రూమ్ మంచం మీద ఉన్నాను.. నే సిగ్గుపడి వచ్చేస్తుంటే .. వాళ్ళ ఇంట్లో పాప ... అంకుల్ .. మీరు లేచే ముందు వరకు.. గంధపు పరిమళం మీ ఒంటి నుంచి.. మీ నిద్రలో ఉన్నప్పుడు.. మంచి గంధపు చెక్కతో చేసిన విగ్రహంలానే ఉన్నారు.. లేదంటే ఓ నెల రోజులుగా .. ఏ ఆహారమూ లేకుండా బెడ్ మీదే ఉన్నా .. హాయిగా నడిచే వెళ్లిపోతున్నారు..

ఆపెద్దయన్ దగ్గరకి వచ్చి .. మీ శరీరం జీవ చక్రం అంతా ఆగిపోయిన .. మీ బాడీ నుంచి మాత్రం మంచి గంధ పరిమళమే.. అందుకే .. మా వంశ గురువు చెప్పిన ప్రకారం .. మిమ్మల్ని రహస్యంగా గమనిస్తూ ఉన్నాం.. అన్నాడు.

నాలుగు పక్కల ఆవహించిన చిత్ర వాకిలి తర్పణలో ఊడిపోయిన సహన ఖండాల గంధపు తర్పణ ఉండీ లేదు.. లేక ఉంది. ముగ్ధ విదార .. విప్పి చూసిన స్వరోర్వ గాలింపులు.. పెద్దదైన గాలీ వానలో .. కుదిపి పెట్టుకొన్న శిలా శాసన నివుర్పు ఎత్తూ పల్లపు కొండల్లో .. తీర్చి పెట్టుకొన్న కాలి దారులు.. రొమ్ము నజ్జులు.. వదిలేసినా ఎంగిలి పల్లాలు .. తలుపు తియ్యని డోర్ బెల్లలు .. కుర్చీ విరిగిన చేతి పాతాలు..

## 2.జడి.. విడి.. మడి .. తోరణాలు.. ఆపద కల్లోలం .. అందిన ముతక చీకటి

త్వరపడి దగ్గరయ్యామని.. నిందని తగి.. శాపాల గదిలో పండి ముక్కలయ్యామని.. చెప్పుకొని.. అలిసి వదిలేసిన ఆపద కల్లోలం.. ఉండి అడిగిన నిద్ర స్నానాల కలయికలో.. ముద్దలు కట్టిన నిద్ర హుతి చుట్టేసిన మారకాల నవ్వు.. విప్పి చూసిన స్వరోర్వ గాలింపులు.. అక్కడికే వచ్చి ఆగి.. కదలని పడవల మధ్యనే ఊరేగే కంటి శూలాలు దిగబడి నిర్ధయాలు లేని స్వసభూమీ మొత్తంలో దాటిపోయిన ముఖాల జత సంశోలన .. అక్కడే ఉండమని.. స్వరూణ కలూపి...

నలుపక్కలా పర్చుకొన్న .. మాటకి అందిన ముతక చీకటి..శత్రు నిషాద రంగుల కావెడని దించి .. వగరుస్తూ .. అంతలోనే పట్టుదప్పి నిద్రలోకి పోయాక.. మరి దొరకదు. కథ ఎంత చెప్పుకొన్న నిలవదు.. మాట ఎంత తొడుక్కున్న దొరకదు.. భావి ఎంత తోడుకున్నా అవదు.. కన్ను ఎంత పంచుకున్నా కురవదు.. నుదురు ఎంత కొట్టుకొన్నా పగలదు.. నీరు కారిన నవ్వు.. శ్వాస దొరకని పరుగు.. కల పట్టు పడని గడువు.. విశ్వ సామంతంలో ఊరేగే నిద్ర శకునాలు ఎదురేగి.. ఉన్నన్ని రోజుల చీకటి మైల పట్టుతో తుడుచుకొన్న ఖాళీలు మోయలేవు.

వాడి వెనక కల్లలు పోయిన కథనాల కుట్రకి దొరికిన జోడింపు పుట్టుకలని కదిపి.. ఒరిగిన చిత్ర పూనకంలో .. చెలరేగే తన్నుకులాటని చేరబెట్టి .. మడిచి పెట్టుకున్న గదుల వేడి.. నల్ల బారామని.. దేవుని వదిలి గుహల్లోకి దీపాన్ని కడిగి .. నిద్ర పోదామని.. కలల భయం.. మాట వినలేదు.. లేచేసరికి లేనేలేదు.. ఎవరో హెచ్చరిస్తారు.. తిరిగి అందుకోరు.. నిమోహః తమోధీరంలో కలిపి చూసిన కథన ముడులు బిగిసి.. కట్టి పోయిన నిద్ర రశ్మికి చేర్చుకొని.. ఫోనెత్తాని శ్వాస ముడిచిన దగ్గు.. సయాసపడే గాలి గుసలా తడిచిన ఊపు.. పొయ్యి రాజేసి వెళ్ళిపోతారు.. జడి.. విడి.. మడి .. తోరణాలు... విధూపి

మరుపుకి రాలేదు.. పిలుపుకి చేర్చలేదు.. ఆయుస్సుకి మొలవ లేదు.. కథకి అతక లేదు.. మరుపుకి రాలేదు.. పిలుపుకి చేర్చలేదు.. ఆయుస్సుకి మొలవ లేదు.. కథకి అతక లేదు..శరీరం కాలలేదు.. మెరుపు అంటుకోలేదు.. మరక తుడుచుకోలేదు.. మత్తు పూడ్చనే లేదు.. మంత్రం మోగనే లేదు.. గడువు తెలియనే లేదు. బరువు చూడనే లేదు.. భయం వదలనే లేదు.. కొంచెం ఏక మొత్తం లో కమ్ముకొన్న విస్పృహ నిద్ర తాడన పిండుతూ ... ఈతు నడకల ఆవిర్లు.. గెలమేసిన పిలుపులతో కూరుకు పోయిన దేహ పురా విమృత శ్వాస రాళం.. కథన తాళం ..

స్వయారాష్ట్ర అమాంతంలో.. విరిచి పట్టిన నజ్జు ముఖాలు.. రంగు నలత కమ్మిన ఆర్షత .. పొడుగైన యవ్వారాల దోషాలని కలిపి.. విడదీసి.. పరిచి .. ఆరబెట్టి.. చీరతో తుడిచి .. రవ్వల నిమ్మల మాడులని దించిన గొంతుతో అరిచి.. మృత్యు గండి.. ఐనా ఇంకా ఏదో కావాలనే.. ఆయు సందడి లో పడి.. నీటి రాధని చదివి.. బోర్లాపడ్డ కలనీ సరిచేసి.. మాట నలతని పట్టుకొని .. దేహసారం ఉడకబెట్టిన రంగు తామంలో .. గిలిగించి పెట్టిన హద్దుని మోసి.. తడబాటు మునకల జారుడుని అద్ది .. కళ్ళలో పోతపోసుకొన్న నటనల ఊపుని తెర వెనక కట్టి ఆ పాత్రలని తెలియనట్లుగా దాటిపోతూ.. ఊరి తమంతా తీరులు అర్థం కాని .. పిడుగుల లోయలోకి తెరిచినా దుప్పటి .. చలి పోగుల కాష్టం.. పెద్ద హోరులా తాకిడిలో చెలరేగిన నిద్ర తాయెత్తులు..

సద్దుకొన్న నిరాకారాల చేదు మంత్రం ఒలికి .. సీసాల గుట్టలోంచి దూకిన పాము.. ఉరిమిన కొండ.. నాలిక చాపిన లోయలోంచి కీచుమనే అరుపు.. ఉడిగిపోయిన దేహ తంత్రుల కల్లోమంలో పడి కొట్టుకొంటూ .. దేహ పగలు కాయని వాంఛ.. చిదిమిన జత పోలికలు ఊగి.. కళ్లారా నింపుకున్న దేహ లాసా తీరుని కనిపెడుతూ..శ్వాస సలాసంలోని కోరిక .. ఉంచుకొన్న గోడలు.. మొండి మాటల వంటని చేసి .. వడ్డించని అలకాలని కాదని .. రేగుతున్న చీకటి గాడ్పులు..

చెల్లిపోయాం.. రగిలి ఊగి.. పొగిలి గుండ్రమై తిరిగి.. చూపు పట్టం కట్టిన చేతుల్లో కుదిరి.. ఇంతకీ శిధిల ముఖం దొరకని పోలికలని తల్చి తల్చి.. వద్దనుకుని దాచిపెడుతూ... నిర్ల కుశలత .. జాపిరి.. నీలపు తొవ్వల ఊసు చివర నేసిన ఇంటిలో ... భావి చెప్పిన లోపలి మెట్ల సొరంగం కథ తేరుకొంటూ.. వర్ణ ఊటలు.. తరుగుబెరుగులు.. మెరుపు పోటులతో పీల్చిన సాయారింపు.. కాస్త కూలబడ్డామని వాళ్లకి కోపం.. అదే చెప్పుకోలేదని పక్క నుంచి లాగి పెట్టిన ఉప కథల హోరిమిలో పట్టుబడిన మోతాదు సంకెలని ఊడదీసి.. నాలుగు అడుగుల దూరంలో ఊగే చూపుల పరధాని వేలాడదీసిన స్నాన మేళాలో ఎవరూ తలుచుకోరు.. గుర్తు పట్టారు.. మాట తీయరు.. మతిని కోయరు.. చేతిని చూడరు.. గొంతుని కాల్చరు.. సిగ్గుని దాచుకోరు..

సాయపడమనే.. మృత్యు కోర బిగిసిన గాలి రంకెని వదిలి.. కొండ మూలలో పడవ చెట్టుకి వేలాడుతుంది.. దీవి నోరు తెరిచి నిద్ర పోతుంది.. చెవిలో తిరిగే గాలి కొండ నురుగుని తాగి .. గుర్రు పెడుతుంది.. గొంతు పుండు పడిన బావిని చూసి దూకుతుంది.. నలక పడ్డ కాంతిలో కల తిరుగు తుంది.. నురుగు పండిన సముద్రం జోకొడుతుంది .. పడవ నేసిన రాకడ దీపం సర్దుతుంది.. ఆమె .. వదిలి పెట్టడం వచ్చా? అని అడుగుతుంది.. దిమ్మెర ఉసురు..

కల్లోల ముతక చీకటికి తోరణాలు కట్టి..తెగిడి రాలాం.. రగిడి నిందాం.. ముసిరి తేలాం ...జడి.. విడి.. మడి అందిన నవ్వు రాతలు.. మధ్యలోకి విరిగి.. బొట్టు మూసిన పెట్టెలో నడిచి మోసిన బరువు గాలి నలత పడి.. దేహమై చుట్టుకొని నిద్ర పోతుంది.. జుగుప్స మతిలోలత ... కథల సల్లిపోత ఉడికిన దుప్పట్లో తన నిద్రని ఇచ్చేయమని .. ఊగే భయాల రథ కోతలని మడిచి.. విరిచిన నిరూప దొంతి కథలు.. చెలరేగే కల పుంతల్లో పడి దిగబడి.. మాట అనుకోని మర్చిపోయి.. కలత పండిన జోజరింపుని మాడ్చి.. కోలాట ముద్రల కథని రాపాడించి.. తేరుకొని మన్నికల శ్వాసని గడువులో ముంచి వెళ్ళిపోతారు. మరి కబురు పెట్టరు.

నిలువుగా పాతిన నదిని ఊరేగించి.. చల్లరిచిన యజ్ఞ వాటికని మడత పెట్టి.. కథ చాపిన దుఃఖ తోడుని మరిగించి.. తేదీలు మారిన జీర్ణ ముప్పులు పట్టుకొని.. నిరహ్య దణ్ణితాలపై పాలిపోయిన గోడలు.. గోడలు.. బల్లపరపు చూపు ముడుల్లో చిక్కిన గొంతుల సమసిత పట్టూ .. దుడుపులు.. లుక లుకలు ... కల్లలు.. ఎల్లలు వదిలిసిన సంధి దూరాలు.. సక్రమాలు.. సంధి హోరులు.. గేలన .. పక్కకి తిరిగి కదిలే దేహ నిందల నుయ్యిని సర్ది .. గది తలుపు మోస్తారు..

సందర్భాలు ;

హద్దులు లేవదీసిన ఒంటరి గడపలు...

ఆ రోజు ఇంట్లో ఎవరూ లేరనే తను వచ్చిందా?

కథని మధ్యలో వదిలేసి పోయిన అలసటతో నేను .. నిద్ర గాలి పరుచుకొని.. దాహానికి లేవక సొమ్మసిల్లి ఉన్నాను. అప్పటికి తానింకా సరిగా మాట కలపలేదని సిగ్గు పడింది.

ఎర్ర దారాలు కట్టిన నవ్వుని.. దోమ తెరల చుట్టూ బిగించి.. నన్ను వెన్ను మీద .. చిటికెన వేలి గోటితో పొడిచింది.. స్పృహ లేదు.. కలల ముంపు చిక్కనైనది.. దిగలేనిది..

లేచేసరికి.. ఇల్లు అలానే ఉంది.. బయటకొస్తే.. ఇల్లు మొత్తం ఓ పడవలో వెళ్తూ .. సముద్ర మద్యం లో .. ఎక్కడో తెలియని దూరంలో ఉంది.. ఇంకెవారూ లేరు.. అదెలా వెళ్తుందో కూడా అర్ధం కాలేదు. కెరటాలు చల్లగా తోస్తున్నాయి.. తను దొరకదని తెల్సినా .. తన కోసం వెదుకుతున్నాను.. నిస్పృహలని చిలికి ఎంగిలి పడమని పాటని మీదకి తోసారు ...

చీకటి వెక్కిళ్లు పడుతూ .. నల్లబారి.. పెదాల గండిని సాగదీసి.. వర్షమై కురిసింది.. నేను నా ముఖాన్ని పైకి బిగించి.. ధ్యానశిలగా మారాను.. తననే తలచుకొని కలలోకి దారిని చేసుకొన్నాను.

మొదటిసారి వర్షంలో నిండుగా తడవడం.. తను నాకు తలంటి పోస్తునట్లే.. నన్ను వదలవా ? అని అందంగా చిరాకు పడుతున్నట్లు.. హద్దులే కలికిరి ... దోసిలి మాటు మట్టి కొండ..

అర్ధమైంది.. దూరంగా కనిపించే దీవి వేపు పడవ వెళ్తూ ఉంది .. దానికదే .. దగ్గరయ్యే కొద్దీ .. అదే పరిమళం.. నాకు తెలిసిపోయింది.. తాను ఇక్కడే ఉందని.. కన్ను మారదు..

హఠాత్తుగా చప్పుడు.. తను నా గది తలుపు గెడని బయట నుంచి పెట్టి పరుగున వెళ్లిపోయింది.. ఎవరో వీధి తలుపుని బలంగా కొడుతున్నారు.. తియ్యలేనని ఎవరికీ చెప్పాలి ...

అన్నీ మాయమైన .. ఆ పడవ ఎక్కడని .. తనని మళ్ళీ కలిసినప్పుడు అడగాలని..విపరీత దేహజాల కత్తిరింపులని జోడించి .. తనలోకి చూసినపుడు.. దళసరి చీర నవ్వి.. చెంప మీద మెత్తగా కొడుతుంది.. జ్ఞాప మంథన .. ఉసుళ్ళు పట్టిన శిధిల గొంతులు జోరు.. విసిరమాల ...

తమోళీపన .. రాలేనని తొక్కిపోయిన ఆచూకీలని చిరాకు పెడుతూ ... వెనక్కి చూస్తారు.. సమయమితి కమిలి.. కాగి.. ఆవిరైపోతగా కురిసి.. మట్టి కళ్ళంలో మెత్తనై నెరిసి.. నడుము పట్టులో మసరి.. కథ నిమిత్తంలో జడిసి.. ఎర్రబారిన పెదాల వలస.. ఎక్కడుందో తెలియరాలేదు.

### 3 . జత మంత్ర తాడనలు.. నిలువు కొండల దర్శన .. శిధిల రేవులు.

వేటాడి దొరికిపోయిన హద్దు రాత్రుల కలిగింత.. నెట్టి తాల్చుకొన్న దేహపూతని మళ్ళీ రాస్తూ.. యహీముఖ శరీర మునకలు .. కెరటాల్లో దొల్లి .. దీవి రవ్వల చలిమంటని మోసి.. తన ఉనికి దొరకని మంచు పొగలో వణికే కొండ.. దారి నెరిసిన కాళ్ళు.. కన్ను మొలవని నిద్ర హంతకి.. మెరిసే కత్తి దించి .. పడవ గిలగిలలాడాక నెట్టేసుకొన్న రుణ కాటుకల నొప్పిని కదిలిస్తూ .. తేల్చి చెప్పుకొన్న అంపకాల.. దిద్ది తీసిన నిర్వాకం ముద్దలు.. సర్దుకొన్నా .. ఇంకా చప్పుడు మంగని తెగదెంపులు.. జత మంత్ర తాడనలు.. కరిగి నీరని మోసిన అలాస మొగుల సమయగండిని తెగ్గొట్టి.. మార్చి పోయిన నిరాకారాలు.. నిందలు.. నిష్ఠుర ముఖాల వెనక ముడులు.. నిండు చూపులు.. దేహ కలతలు.. చర్మ ముడుతలు.. వస పెట్టిన దూరాలు.. శిధిల రేవులు...

తాడు నులిమిన చిక్కులు .. నీహార ముట్టడి రంగు పాతకాలని ఉతికి .. ఆవరించి పెట్టుకున్న చలన మితి సంబరంలో పాతి పెట్టిన దేవుడు కథ.. నిలువు కొండల దర్శన... ఉలిసి పోయాం ,, దేహకట్టడి మంత్రం దాటుకుని వచ్చిన నిర్ధార మన్ననతో సరిపోల్చి.. కథ ఉండిపోయిన గోడలని గోకి గోకి .. సమస్త నిద్ర రీతులు తెలిసాక ఏడ్చి.. ఎంత ఎక్కినా తరగని కొండని వదలకుండా .. ఛాయాన రాత్రంలో కొలుచుకున్న శ్వాసల

నిందని పోగుచేసి.. ఇంకిపోయినా గంటలతో.. సమయ సన్నాహాయ చిత్రాల గడువు ముగిసి.. దర్శన రేవులు.. జత మంతనాలతో పోటు పెట్టిన కళ్ళని చేర్చి .. అప్పగించిన దేహ ఉరుము కదిలే చోట నిలువు శిధిలాలు.. ఒక్కసారిగా మీదకి దూకుతాయి.

కమ్మేస్తున్న నిద్ర తంత్రుల బిగువు.. నిల్చి రాజేసిన కథల సంధిని దీర్ఘంగా సాగదీసి కళ్ళలో పోసిన భయపు చినుకుల విశ్వ ముంపునీ తోడి.. తిరగబడి.. కొరికిన చలి మండలంలో .. చప్పుడు చెయ్యని .. సమయ మర్మపు పునాదిని లేపి.. ఒద్దికగా ఉండిపోయిన కీడుతో .. నల్ల మాగాణీ కూర్పులని మోసుకున్న చలిత ఖండంలో .. పోతపోసిన ఉమ్మడి గతుల శ్వాస.. నిలువు ధార.. అక్కడే ఉండిపోయిన సాధ్య చిత్రికల శిధిలాల్లో ఇరుక్కొన్న మడులలో పొద్దు మునిగిన దేహం

వికార సన్నాహాయ  తీవ్రాలు.. ఎక్కిపోయిన నిరాశల కణుపులని అరగదీసి .. ఇంకా తీర్చుకొని పగతో తిరిగే నిద్ర కథ ఏడుస్తుంది.. ఒక వెల్లువలా మహా నది ఊగిన గట్టుపై.. ఇంకా ఎగిరే నెములుల కొండతో పక్కకి తప్పుకొన్న మర్దన రాశులని దాటించి.. కప్పిపోయిన చిరాకులు.. వ్యవధిని మార్చి కప్పిన దృశ్య నీరులా కెరటం.. ఎగసిపడ్డ కాళ్ళ నొప్పిని సరిచెయ్యని కొండల మధ్య ఊరేగే నిద్ర రుణాలు .. కలాప మునకల తీరుని రాపాడించి .. కాల్చి పెట్టుకొన్న ఖాళీల కూర్పుని వెలిగించి .. వడపోసిన దేహ మిళనాల చీకటి పీల్చిన నుదిటిలో ఉండిపోయి రెండో నిలువు కొండలో తప్పిపోతాను.

దుప్పట్లోకి పట్టిన నురుగుని అద్దంలోకి పిండి ఆ దేహాన్ని చూస్తారు. కదలడానికి ఎవరూ దగ్గరకి పోరు.. దూరంలోనూ ఉండిపోరు.. మసక పోతలతో కేకని కలిపి ముంచారు.. తీరిక లేని నల్ల గురువు వరుసల్లో పెద్ద కొండ వాలుతుంది. కొంచెం చెప్పి పెట్టిన శిక్ష గదుల్లో వేలాడే దేహ ఉరుమిని కలిపి ఒదిగిన నిద్ర రాశుల కలకాలు .. తుడిచి పోసుకున్న నిరాశ మూర్తుల కవ్వళింపు .. చెరి సగపు నిద్ర వలసలో కదిలే నిరూహా ధ్వని పూనకాలే ఉండిపోయిన అయస్కాంత గదులు .. నిండు మూతలు.. కీ తిప్పిన తలుపులు.. ఆ మూలగా దుప్పట్లో దాచిన పడవ.. తను ఏ మాటని కాయనంటోంది. ఏ మెట్టునీ కడగనంటోంది.. ఏ కప్పిన రుణ మూర్తిని వదలనంటోంది.. కలిపి చూసుకొన్న కక్ష్యల్లో తిరిగే విశ్వ కృతిని తిరిగి కూర్చి .. ఆనక చల్లార్చిన దుఃఖంలో మిగిలిపోతుంది. వెసులుబాటు లేదని గింజుకొంటూ మంత్ర తదనల కాళ్ళని దులుపుకొంటుంది.. దీప నజ్జుని వేడి చేసి.. చీకట్లో నిలబడుతుంది..

అంతా తెలిసినట్లే ఉంటుంది.. తెలియకపోదు.. చీకటి వడపోసిన నాల్కలని తీసి .. రెండు సార్లుగా నములుతారు.  గదినంత తిప్పి చూపించి .. దగా పడ్డ నిద్ర మూర్తుల విలోల దీపం ఇమ్మని గట్టిగా అడిగి నేననే .. సందర్భ చలన మూర్తిని కట్టుకొని .. మరో దేహ మంత్రతపై కలబడి దూరం జరుగుతారు. వెదికినా నిరూప ముఖాలతో .. కలదిరిగి .. కన్ను పోసిన స్నాన రేవుని వెలిగించి.. తడబాటు నడక రీతులని సరిచేసి.. కప్పుకున్న శరీర చిదుముల ముద్దని కలిపి .. బొమ్మని చేస్తారు. కలబడే ఉండిపోయిన పునాదుల మధ్య నేను చలనగతి నిద్రపోతలని పులుముకొంటాను.

పూర్ణ లలనల కప్పిపోతలు.. రాశులు పోసిన శరీర సాధకుల సాధనాలు.. తిప్పి రాల్చుకొన్న తిమ్మిరి రథాల కాంతిని తాగి .. హద్దుని చెరిపి.. శ్వాస చేరదీసి అణుకువ ఓర్పుకి మరిగించి అక్కడే ఉండిపోతారు.. విడదీసి పెట్టుకొన్న కాటుక వృత్తాలు తుడిచిన రశ్మి నిగ్రుపులో ఓడిపోయినా దృష్టి శకునాలు.. కదలిక లేని పెద్ద దీవుల ఒంటరి భావులు చెల్లాచెదురై .. కలబోసినా ముఖాలు.. అక్కడే తీరికని ఎత్తి పెట్టి రాళ్ళ గొంతుతో పెడచెవిని పెట్టిన దుఃఖాలు.  అలవాటుకాలేక తప్పుకొని .. శరీర గతిని సరిచెయ్యని నిరూప మంధన విగ్రహాల కదలికనే ఒరిసిపట్టి .. తెచ్చి పెట్టుకొన్న నటనలతో దీర్ఘ చలన గతి తప్పించి చెలరేగుతారు. అంతా తెలిసినట్లే ఉంది.. కుదుర్చుకొని వింటున్నట్లే ఉంది.. బరువు లాక్కొని వెళుతున్నట్లే ఉంది.

తంపడ చప్పుడులతో కూలబెట్టిన చీకటి తర్జుమాల రేవులో .. పడవలు కూలి.. జ్ఞాహిత తదనలు కొట్టుకుపోయే కల పట్టులో దొరికే చలన కేలన ఊపులు .. స్మర గతి నిరాయణల కూడికని తట్టి లేపి .. కరిగిపోయే విశ్వ సంకెల నిద్ర కదిలి దీప రజ్జుని కుదిపింది. ఇక్కడే ఉండిపోయిన పునాది చోటులు ఒరిగిన ఆయాసంతో గారడీ నేతలని పంపి ఆమె కి చుడతారు. సస్త్ర ఆలనలోని తీగ దరువులు.. తేటరీతులు.. కోసి పెట్టిన నాలుగు మూలాల గోడలు..ఉడకబెట్టిన  బుగులు తో ఊరు పట్టుకొన్న రాత కోతలు .. తీరికలు..

చెప్పుడు మాటలు.. కందిపోయిన స్పర్ధ ధాతు మంధన ఊరేగి .. తాను తడిచిన కథల ఊరబోతకి కాల్చిన వాన ...

సందర్భాలు ;

శ్వాస పీఠభూములు...

నీదిగా మిగుల్చుకోవడానికి ఏం ఉంది..?

కలలు.. కలతలు.. నెరవేరని దుడుకు మాటలు.. కోపాలు.. పరుగులు.. బోర్లాపడటాలు..కథ చెప్పుకోలేని అద్భుతాలు.. నమ్మీ నమ్మని కోరికలు..దాచి పెట్టిన తిమ్మిరులు.. శ్వాస పీఠభూములు .. నిర్ధార క్రమాలు ఏడ్చే జాగ్రత్తలు.. లాక్కొని పోతున్న ఎండా కమతాలు.. ఎక్కుపెట్టిన జ్ఞాన రాశుల్లో తెగిపడ్డ మునకల సముద్రాలు.. కప్పుకున్న దీవుల్లో శరీరం తెలిసిన గంధపు చెట్లు.. అంటు గాలి తుంపరలు.. ఎత్తుపీఠాలు.. కథని పీల్చి మాట తీసుకొన్న రుగ్మ లిపి .. కలలోకి వెళ్లి కాళ్ళని సర్దుకొని పెద్దగా అరుస్తుంది..

కొంచెం కలిపి చెప్పుకొన్న చాటుమాటు నింపదలు.. అటు పక్క కొండపై పిడుగు పడి మెరిసిన నెమలి కన్ను.. పెద్ద తిమింగలాల గట్టుపై నుండి దూకి తాను మరో శ్వాసలో ఇరుక్కుపోతుంది. ఎవరికీ కనిపించకుండా వచ్చానని ఉంటుంది.. చాట్ అంతా డిలీట్ చేసావాని నిలదీస్తుంది.. ఆనక కనికరిస్తుంది.. ఇలాగే చెప్పుకోలేముగా అందుకే జాగ్రత్త ..అనుమానం కాదు.. సరిపడే నిద్ర కోతలు జల్లించిన తూర్పు గుమ్మం ఏడుస్తుంది..

వర్షం కలిసి రాలేదు.. పడవ ఒప్పుకోలేదు.. కెరటం ఆ ఎత్తున లేస్తుందని.. ఆ దీవిలో చెట్టుకి మాట ఇచ్చిందట .. ఇప్పుడు ఇటు రానని.. అక్కడ వెదురు తోట నిండా పాటలే అని నన్ను ఊరిస్తుంది.. తెరచాప నెమలిపింఛాలతో అలంకరించి.. పునుగు ద్రవం చల్లి ఉంది పడవలో.. నేను ఆత్మ ఉంచినీ సీసాని తీసుకొని పడవ ఎక్కుతాను.. ముందే ఆ కుండా నిండా ఇసుక.. కెరటాల నురుగు.. గంధం చెక్క.. రాళ్ళ చాటున ఆత్మని మింగి .. నా కోసం కాసేపు దేహమవ్వలేవా? అన్నాను.

పై నుంచి మంచు కురిసింది.. నేను నవ్వుకొని పడవ ఎక్కి .. తెరచాపని సరిచేసే లోపు తానూ దూకింది.. పోటు బాగా ఉంది.. ఇది మనలని ముంచేస్తుందోమోనని.. నేను తనకి మాట ఇచ్చి సీసా చూపించి.. ఏం భయం లేదు అన్నాను.. తనకి ఎన్నోసార్లు రుజువు చేసిన విషయమే .. మారు మాట లేకుండా నిద్ర పోయింది.. పడవ వెళ్తూ ఉంది.. మధ్యలో దాహమంటే .. ఆ సముద్ర నీరునే తాగమని.. తాగే ముందే .. ఈ నెమలి ఈకని నీ పాత్రలో ఉంచుకో అని.. ఇచ్చింది.. నిజంగానే తియ్యగా ఉన్నాయి.

తెర చాప పై నుంచి ఓ నెమలి ఎగిరి నా ముందుకొచ్చి.. నీదిగా మిగుల్చుకోవడానికి ఏం ఉంది..? అంది.. నేను సీసా చూపించాను.. నేను అడ్డుపడేలోపే ఎగిరి ముక్కుతో అందుకొంది .. తెరచాప కర్రకేసి సీసాని కొట్టి పగల గొట్టింది..

అదే నెమలి పింఛాల వర్ణ దేహంతో నా ముందు నువ్వు.. నా శ్వాస పొంగి పోయింది.. కెరటం అంతెత్తు లేచింది.. తర్వాత నాకేం తెలియలేదు.

పాత్రలు ;

విశ్వ జావళి వడ్డించిన నిరాశ రాశుల్లో తగలబడి .. నిద్ర చెరుగుల విశ్వ అర్పణ నిలబడి .. ఆరామాయ .. అన్నమయ లోయల్లో ముకిలించిన బరువూ .. ఇదే దేహం.. రెండో జాడలేని రాహాయ చీకటి .. అలుసుగా ఉండిపోయిన దూర మడుగులు.. సంప్లావ వార్చన కూల్చిన మహా నిందల చేమార్పు విందులు వెలిగి.. అక్కడి విశ్వ మర్జన క్షణికంలో చెంప దులుకొన్న ముద్దు చోటులు.. ఇల్లు బోసిపోయిన నాచు కలతలు.. చిగురు గాట్లు.. మాటలు..

4 సిద్ధ కల్పపు జాతకి :

కప్పిపోయిన మసక క్షణ ధారణని దేహంలోకి ఒంపి.. తీరికలేని దేహ నిర్దయని మోస్తూ చాలా అలిసిపోయినట్లుగా ,, అదే అడుగుతాడు.. నా నుదిటిని చదివి.. తను వస్తుందో .. లేదో చెప్పమంటాడు.. అదెంతో ప్రాధేయ పూర్వకంగా అడుగుతాడు.. మళ్ళీ మళ్ళీ అడుగుతాడు.. నేను వద్దనుకొన్నానన్న వినడు.. తప్పి జారిన క్రతువులో చెలరేగి మండుతాడు..

అలాంటి నుదురు నేనెక్కడా చూడలేదు.. అదొక మహా శూన్యం కప్పుకున్న నిరాశల వరద.. ముద్ద కట్టిన కొండల వెనక ఎవరెవరు ఉన్నారో అర్థమే కావడం లేదు.. శుభ్ర గతి కూలిపోయిన వర్త మ్లానత తోడిపోసుకొన్న ఒబ్బిడి మాటలని కొరికి .. తనతో నిలబడే .. కూర్చొనే.. నిద్రచేతులతో ఈదుతూ .. కలబడి కూరుకుపోయిన నిపాదూపులని ఒళ్ళంతా పులుముకొని ... నుదుటిలో చెమర్చని బొట్టు.. ...

ఏది చెప్పాలి? ఏది చెప్పకూడదు? ఎక్కడ ఆగిపోవాలి?

ఎందుకు చెప్పాలి? ఎవరికీ చెప్పాలి? ఎవరికి చెప్పకూడదు..? అనుకొన్నది జరగనప్పుడు ఎలా చెప్పాలి? అదే జరిగితే ఏం చేయాలి?

పోలికలకి దొరకని మహా చీకటిలో తప్పిపోయినపుడు ఏం చెయ్యాలి?

అలా అనుకోవడం నా పొరపాటేనని చెప్పడంలో ఆగానా విరుచుకు పడతాడు

వీటి అన్నిటికంటే దూరంగా ఉండే భద్ర కక్ష్యాలని వదిలేసి తిరిగేవాడిని .. నేనేం చదవగలను?

6శేషశయ్య పై నిశ్చింతరుడు:

దిగులుతో నిండిన నా మృత్యు శయ్య దగ్గరకి వచ్చి.. అలిసిన కళ్ళు.. వేగంగా పరిగెత్తే దేహం.. ఆడో తెలియని దేహ పరిమళం.. చప్పుచెయ్యని పాద ముద్రలు.. ఎంగిలి గ్లాసుతోనే నీళ్లు తాగి.. జుత్తు కలిపి పట్టుకొని.. .. పెద్దగా నవ్వమని .. నాతో పాటు తానూ నవ్వాడు. అలా నవ్వుతూనే ఉన్నాం .. నాకు అమర్చిన సైలైన్ కనెక్షన్ తీసేసాడు.. ఆక్సిజన్ కూడా .. ఇప్పటినుంచి .. ఇదేమీ అవసరం లేదు. అన్నాడు.

నా ముందు ఓ అద్దాన్ని పెట్టాడు.. ఆ అద్దం చుట్టూ అద్దిన రత్నాలతో పొదిగిన ఫ్రేమ్ .. ఆవిరి పొదిగి.. శ్వాస రొమ్ములు పొంగే గది.. అప్పుడే పుట్టిన చెట్టు.. దుప్పట్లో పాకుతున్న కన్ను.. చిత్రం దానిలో నేను కనిపించలేదు.. మళ్ళీ నవ్వమన్నాడు.. అప్పుడు దానిలో .. నేను సకల సత్తువలతో ఎగురుతూ .. ఓ కొండ నుంచి ఇంకో కొండకి దూకుతూ కనిపించాను..

అవన్నీ స్పష్టంగా నువ్వు ఇక్కడ చూడగలవు.. నీ శరీర నిస్సహాయతని ఈ క్షణం ముంచి నువ్వు జయించినట్లే.. వీరుడివో.. పిరికివాడివో.. రహస్య ప్రేమికుడివో.. తీరని వాంఛావో.. మృత్యువు తర్వాత నువ్వు ఎలా ఉంటావో.. అన్నీ చూడగలవు .. ఈ అద్దంలో ...

ఇంకేం చెయ్యాలనుకొంటున్నావో.. నీ లోపల తేల్చుకో అన్నాడు.. నేను నవ్వి కళ్ళు మూసుకొని తర్వాత తెరిస్తే .. వేల జనం నిండిన వేదిక పై నేను పాడుతూ కనిపించాను..నాకిక ఆనందంతో మాట లేదు.. మురిసిపోయాను..

అప్పుడే చల్లగా .. చాలా మృదువుగా .. ఓ మాట అన్నాడు..

మృత్యువు ఇప్పటిది కాదు.. అతి పురాతన అనుగమనాల దర్శన .. ఓ మహా పూర్ణ వేడుక .. విశ్వ సంతర్పణకి సిద్ధమయ్యే మన దేహపు ద్రవీభవ ఆకలి.. సుజల ధామం .. అంత్యంత దగ్గరగా ఉండే మన ఆత్మ సంశయాలు తీర్చి లాలించే మన సన్నిహితుడు.. చివరి దర్శన శృతుల కథకుడు.. సమయ విరాగి.. మహా నిదర్శన తీసుకొన్న శూన్య వాకిలి లోకి .. మన అలజడులు అంతమై చేసే ప్రయాణం.. ధ్యాన మజ్జుడవై దానిని చూడు .. లీనమవ్వు.. ఎదురు చూడడానికి కంటే ముందు నువ్వే ఎదురెళ్లి నీలోపలికి పిల్చుకో.. అన్నీ సర్దుకొంటాయి.

8 నిశాచర వైణికుడు ;

నువ్వు నీ వేళ్ళతో పలకరించాడానికంటే ముందు.. ఆ సరి చెయ్యని తీగల లోపలి సంగీతాన్ని విను.. చుట్టూ ఉన్న గాలిలో పొంగే దేహ ఉత్సవ రాత్రులయికై సృష్టి లయించే .. ఆ ఉన్మత్త గతిని విను .. దానిని పట్టుకో.. పెద్ద మాటలు లేని.. చిన్న పాదాల కూర్పుతో .. ఎదురేగి పంచుకొన్న శీర్స్య చీకటి కంటి రాతని తుడిచి .. మరో ముగింపులేని చలన మూర్తి పోతపోసిన అన్వయ దేహరాత్రులు.. ఒదిగిన నిద్ర తీరాలని మార్చి పెట్టుకొన్న శ్వాస ముంపులు..

కదలిక కదలికలోనూ .. నిద్ర చలన ఆవహించిన మహా వలయ రక్షా నిధి.. కూరుకు పోయిన విషాద కంటి తీవ్రంలో మోగే సంతులీనాల వేడుకని మోసుకు తిరిగే ఆయుస్సుని తట్టిలేపి కలబెట్టిన దేహ ముడిని సాగదీసిన కలవరం.. అదే ఉంది.. ఉంటూనే ఉంది.. ముందూ ఉంది.. కాని ఇప్పుడిప్పుడే నాకు చూడటం వస్తూ ఉంది.. దేహ కరువులో శ్వాస చలనం మందగించిన దగ్ధత చుట్టుకొని అంటుపోసిన ముఖాలు.. కొంత ఊగిసలాట .. కొంత అనుమానమూ మోగే .. నాలోపలి కంగారులోకి తోసుకొచ్చే నిరీహ ధారణ..

నా వేలి కదలికలు ఏవీ లేకుండానే .. నేనా సమాధి గడువు మృత్యు దేహయా సంగీతాన్ని విన్నాను.. వింటూనే ఉన్నాను.. నాకేదో పునర్జన్మ .. సంగీత నిర్వచనాన్ని అందుకొన్న ఆనందం.. నిశ్చల సాధన కొరివిలోంచి లేచిన స్పష్ట కథన నిర్జనం మాతృకలు చేరదీసిన సంగీతం..

శూన్యం ఆవహించిన మహా అన్వయాల చీకటిలో .. దేహం వెలిగి .. దివ్వెలా మారి నా వీపుకి వస్తూన్నట్లు..తెలియని ఓ మర్మ దీప కౌగిలిలో నీరూ.. నిప్పూ.. గాలి.. ఆయాస పొర .. చికిలించిన కన్ను .. వర్షపు ఆవిరి.. గాధని మొదలుపెట్టిన దేహ జల .. అన్నింటిలోంచి .. సంగీతం నాలోకి ప్రవహిస్తుంది.. సంగీతం నానుంచి కాదు.. నేనే సంగీతమై పోతున్నట్లు..

2 గుడి సేవకి.. ;

వాడి మోహం .. వాడు చెప్పాడు.. మీరు విన్నారు.. వాడికి సంగీతంలో ఏ ప్రవేశమూ లేదు.. ఒక ప్రాథమిక అలజడిగా ఉంది.. దూరం చేసుకోలేని నిర్భర ముఖంతో .. వాడేదో చెబుతాడు..వాడేం చెబుతాడో దాని గురించి వాడికే సగం తెలియదు.. ఒక అస్పష్ట దేహ రుజువుతో ఎదురై .. కథలని విప్పుతాడు.. బతకడానికి అవి కొంచెం కూడా పనికి రావు.. వాడికసలు బతక నేర్చడమే తెలియదు.. వాడి వెంట వెళ్తే మనమూ మునిగిపోతాం వాడితో పాటు.. వాడికి మునగడం .. తేలడంతో నిమిత్తం లేదు.. కాని మనకి ఉంటుంది కదా .. అది వాడికి అర్థం కాదు. దానికోసం ఏం చెప్పినా వినడు.. ఎంత అరిచినా నవ్వుతాడు….

యుద్ధకాండని తేలికగా మోసినట్లు ఉన్న .. ఆ భాదకి రాత్రంతా ఏడుస్తూనే ఉంటాడు.. శిధిలమై .. చిట్లిన మంచు విగ్రహంలా ఉంటాడు. కాని ఏ అరుపు వినిపించదు…..

ఎవరూ వాడిని పట్టించుకోరు.. పక్కకి పెడతారు.. చలన ఛాయా కప్పిన రుజువులని దాటి .. తనకంటూ మార్చిన ఓ దేహ ప్రమాణగా కనిపించిన అది పూర్తిగా నమ్మలేం.. ఇంత వెర్రిబాగుల వాడిని ఇంకేదో రక్షిస్తుంది.. లేదంటే .. వీడి సినిమా ఈ రోజుతో ఆఖరు అనుకొన్న ప్రతీసారి మళ్ళీ ఏదో మూల నుంచి లేచి వస్తాడు.. ఆశ్చర్యపరుస్తాడు.. అడగక ముందే చెబుతాడు.. ఒక్కోసారి అడిగినా మన మాట వినడు.. అప్పుడు వాడసలు మనుషుల్లోని ఉండడు

అది ఆ మాత్రం .. అలా జరిగిపోయింది తప్ప .. వాడి కష్టమూ.. సాధన దానిలో ఏమీ లేదు.. అది అసంకల్పితమో ... సంకల్పితమో కూడా ఊహించలేం.. ఉనికి కాపాడబడుతుంది.

కాని మృత్యువు గురించిన వాడి మాటలని మంత్రం నేను కొట్టేయలేను.. ఎందుకంటే .. వాడు ఎన్నో మృత్యువులని దగ్గర నుంచి చూసినవాడు.. వాటిలో నిండి పోయిన వాడు.. మంచులా కరిగి కలిసిపోయినవాడు.. దేహ శిక్షణ లేని ప్రతిబంధక నిద్ర చలనంలో ఉండీ -- లేకపోయినా అనుమాన రాశుల్లో కూలిపోతున్న విశ్వజాగారం నిష్ఠగా చేసినవాడు. వాడే మృత్యువై స్పష్ట నిర్వచనం ఇవ్వగలడు ..

ఇది నేనూ నమ్ముతాను..

1బెంగుళూరు బ్రహ్మ ..

నా స్నేహితుడి కోసం నేనిలా వినడం నాకు ఆనందంగానూ ఉంది .. బాధగానూ ఉంది..

వాడిలో వాడికి స్పష్టం కాకుండా ఏదీ చెప్పడు.. ఎవరినీ అనవసరంగా నిందించడు.. తేడా వచ్చిందా నన్నైనా వదలడు.. ఎన్ని నెలలైనా మాట లేకుండానే ఉండిపోతాడు.. మన మీద ఎంతో ఆధాపడి ఉన్నాడని మనం అనుకొంటాము.. కాని అది నిజం కాదని తెల్సి .. మనం వాడి మీద విషం చిమ్మాలనుకొంటాం.. విశ్వం ఒక్కసారిగా శ్వాసించడం ఆపేసినట్లు కంగారుగా చూస్తాం.. తనేం చెప్పుకోడు.. వెళ్లిపోతానని చెప్పకుండానే కనిపించడు..కాని అది జరగదు.. లావా పై కురిసిన వానలా ఆచూకే దొరకదు.. వాడిని వాడు నాశనం చేసుకోవడానికి సిద్ధపడిన వాడిని మనమేం చెయ్యగలం? తనకి తనే జరిగింది తేటతెల్లం చేసిన వాడిని వెనక నుంచి కొత్తగా ఏ రహస్యం పెట్టుకొంటాము. వాడొక వదిలించుకోలేని అలవాటుగా మారిపోతాడు. విసుగు లేని సంగీత ముద్రలా కలిసిపోతాడు. నిశ్చలంగా మాయని మనలోకి కురిపించి తను మాత్రం ఉన్నానని చెప్పే కనిపించడు.

వాడొక సంచల విషాదంగా .. ఒక్కోసారి దూకుతూ.. ఒక్కోసారి గడ్డకట్టి.. ఒక్కోసారి ప్రవహించి మనలని లాక్కుని ముంచేస్తూ . అప్పుడే వేడిగా .. అప్పుడే చల్లగా .. అప్పుడే నిద్రలోని దీవిలా .. అప్పుడే ఊదిన కెరటం మీద నురుగులా.. కలిపి చుట్టిన దీప గాధలా .. మెరిసి కురిసిన శ్వాస జల్లులా ... శేష తమలత .. నిర్దోష అహమితంలో పట్టుబడ్డ కథన దాపులుఏదో ముంచేసినట్లు ఊగి మన ముందే ఓ మెరుపులా వేల వోల్ట్స్ తో వెలుగుతాడు.. నమ్మిన మనమూ ఒకోసారి భస్మం అవుతాం.. ఒక్కోసారి మళ్ళీ పుట్టినట్లుగా అనిపించి ఉలిక్కి పడతాం..

.

## వద్దనే గుహల ద్రోహకి.. లొంగిపోని మంత్ర సాగు.. పుట్టిన వానపైటలు 7-11-6

బిగదీసిన సంకోరపు దండిత కనుసానలు.. అలవాటు లేని దేహ పూనికలతో వేలాడి .. గది జరిపిన నిద్ర తూగుతో .. దగ్గరకి జరిగి .. ఒక్కసారిగా కమ్ముకొచ్చిన నిద్ర పురాలని విప్పి ... ఉండిపోయిన నేల ఊర్పులు.. దేనికి చేరుకున్నాం.. చేరుకొన్న చోట ఏం మిగిలింది..

మిగిల్చుకొన్నది ఏం చెబుతుంది?

విశ్వరి ఆనుపానుల్లో దేహ గతిని మార్చి పెట్టుకొన్న సరళ ఛాయత చేర్చి పెట్టుకొన్న చివరి రుణమొకటి నిలదీస్తుందా?

ఏది .. ఎక్కడా .. ఎవరి కోసం ఆగాలి? లేదా ఏది .. ఎక్కడ .. ఎవరికోసం ఉంచి పోవాలి?

శరీర నిర్గతి రంగుల జంట పాయలు ఊరేగే నిద్ర మొత్తంలో కదలక ఉండిపోయిన నిరాశ తాండవ పునాదుల వరద ముంచిన అడుగులని తాల్చి .. కలిపిసినా ఉనికి ...

ఎవరికి ఎవరి కోసం చెబుతుంది? ఏది ఇంకా కావాలని అడుగుతుంది?

భూమి అడుగు పుచ్చుకొన్న వీలునామాల బరువు ...ఛాతీలో కూరి విశ్వం నీకోసం ఏదైనా చెప్పిందా? ఇంకా ఏం వినాలని సమయాన్ని యాచించడం?

అలాస మాగిన సమయ గండి తెగ్గొట్టి .. చెదిరి.. చెదరని నిరాకారాలు మారిపోతూ .. చలన ధృవంలో నిండు చూపుల కలవర దర్శి..ముతక బట్టలు నేసిన కల .. ఆరారగా ఊడిపోయిన చీకటి నంజువేతల నలతలు.. పొరబాట్లు వద్దనే గుహల ద్రోహకి.. వాన పైటలు పుట్టిన మంత్ర సాగు.. విశ్వ సమస్తం లోనూ కదలక ఆగిపోయిన ఆచేతి రాతలు వేలాడి .. కథన మరకలు తుడిచినా కలాప భూమిలోకి వ్యతిరేక చలన ధృతిని కాపుగాసి పట్టుకొని.. దూరం జరిగి పోయింది.. మాట కుదురుకోక.. వీలుకాక .. నీరు నింపుకోక .. గలాటా సర్దుకోక

.. మెరుగు దిద్దుకోక .. శరీర శాల వదులుకోక .. ఆ రెండు చర్యలని వదిలి గడ్డ కట్టింది. నిశ్శేష వికారపు ద్వంద్వం లో .. చెప్పి చెప్పక పోసుకున్న దుమార మితి.

కమ్మేసిన కలవాట్లు.. అపవిందులు .. పేర్చుకొన్న శరీర సంయమ వాకిలిలో చుట్టుకు పోయిన గాలులు.. కథన వారధి తెగ్గొట్టి మసి పూసిన వివిదః నిద్ర నిందనల విరుపు.. నిసమయ సాంద్రతలోకి ఒరిగిపోయిన తంత్రీ గాథల మధ్యగా వాలిన నది.. ఆ పక్కనే టీ కాస్తున్న దీవులు.. జీర్ణ చెమ్మని ఇంకెందు తుడవడమని అలానే వదిలేస్తే తడిచిన శూన్యం ఏడుస్తుంది .. ఎవరికి చెప్పాలో తెలియక.. చేతి జార్చుకొన్న.. మృత్యువుని దాచుకొన్న.. లొంగిపోని మంత్ర సాగు.. గమిస్తున్న నిద్ర కథల ఒంటరి తవ్వకాలు.. అక్కడనే ఉండి.. వద్దనే గుహల ద్రోహకి.. ఉండీ .. లేకపోయింది.. వీలుకాని చీకటి అవిలపాటు..నిద్ర రంకె .. కదిలే కాళ్ళ మధ్య నిల్చొని చూస్తున్న దేహ చిత్రాల కంటిపోటు.. సమలోమయ అంచులని తడిపిన .. తాగి తూలినా రెప్పలా మధ్య పోసిన మధ్యాహ్న గుర్రు..అక్కడే కూలిన ఇంటిని లేపి.. టీ వేడి చేసాక .. పుట్టిన వాన పైటలు.. రాజీలు.. రంగు పుటాకార దీప మొవ్వులు.. కల అరహాలు..

జల్పిత నిరాశయాలు ... కల్ప మునక .. వెకిలి చర్యల వర్ణ శాలలో హత్య జరిగిన నడకలా ఊరు ఎద్దడి.. కదిలే దేహ సారం .. ఊసిపోని భయం .. కదిలి చెప్పిన గది.. విగ్రహాలు మోసిన కంటి బాషాని తినేసి మెరుగు పెట్టిన ఛాయారీతి.. పునః పూడిక .. గోడలు చుట్ట బెట్టిన శ్వాస తంపరలో ఊరేగే జత నిమురు దేహాలు కథని చెప్పి.. అటు వేపు జరిగి.. దూరంలో ఓ ఇల్లు చూపించి .. అక్కడి వరకు వస్తారాని .. ఆ తొందరలో ఎక్కడో అపశ్రుతి మెలిక గొంతుని ఆపినపుడు.. చిన్న నా నల్ల నవ్వు చూసి .. తెలిసిందిగా .. కూడా రావడానికి .. ఇంకెందుకు ఆలస్యం?

నేనేం అనలేదుగా ? అని నేను..

కలబోత సంపద పుట్టిన గుహల్లో .. ముఖం చాటేసిన నిద్ర దర్శనాల కుదుపుని కాల్చి .. ఊబిలోకి దిగబడ్డ నిద్ర మొత్తమూ కలిపినా వదలని పట్టుతో కూలబడి.. అక్కడే ఆగిపోయిన దేహ గతి సర్ది.. ఆనక వదిలి పెట్టిన పడవ మధ్య రాత్రిలో .. నులినొప్పి మెలికలు తిరిగి .. గోడలకి కొట్టుకొని.. పగిలి.. రక్తం కార్చుకొని.. గదిలోంచి ఎగిరెళ్ళి నదిలోకి దూకింది.. ఎవరో చూసి కబుటిని చెప్పినా .. అది నా పడవ కాదులే.. న పడవ నా దగ్గర భద్రంగానే ఉందని చెప్పి వాళ్ళని పంపి .. చీకటి ముసుగు .. నడకపై పడడానికి ఎదురు చూస్తూ... అలగణింపులు.. వరగతులు.. ధృడ నిద్రలు..

సందర్భ జత ముడుల కలికాలంలో పడి నిలదొక్కక పడి రాలిన కెరటాల మధ్య తూలి .. నురుగు గట్లని నేసి.. మన్నింపు.. పొడి గాట్లు పాలైన సీసాలు గాల్లో లేచి .. ఊపిరి మొత్తాన్ని పీల్చి .. జ్ఞాన మూర్తి కదలికనే అంటుకట్టి.. విశ్వ నిండా కార్చిన వాన మోదులని చెక్కి పెట్టి.. ఊసులు నేసిన చేతక్.. అక్కడ ఆ కొండ చివర నుంచి ఇంకా వస్తానని చూస్తూ ఉంది.జీరాడుతున్న నిద్ర తర్పిత కథలని పట్టించి.. కంట్లోకి తోసి .. నిరూప రాత్రంలో పేజీలు మార్చిన ఊలలు.. ఒంటి పోగు నిర్మితులపై.. నిద్ర పాదులు.. దేహ నిబలుల కట్టడిలో మింగేసిన శ్వాస.. నీరు పడ్డ ఇల్లు.. దిష్టి కొమ్మ విరిగిన కొండ.. నది పెదవి చిట్లిన వాన కొరివి.. భావి ఏకంలో తోడైన కలల దుమారం .. కలల కూటమి మీదకి చేర్చిన మాటల హోరు..

సందర్భాలు ;

యాంత్రిక ఒత్తిడి ;

తను కనిపిస్తాడు.. కనిపించడు.. విశ్వ వ్యాప్త నిర్దేశంలో ఊగుతూ కలలని మరిగించి దేహ సరళి.. మళ్ళీ మళ్ళీ కనిపించి విసిగించాక .. కథ వినని కాళ్ళ జంట తడబడి.. ఊపిరి సర్దిన చప్పుడుని నాకి .. తల పట్టుకొన్న శిదిల శిలలా .. మీగడ పూసుకొని ఉండిపోయి విషపు చాటులో ఊరేగే చలన ధృతి కౌగిలిని కప్పి.. నిండు మునకల తీరుబాటుని కౌగలించి.. తరగని నిస్సత్తు గుండ్రాలని కప్పుకొని.. ఐహిత దేహ మరపు గోడల్లో దిగబడి.. ఊరిన కళ్ళ చూపుని అక్కడనే దాచి.. ఒత్తిడి. నివారింపు లేని దేహ తగాదాలో కలిసిపోయిన రంగు

రాళ్ళ అర్థకం నవ్వు.. కొంచెం పక్కనే దిద్దుకొన్న గట్టు.. నెమలి కొండ కనబడి చేరే లోపు మాయమై... మృత్యు శూలన కనిపించే వెగటు గొఱ్ఱు .. పూత పెట్టిన పెదాలు..

నీళ్లు నిండిన కాళ్ళని ఊడ్చి అదే ప్రయాణమని మూట గట్టుకొన్న నిర్ధార వికాల్వలతో నిండి.. కదిలే నిద్ర గ్రహణ మూర్ఛనల పట్టు తీరాలని .. చేరి దూకేస్తారు.. వివిధ చలన విపరీతాల్లో పడి తిరుగుతూ .. కదిలే నీటి ముద్దలా .. తేలే మంచు తలంలా.. కన్ను గీటిన దేహ నిందని మూసి తెరిచిన ఆనకోతలతో ఊరేగి .. సర్దుబాటు లేని కథనాల కౌగిలిని మోసిన పట్టూ - విడుపుల సంక్షేప విపత్తుని కట్టి .. వదులైన మండలంలో పేర్చుకొన్న నడకల ఊరివేతని అప్పగించి .. స్మరీత ముఖాల తాండవ మూర్ఛన.. మళ్ళీ .. మళ్ళీ..

అరిపాదాలని.. మరిగించిన దుఃఖ పోటుని.. కదిలిక లేని నిరాశ గాథని.. చెట్టు చెప్పుకున్న గూళ్ళెల్లారింపునీ .. మెలి తిప్పిన మాట .. కలిపినా వదలని గొంతులో .. ఆలిపి .. పర్చుకొన్న చిత్ర పూనిక ముడులు.. ఇంకిపోని గవదల వాపు.. కుళ్ళిన నిద్ర ముఖాల్లో కనపడని భయ తీరికలు.. వర్ష జంజారా ... కూర్చిన నడక ఊంజితనాలు .. కాలి పోయిన నిరూణగా సంతలంలో కూర్చిన పాటలు.. కనిపెట్టుకొన్న ధూప నిరూప మెలికలు .. ఊదర ప్రయాణ కలకలలు.. నొప్పిని వేరుచెయ్యని చీకటి .. కొంచెం నమిలి వదిలిన ఇంటిలో.. ఎంగిలి వంటని వడ్డించలేక .. వదిలి వెళ్లిపొమ్మని అరిచి.. తలుపు బిగిస్తారు..

బయట వరదని మొత్తుకున్నా వినరు.. తల పొగరు ఇదే ఉంటుందని చెప్పుకొని మరి కనిపించరు.. వెదికినా దొరకక మిగిలిపోతూ.. దృశ్య జాతర కమ్మేసిన దూరంలో కునుకు తీసి .. పగిలిన గదిని పురిక్కిన ఊపిరి మధ్యలో దాచి.. నేల పంటని ఉడకబెట్టి.. చీరల పెట్టెని పదవికి ఇచ్చి.. సరేలే .. ఇక వెళదామని.. ఎదురు తిరగని చోటుని వెదికి.. టీ flask విప్పి..rusk ముంచి చప్పరిస్తూ .. పాడమని అడిగాక .. ఏదో వినిపించని చాటు చూపు మెలి తిరిగి ఏడుస్తూ...

తగలబడి నిండిన కలతలా పేరుకున్న దీవుల గాలి .. చుట్టూ తిరిగాక .. దాహ ఎంగిలిని ఇవ్వక ఏడ్చాక ,, ధ్వని పాకిన శరీర పుట్టింపులా పాతుకొని .. నిష్ఫల మంత్ర జపం సరిపెట్టుకొని .. జోడించిన భద్ర ఊపుతో పెనవేసుకొని.. సంగీత ఉలిమిరి ఇంతకీ అందక .. ఎక్కడికీ పిలవక .. ఏదీ చెప్పుకోక .. పాడుబడ్డ నిరాశ్రయ గదులని ఎవరూ చదవక.. స్నానం చెయ్యని కణతల్లో ఊరేగే చిత్ర మండల కవ్వింపుని జోడించే కథనాలు గుబురు కమ్ముకొని.. అలవాటు కాకముందే.. నిద్రలోకి నడిచి వచ్చే రైలు.. పొగల ఊల .. భుజం బరువెక్కి .. నీరు పోసిన దాహ మడుల్లో కలబడే చీకటి కూల్చివేతని వెదికి .. చలన గంభీర ముప్పుని ఓర్చుకొని .. అక్కడే దూరంలో వాళ్ళు నిలదీతయారు.. ఎందుకు నిద్ర పోయావని?

## సఫల తమంగం .. కూర్చిన దేహ నీరు .. సంధి ఊసుల ఒడి

బరువెక్కిన నుదుర్ల గత్యంతర నిద్ర ఊంజీల తర్జనలో కూలే అడుగులు.. సఫల తమంగం .. పాడుబడిన దేహ నిర్మాణ మూర్తుల కథని జోడించి కబురుని దాటుకొంటూ .. నీరు నమిలిన ఇంటిలో కనబడే మంచు దుప్పటి.. గాలి రుబ్బిన సమాధి.. ఆ పైకి చేరుకున్నారని .. కంటి ఉరుము తోసిన దేహ దోసిలిలో కలబడే రంగు మూటలు .. తేలిక సన్నాహాలు.. ఎటు తిరిగి ఎటు పోయిన మగత జోరుల ఊపుని కప్పి కూర్చిన దేహ నీరు.. రంగు పండిన ఏక ద్యోతన అడుగుల్లో .. హంతక నిడివిని సాగదీసి.. విసిగిన శ్వాస పట్టుని పిండి.. ఆ పరుగులు పట్టిన వెదురు బుట్ట .. పాటని సరి చేసుకొని.. మూసేసిన గొంతులోంచి బయటపెడుతూ.. దేహ విచలిత కౌగిలి మోసిన బరువు రాద్ధాంతాలపై కట్టుకొన్న నిశరీర మూర్తులని హత్తుకొని.. అదే నలుపు.

. అక్కడే తీరికలేని గొడవలతో దగ్గరగా వచ్చి.. ఊడిపోయిన రెప్పలని అతికించే షాప్ లో తనని చూసి.. బదులు తెచ్చుకొన్న గొంతుతో పిలిచినా .. గుర్తుపట్టక వెనక్కి తిరిగి చూడనే లేదు.. ఈలోపు నన్నెవరో పక్కకి లాగేస్తున్నారు. మసి పూసిన దేహ శిక్షణ పూర్తికాక దేహఊరతని నానా బెట్టిన కలలే ... గడపలో ఉంచిన దీపంలోకి చూపు నిచ్చి .,అదే భయంతో ఆగిపొమ్మని హెచ్చరించి .. తాగి రాలిన భూమి పిల్లలు నది పక్కాగా పట్టుకొని.. మొండి వాలులో సర్దుకోలేని సఫలతని వెదికి .. కూలిపోయిన నిద్ర చరణాలని కూర్చి.. ఉన్నామనే దేహ నిర్ధార ముప్పుని తోడి.. కథ వెనక కథతో చెలరేగి.. పట్టి పట్టి చూసి సరి లేదని మాట మారుస్తారు.. అక్కడే ఏదీ కనిపించలేదన్న .. ఎవరూ నమ్మరు.. నింపి నింపి ఛాతీలని పగలగొడతారు..

అలుముకొని.. సరిపోల్చుకొని .. శరీర విలాస మార్చల్లో ఊగి.. ఉబికిన నిద్ర సమూహాలని జోడించి పైకి చేరతారు. పడవ చుక్కానీని పోగేసి .. వస్తావా ? అని మాట వరసకి అడిగి ముందే వెళ్ళిపోతుంది.. కన్నుని సరిచేసుకొని మరి దారిని  తెచ్చుకోదు.. భూ మద్యం లో భ్రమణ పూర్తి నలతలతో తీర్చి పెట్టిన వెన్ను కాటులు.. కల నిడువు సందారాలు..

కొండ నీరు.. కదిలే గంటలని కాల్చిన కొండలతో గొడవపడి .. ఇదికా తీరుదులే అని చెప్పుకొని .. దీర్ఘ మంత్ర సారంలో అద్దీ తీసిన మృత్యు అడితి .. చెక్క మెట్లు.. రంగు కాళ్ళు.. తాళం లేని స్నాన గది.. పెట్టెలు స్వాధీనపట్టి  పేర్చిన పడక .. లోపలేదో కదులుతుందన్న ఎవరూ వినరు. చలిత నిద్ర తహ తహల్లో పడి .. చెలరేగి.. కూలి.. పగలబడి.. ఊరుకొని.. నీరసపడి.. గాలి నలతని  సరిచేసి.. తడి రజ్జు.. వేచి చూసిన వెన్ను గుజ్జు రాలి.. చలి పొట్లం కట్టిన పెదాల పోలికని అదిమి.. స్థలాయ నిరాయణ.. నిరోప కంటి ధూళిని ఊదే ఛాతీల మధ్య నీటి గుండం.. తొలచిన ఆయుః రాహనాల హద్దుని చెరిపే మూర్ఛనలు అర్ధం కావు.. ఐనా కుట్టి కుట్టి.. కత్తిరించి.. కత్తిరించి.. బొత్తాములని సరి సరిచేసి ఊరికినే సైగ చేస్తారు.. నెట్టి నెట్టి ఆ చివరకి చేరుకున్న అక్కడెవరూ ఉండరు .. అంతా నిండి పోయిన ఖాళీలు.. అవమాన దేహ విగ్రహాలు పాతి పెట్టిన జ్యోత రాత్రుల్లో తిరగబడ్డ సాధారణ వివిధాలు మొండిగా వాదించి దూకుతాయి.

విషాద భోగం లేని సమయ నికర్షల చెలగాట ఊపు.. అంతే తెల్లబడింది. కళ్ళ బడింది .. ఏది మొత్తుకొంది.. నేను తియ్యలేదు.. పిలవలేదు.. చూడలేదు .. మొర్రో అన్నా .. ఎవరూ వినలేదు.. అనర్ధం జరిగి పోయాక పడవని పిలుస్తారు.. కెరటాన్ని సర్దుతారు.. గట్టుని నేస్తారు.. చెట్టుని కూల్చుతారు.. చీకటి సంతర్ప ఎత్తుల్లో .. ఇసుక గదిని కాటి .. కల లోపల ఉందని మోసం చేస్తారు.. ఊపిరి గడువుని దగ్గర చేసి పొగరుగా వెళ్ళిపోతారు.. సరికి చెయ్యని నిద్ర నలతలని సరి చెయ్యక .. వరుస ముడులతో అలాడేలా చేసి .. సంచీలో దాచిపడతారు..

ఆ కుర్చీలో నిద్రని రుబ్బు కొంటుంది..ఆ కిటికీలో పొగ ఆరబోసి ఖాళీ దేహం పాతిన సమాధిని మళ్ళీ తవ్వి పాటని విని కొంచెం మీగడ కలిపినా నవ్వుతో వానని పిల్చి .. నీటితో నిండాక పెద్దగా మట్టితో కలిసి నవ్వి అనేక మళ్ళీ సమాధిని మూసి అక్కడే కాసేపు నిద్ర పోయి.. వెనక్కి వచ్చాక.. ఆ దుప్పటిలో .. నీళ్ల సవరింతని దువ్వి .. జడ వేసుకొని ... కాటుక తుడుచుకొని .. బొట్టుని గోడలకి అద్ది .. తన మెట్ల దగ్గర పసుపు గాలులని రప్పించి తుడిచి.. విలోమ ఆర్ద్రయ జోరుని కదిల్చి రాలిపోతుంది.. మాటకి వరుస తప్పింది.. వీధి దీపం చేరుకొని .. ఇంకిపోని మదిని తడిపింది.. ఛాయలు వరదై కమ్మిన మోతాదు నల్ల రంగులతో సెలరేగి.. అటుపై ముందే తిరుగున్నప్పుడు ఎవరో లోపలికి పిలుస్తారు. చెవిలోకి దిగిన నిద్ర మంతనాలు.. నిమిరిన సాధనలోని దేహవీరపు బొడ్డు .. కలబెట్టిన నుదుర్లని తాగి .. వెలిసి పోయిన సంధి ఊసుల ఒడి.. లోపలి గాలిని .. రుచిని.. రెప్ప తడిని .. పెదవి ఘాటుని చప్పరించిన కథ .. ఊరేగి ఆ ఇంటి ముందు అలసట తీర్చు కొంటుంది.. అదెప్పటికో మారిపోయిన నిద్ర వేదికపై .. గాలి ముంచుకొన్న కలల మెత్తని దేహ చమురుని పిండి .. అంటించిన వాంఛలో మరుగుతూ.. సఫల తమంగం ..

ఉండి పోయిన అలాసయా నాదులని కుదిపి .. శ్వాస శిక్షణని వదిలిన కాటుక పైటలని దులిపి .. శిధిల మందిర కేకని వడపోసిన చలన గొంతులో .. ఒదిగిన దేహ నీరు కనపడక సంధి ఊసులు మండుతాయి.. చలన క్షేత్ర మద్దతుగా నిల్చిన మధ్య చీకటిలో ... చెమ్మల అసమ తీపిని చప్పరించే చోటు.. మాయ జరిగి పోతుంది.. కొంచెం బిగి తగ్గినా దిగులుని మండించి.. నిశ్శేష తీవ్రంలో కలిసిపోతారు.వెళ్లగొట్టారు.. ఉండమని పిలిచి.. కన్ను తొలిచారు.. చూపు ఇగిరిపోయిందని కనిపెట్టి.. దేహపు అనునయ ఛాయని జల్లించి  ఉబికిన నిద్ర స్ఫురణల చీకటి అద్దంతో ఇంకో మసి పూసిన కంటిని తాగి..  కూలిపోయారు..

సందర్భాలు ;

చలన మాంత్రికుడు;

వాడు తనలోని నా వాడు.. కనబడడు .. కళ్ళని జాగ్రత్త చేసి మరిగించి చిత్ర వికార దర్శనకి వెలుగు ముంచి.. ఉనికి రాలగొట్టిన దీర్ఘ దిశలా ఉబికిన కంటిని దాటేస్తూ ... ఆ ఇంటిలో ఇప్పటికే చేరిపోయిన చలన మాంత్రికుడు.. తేలిక కాని నింపాయి తార్జనల కంటి నింపులు .. రొమ్ము జంటలు.. కథా మలినాలు.. విసిగిన

ఎండలో కన్ను పెట్టిన నాల్కల గుట్ట .. మాట తిప్పిన శరీర ముందులో ఊరిన మొండాల మడుగు.. తీరా ముఖ ఒంపుల్లో రసం తీసేసిన ఒగర్పు.. చలన మండల దీపం పట్టుకొన్న నడకనే దరిచేర్చి పట్టుకొన్న దేహ పొరల అడుగున నిందలని పట్టి రాల్చిన రాకలు.. పాటకి రెండో వరం వదిలేసిన ఆయన శూన్యాల త్రయంలో ఒడంబడిక .. తీర్ధ రాత్రుల చెమ్మని తుడిచి.. విగ్రహాలని సరిచేస్తారు.

సాధింపబడ్డారు.. నిస్సత్తు కథలోకి.. ఖాళీ మడుగుల ఇంటిలోకి లాగేసి సమాధి ముందే .. దీప నెమ్మని వడపోసి.. పోత పోసిన జుత్తుని ముడులు .. కలత మొత్తాలని ఎత్తి పెట్టి.. ఆయూహ నీరులా నింపుకొని కలలోకి మాట గుప్పిన పునాదులు.. మూడో తలంలో పుట్టుకలు.. తెలిసి చోటునే.. ఊరు మిగిలిందని నదికి చెప్పి .. స్తంభం నాటుతారు. చెరిగిన ఒంటరి రాత్రిలో పొడుగ్గా పోతపోసి  పొదిగిన దేహ మాత్రికల నిండు కైపుని వడపోసి ... మాంస ద్రోణుల్లో కలబోసి.. సమయాలు చెమట పోసుకున్న మూల గొంతుల్లో జడలు అల్లిన రాళ్ళ కొండ కింద మహా చీకటి పోల్చిన ఏడూ అడుగుల దేహ పటం .. కొన్ని కొట్టి వేతలు.. తీర్మానాలు.. నిద్రపోతలు.. కలకలు .. నిద్ర మరిగిన ఖాళీ చీకట్లు.. ఎక్కి పోయిన మృత్యు రేవులు.. ఒక భాషణ ఉంచిపోయిన దేహ ఊళన మందలింపుని సరిచేసారు.

ఓ మంత్ర ఛాయావి నెరిసిన దుఃఖ ముద్రని చెరిపి .. కంట్లో పోసుకున్న నిరాశ ముంపులని జోడించి .. కలపాటులా ఉండిపోయిన నిద్ర గురిని సరిచేసి.. ఇంకి పోయిన నిద్రరాళ్ల కదలికనే నింపి.. విసిగి పోయిన ముడి దేహాల చెలగాట నిద్రని ముంచి చీకటిలో ఇంకో దేహం లేక అల్లాడిపోతారు.. అతనూ నేనింకేం చేయలేనంటాడు.. భూమి చనిపోక .. కదిలిన శరీర కూడికని తెగ్గొట్టి.. చెదిరిపోయిన ఖాళీ వీధుల్లో నడకని సరిచేస్తారు. ఊరికినే తీర్ధ గాలిని పైకి జరిపి దిష్టి తీస్తారు.

పోతలతో పండే చూపుల ఇరుకు..  తడి రెప రెపలపై కూరుకు పోయిన పెదాల ముట్టెడ .. కదిలే నిద్ర చర్యల అంపకంలో పడి తిరుగుతూ నీరు పట్టిన దేహ నిర్మాణాలు.. ఎత్తు గొడుగులు.. సంయోగ చిత్ర బరువుల పులకిత శూన్య ద్రోణి.. పడి లేచిన దేహ పాటని కదిలిస్తూ .. సరిచెయ్యలేని చీకటి వికర్ష దర్శి తీరాలని బిగించే ముఖాల పోటు.. గట్టు మీద వాడు .. నీటిలో నేను .. ఏడూ రంగుల పడవ ఎగురుతూ కొండ పైనుంచి .. వాడి మంత్రదండం సాక్షిగా నీటిలోకి దిగుతుంది.. నా ఊపిరి అడుగున కెరటాలు గుప్పున కదులుతూ...

**5.సంధి జోడింపులు.. ఇంట్లోని తవ్వకాలు.. సేద్యతా వేదిక ...**

చప్పరించిన దేహ నిందని కలిపే దీర్ఘ కలకలం.. ఊరించి పెట్టుకొన్న శిధిల కూపంలో దృష్టి సమాయ మూర్తిని కదిపి.. కుదిపేసిన నిరయ రాత్రంలో ఊరి.. సంధి జోడింపులు.. వాన పిలకలు ఇంటిలో ... శరీర పాదులు అల్లుకొని .. దేహ తలంపై నెరిసిన కాటుక దీవులని సర్ది.. విసిగిన గొంతులోని దేహ భూమి తడుస్తూ .. ప్రమత్త పానుల్లో ఉండిపోయిన నీటి చలనం కట్టిన ఆన్పోతల వికర్ష దండనకి తాళ్లు పేనుకొని ... పండి రాలిన నిద్ర శూలాల దిగబాటు.. ముంచేసిన కొండల మధ్య చెలరేగిన మంట .. కొత్త కథగా దొరకని నివురుపాటుతో కాల్చిన గింగురు రొద కప్పుకొని .. వాళ్ళు దూరం జరుగుతారు.

అసహన గుర్తుని బిగలాగి.. గోడలని మధ్యలోకి చీల్చి.. పడవల గట్టుని దూరం జరిపి.. అది కాస్తా ఓపికని వదిలేసి తిరగబడ్డాక .. నిందలు కూర్చిన విశ్వ మాయని పోతపోసి ఉనికిని మార్చుకొంటూ పోతారు. దిశా బిక్ష శాలలో .. తీరులేని బానిస నీరుని .. కుండలలలోకి పట్టి .. ఎదురుదాటు.. పెద్ద హోరిమి మిగిలిచిన నడుము విరిగి .. చలన దీపం ఊరబెట్టిన దేహ కాంకీలు.. సేద్యత ..

ఊగే నెలలో ఒంపు చెట్టు.. శూన్య మయంగా ఊగిన రెప్ప.. కుండ వేలాడదీసిన గంటల దుప్పట్లో అప్పుడే పుట్టిన కల .. దాని పట్టుకొని కూలుతూ చీకిపోయిన దేహం.. గతి మధ్యంతర పాటని వేలాడించి .. తలలో నేసుకొన్న రంగు జాతర కందిన అడుగుల కిందనే దేహ రుజు మంత్రం వదులుకొన్న మునకలు.. వేలాడే దీప స్టాండ్లు.. మెట్ల పొడి పట్టిన పూనకాలు.. జత తీరికలు.. శూన్య ప్రొయోషణలు .. కప్పిన కాళ్ళు.. చూడని వెలుతురు .. ఉడకని వంట.. వీలుకాని శ్వాస .. లాలా పోసిన దేహరాత.. మిగులు భూమిలో కంటి రాట్నాలు వడికిన నేత చీకటి పులుముల బట్ట ..

ఆర్జయ మైంగారమూ లేని ఆనవాళ్ల స్థిరమూ .. కొన్ని కొత్త రాతల శిలా శాసన మూర్తుల కల్లోలం.. సవరణ ఛాయా నిందల తవ్వకాలు .. సిద్ధమై జరిగాక .. ముఖం చాటేసిన కలతలు.. ఊగి .. నలత బాటలో సాదమరుపు గుమ్మలని ఒడిలో పోసుకొని భూమి సమాధి చేరాలంటోంది.. అక్కడ ఏ పడవా ఆగదు.. ఏ కెరటమూ పగలదు.. ఏ కోపమూ చెమటగతి రాతని పట్టుకొని నిందించదు. విరగబోసిన భయాలతో .. వాలుతున్న నదిలో చీర కట్టుకొని .. బొడ్డు మూతని తెరచాపతో చుట్టి.. కాటుక జాలం పడ్డ బావిని దాచి .. పడవ సిద్ధంగా ఉంది. వడ్డించిన విస్తరికి పక్కగా ఇసుక విగ్రహాల జల జల నవ్వు.. దిద్దుచాటు లేని సగం ముడిపెట్టిన సాయుజ్య బోరలింపులో జడ అల్లిన కంటి రాత్రుల శరీర సుఖాలు..

కొంచెం సేవ చేసుకొన్నా విడి భూమి గుమ్మాలు.. ముడిగిన నవ్వు.. తేలి అడుగంటిన దుఖంలోకి పట్టిన నాచు.. జలగల కుండ.. ఉట్టిలో చుట్టుకున్న పాము.. చిలికి చీకటి బురద .. పెద్ద నోరు తెరిచిన మంచం.. కలవర మరకలు తుడిచిన నొక్కుడు నోరు.. జోడింపులు సంధి చేసుకొని .. జోల పట్టిన మృత్యు కొండల్లో .. అప్పుడే శరీర సాధ్యం కాని స్పర్శని కాటేసే పాము.. గిలగరింపు.. నుదిటి మదిలో దిగబడ్డ పొలికేక .. ఎక్కడలేని సర్దుబాటు కవ్వళింపుని మోసుకొని .. దాటి పోయిన దూరాలని తోస్తూ .. కలబడే రోడ్లు.. గుడి మధ్యలో పాతి చెట్టుకి వేలాడే సమాధులు..

భూమి .. మట్టి రెండో చిహ్నాన్ని తాగి .. వాన కుంపటిని బోర్లించి తడిపాక .. పండిన చీకటి వెక్కిళ్లు మోసిన బరువుతో .. రథ నిద్రలు.. పోటెత్తే దేహ మసకల కరువు కమ్మి.. సేద్యతా వేదిక ... తీరిక చేసుకొని .. ఇరుక్కొన్న నిద్ర పోతలని మెదిగి.. ఉప్పు పోసిన సముద్రంలో పడవ ఇరుక్కొని .. దేహరాతని మార్చి రాసే పట్టూ .. బిగువుతో మొదలైన .. అంతు లేని పొగ .. సంచార్య భస్మం మోసుకు తిరిగిన నీటి కవ్వాల బల్లకట్టు.. దగ్గు రుబ్బిన ఆకులు.. మట్టి గేలాలు లోపలి లాగి .. చావు కూడుని పరిచిన మంత్ర పోరులో.. గురి పెట్టిన నుదుటిలో ఇల్లు మగతలో ఓలలాడి .. తిరగబడ్డ శ్వాస నిండాలని ఊరించే చెలగాటపు.. ఒడిని పీల్చి.. పాత నిద్రల బరువుకి అంటించిన కన్నుని నలిపి.. బొడ్డుని తుడిచి.. పెదాలని మడత పెట్టి .. ఊర నవ్వు దూరంలో పండిన తేలిక గాలుల పళ్లెంలో ...

అందిపోసుకొన్న నిద్ర జతలు.. అద్దకాలు.. అప్పగించిన ముడుల నలతలు.. కుంకుమ పొదలు.. పాల వేళ్ళు.. మొలకలు.. నుదిటిలో జోడించిన అప్పగింతల తాండవ ... మృత్యు వరుసలు.. గిలిగించి పెట్టుకొన్న దీపాల కొరివి.. మాటల గుట్టుని తవ్వి మోసుకొన్న చలన మూర్తుల ఊరు.. పెద్ద చెట్టు రవిక చింపి .. గాలి చేసిన హత్య .. పడవలోకి ఎక్కించిన సమాధి.. కనికట్టు.. కాన్వాస్ లో గజ్జెలు కట్టిన గుర్రాల పరుగు.. చీకటి సర్దుబాటు కాని నడకలని కాల్చి.. ఊరిపోయిన నిండాలని చుట్టబెట్టి.. కునుకు పండిన కల. నాకిలింపు.. నకిలీ ఇంట్లో మయా తోరణాలు లోపలి పిలిచి కత్తి దింపి మోసం చేస్తాయి.. దగ్గర ఋణం చనిపోయింది..మోగిన అద్దంలో సర్దుకోలేని కాటుకపేగు .. పేరుకు పోయిన మంత్ర తాళపు నివ్వెర చీకటి గాలివాతపు పంట.. ఆకలి నాలుగు ముఖాల యుద్ధంతో తవ్వి పోసిన నిరాశ మంటలు..

సంధి చేసుకొని .. నిద్ర ఊడలని పేనుకొని.. తవ్వాకాల ఇంటిని సరిచేసి.. అతిధి అద్ది తీసిన రక్షా కవ్వింపుని చేతులలోకి పట్టి.. చెమట మరిగిన ఆయాస గొంతుని గుర్తుపట్టి.. మన్నన లేని ఏక సన్నాహ సేఖరింపులని వడపోసి .. నుదురు చెమర్చిన నడకలో ఊగిన నిద్ర దండనలు కేవలింపుని దాచిపెట్టి ఋణం తీర్చమంటాయి.. అంతే తెలుసుకొంటోంది. అక్కడే ఆగక వెళ్ళిపోతానంటోంది.. గడువు లేని నిందని మోస్తానంటోంది. సమయం బారజాపిన నిద్ర గది పరాయిగా ఉండిపోతూ సరిలేని తెగింపుని తెచ్చి.. ముందే కూలిపోతుంది.అక్కడే .. ఇంటిని పైనుంచి దింపి.. లోగుట్టు మారకాల దిండు.. తిప్పని గడువు.. ఊరిన కలతలు.. నెరవేరిన కలలు గుప్పించి తేమ జ్వరంతో వణికిన నది.. పొర్లింతలతో దేహ గ్రహణ అద్దితీసిన నిద్ర సంచీల బరుళిత... ఉబికిన చూపు తెరలు .. నీటి పూతలు.. నాచు మునకలు.. గోటి చురకలు.. తలసేతలు..

సందర్భాలు ;

ఆవరించిన దర్శ సూత్రాలు;

అతీత పునరేయమూ .. మరుపు మాటల విందు.. కదిలించని ఊసట ... తెల్లపోతలు.. కలబడి వెనక నుంచి ముందుకీ కదులుతూ .. అపాంగ సాధనలో ఒంటి గడపల రాతి నుదురు.. అడ్డు శ్వాల జిడ్డు కారుతూ.. నిలబడి రాలుతున్న గాలి తర్జుమా.. బిగదీసిన చూపు వినికిడిలో పోటు పడిన ఛాతీలు.. ఆదమరిచి చనిపోయిన నిండు ద్రవపు ఖాళీ అడుగులు.. సూత్రాలు.. నిద్ర బాణీల ఊట.. మరిగించిన కొండలు.. సమధారణ నిండాలని జోడించి పెట్టుకొన్న చీకటి తిప్పి రాసిన వేడుకలో .. దిద్ది తీసిన పరుగులని దాటిస్తూ .. చేదు పంతాలతో చెలరేగే కన్ను తీరుని వడపోసి.. మాట తప్పిన హంతక పడవ తిరిగి దొరకని లేదు.. విందులు మొదలు పెట్టమని తను చెప్పుకొంది..

కలబడి ఏడ్చాము .. కన్ను పట్టి లాగాం.. మెదిలిన చీకటిని కడిగి నిద్ర చలనంలో ఊరిన కథని మోసుకొని .. ఇనుము రాలిన గదిలో తన విగ్రహం నీరుని రాలుస్తుంది.. నేను అక్కడనే లేనని తాని ఎవరో చెప్పి సందిగా ఉండిపోతారు. కలబెట్టిన చీకటి నలుసులతో కెరటాల మంట .. సరి చెయ్యని మునకలని దాటి రెండో దృష్టి లేని మెలుకువ అద్ది తీసిన నూలు తాడుని పేని బొమ్మలని వేలాడదీసాము..

పగలగొట్టి ఏడ్చినా తీరని రాతకోతలు.. తోడు పెట్టుకొన్న నిశ్చాత్ర నాధా గతంలో .. పెనవేసుకున్న త్వమరీయా గతుకుల్లో దిగబడి.. ఊరించి లేవదీసిన కౌగిలి మడి .. అసహిత గుర్రం ఎగిరి కూలుతూ .. నిద్ర శ్రేణుల్లో కలబోసినా విడువని భయాలతో పడవ.. దీవి కాటుకల వర్ష జేజి..కంటిపొర.. నిద్ర గతుకుల్లో ఊరే శ్వాస తర్పణ ముంపులని కలబెట్టి .. పదాలు మార్చుకున్న చీకటిలో ఇల్లు మారిపోతుంది.. కన్ను చిగిలి రాలుతుంది.. బొట్టు విసిగి మసలుతుంది..

ఇవన్నీ దాటిపోవాలి .. కథలన్నీ ఊడదీసుకోవాలి.. మాటలన్నీ కలిపి చుట్టుకోవాలి.. బెంగలన్నీ తీర్చి మోసుకోవాలి.. రంగులన్నీ ఊడదీసుకోవాలి.. అక్కడ కొంచెం నాకోసం ఆగిన శ్వాస మడుగులలో దిగబడి పిలుస్తున్న నీళ్ల కొండ దారిలోనే ఆ చెట్టు దొరికింది.. కాని ఆ ఉరి తీసిన చెట్టు కింద అప్పుడే కడిగిన ఇల్లు మళ్ళీ మైల పడిందని..కోప్పడుతూ .. ఇలా ఎన్నిసార్లని.. ఎక్కడెక్కడని..అడిగి లేదనిపించుకొంటూ .. దేహ మునకని సర్ది దూరం జరుగుతూ ఉండాలని అరిచి ... అంతలోనే మత్తులోకి జారీ .. తల విదిలించి లేస్తూ .. ఆ దేహాల కొండ ఆవలించింది.. ఛాతీల ముంచి పోయిన కథలతో తీర్దాలని సర్దుకొంది.. అడగక ముందే దేహ చిత్రం వాల్చిన గుర్తుల బయట సిగ్గుపడింది.. నిర్దల్యంలో మోసపోయిన నిద్ర మొలకలని తుంచి.. సెగ అంచులు కడిగిన మాంస చోద్యాలతో పగటి రుణంలో ఊరేగిత స్థిత సత్తువలని మూట కట్టారు.

### 6. ఆవరణ వీధిలో ఇల్లు.. ఒంటరి తోడుల కోలాటం

కలబడే నిండు గతి చిత్రాలని వెలిగించి.. ఉప్పుని నిద్ర వెలిగించిన రుజు నేతలపై కప్పిన ఒంటరి తోడుల కోలాటం.. అంది పుచ్చుకున్నారు. తడి ఊదుకొన్నారు.. కళ్ళని తాల్చి దీపం ముట్టుకొన్నారు.. కప్పుని గోడలతో దేహ నగరం చుట్టుకొని వచ్చారు.. ఆవరణ వీధిలో.. ఆదమరచి కూర్చొన్న .. కదిలి వెళ్లినా .. సమాధిని సర్దిన .. మాటని తాగి తూలి పోయినా .. వణుకుతూ దేహ ముద్రని తీర్చి రాసినా .. ఒంటరి తోడులో మృత్యువుని తేల్చినా.. నీటి నలతకై దోసిలి పట్టి .. వెన్నులో కాల్చినా.. ఛాతీ పంటలో మెలిగే తోడుల కోలాటం.. కలిపి పట్టుకొన్నారు.. కథ నింపుకున్న నిండు నెలల చీకటిని నమిలి .. నిద్ర గొడుగు కింద దుప్పట్ల మూట .. చలన హేలత .. వెలిగించిన మృత్యు శాపం జోడించుకొన్న మధ్యాహ్న ముఖాలతో.. ఎండిన నది.. అదే .. తర్జన .. గొంతులో మండుతూ .. ఆ పడవని తీసుకెళ్లి పొమ్మని కాళ్ళు పట్టుకొంది.

అంటు పోగులు.. జ్వర రీతి మునకల ఊపుని పట్టి .. ఒణికిన నిర్దార కూపంలో తేలుతూ .. కదిలే ఆవరణ వీధిలో ఇల్లు .. పొద్దు పొగ్గిన నిస్సార ఊపులతో మసిగిన రాళ్ళ కోతలతో .. తిరగబడ్డ నదుల దీర్ఘ పంట పేర్చిన రంగుల లయాలు కప్పిపోయారు. హంతకి దాచి పెట్టిన ఇల్లు ఇంకా దొరకలేదని చెప్పి అతని ఇంటిని వాళ్ళు వదల లేదు.. అతని సంగీత నిద్ర వదిలిపోయి .. కళ్ళలో కారపు కెరటం తగిలినట్లు మంట.. అప్పుడే తను ఓ పడవలో సమాధిని తీసుకొచ్చి అర్ధరాత్రి హాలులో బిగించింది.. అంతే ఉదయానికల్లా అందరూ అతిధులూ వెళ్లిపోయారు.. నిశిత సత్తువుల దీర్ఘ మంధన ఒడిసి పట్టిన మునకల ఒంటి పోగుల నిలకడ అందిపుచ్చుకొన్న మోతాదు ముఖాలతో తలపడి .. కోలాటం తడిచిన కాళ్లతో ఊరిపోయింది.. మాటని కలుపుకొని .. మెట్లని దించి .. రంగు పులిమి .. విందుని మొదలు పెట్టాకా .. ఆ సమాధి నుంచి సంగీతం.. అదొక వివాస సక్రమాల కొలువుని శ్వాసతో కప్పి.. కూర్చిన నడకలతో .. ఒళ్ళంతా బిగించిన

చూపుని మెదిగి .. అటు పక్కనే కళ్ళని దాటించిన రొమ్ము గదిని కడిగి.. నీరు పట్టినా వదలని ఆయుస్సు పూతలతో చలన ధారని సరి చేసారు.

అల్లుకుపోయిన నిషాధూప విశ్వాస పట్టులో మాట కోరుకొని దేహ మోతాదులు మారుతూ.. భాధ కి వణకని శరీర కూర్పుని ఇరికించి తల పెట్టుకొంటారు. కాస్త నలిగినా... దీపాల జ్వర గతిని ఏమార్చి పెట్టుకొన్న ఇంటి పక్కాగా వాళ్ళు తొంగి చూసి .. నోటికి వచ్చిందంతా చెప్పి .. తూలనాడాక .. గొంతుని సవరించే మీగడని చిలుకుతూ .. శిధిల భూమి వంచనతో ఇరికించిన దేహ రసీదులు చింపి .. సరిచెయ్యని నిరాశని కొద్దిగా వడ్డించిన పళ్లెంలో కడిగిన చీకటి గోడలకి మెరుగులు దిద్ది .. అక్కడ పులిసిపోయిన చీకటి రొమ్ములు నానిన గడువు బిగ్గదీసి ఏడుస్తూ .. చలన మంత్రపు గాలిని .. ఊపిరితో తిరగదోడి .. వెసులుబాటు లేని వర్ణ త్రయం మోసుకొన్న సాపేక్ష రుజువులు కూర్చిన మసక మంత్రాల తీరుని సర్ది .. అక్కడే చతికిలబడ్డారు.  తీర్చి పెట్టుకొన్న పడవల సామాను.. రంగులు.. గాలి సంచులు.. దవడ పొంగులు .. పెదవి వంకరలు.. ఒదిగి నీరుని విడిచిన కంటి గాబులు... వేలాడి తప్పుకున్న గుచ్చపు కెరటాలు.. మాట విడిచిన దీవిలో స్థిరపడ్డ చితి నిగ్రహాలు..

కలవరం పాకిన వీధిలో ఇల్లు.. తడబాటు లేని మంథనలో వృత్త చలన మోక్ష దీపం కడిగిన తర్వాత వినక అటు పోయే మృత్యుతలంలో జోడించిన నిద్రదర్శనగా ఒరిగిన బొమ్మల పోటు.. తేల్చుకోలేని ఆటుపోటులా నిద్ర చలన గట్టుని తెంచి.. సమయ నిరూప దండన ఎత్తుల్లో కలబడి తిరిగే అభయ సంధిని ఏమార్చి నడకని పోతపోసిన మట్టి తాండవాలు..మంత్ర సంధితో నింపుకున్న శ్వాస ఆనవాళ్లలో కదిలే దీప చిగురుని కోసి .. ఒళ్ళంతా చల్లాక ...ఒంటరిగా తురిమిన చీకటితో కలిసిన బరువుని తూచి ... అప్పుడే ఊరుకొని ఉండిపోని .. విప్పి పెట్టుకొని.. చలన ద్రవ ఒంటి పల్లవులు సరి చేసి సమయ నివ్వెరపాటులో కదిలిన శ్వాస తీరికలేని నల్ల గుబులుని చెక్కి.. అటు పోయి ఉండిపోతారా? అని అడుగుతారు.

అది నేల తడిచిన నా ఊరు .. గండం దాటించిన నా నది.. బట్ట కట్టడం నేర్పిన నా పడవ.. చలి మంట వెలిగించిన నా గుడి.. నా మాటని తీసుకొని ఇల్లుని కట్టియినా తను.. తన తల దగ్గరే నా సమాధి.. ఎవరో ఎందుకలా? అని అడిగితే .. తరిమి తరిమి కొట్టిందని .. మరెవరూ దరి రాక వెలిసిన వంటశాలలో నాకై సర్దిపోయిన అగచాట్లు... ఇల్లుని మోసుకొని రాల్చిన ఐహిత సత్తువ ఓపికతో ... ఒంటి పాటల కోలాటం.. మెత్తని రంగుల సర్దుబాటులో .. అడ్డుకొని ఉండిపోయిన నడకలా వంతెన.. వీలుకాని నిండు పాత్రలు.. ఒడిలోకి దిగబడ్డ సంతర్ప గుండాలతో ఊరేగి ..తన నుంచి తానైన మహా ముద్రతో కౌగిలో కరిగి.. విళయ మొవ్వలో పూచినా .. రాలుతున్న దేహ నిగ్గూర అలమతలు.. మచ్చలు పడిన కుండలు.. చెక్క మడి .. ఎంగిలిపడ్డ మృత్యువుగా మిగిలి.. సంకెల పోసుకున్న దీపాల నెల .. విలోమ జాగారి...  వీధులు తగలబడి .. నిండు గతి చితులని ఆర్పి .. పాట తోడిన బావిలో ఊరి .. కంటి ఉరుముతో చెలరేగే తడి రవ్వల తెచ్చి పోతల్లో ఊరబెట్టారు.. కలిసినట్లే చెప్పుకొంటారు.. దూరంలో గాలి గొంతు సవరించిన ఇంటిని పొడి ఎండతో అద్దుతారు. పోగొట్టిన నడక .. వేలు పట్టిన శిఖర ముడి.. పెదవికి బిగించిన తాళాలతో .. నొప్పి విడిచిన శ్వాస కూరుకు పోయిన గదుల్లో ఒంటరి మెట్లని పోసుకున్న చీకటి నాణ్యతని మోసే చావు పరిధి.. ఇంకా ఎటు పోవాలో.. ఒంటరి తోడు..

ఆలింగేనా మలుపులో తెగే ముంపుల తలుపులు.. గుమ్మం కోసేసిన ఇల్లు.. దేహ వార్తల వర్తమానం.. ఒబ్బిడి మేడలో మీకు దించిన దేహశీలాల రాత్రి కేక .. తనేం లేదు.. ఉండదు.. వాడిలో మాత్రమే దొరుకుతుంది.. ఐనా ఇంకేదో అనుమానమే.. నిలదీస్తే అదో రాక్షస తృప్తి ..

తగలబడ్డ భూమి పింఛాలపై వంతెనలు పర్చుకొన్న నిందల యేరు.

సమయ విభేదాల్లో ముగిసిన రెప్పలా గాడ్పుకి గొడుగు పట్టిన లోయ ..

తాను ఒలిచి పెట్టిన మంగళ రార్జన సాయంలోని .. ముడిపడ్డ బిగువులా దేహశ్రేణి..

పల్లారింపులు పడ్డ దేహ నిద్రలో పొడుచుకొచ్చిన కన్నులోని శరీర శాల .. ఊపిరి పగ్గాలు ఊడిపోయిన ఆగక ముందుకే పోతూ .. ఊడిపోయిన చీకటి నెలలో విసిరిన సగం పుట్టుక .. మాటకి వెనక చినిగిన నల్ల తెరలో మునిగిన నది..

పాత్రలు ;

7 నల్ల ఉత్తరం ;

నల్లని సమయాల దేహ ఋణం గుప్పిన చంద్రుడు.. దగ్గరగానే కనిపించి ఏడవాలని.. మసక బారిన దేహ రక్షాస్థలంలో వేలాడి .. దగ్గరై.. తడబడి.. ఉండీ-లేని సిగ్గుతో చల్లారి.. వణికిన వంట ఇంట్లో విందు సర్ది.. రాని నిద్రని పొగలో కూరి.. అలసిత పెదాల నజ్జుని వెచ్చ చేసి .. కానీ పోసుకున్న విగ్రహాల నెట్టుడు గాలి లుంగలని సరి చెయ్యలేక చెమట ముద్దగా కారుతూ.. స్వాంధాన క్రియా మెలికని తిప్పి చూసిన మంతనాలు ... కదిలే నిద్ర గతులతో ఇంకిన నిర్మాణ మూర్తుల కౌగిలిని తట్టి లేపి.. సరి చెయ్యని నిద్ర పూతలతో కలిపి పెట్టిన అనుఊపులు.

కొన్ని పనులు మనం మాత్రమే చేయాలని నిర్ణయిస్తారు.. కాని ఎలా అనేది.. అది చాలా పెద్ద సమస్య .. బహుశా మనం మోయలేనంత .. దించాల్సిందే.. దించిన తర్వాత భూకంపమొచ్చినా... ఆ మాట తెల్సినా .. నా భాద తనకి కనిపిస్తూనే ఉంది.. దేనికి అలాడుతున్నావ్? నాతో చెప్ప దగ్గదా ? కదా? అని వాడు అడిగినప్పుడు .. నేను తల అడ్డంగానే ఊపాను.

మృత్యు మాంత్రికుడు .. ఆ కబురుని నాతోనే పంపాలని నిర్ణయించాడు .. నేను అల్లాడి పోయాను.. అంతా అలా జరుగుతూ వెళ్ళితే ఐపోదా ? అని .. నేను..

ఈ నల్ల కబురుని చేర్చడంలో మొదటిసారిగా నేను భరించలేనంత కష్టపడ్డాను. కాని తప్పించుకొని ఎక్కడికి పోగలను? గుండ్రని ఈ మృత్యు గోళంలో .. ఆ ఎత్తు నుంచి చూసి .. నేను ఎక్కడున్నా .. వాడు పట్టుకోగలడు. నేను ఎటు నుంచి ఎటు పోయినా .. కాసిన్ని గంటలు తప్ప తప్పించుకోలేను.. ఒరిగి పోయిన నిద్ర సలాసం .. గది పేర్చిన దుఃఖ నిగురులోని .. పొంతన లేని స్వాధీన రక్షా .మట్టి పాత్రంలో దున్నిన కథలు..వెల్లుపురి పేజీలు ఏడ్చినా గొంతుతోనే చదువుకొని .. కాస్త ఓ చోటుని అడిగి.. అందిపోసుకొన్న నిరాపేయ కలతలు.. వంకర నుయ్యిలో విగ్రహాలు.. చీదరింపు.. కోపతానుల్లో దొరికిన ఎర్ర మాంసం...

కలల జొరింపులో కూలిన గోడల మధ్యనే దృశ్య వార్పు..సమష్టిత కలబోత .. రంగునీళ్లు.. ఎగరేసిన దేహ గమ్మత్తులు .. శ్వాస అసంగతులు.. శిధిరేహ తలగీరులు.. కంటి రాలతని అరగదీసిన మాటల మదేనే నా కథ తాను చెప్పుకొంది.. నాలోకి తను పాడి వెళ్ళింది.. రంగు పూసి ఆ గది నాదని చెప్పింది.

ఒలికిన చిత్ర ధూప శాలల్లో చిక్కుకొన్న నడ్కలని నేను పలకరించాను.. తను గుర్తు పట్టలేదు..కన్ను చిలక లేదు.. మసి తుడవలేదు .. పగటి రొమ్ముని చీల్చలేదు. కట్టిన చీర కట్టకుండా కట్టి..ఆనక ఉత్సవంలో తిరిగి .. నేను మామూలుగా చూసే సరికి .. తనకేం సంబంధం అన్నట్లు వెళ్లిపోయింది. వడ్డించిన భోజనం.. మరుగుతున్న ( అన్నం తినగానే టీ తాగే అలవాటు) టీ ని వదిలేసి వెళ్లిపోయింది.

11 తాగిన వీధుల మాంత్రికుడు;

నేను నల్ల ఉత్తరానికి ఆ కబురు చేరవేసానుగాని ... తాను చెప్పగలదని అనుమానమూ ఉంది.. కాని అలా జరుగుతుందని ఊహించలేదు.. ఒక మృత్యువుని హాయిగా .. చల్లగా ఒప్పుకొని.. ఊపిరి సమయాన్ని ఇచ్చేయగలగడం..తనకంటూ ఉన్న బరువు భయం ఎగరేసి.. తనని తాను అద్దంలో పంచుకొని ... మహా విసుగు గలాటాని వడపోసి .. తన కంటూ లేని ఉనికిని ఊహించుకొని.. ఏవో అంపకాల మాయ మాటలతో చేసుకొని .. శరీర శుభ్రతలపై మరిగే చిత్ర రాజీలేని దాటిస్తూ .. మరి ఊసు తెలియని .. దేహనింద ఊరిపోతూ.. కదలిక లేని సమయ కెరటం సర్ది పెట్టిన కథలో..

మాయ మృత్యువులా అతీతంలో ఒలలాడి .. కథన నిద్రల మధ్య కెరటాని నెట్టి .. విశ్వ మతికి గాలిని చేర్చిన భారపు శ్వాస ముద్రని మార్చి పెట్టి.. గుర్తుపట్టలేని నిద్ర విధుల్ని కదిలిస్తూ .. ఉనికికి చెప్పుకొన్న నిదాన కలహిత తమకంలో ఊరేగే చింతన రేవుల గండాన్ని సరి చెయ్యలేక.. అలవాటుకాని ముఖాల కొత్త వీధి.. పరాకుగా చేరినపుడు.. ఒళ్ళు విరుచుకొన్న చీకటి నేసిన తమక చీరలు చిక్కబడ్డ రంగులతో తలలో పట్టుకొని.. నవ్వు.. దొర నవ్వు..

అతని ఆయుస్సు పొడిగించడానికి తనని తాను వదిలేసుకొంది.. ఆ ఆవరణ వరకు వెళ్లి .. తన ఊపిరిని బావిలోకి వదిలి.. ఎర్ర పడవని ఎక్కి .. ఆ పై గాలి లేని శూన్యం లోకి మాయమైంది.. ముడి తీరులు సర్దిన గతాలు .. సమయ విడుపులు.. జోడింపులు.. తాను లేని ఆ ఇంటిని రాత్రి తాడుతో లాగి .. కొండపై వదిలారు. కాని ఆ పదవికి కట్టిన సంకెల ఎంతకీ తెగడం లేదు. భయం ఎలానూ సరిపోల్చుకొని కలని దాటి వెళ్ళిపోయినా .. చెట్టు ఊలల్లో పూనకపు కెరటాలు.. అంతా ఆరబోసుకొన్న చీకటి..

6శేషశయ్య పై నిశ్చింతరుడు;

మృత్యువు తిని పోవడానికి ఎదురుచూస్తూ.. ఆ ఎర్ర పడవ ఇంకా దొరకి శూన్యంలో పదిలపర్చిన కథలతో తినేస్తూ .. దీర్ఘ వశీకరణ నిమిత్తాలతో తిరగబడి.. రోజంతా తిరిగి .. అరిసి .. అరిగి.. మిగిలిన సిద్ధ సంకల్ప మోతాదుల ఊయలలో కదిలే రుణ విగ్రహాల కబురుని దాటించి కబురు పెట్టుకొంటారు. దీపం కొడ్డెక్కి నమిలేస్తున్న కొండ గుహలలో .. నోరు పగిలిన చీకటి నెర్రులు... కాలనీ ఎక్కడ వెదికినా దొరకని ఆయన రేఖలూ.. అంచనాలు.. అందుకోలేని భ్రమలూ.. కదలని కాసిన్ని రోజుల సంతర్పణలో ఊరేగి పాడుకొన్న వృత్తాలు.. మసక ఊసులు.. గొడవలు.. గొలుసుకట్లు.. గింగిరాలు తిరిగే నిద్ర పుటలు.. ఎత్తి పెట్టిన నిద్ర పునాదులపై రాళ్ళ పోట్లు..

అతని మరణ శయ్యపై నేను వెళ్లి కూర్చోగానే .. తలగడ కిందనుంచి తన దేహ శక్తినంతా ప్రయోగించి .. ఓ సీసా బయటకి తీసి.. కాస్త ఓ గంట ఆగి రా ... నా ప్రాణం ఇందులోకి పట్టి నా తల పక్కాగా ఉంచుతాను.. దీనితో వాడిని ఈ భూమి మీద ఉంచు..

నేనేదో చెప్పబోయాను..

దగ్గరగా  సిద్ధ పడటం.. శిధిల పగళుని రాత్రిలోకి సాగదియ్యడం.. మాట కలిపిన దేహ రొప్పుని జోడించి కలిసిపోవడం.. పూర్తి కాని శేష భూమిని కవ్విస్తూ నిద్ర గడువులో ఊగిన నిరూప నిగ్రహాన్ని తనదిగా మార్చుకోవడం.. పొద్దు గడిచి కోలాట గుంపులో కదిలి నీరుని తాగించడం .. ఎలా తెలిసిందో.. మసక బారిన సాయంత్ర తీరుని కట్టి .. వదిలేయడం.. నేను నేనుగా వెళ్లిపోవడం.. స్పృహ మండుతున్న సమాధి దర్శన.. భావి నీరు.. రావి చెట్టు పునాది.. మంటపంలో పాత గుడ్డల మూట.. ఒటిపోయిన కుండ .. సగం విరిగిన ముల్లుకర్ర .. దండం పెట్టిన ఫోటో..

కాని అప్పటికే అతను తన కుడి కాలితో నన్ను తన్నితే .. ఎగిరి రూమ్ బయటపడ్డాను.. తలుపులు వాటికవే మూసుకొన్నాయి.. నేను అరిచినా నా మాట లోపలికి వెళ్లడం లేదు.. కిటికీ దగ్గరకి వెళ్తే .. దానిలో నుంచి దగ్గరకి వెళ్లలేనంత వేడి..

ఓ గంట తర్వాత పెద్ద చప్పుడు.. తలుపు తెరుచుకొన్నాయి .. నిర్జీవుడిగా అతను.. సీసా తెల్లగా మెరుస్తుంది..

1బెంగుళూరు బ్రహ్మ ;

వాడికి అప్పటికి ఇదేమీ తెలియదు పాపం.. నా దగ్గరకి వచ్చి .. కొంచెం డబ్బు ఇచ్చి .. చేతక్ కోసం ఆఫీసులో ఇచ్చేయమన్నాడు.. ఆ సెకండ్ హ్యాండ్ డొక్కు చేతక్ కోసం వాడు ఇచ్చింది చాలా ఎక్కువ డబ్బే .. కానిది బయట రూపంలో.. కట్ట గలిగే విలువ కాదు.. తెలియని అయోమయాలు.. సగం తెల్సినా దారులు.. మృత్యువు పొంచి ఉన్న హద్దులు దాటించి .. ఓ మహా వెలుగు తో వాడి ఎన్నో పూర్తి కాని కలల్లోకి తీసుకు వెళ్లి పోయింది.. అలాంటి మహా దర్శన చేయించిన ఆ చేతక్ ని .. బయట డబ్బు రూపంలో ఏం విలువని కట్టగలం.. కాని అప్పుడు కూడ వాడిని .. అతంత అవసరం లేదులే .. అనలేదు.

ఎందుకని నేను.. అది మాత్రమే అడగగలిగాను.. చాలా నెమ్మిది గొంతుతో దానికి సమాధానం ఇచ్చిన .. ఆ మాటలు నా లోపల ఎప్పటికీ తిరుగుతూనే ఉంటాయి.. నా ఆత్మ గోళం లోకి .. ఓ మెత్తని వానలా ఆ మాటలు కురుస్తూనే ఉంటాయి..

నాకు టైం దగ్గర పడింది.. మృత్యు యాత్రకి బయలు దేరాలి.. ఈ చేతక్ మీదే వెళ్ళిపోతా ..

నువ్వు మీ ఇంటికి వెళ్ళిపో.. నీ చివరి పాటని ఈ సంచీలో భద్రం చేసాను.. నీతో తీసుకు వెళ్ళిపో .. అని..

నాకు నోట మాట రాలేదు.. జరిగింది ఎలా చెప్పాలో అర్థం కాలేదు.. వాడు ఎలా రియాక్ట్ అవుతాడోనని.. మాంత్రికుడి కోసం ఎదురు చూస్తూ .. నాకు ఛాతీలో నొప్పని నాటకమాడి వాడి ముందు కూలిపోయాను.. ఓ కన్నుతో చూస్తూనే ఉన్నా.. వాడు చేతక్ స్టార్ట్ చెయ్యడం ఆపి.. నా దగ్గరగా వచ్చి..

నీకేం కాదురా ? అన్నాడు. వాడి దగ్గర మనమేమీ దాచలేం.. ఆ కథని మళ్ళీ మళ్ళీ తలచుకొని నిద్ర జోరులో ఉండిపోయిన మాటలతో కదలికని కనిపెట్టి .. కాస్త సర్దిపోయిన రంగుల క్రియని దాటి పైకి చేరుకొంటాం.. మనిషి ఇలా ఎలా బతుకుతాడా ? అన్నట్లు ఉంటాడు..

దేనినీ లెక్క చెయ్యడు.. ఏదైనా వదిలేయగలడు.. ఏ మాటనైనా అలాగే పట్టుకొని ఉండగలడు.. శరీరానికి అవసరమయ్యే అన్నీ అవసరాలని .. జయించి కూడా .. మనకి మామూలుగా కనిపిస్తాడు.. తనకి తెల్సున్నట్లు దేనిని నొక్కి చెప్పి.. ఒప్పించాలనుకోడు.. కానీ మనం ఒప్పుకోకుండా ఉండలేం.. అది మనలోపల ఉన్నదే .. ఇప్పటి వరకు మన స్పృహకి రాలేదంటే.. ఇంత చిన్నది కూడా వీడినించి ఎందుకు తెలుసుకోవాలనే ఉక్రోషం వస్తుంది.. కథ ఎప్పటికీ అక్కడే గుండ్రంగా తిరుగుతుందా ? అనిపిస్తుంది.. అంతకంటే ఎం చెయ్యలేం.. మరో దారి కనిపించదు..

ఇలా సాధ్యమే అని నమ్మాలి .. వాడిని ఎన్నో ఏళ్ళుగా చూసాను కాబట్టి.. వాడు నిజంగానే నిజం. అలా అని అంతా తెలిసిన నిజం కాదు.. అలాని ఒప్పుకోలేకుండానూ ఉండలేం.. కష్టమే .. కానీ వదల లేం.. ఇష్టమే .. కానీ వాడి ముందే బయటపడి చెప్పలేం... ఆ సత్యం లోకి దూకిన అనుమానం ఎప్పుడూ నాదే కాని వాడిది కాదు.. వాడు స్పష్టంగా కనిపించేటంత అస్పష్టం .. అస్పష్టమని ఒప్పుకోవాలనేంత స్పష్టం.. మాటకి మధ్య వినిపించే ఈ శూన్య సంగీత మాల మన ఆత్మలోకి దిగి .. మనం వాడి వశ్యం ఐనట్లుగా ఉంటుంది.

వాడితో నేను కలిసి తిరిగినంత మాత్రాన .. వాడిని నేను ఏ విషయంలోనూ... నియంత్రించలేనని తెలుస్తూనే ఉంది.. ఇప్పుడిప్పుడే.. మనకి తెలిసేప్పటికీ .. వాడి సమయ కక్ష్య మారి చాల దూరం జరిగి పోయి ఉంటాడు.. మళ్ళీ ఇదే వరుస.. ఎప్పటికి వాడు అందక ఆ దూరం లోనే ఉండిపోతాడు.

వాడి కొంచెం.. కొంచెం.. మాట్లాడే వాడు అప్పుడప్పుడు..

కాని.. ఇప్పుడు నాకర్థమౌతూ ఉంది.. వాడి అన్ని మాటలని .. నా సొంత ఆస్తిలా దాచుకోవాలని... దాని నుంచి ఎన్నో పాటలు కట్టుకొని పాడుకోవాలని..

2 గుడి సేవకి..;

గతి అవధిలో నిండు కుండ పగిలినప్పుడు పుట్టిన నదిలా మృత్యువు..స్పృహల నైరాశ్య గండం దాటి.. ఆ పైన కూర్చొండి పోయిన విశ్వాస సమయంలోని పగలా మీదకి దూకి .. సరిపోలని విశ్వ నిద్రలలో దాచి పెట్టిన కళలు తోసుకొని మీద పడి.. ఊపిరాడని గాలి సంపదల కరువు.. ఇప్పుడే ఉన్నాడు.. కాసేపటికి ఏమో అనే అనుమానం కూల్చిన అవహేల మన్నిక .. మృత్యువు.. ఓ ప్రవాహ ముద్రని అతికించిన దేహమితిలో .. హద్దు వరకు లేవదీసిన సమీకరణ..

.. ఈ కాసిన్ని మాటలే నాకు గుర్తొన్నాయి.. ఎన్ని రాత్రుల్లో .. గుక్క తిప్పుకోకుండా వాడు మృత్యువు గురించి మాట్లాడింది..వాడు చెబుతున్నప్పుడు అర్థమౌతున్నట్లే ఉంటుంది.. వాడు వెళ్ళాక అంతా చీకటే కమ్మేసినట్లు భయం ఆవహిస్తుంది.. నిపాయ ద్వంద్వ జాతకి నేరిపించిన మృత్యు సాధనలో వెలుగు పరదా.. ఉండీ రాలుతున్న అపాయ ముద్ర నీకు వేరేగా ఉండిపోదు.. నిన్ను వదిలి పక్కకి జరగదు.. కలవపట్టు సంధి దూరంలో యజ్ఞశిధిలాలు ఎత్తి పోయడం మొదలైంది.. ఎవరో దగ్గరకి రావాలని చూసిన కొత్తగా జరగడానికి ఏదీ లేదు.. రాదూ.. వచ్చిందే ఇంకా నేను అందుకోలేదు..

నిరాయ అంత్రార్ధంలో పడి తలమునకలు శరీర ధునిలో ముసిరే పొగ .. మృత్యువు.

నాకు తెల్సు.. మీరందరూ నేను ఇంకేం చెబుతానని ఎదురు చూస్తున్నారని ... దానికై అల్లాడుతున్నారని..

నాకు వాడంటే కోపం లేదు.. అసూయ లేదు.. నిజానికి వాడే నేను.. నేనే వాడు..

మనలోపల నిద్రాణంగా ఉండే సాయుజ్య స్థితి తట్టి లేపే ఓ దగ్గరవాడు.. నచ్చాడు.. నచ్చుతాడు. కనిపించదు.. వినిపిస్తాడు.. వినిపించాడు ఒకోసారి కనిపిస్తాడంతే.. ఎప్పుడు ఏదనేది .. అదీ ఊహించలేం.. వాడు కోసం చెప్పుకోదు.. మన లోపలికి చేరి మనకి వినిపించని మన మాట వాడు విని చెబుతున్నాడా? అనిపిస్తుంది. ఆ అనుమానాలకు ఎన్నో దశలు.....

ఈ రహస్యం ఇప్పటి వరకు.. మా ఇద్దరకీ .. ఈ సృష్టికి మాత్రమే తెల్సు.. ఇప్పుడిక చెప్పక తప్పదు..

నేను ప్రత్యేకించి మరేదో సాధన చెయ్యక్కరలేదు.... ఆ సందు మలుపు చీకట్లో వాడు నన్ను ఆ చేతక్ మీద ఎక్కించుకొని వెళ్తాడు .. అప్పుడు సమతుల్యత సాధించి పైకి ఎగురుతుంది..

ఇది మీకు ఇలా చెప్పినా .. మీరు కంటితో చూడలేరు.. నా ఈ మాటలు .. మీ మెదడుని చేరిన కాసేపటికే డిలీట్ అయిపోతాయి .. అందుకే ఈ సృష్టి రహస్యం ఇలా చెప్పేస్తున్నా...

మేమిద్దరం ఒకరికొకరం ఏమీ కాము.. ఇద్దరమూ కలిపితే ఒకటి అంతే... కల్లోల సార గ్రహణి

సమయ దీర్ఘన .. పొడుగైన చూపులోని సర్దుడు కానీ ఘటన. ...విశ్వ సంప్రాప్తత

తూర్పు వీధిలో .. అప్పుడే భూమిలోంచి పైకి లేచిన మహా గుడి.. తలకిందులు గురి వెలిగే దీపం.. పొగ పట్టిన సముద్రంలోంచి...నడిచి వస్తూన్న తెల్ల పడవ.. సిగ్గు మడుగులో దాచిన నవ్వు..వాడి కోసమే... అలా ఉంది.. అలానే ఉండిపోతుంది... అలాగే ఉండిపోవాలి కూడా....

నిశ్శేష విపరీత బరువుని కట్టాక .. తేలికతనాల చిద్రభూమి నడక .. సాయుజ్య దేహసారంలోనుడికిన చూపుల అడితిలో కోలాట జ్వరాలు.. అమాంతం విసిరిన శ్వాస నొక్కు.. అది అలాగే ఉంటుంది.

**************************************************

## CHAPTER -4

# సంపారణ- సంహరణ

ఏకాంత మహం .. పూర్ణ శిల్పి.. నేను ఆ కథ లోని కనీస క్షణాన్ని .. దేహ బిళాన్ని...వృత్తాలు ..వృత్తాలు చెమిరిన శ్వాస సానువులపై .. దీర్ఘ నిషాద శకునాలని దాటినా బెంగ .. ఉండుండి ఆవిరై .. చిత్ర కంపనలో ఓరించి పెట్టుకొన్న ప్రయాణ చితిని లాగుకొంటూ.. కల బరువుకి దిగిపోయిన నిద్ర యుగాల రాత్రిని ... కలిపి పెట్టుకొన్న కసినీ .. జనతా బొమ్మలు కూలిన వార్ధ బిగువునీ తాగుతూ ... నిత్య చింతనలోని మహాను ధారాగతి..

చలన మండలంలో చూపు గరిక సర్దిన కన్నుని పోసుకొని.. ఐహిత దేహ రజ్జువుల కదలికనే జార్చి.. సమయాల మోతాదులని మార్చి పెట్టుకొంటూ .. విశ్వ నిర్ఘాంతంలో తీర్చి పెట్టుకొన్న సంహరణ సాగాలని లాగి.. గెరట తిప్పిన శూన్య బిళంలో చితి ముద్దని తినిపించే మంచు దాపుల చేతులు... ఉందీ ఊడిపోయిన దేహ విలాసి నడుము బిగించుకొని .. జోడించిన చీకటిలో రేగిన గాలి నిందలని వదిలిపెట్టి.. విన్నపం నిరువున ఆగిపోతూ సంధి నిమర్జల కూర్చి పెట్టుకొన్న మతి రూపు చాటున దేహం సర్దుకొన్నా .. అక్కడే ఆగక .. నిరాధార కదలికల అణు ముట్టడి మోసిన గుహల్లో .. స్వాధీన గతి ముఖాల దండు.. వెళ్లిపోయామా .. తిరిగి రాలేమని .. హెచ్చరిక..

అదే మొదలైంది.. ఒక సంపారణ విగ్రహంగా ఉన్న దేహ సైగని కదిలించి .. ఆయుజ్య నశ్య గతిని ఏమార్చిన గంధక శిల్పంగా ... చొచ్చుకుపోయే మహా సాధన మిగిల్చిన సంపారణ. నిలువు కుండలు పేర్చిన నది గట్టు .. తూఫాన్లో ఇరుక్కొని .. శరీర ధృవం కప్పుకున్న లోపమ మన్నికలు దాటించి .. కలిసి పెరిగిన దూరంలో .. ఇల్లుని నీళ్లలో ముంచి .. నది పక్కనే నిద్రపోతున్నప్పుడు.. వశీకర ద్వీపంలో నిలువునా కూర్చుకొన్న మోహ రాకడ. ఉండిపోవాలని .. ఒక దీర్ఘ విశ్రమ చుక్కానిని ఊడదీసినా కదలనివ్వని అలుసుతో.. తన కోసమని చెప్పి చేయించుకున్న నివాళి.. ఇంకెవరూ అక్కడ నిలబడ్డారు.. అంతా అదే దీర్ఘ దుఃఖం వదిలిన పొడుగు గంటలతో చేర్చుకొన్న దీపాల నొప్పికి కాపడం పెడతారు.

తోడురాని శబ్ద మూర్ఛనలో కలబడే నిద్ర సాధన.. మధ్యమశాల లోని దేహ నిర్మితి..కూడా ఉండిపోయిన నిద్ర ఖాళీలతో ఊరేగి .. తనలో తానుగా చేసుకొన్నా ఒప్పంద నిరాశలో దుఃఖ కలవర కాపలాలు.. నిషిద్ధ అవహేల దాటిపోయిన శరీర నిర్మిత హద్దుని .. లేవదీసి.. కన్నుని చుట్ట చుట్టి.. సరిచేసి.. ధృవ దీపంలో ఊరబెట్టిన కాళ్ళని మసి చేసి.. నేను లేననే మగ్గింపు జోరుగా జరిగి.. తర్జుమా లేని ఛాయతో నిండుగా మునిగి పోయిన ఆరామయ విశ్వాసి .. తను నాకు ఒకప్పుడు బాగానే తెలుసు .. ఇప్పుడే ఎవరో అన్నట్లు పిలిచినా వెళ్ళిపోతున్నాడు.

విషమితాల ఆది చర్య చుట్టుకొన్న మష్తిష్క చలన నిర్భ్రాంత .. విభో ద్రవఖండిక .. చేరాలని అనుకోము.. ఉన్నామని దిగులుపడం. కదిలించి పెట్టుకొన్న దేహరాతలపై కాదనే సమాధి మూర్ఛనకి హారతిని ఇచ్చి.. దేహం లోపలి పిల్చి మాయమైనప్పుడే .. ఆ ఉనికి వణికించే మాట గింగిరాలు తిరుగుతూ .. చెవిలోకి అర్థమౌతుంది.. మృత్యువని... దీర్ఘ కందకంలో దూకిన చలన బూడిద కౌగిలి నుంచి దూరమై.. అతని ఉండిపోవడాన్ని చెప్పుకొన్న సమయలాశ్యత మోగిన శరీరాల్లో .. ఉండీ లేక .. అన్నం కలిపి పెట్టిన కొండపై టీ ఇంకా మరుగుతూనే ఉంది.. ఎవరూ ఏదీ అనుకోరని .. తన కబురుని చెప్పుకొని .. నిహహిత చెంపలపై మెరిసిన గాలి లుంగలు. నిరంతరమూ మృత్యు మంధన ఛాయతో కూలిపోయే మహా వృక్షపు మట్టి పరిమళం.. ఒకటైన కుర్చీ.. ఇంకా మూడవని మంచం.. ఆరబెట్టిన కుంపటి..

శిథిల మవ్వని ఆయోజ శిఖర అనుసరణ.. ఒక్కడే .. ఒంటరి శూన్యపు కల .. తడబడుతుంది.. మాట తిప్పుకొంటుంది..గంటలు మార్చి పాత చీరని తిప్పి కట్టుకొంటుంది.. నానబెట్టిన బియ్యం ఎసట్లో పోసి స్నానానికి వెళ్లి .. అటు నుంచి రావడం మర్చిపోయి స్మశానంలో నిద్ర లేస్తుంది.. అక్కడ భూమిని తవ్వే మహా మాయ .. తిన్నావా? అని అడిగితే .. సొమ్మసిల్లి కలలోకి తప్పిపోతోంది.. ఎవరో తిట్టి పోస్తున్నారు.. అంత భయమైతే ఎలా? అని..

ఎవరో వేడికి పట్టుకోవాలని .. భూమిని తవ్వి లోపలి వెళ్ళుతున్నారు.. అనుకోనిది అనుకున్నట్లుగా జరిగిందని చెప్పుకొంటూ .. పాటని మోసి కంట్లో ఉండిపోతారు.

తను దీని గురించి మాట్లాడాలని ఎప్పుడూ అనలేదు.. కనీసం నన్ను తనతోపాటు ఉంచుకొంటానని అనలేదు. తెలియకపోయిన దేహ స్వర్గ నిద్రలో కదిలే కలల మన్నుతో చేసిన విగ్రహంలా తను... నా ముందే.. వివక్ష శకాల అంటు పోటు .. స్మరగతి.. తిప్పి తీసుకొని .. ఆ కత్తుల సంచీలో తిప్పుకున్న బొద్దు మంటని తీర్చి ..కథల నీటిపోటుని సరి చేసి.. చిత్ర విశ్వంలో కదిలే శరీర నిర్మిత గాలి మడుగులని దాటించి .. మాటలు .. రుచి లేకుండా ఉండిపోయాయని తనని మళ్ళీ పిలుస్తారు.. అప్పటికే చితి మంట పెరిగి .. అది నల్ల బిళం మొత్తం మంటతో నిండి పోయిందని.. వాన క్షేత్రం ఒరిగి ఈ సమయంలో వెనక్కి తీసుకెళితే .. ప్రళయమేనని .. నేను అరిచాను.. కానీ ఈవరూ వినలేదు.

ఇంకేం మిగిలిందని ? రావడానికి... నువ్వు ఇప్పటి వరకు రాసిందే .. ఎవరికీ అంతగా పట్టలేదు.. ఇంకేం రాసి ఉద్ధరించాలి? ఐనా ఈ సంహరణ .. సృష్టి అనంతంలోంచి .. అనంతం లోకి జరిగే ఓ మహా విన్యాస సమీకరణ .. మధ్యలో నేనెవరిని.. ఆపడానికి .. ఆలోచించదానికి ? ఏదో అర్ధంలెనిది సరి చేసి .. ఇదే సరైనదని చెప్పడానికి.. తూర్పు ఘటం ఎత్తుకొన్నా .. నీరు పట్టుని వదిలేసినా .. కథ తీరని వడపోసినా .. మాట గతి మార్చేసినా... తనకై తను .. తనలోని తను .. తను కాని తను.. తన నుంచి తను.. వంతలు పెట్టుకొన్న నిద్ర గుయ్యారపు దేహనీరంలో సారంగా మునకల ఊపిరి పాగా కాగడాలని వెలిగించి.. పైననే దాక్కొని కదిలి .. స్వాధీన మూర్చనలో కలిసి .. కరిగిపోతుంది. సమయ నిర్జన తాండవంలో ఊగిపోయే దేహ రుజువులు...

రైలు ఆ మహా సముద్రంలో కంటికి దొరకనంత వేగంగా పోతూ.. తన దేహ తాళాన్ని తీసి.. చీకటి చాపలో చుట్టి.. విసిరినా ఛాతీ అడుగులని వడపోసి.. ఉమ్మడి కలకలం నింపిన శ్వాస భూమి ఏడుస్తూ .. ఇక్కడే ఆవరించి పెట్టుకున్న ద్రవశిల ఊపులని సరిచేసి .. కదిలే నిద్ర రుజువుని చెంపలపై రుద్ది ... తడిచిన పేజీలు..లొంగిపోయిన ఊపిరి .. చీపురుతో తుడిచిన కన్ను.. బ్రెష్ చేసిన నాటకాల వేదిక .. నల్ల తెరల వెనక నిర్యాణ ముఖాల తీరుని సరిపెట్టుకొని.. సఫల శిఖరపు ముట్టడిలో పేరుకున్న తెల్ల గొడుగుల కొండ ఆరిపోయి .. తనకి తానే నవ్వుకొంది.. కిందపై దొల్లి పెద్దగా అరిచి .. చీకటిలోకి కలిసి ఏడ్చింది.ఇది.. విశ్వ ఊజ్వర సన్నాహాల్లో కదిలే నిర్మిత ముఖాల దండింపుని మరిగించి .. కరిగించే శైశవ రాష్టత.. కంట్లోనే పెట్టుకు తిరుగుతారు.. మనం ఎదురుపడ్డా చదవలేం..

**ఇనుప తలుపులు..వెనక కొట్టిన ఛాయలు ... మొండి గది తమకాలు..**

మృత్యువు ఓ రాజీయతకి ఒప్పుకొని వివశ ధ్వని చిగుళ్ళు పగలగొట్టి బయటపడిన శూన్య కందకంలో పడి రాలి .. బిగించిన పూనకంతో తిరిగి .. చావులు హెూరుపెట్టె మరణదీపం మోగే గతంని ఊపిన ఇనుపతలుపులు ఓడిపోయాక.. ఇదే కథని మాలి తిప్పి రాసే ముఖాలతో తన్నుకులాడి.. అక్కడే మిగిలి ఉన్న కలవాడై కురిసే తెల్ల గొంతు.. కానది .. నువ్వు నేర్చుకొన్న భాష కాదు.. నువ్వు ఇప్పటి వరకు కట్టిన బట్ట కాదు.. గాలి కాదు.. నీరు కాదు.. రుచి కాదు.. స్నానం తర్వాత నీ నిద్ర కాదు... వెనక కొట్టిన ఛాయలతో మిగిలిన మొండి తమకాలు..

రాత్రి ప్రయాణం నల్లని బిళం లోకంటా చేసి .. నిద్ర గుహల నుంచి బయటపడే శరీర ముద్దల కంటి శోష.. వాడే సృజన కారుడు.. ద్వ్యామ నిర్మాణుడు ... గాధా పేటిక ... అనంతగిరి అభయాంతంలో చెలరేగే .. సాధారణ వెకిలిని తుడిచి..కౌగలించుకొన్న సమయ మూర్చనలోని కంటి తాళాన్ని బిగించి.. తాళంచెవిని విసిరేసిన కథా ఆనవాహి.. ఆర్చిన చీకటిలో వాన... గతనుత గాంధర ఊపుతో తొందర పడక .. పడీ .. మాట కలిపినా ఉండిపోని గ్రహణ శాపిత వరద ముంచిపోయాక .. కొంచెం కూడా గిలిగించి పెట్టుకోని మొండి గది తమకాలు .. కదిలిన దేహ జీర్ణ భావిలో మునిగిన దుప్పటి శరీర ఛాయల్ని వెలిగించి.. దులిపేసిన రంగు ముద్దలా ఆవరించిన కన్నుని పిసికి .. అక్కడే ఆగిపోయిన ఇంకా గుర్తుకు రాలేదంటారు.. సర్దిన దూరంలో ఒరగా ఉంచిన సతీప రాశుల నీలి ముద్దని తిరగబెట్టి.. కలలో ఊయించిన నిద్ర సగపు ఒరిమిని అరగదీసి.. కన్నుకి నిశ్శేస సంధి వెన్నుని .. పాదు చేసి.. వలయధృవంలో పాడుబెట్టిన గుడి ... కూలగొట్టి.. దేహం బయట పడిందని .. ఇనుపతలుపులతో బిగించిన గదిలో దాచి పెడతారు.

చరణ ఖండపు ఒదార్పు మునకల దాపుల్లో ఎంత బలమైన ఇనుప తలుపులు బిగించుకొన్న .. ఒక సరిలేని జ్ఞాన ఊహ చనిపోక .. దోసిలి పట్టిన ఊసులని వేలాడదీసి.. ఆ మూల ముద్రాలని మార్చి.. చీకటి పేటికలోకి

జరిగాక .. తదనంతర కీడుని అరగదీసి.. కథా నిద్రని పట్టి లాగిన మొండి గది.. అక్కడే నిర్జించిన గాలి.. వెనక్కి తిరిగి రాణి కబురు.. నిలబడి పోయాం .. మాట సాయం లేని కదలికనే ఒడిసిపట్టి వాళ్ళు దూరం జరిగి .. కొత్త నిద్రలోకి .. వాలిన శరీరాన్ని మోసుకు వెళ్ళిపోతారు.. బూజు పట్టిన ఇల్లు.. కన్ను చుట్టిన డబ్బాలో ఇంకా మిగిలిన బియ్యం..ఫ్రిడ్జిలో ఐస్ క్రీం..

కళ్ళలో అలజర వర్ష రేయం.. విస్పున్న రీతుల నీలి జార.. సమాగతం.. అవిన్నత .. సచ్చిన్న చేతి రాతలో మెలిక .. ఊరిపోయిన మందుల సంచీ.. ఇంకా దుప్పటిలోనే ఉన్న మెస్సేజ్ లు... ఆన్ లోనే ఉన్న AC .. నిలకడ మహా మోడుని తవ్వి .. విసిరాలని చూసాక .. ఎవరో కాళ్లపై పడి మరీ అడిగి.. వాళ్ళతో తీసుకు వెళ్ళిపోతారు. వెనక కొట్టిన .. కలబడి కలవరించామని యేసుని తిప్పుకొని .. శరీర గతి మంటని చేరదీసినా వదలని పట్టుతో .. సమయ మర సన్నని చప్పుడుతో తిరిగినప్పుడు ... సాధ్య భూమి ఓంపుని సర్ది.. దేహం మొత్తం ఊరేగి వెళ్ళిపోయినా నాటకాల వెనక తన తీర్మాన రాశుల కుర్చీలు విరిగాయని కోప్పడుతూ.. దీపాన్ని మూటగట్టి నదిలోకి విసరాగానే.. తను వెళ్తున్న పడవ అంటుకుపోతుంది..

శ్వాస నిర్జన గడ్డకట్టి చలనదాయక రొమ్ముల్లో గట్టి ముడి.. కెరటాలతో కలిసి చెలరేగుతూ .. మరో మహా యజ్ఞకి సంధి పిలుపుని ఏడుస్తూ ఆమెని నిద్ర లేపి .. ఒక్కసారిగా దూకి.. నీటి అడుగు సమాధిలో కాగడా ముట్టించి.. నీకు నేను గొడుగుపట్టి పీల్చుకొంటాను.. ఆ కొంచెం వదలలేవా? అని.. సృష్టి ప్రశ్నని ఎంతమాత్రం ఒప్పుకోదని ఎవరో అరుస్తారు. ఆ కాస్త కబురు ఎవరి దగ్గర ఆగిపోయింది..నాల్కలు పడ్డ ఆ దీపపు నూనె ఎవరి ఇంట్లోని దుప్పటి కాల్చుతుంది.. విసుగు లేని ఆ రాగం ఎవరి మృత్యు చావడిలో చాప పరుచుకొని ఎదురు చూస్తుంది.

కథ పొట్టిగా అయిపోయింది..రంగు తెలియకుండా ఉంది.. దేహం చల్లారి మాటలో నిండిపోయింది.. రొప్పు చతికిలబడి కసి రేపిన నడక రీతి మగ్గించి .. తెల్లారిన మాంస ధూపాలని కడిగి .. సంతః కరణలో దాటించిన చీరలతో చాటు కట్టుకొని నిద్ర పోతానంది.. అనంతం నుంచి.. ఆమె నిద్ర పోనివ్వొద్దు.. అదొక మహా అనర్థమై .. నాశనమై .. భూమి మిగలదని.. మట్టి ఒత్తులా కలిసిపోయిన నదిలోనే దేహ చితి వదిలిన ఆఖరి మాట దొరకని లేదు. .. దూది మంటలు .. సేఖలలోరా మునకలు తీరుని కలిపి చెప్పి పెట్టుకోని దూకుతారు.

నాకేం చెప్పాలో అర్థం కాలేదు.. నేను చెప్పాలని ఆమె దగ్గరకి వెళ్తే .. నా నోటినుంచి మాట బయటకు రాలేదు.. నేనొక శిల్పం చెక్కుతూ .. అది ఎంత పెద్ద శిల్పమంటే యుగాల సమయం పట్టిన పూర్తికానంత .. ఆ శిల్పం కోసం నేను చెప్పేదంతా వింటూ ఆమె ఆ శిల్పంలో నా పనితనం చూసి మెచ్చుకొంటూ అలానే ఉండిపోయింది.. ఆ వివర గోళం లో దేహం దొరకలేదని నిందని వేసి .. అటు తిరిగి సైగలు చేసుకొని .. తప్పుకొన్న ఝాము తేదీల్ని తిప్పుకొని దూరంలో ఆగిపోతారు. ఆటుపోయి ఇటొచ్చిన తల కొండ నరికిన తీరిక లేదని .. సరిపోని పాటని సీసాలోకి పట్టి .. శ్వాస రసంతో కలిపి.. గిలకొట్టి.. కొంచెం నాలికతో రుచి చూసి..ఆనక గట గటా తాగాక ఏడ్చి .. తప్పి పోయిన దర్శన నిమ్న తలంలో జరిపిన దేహ రీతులని కాపలా కాస్తూ .. ఇంకిపోయిన నడకలో తనకి తెలియని తీర్థ స్థలాల వెదుకులాట. మలుపులో మిగిలి పోయిన నిద్ర ముడుపుల కలతో రంగు రాజీలత

ఇనుప ఛాయల మంటని ఉదక ముందే శ్వాస రీతిని .. పుట్టు గందరింపులని ... అపూయా మర్దన కూడికలని.. మృత వివర్ణ సంతోప చాపాన్ని ... ముట్టడించి .. సరి చేసిన పాటల మధ్య దేహం ఊరుతూ .. సర్దుకొన్నా వదలని పూనకాలు. మొండి గది మొలచిన హద్దుల్ని తొడిగి .. రొమ్ము గుర్తులని మార్చి పెట్టుకొన్న నడకని .. తురిమి పెట్టి .. అటు మూల గదిలో నల్ల విగ్రహాల కొలువు తీర్చి పెట్టుకొంది. చెప్పుకొంటూ పోతే ఇదంతా విలోమ దేహ స్టంత్రి.. కలలో విడిపోయి.. కథలోకి జోడించిన మాటలు.. ఊపులు.. ఊసులు.. ఊరటలు.. ఊయనాలు.. ఊంచితాలు.. దాటిపోయినా వదలని నెట్టుడు .. కథ ఇనుప తలుపుల వెనక ఎంత గారడీ చేసినా .. ఏమాత్రమూ ఉండిపోని అనుమానాలతో జరిపించుకొన్న విస్వజతి నిందని పండగకి చుట్టి భయపెడుతుంది.. మట్టి ఒత్తులా కలిసిపోయిన నదిలోనే దేహ చితి వదిలిన ఆఖరి మాట దొరకనే లేదు.

పాత్రలు ;

9 సమయ సేకరుడు 11 తాగిన వీధుల మాంత్రికుడు 3త్రిపుర ముడుల మో...

7 నల్ల ఉత్తరం; బెంగళూర్ బ్రహ్మ ; గుడిసేవకి

బెంగళూర్ బ్రహ్మ ; ఎప్పుడూ ... అర్ధరాత్రులు అనామకంగా అలా చేతక్ మీద వాడితో తిరిగే నాకు వాటినుంచి విన్న మరోకమాట .. నేను ఆశ్చర్య పోయేలా మనమొక సెమినార్కి వెళ్ళాలి అన్నాడు.... అదే మొదటిసారి వాడు ఒక సెమినార్కి వెళ్ళాలనడం. ఇదే చేతక్ మీదా ? అందులో ఇంకా చాలా విషయాలు ఉన్నాయి.. ఒకటి బండి కోసం.. మరొకటి..... వాడి ఒంటి మీద ఉన్న డ్రెస్.. వాడి లోపల ఉంచి ఒక వెలుగు నాకే కనిపిస్తుందా? ఇంకెవరికైనానా ? అదీ నాకు అనుమానమే... కానీ ఈ సెమినార్ వల్ల అది నాకు తెల్సే అవకాశముంది.. వాడు నాకు చెప్పేది.. బయట చెప్పేది .. ఒకటో .. కాదో తెలియడం..

చేతక్ చేరుకొంది.. తెల్లవారుఝామునే.. అక్కడే ఎదురు నదిలోనే స్నానం చేసాం.. ఓ పడవలో బట్టలు మార్చుకొని ... లోపలి వెళ్లాం.. ఇంకా తలుపులైన తీసి లేవు. వాడు ఎంతో తెల్సిన వాడిలా నన్ను మూడో ఫ్లోర్ లోకి తీసుకెళ్లి .. ఆ తలుపుల ముందు నిలబడగానే .. తలుపులు వాటంతటవే తెరుచుకున్నాయి.. ఇద్దరం లోపలికి వెళ్లాం..నేను చూస్తూండగానే ..చిక్కని చీకటి హాల్లో .. ఒకరికొకరం కనిపించడమే లేదు . వెలుగులీనుతూ .. ఓ గాజు గోళం.. వాడు నా చేతిని మెత్తగా నొక్కి .. నాలో ఓ చిత్రమైన అలసత .. అనిర్వచనీయత ... కళ్ళు మూతలు పడ్డాయి .. కొన్ని సెకన్లు అంతే.. మళ్ళీ నేను కళ్ళు తెరిచి... ఊపిరిని బలంగా తాగి.. కళ్ళని ఇంతచేసుకొని... మళ్ళీ నిదానించి చూసే సరికి ..వాడు ఆ గాజు గోళంలోకి వెళ్లడం కనిపించి .. నేను ఏదో అనబోయేలోపు ...వాడేదో మెట్లెక్కి లోపలి వెళ్తున్నట్లు.. ముందు తల .. ఆ తర్వాత ఛాతీ .. పొట్ట .. ఆ తర్వాత కాళ్ళు మాయమైన లోపల పూర్తిగా కనిపించకుండా మాయమయ్యాడు .. నేను కంగారుగా దగ్గరికి వెళ్లేసరికి.. లోపలి గోళపు పై అంచు నుంచి .. పాల ధార కురుస్తూ ఉంది.. వాడు ఒక తెల్లని పారదర్శక( స్పటిక ) శిల్పంలా ఆ పాలల్లో తడుస్తూ కనిపించాడు. అదీ ఓ నగ్న శిలలా .. నేనలా చూస్తూ ఉండిపోయాను.. మళ్ళీ నా కళ్ళు మూసుకుపోయి .. నేను తెరిచేసరికి సెమినార్లో ఉన్నాను.. వాడు నా పక్కన ఎక్కడో వెనక వరుసలో.. ఇద్దరం ఉన్నాం..

సెమినార్ సుమారు ఓ గంట గడిచినా .. వాళ్ళేదో చెబుతున్నారు.. నాకు కొంచెం అర్థం అవుతున్నట్లుగా కూడా లేదు.. నేను బయట ఉంటా .. సిగరెట్ కాల్చుకోవాలని వాడికి చెప్పి ఓ మూల స్మోక్ జోన్లో సిగరెట్ వెలిగించి ,.. ఇంకా కాల్చడం ముగియక ముందే ... వాడి గొంతు మైక్ లోంచి గంభీరంగా వినిపిస్తూ ఉంది.. వాడిదేనా అనుకొని .. అంతలోనే వాడిదేగా ? అని .. నేను పరుగున లోపలికి వెళ్లాను.. వాడి పక్కన గుడిసేవకి నిలబడి ఉంది.. అందరూ మంత్రముగ్ధులై వింటున్నారు.. ఈ విశ్వం ఒక అనూహ్య కణ విస్పోటంలోంచి ... పుట్టి.. నిరంతరమూ తనని తాను కాపాడుకొనే ప్రక్రియలో ... ఓ వృత్త చర్యల సంకెలలా తిరుగుతూ రూపాంతరం చెందుతూ .. మనకొక సాయుజ్య స్థితిని చేరుకునే ఓ యుద్ధ క్షేత్రాన్ని మన ముందు ఉంచుతుంది. ఇందంతా .. హింస .. అనుమానం.. ప్రశ్న.. సాధికారికత పట్ల ఓటమి ఇచ్చే .. ఓ అనూహ్య సృష్టి.. అది మనలని పూర్తిగా సంలీనం అవ్వడానికీ .. ఏ ప్రయాస లేకుండా చేరిపోవడాన్ని ఒప్పుకోదు.. అందుకే మనకీ ఆందోళన ... ఆదుర్దా.. ఓ స్పష్టత లేని భయమూ.. దీనిని మనలోనూ ఉంచుకుంటూనే మన ప్రయాణం సాగాలి.. అందుకే .. మీలో ఎవరూ .. ఆందోళనలని వ్యక్తిగతంగా తీసుకోవద్దు..ఇది సృష్టి క్రమంలో ఓ సాధారణ విషయం.. దానిలోంచి .. దాని నుంచి అతీతంగా నడుద్దాం...

7 నల్ల ఉత్తరం;

సమభద్ర కళ్ళలో .. ఆ నల్ల గుడ్డు వెనక ఉండే చీకట్లో.. కేవలం చీకటి కాదు.. ఆ చీకటి వెనక కనిపించని ఓ మహా ప్రపంచం .. వేల ఆశ్చర్యాలు ఉన్నాయి.. అవి అందరికీ అన్ని వేళల స్పష్టమయ్యేవి..కంటికి కనిపించేవి కావు.. విశ్వనిర్మాణంలో ... దానికి సమాంతంరంగా చీకటీ ఏర్పడింది.. సృష్టిలో మనం చూస్తున్నదానిలో ఎంత మాయ ఉందో.. మనం చూడని దానిలోనూ అంతే మాయ ఉంది.. మనకి మనం స్పష్టం కావాలనే .. ఈ యుగాల నమ్మకాన్ని వదిలేసి .. లోపలి పొగలిగితేనే .. అది మన స్పృహకి కొంత మాత్రమైనా వస్తుంది.. అది ఉంది.. అది ఎప్పటికీ ఉంది.. కానీ మనం చూడగలిగే విషయానికి అతీతంగా ఉంది.. అదీ సత్యమై ఉంది.. సత్యంగానే ఉంది .. ఉంటుంది.. నమ్మకం మనకి సంబంధించిన బలహీనత .. కానీ అది ఉంది.. ఎప్పటికీ ఉంటుంది.. పంచుకోలేని అనేక అభయ ముఖాలతో తిరిగి .. అలిసిన విశ్వ

రక్షలో ఒదిగిన నిద్ర మొత్తం తుడిచి.. కథకి దొరకని నిద్ర తీర్మానాలని కుదిపి .. చలన నిద్రలో ఉండిపోయిన కూర్పులని దాటి .. అక్కడికి చేరుకున్నాక .. నా మాట నాకు స్పష్టమైంది.

వీడు వాటికి అతీతుడు.. నిజం .. వాడా క్షణాల్లో నిజంగానే చనిపోయాడు.. వాడి ఆత్మ ఓ మహా ప్రయాణాన్ని మొదలు పెట్టడానికి సిద్ధమౌతున్న చివరి క్షణంలో ... గుడిసేవకి గొంతు .. వాడిని ఆ మహా శూన్యం నుంచి .. ఈడ్చుకొచ్చి కిందపడేసింది.. ఓ సంపూర్ణ సృష్టి దగ దగ మండుతూ ...ఆ నిర్జీవ శిల్పంలోకి ప్రాణం తిరిగి చేరుకొని ఆమె పిలుపుకి స్పందించింది.

3త్రిపుర ముడుల మో...;

( అతని లోపల ... )

(భార మిళన ఆరాగా నిలదీసిన సృష్టి నాడి .. కొలిచిపోయిన చీకటి తలపోతల నిర్యాణ మంత్రత .. పోగొట్టుకొన్న నేను .. నా లోపలి నిద్ర గొడుగు విప్పుకొన్న కలపరిధి .. వెలుగులీనే ముట్టడి.. దేహ కథ ముక్కలైన జోడింపుల కోపం.. తను ఉన్నాడు.. తానే ఉన్నాడు..

మృత్యువు మరింత సమాధానం లేని ప్రశ్న. దుఃఖం జోడించని నిద్ర ధారల స్వరం.. నిలదొక్కుకోని నిష్పల రాత్రంలో ఓలలాడుతూ ... ఆలోచన .. దానికంటూ ఓ గట్టూ లేదు.. మరో తెలియని నిద్ర చాపాల ముద్దగానూ కంట్లో నిలవదు. తెలియకుండానే కల్పుకొంటాం.. తెలిసే విడిపోతాం.. కథని నేను రెండు వైపులా పట్టుకొని .. ఆ పైనుంచే తప్పుకుపోతాను.. ఇంతకంటే .. దీనిని అణచడానికి మరో దారి లేదు..)

మాటలు ;

అది బెంగళూరు బ్రహ్మ కంటి ముందు.. జరిగిన ఓ మ్యాజికల్ మంత్రజాలం.. నేను మొఘల్సారై స్టేషన్ వెయిటింగ్ రూంలో ఒక అద్దాన్ని .. అక్కడున్న డార్క్ స్టోర్ రూంలో దాచాను..అదొక పుటాకార దర్పణ మాయ .. బెంగళూరు బ్రహ్మ కళ్ళ ముందు ఏర్పడి అంతలోనే ( కేవలం కొన్ని సెకన్లు) మాయమవుతుంది.. మీరు వెళ్లి వెదకండి.. ఆ అద్దం ..సెమినార్ మూడో ఫ్లోర్లో ఎక్కడో ఓ చోట దొరకవచ్చు..

కానీ .. ఆ టైమింగ్ .. అది ఇక్కడకి .. ఆ నిమిషంలోనే అమరడం.. భయాన్ని దాటిన సత్యం నిరంతరమూ మన ముందు తిరగడం.. ఇది కూడా ఒక మోస క్రియ మాత్రమే .. కానీ దీనికి నిమిత్తం వాడు మాత్రం కాదు.. వాడు తనకి తెల్సిందేదో చేసుకుపోతున్నాడు. వాడి వెనక వెళ్తున్నంత మాత్రాన .. వాడి ప్రయాణం మన ప్రయాణం ,, ఒకటని కాదు.. అలా అనుకున్నప్పుడే మనమీ మాయాజాలంలో ఇరుక్కు పోతాం.

11 తాగిన వీధుల మాంత్రికుడు;

అతని అందరి వేపు కోపంగా చూసాడు.. మీరీ రీజనింగ్ లో పడికొట్టుకోవడం వల్లే ... అసలు ఆనందం ఎప్పటికీ మిమ్మల్ని చేరదు.. అది నిజంగానే అలా జరిగింది.. సృష్టి మాయాజాలం ముందు.. మన శక్తి సామర్థ్యాలూ చాలా చిన్నవి .. ఆ అనూహ్యతని కొంచెం మనం మన భావనలకి అతీతంగా చూడగలగాలి. మన పుట్టుకల.. నమ్మకాల .. బూజుని వదిలించుకోకుండా దీనిని మీరు ఎన్నటికీ ఒప్పుకోలేరు..

మీకు కనిపిస్తున్న మాంత్రికత.. నా స్పృహకి అందదు.. నాకు కేవలం ఇదంతా ఓ సాధారణ చర్య మాత్రమే .. అది నా లోపల ఎప్పటికీ అలాగే ఉంటుంది.. మీరు దానికి ఆశ్చర్యపోతున్నప్పుడు .. నేను .. నా సహాయకుడితో అది ఎలా మీరు చూస్తున్నారో తెలుసు కొంటాను.. నిశ్చలనలోనే .. నా సర్వ మాయలు కప్పిన సత్యముంది .. కానీ అది మీకు అవసరం లేదు.. కానీ నాకు ఆ వివిరణతోనే పని.. ఆ స్పష్టత లోనే నేను.. కథలకి కథగా చుట్టుకొని తన కథని నాలో .. ఏదోకటి చేసుకోమని ఉంచి పోయాడు.. అది నీకు తెలిసినట్లుగా ఉండదు.. కానీ నేను కాలిపోతాను.. లోపలి నాకు నికార్సైన అర్థం ఇమ్మని చెప్పుకొని ..ఏ మాంత్రిక ఆత్మని చంపుకొంటాను.. నీలా నేను నీతో దూరం జరగలేదు... మాట పరుచుకొని తలదించుకోలేదు.. నా కళ్ళలో అంతా స్పష్టమే...

అందుకే నన్ను నేను మీరు పిలిచే పేరుతో పిల్చుకోను.. నాకు నేను మీలాంటివాడిని.. కానీ నా స్పృహకి కూడా అందని చీకటి శక్తులేవో దీనిని నాలోపల చేసుకొంటూ వెళ్లిపోతాయి. ఇవి ఆమెగా ఉన్నాయని .. కొందరు

నాపై ఆశపడతారు.. కానీ సృష్టి ప్రసరించే మాయ ... నా స్పృహకి సామాన్యం అవ్వడం వల్ల నేను ఎం పోగొట్టుకొంటున్నానో నాకు తెల్సు. కానీ ఈ పనికి నన్ను ఎన్నుకొన్న సృష్టిపట్ల .. నాకు అంతే కృతజ్ఞత ఉంది

గుడిసేవకి ;

అదోలా నవ్వింది.. అవును వాడంతే ... వాడిని నేను రోజూ చూస్తూ ఉంటాను.. వాడికి నిజంగా ఏదైనా అర్హత ఉందో లేదో నాకు తెలియదు.. వాడికి అలాంటి అనుగ్రహాలు ... చిత్రమైన అనుభవాలు ఎదురయ్యే రేఖలతోనే పుట్టాడు. ఇందులో వాడు ప్రతేయ్కయించి సాధించి చచ్చేదేం లేదు.. నేనీ వాడి ముఖం మీద చెప్పిన .. వాడు చల్లగా నవ్వి... తల ఊపి .. మాట కూడా మాట్లాడకుండా వెళ్ళిపోతాడు..

వాడు కేవలం ఓ అనామకంగా తిరిగే బికారీ .. అంతకు మించి ఇంకేం కాదు.. అంతకంటే వాడిలో ఇంకేం ఉండడానికి అవకాశం లేదు.. ఎందుకంటే .. వాడి లోపలంతా నిండి ఉంది నేనేనని నాకు తెల్సు.. నేను దానిని స్పష్టంగా చూడగలను..

వాడేదో మాట్లాడాలనుకొన్నాడు.. నేను పక్కన లేకపోతే .. వాడెప్పుడూ ఈ సమూహాల్లో తిరిగినవాడు కాదు.. మాట పెగలదు.. అందుకే .. అలా .. వాడికి తోడుగా .. కానీ వాడి ఆలోచనలకి కాదు.

వాడు ఎటు పోయి ఇటొచ్చాడని మీరు చెబుతారో .. అదంతా ఎలా నమ్మాలో నాకు తెలియదు.. వాడు నా ముందే ఎప్పుడూ ఉన్నట్లు ఉంటాడు.. నేను వండిందే తింటాడు.. నాతో కలిసి నడుస్తాడు.. నే చెప్పిందల్లా చేస్తాడు.. నన్ను నమ్మండి.. నాకు ఏమి తెల్సో వాడి గురించి అంత మాత్రమే వాడు.. స్పృహల మరకని కడిగిన మహా మన్త్ర స్వరంలోని చీకటి కాటేసినప్పుడు .. గుక్కపట్టి ఏడవడం నాకు ఇంకా గుర్తే.. వాడు నేను పక్కనలేనిదే .. చీకటిలోకి ఒక్కడుగు కూడా వేయలేడు ... ఇది సత్యం కంటే బలమైన నా సత్య శాసనం వాడికి.. వాడి లోపల శక్తులకు.. రండి.. నాకు దగ్గరగ్గా రండి.. వాడు మీకు అంతే కనిపిస్తాడు.

9 సమయ సేకరుడు ; అంతః స్తిరాలయ .. జ్ఞానగమ్యనలోని వ్యతిరేక నిద్ర మూర్తులు ఏడ్చినా కలవరం .. ఇది ఉంది .. ఇలాగే ఉంది.. పొగరు కూల్చిపోయిన నిద్ర దర్శనాల ముద్దని కడిగి.. విస్ఫుర మంధన..

ఒక మాట .. రెండు మృత్యు కారణాలు.. మూడు స్థితులేని కోపగది .. వినయాసా చలనంలో.. చేరాక గుర్తు పట్టడానికి లేని కంగారు.. తనలో తాను.. తనకి గుర్తు లేని తాను.. తన గడపలో తను.. తన లీలలో తను.. మొదలైనప్పుడే .. దీర్ఘ విభజన లేని సంకల్ప ముగింపుని దాటి.. కోసి పెట్టుకొన్న స్పర్ధ రేఖల నిలువు రాతలో .. కనబడని చక్ర స్థలంలో .. పూనిక లేని విశ్వ సంధితో వదులైన కారణాలు ఊడిపోయి.. పైకీ .. కిందికీ కానీ వేర్పాటు నిద్రల మధ్య కలలని దాటిస్తూ ..

చలన భయం మోసుకొన్న విపరీత గంటల్లో చాలించి కదులుతూ .. పోగుట్టుకొని ఏడుస్తున్న .. స్పృహలాసల కూర్పు.. పెద్ద హోరులా గందరగోళం.. ఉండిపోయాం..

ఇదంతా నా భ్రమణ మాయని మీరు మర్చిపోవద్దు.. ఇది పైకీ .. కిందికీ మారి.. స్పష్టం కానీ అయోమయంలో కొట్టుకొని .. సంధి చేయని విపరీతంలో ఊగి.. సర్వమూ పడి లేచిన విస్వర గ్రహణ నిద్రగా .. మీ లోపల ఒకే సమయం లో మూడు సమయాలని నింపుతున్నాని మీకు తెలుసా?

ఒకటి మీ భౌతిక వాస్తవానికి అందేది. అంటే మీ కొలతలకు సంబంధించినది .. మరొకటి .. మీ కలలకి.. ఊహలకి చెందింది .. మూడవది .. వీటికి సమాంతరంగా చీకట్లో నడిచేది..

మీరంతా ... నేను గీసిన వృత్త చలన బంధితులైతే .. నేను మరో చలన మహత్తర శక్తికి బంధించబడి ఉన్నాను.

**పారదర్శక దీర్ఘ దేహం.. హొటల్ లో సెమినార్.. .. మాంత్రికుడితో వెళ్లిపోవడం,. బ్రహ్మకి అతని టీవీ స్క్రీన్ పై రాబోతాయని చెప్పడం .. ఇంటి భావిలో దొరికిన కొన్ని వాయిస్ రికార్డ్స్.. కానీ వాటిని చేతక్ కి కనెక్ట్ చేస్తేనే వినిపిస్తాయనడం.. కానీ కొన్ని రోజులు కనిపించక పోవడం..**

**మృత్యు పాటని రికార్డు చేసిన కాటికాపరి .. తన దగ్గరకి ఎలా వస్తుందో చెప్పి .. తాను కాలిపోతాడు.**

**నివాళి సభలో బ్రహ్మ మాట్లాడటం .. గుడి సేవకి గొంతు అతనిలోంచి వినిపించడం.. కానీ కేవలం శబ్దాలుగా .. మాటలుగా మారడానికే ఏం చెయ్యాలో తెలుసుకోవడం..**

**నల్ల బిళంలో .. అతనెప్పటికీ అందుకోలేని సంగీతం వైణికుడు వినేలా వాడు చెయ్యడం.. దాని తర్జుమాని చెయ్యడానికి బ్రహ్మ అతనిని .. ఓ పాడుబడ్డ ఇంటికి చేతక్ పై తీసుకెళ్లడం**

**నల్ల ఉత్తరం .. అతని ఆఖరి మాటలని .. ఇంటిలోని చీకటిని పిండి తెస్తానని బయలు దేరడం..**

**దీనినంతటినీ కథ చేస్తానని .. త్రిపుర ముడుల మో .. చెప్పి .. కనిపించకుండా పోవడం.. అతనిని వెదకడం.**

7.పగటి గర్భం... రెండోసారి రెప్ప నూగు.. గతి గదుల నిరూణ

విశ్వగతిలోకి సంధి కుదుర్చుకున్న స్త్రీ పిలిచాక ..ఒక్కాస్త నిరూణ గతి  తవ్వకం లో బిగించిన విశ్వ కీడుని దుళ్లగొట్టి.. చలన నిశిని మోసే ధ్వని ఖండవంలో ఊరేగే స్మరిత కలకాలపు నిద్రనే దాటి అటు .. ఇటుగా ఊగిపోయిన గొంతుక.. తలనీళ్ళు .. విడువని నిద్ర దేహంలో మరణించే .. పునరేవ విన్యాస కక్ష్యలో తనని తానుగా మాత్రమే చూసుకోగల పరిక్రమ ... సంతః చేతనా మతిని అరగదీసి నడకలు.. ఎగిరిపోవడాలు.. ఊసుమోతలు.. పాత లెక్కలు..

ఆ అంతా కలిపితే నేను.. ఒప్పించి పెట్టుకొన్న దేహ ధుని మోయించిన కాస్త దర్శనలోనూ నిల్చిపోక విదిలించుకొన్న జాతి వాహిమ మునకల చిద్ధ గొంతు.. విసిరినా తెరిగి చేరే దేహ కనుపూత .. రెండో సారి రెప్ప నూగు.. చీకటి సానుద్రవ మొండిగోడలని చేర్చి పెట్టి.. కదిలే దేహ రేణుల పులయక తీర్థాలపై .. ఒరిగిన ముడితెంపుల పొడిని కలిపినా వదలని పగటి గర్భం.. ఊలరాత్రం మొత్తంలో ఊడ్చి పోయిన జీర్ణ తలపానులు కలిపి తినిపించిన అర్ధ దీపంలో .. కనపడని నీటి గతి పైకి తేల్చి.. వదిలించి.. అద్దుకొని.. రెండోసారి రెప్ప నూగు.. చలనకీల అంటిపెట్టుకొన్న వర్ణ చూపుతో.. కలబడి.. కలబడని.. చేతనా నిగుంపుల మన్నికని తుడిచి .. అలవాటుగా ఊతకోతల తలపిడపల ఆరనేత.. జుట్టు జ్వరాన్ని ఆరబెట్టి కెరటాలకి చేర్చి ఈదుకొంటారు.. గతి గదుల నిరూణతో చుట్టుకొన్న అలవాటు ముఖాల ఎద్దడి..

కలిపి చూసాం .. చిదిగి ఓడాం.. కుట్టుకుని వేసుకొన్నాం.. వండి వడ్డించాము.. రంగులు సానబెట్టిన గతి గదుల నిరూణ .. సృష్టి ఏకాంతానికి పుట్టిన శిశు విగ్రహం.. పూర్ణ  ఎద .. ఏడు రంగుల పాప.. పగటి గర్భం.. ఎక్కడ ఏదీ ఆగిపోదని చెప్పుకొని .. కాళ్ళు కడుక్కొని .. నీరు విసురుకొని.. గోడ తెంపుకొని.. గొంతు కట్టుకొని .. మాటతో జారని మోసి వెళ్ళిపోతారు.. పాడాను నవ్వు.. గార చూపు.. వదులు గొంతు.. నీరు కారే దోసిలి.. పొగ

గొట్టం దిగబడ్డ ఛాతీ.. అపార్ధ హేయంలో తడబడే కన్నుని వడపోసి చల్లార్చిన నూగు తలుపుల పుప్పొడి అంటిన జ్వర మంధన ... కదలికనే దాచిన సీసాలో ఈదుకొంటూ పడవ చేరిన పుట్టు రేవులు.. తెగించి నిద్ర రొమ్మని చిదిమి.. వంట చేసాక .. తనలోపలి తనతో జార పట్టిన బట్టని పులిమి.. ఏం లేకుండా అల్లుని ఆరబెట్టుకొన్నాక..గాలివాటపు కొండ పందిరిని సగంలోకి కూల్చి.. విశ్వ మైందున పూరకాల చెల్లుబాటుని చూసి.. ఇల్లు మార్చుకొంటారు.

సమాధి వానలో తడిచినప్పుడు.. గుమిగూడిన భాషణలు.. రెప్ప తొడిగిన నది మునకలు.. గాజులు మొలిచిన చెట్టు.. ఇంట్లోకి దిగబడ్డ పడవ.. ఊరు పలకరించిన స్మశానం.. బొమ్మ కన్నుని మలిచిన ఊరు.. ధృష్టి కలిసిన నిర్మాణ రంగుల ఊడ పేనుకొని .. ఇల్లంతా పాముల పుట్టలా తిరగబడి.. బుస కొడుతున్న తను.. ఎదురుగా దొరికిపోయిన నేను.. జంజాట గదుల నిరూణ .. తప్పి జారిన క్షేత్రశాలలో చల్లార్చిన నిద్ర చీరలని తనవి చేసుకొని .. ఆ గది నాకే కావాలంటోంది.. తెల్లార్లు కలబడిన భయంతో తీరికని ఒంపుకుని చెప్పుకొన్న భూమి తీరులు.. సంధి ముసుగులు.. ఊడికలు .. వెలుపలి గదులలోకి చిట్లిన సంతర్ప ఒద్దికలు.. గాలుల ముట్టడి తోసుకొచ్చిన నిలువు గోతులు.. సమాధులు..

ఆంచిత వాంఛల చిహ్న మందిరంలో అతని ఇల్లు.. పుస్తకాల కొలను.. రాత బల్లపై కాలిపట్టీలు. మంచు పోసుకున్న స్నానశాల .. గొంతు సర్దుకొన్న మరణసూత్రం.. గమనిత దేహ ఉరవడి.. పెట్టుకోలేని గోడల మధ్య తీరుబాటు లేని ఉపేక్ష కల్లోల గమన రాద్ధాంతంతో వేలాడే కంటి సానువుల బిగితీత ... నేను చెప్పుకోలేను.. తాను విన్నానని అంటుంది.. స్తంభం లేచింది.. కొండ మునిగింది.. పడవ పుట్టింది.. రంగు దిష్టి తీసిన నడకని మోసి బోమ్మలు కనిపించవు.. వీధులు పల్లకీలని దించుకొని... పాటలతో గొంతు నింపి చెలరేగుతాయి..విడిపోయాం.. కలిసి నిలబడ్డాం.. కౌగిలిని తోడాం .. తలపడ్డాం .. ఓడిపోయాం .. తిరిగి చేరుకున్నాం .. మాట తెంచుకొన్నాం ... అంతా కలిపితే నేను ..

గర్భ ద్రోణి .. చితి మండలం.. కోరి తెచ్చుకొన్న నిరాపేక్ష ఊపు.. శ్వాస భాషణలో తుడుచుకొన్న నల్ల పడవల ఒడ్డు ... . కుదిర్చిన పాటని కదిపిన మన్నుగరువు...ఓర్చి పెట్టుకొన్న శరీరాల మదుపుతో... ఉపరి దేహాలపై.. రెండోసారి నిరూణ.. నిందలు మోసిన అనుకృతి. ఇప్పటికిప్పుడు ఇది ఇంత మాత్రమే ఉందని .. రెండోసారి మృత్యువు సరి చేసిన భాషణ.. కథలోంచి కథలోకి కదిలి.. కథ నుండి కథ దూరమై.. ఉబుసుపోని కల తీరుని కాల్చి సర్ది.. ఆది మద్యం లేని మహా రుణ పూనికలో పుట్టుక .. రైలు నింపిన ఎడారి .. స్టేషనులో ఉండిపోయిన ఇల్లు.. బస్సు లాడుతూ దిగబడ్డాక నది .. ఆ రాత్రి చెప్పాపెట్టకుండా ఎటో వెళ్లిపోయింది..

మెలుకువ ఏడవడం.. రక్షా స్థలంలో రాత్రి ఇక బిగిన కూలడం.. గేట్లు లేని అంపకాల చంద్రుడు చిదిపిన శ్వాస శిక్షని కాదని గతి గదులని పిలిచి చూసుకోవడం.. తాను ఎప్పటి అలారమ్ పెట్టెలోంచి తీసి .. తనొచ్చే టైం అయింది ... అంటుంది.. ఇంకొక రెవరో .. తను చెప్పిందంటే అలానే జరిగి తీరుతుంది.. అని అదే వెళ్తున్న రైలులోంచి.. ఎందుకలా ? అని అడిగే లోపే దూకేసింది. చలన అంపకాల ఏడ్చి.. సమయ మహా ద్వయం .. కన్ను ఏమార్చిన నిద్ర తొడుగులు.. విశ్వాస సంధిని సాగదీసి .. విపరీత రంగుల క్షామంలో పడి ముఖం లేక తిరుగుతూ తను తీరికని నాలోంచి అడుగుతుంది.

సరిచెయ్యని స్వేధ కణం.. తొలచిన నరాల కుండ .. వాన పడిన లాంతరుల మెరుపు.. గడించిన ధ్వని పాగాలని చుట్టుకొని .. నేను లేనని చెప్పుకొన్న నిద్ర దాపుల దర్శనలో మూగిన మృత్యు రాశుల కలబోతని .. తను లోపాలకి చుట్టుకొని పడుకొంటుంది. వివర్శ నీరూపంగా ఏదీ మిగలలేదని.. కంటిని నూరిన ఊటతో .. నిద్రసాగులో కల పోసినప్పుడు .. గర్భం.. తోడుకు పోయిన దేహ సాధన కదిలింది.. కరిగింది.. మాట తెచ్చుకొంది.. మరక తుడుచుకోండి.. మతిని మూసుకొంది.. కాలనీ తిరిగి ఇచ్చేయమంది.. పోగైపోయిన నడకలు.. నీరు పట్టిన కిటికీలు.. కాళ్ళు బారజాపిన దుప్పటి.. కన్ను పొడుచుకొచ్చిన రాళ్ళ వీధి.. చెట్టు చూపించిన ఇంటి నది..కైయిసి చేసుకొన్నా మర్మ తీరిక .. ఎత్తిపోతలు.. కొంచెం చేర్చి .. వినిపించుకొని.. ఊరేగి తప్పించుకొని.. చలన మూర్తి రాకని తిప్పి అరగదీసుకొని.. శిధిల మరో విశ్వంలో నూగు పట్టిన నిరూణ తీరుని సరిచెయ్యలేక దొరికిపోతూ ... గతి గర్భం తిప్పి వదిలిన పగటి సాధన.

సందర్భాలు ;

వీలుకాని చక్ర ధ్వని... దూర దర్శనాల కన్ను

మళ్ళీ కలిసాం .. దూర చూపుని కాల్చుకున్న నిద్ర పొరల దుప్పటిలో కెరటాల చప్పుడుని దులుపుతూ ... దుఃఖ అయోధన లేని సమయం తీసుకొని తను ఎదురుగా కూర్చుంది..

ఏదో అడుగుతుంది.. మాట నములుతుంది.. వంట చేస్తానని లేస్తే .. తను ఎందుకు మైల పడిపోతాయిగా ? అని నాలిక కార్చుకొంది .. నన్ను చూసి.. వీలుకాని చక్ర ధ్వని..

నేనేం వణికిపోలేదు.. స్నానం చేస్తానని లేచాను.. ఆమె గుప్పెటలోంచి ఏదో ఒక చిన్న సీసా ఇచ్చి.. ఆ లిక్విడ్ .. స్నానపు నీటిలో కలుపుకొని చేయమంది.

ఆకలిగా ఉందంటే... తన పెదాలని .. నా పెదాలకి .. కలిపి.. కళ్ళలోకి చూసి .. ఇక ఉండదు .. అంది.. నీకు ఆకలి అంది.. నా కళ్ళ వెనక ఓ జాగార నిగ్రహం కాలుతుంది..

ఓ ఏకాంత నిద్రలో కల పోసుకు పోయిన సరోవర స్పర్శతో.. గుదిగుచ్చి. మూల ధాతువుల పుట్టు రంజన తోపుల్లో తిరుగుతూ.. కళ్ళలో ఓ జన్మ పరిమళం ఓదార్చిన లాలిపాట లాక్కుపోతూ.. అవతలి విశ్వంలోని శ్వాస దారిని అల్లుతున్న చీకటి .. దేహ రుణాన్ని తేలిక చేసి .. ఆ ఎత్తు కొండపై వదిలేసినట్లు.. నా కళ్ళు మూతలు పడ్డ .. తన చేతుల్లోనే నేను.

స్పర్థ ముగిసిందా? అని.. బేలగా అడిగింది.

నిర్యస్త దేహనిధిని తవ్వి .. పూడ్చి పెట్టిన కలలకి మెరుగు దిద్దుతూ .. దేహ చలన ఏడ్చే గమక స్పృహ కోల్పోయిన నిర్ధార సగంలో.. ఆగీ ఆగని తొందరపాటు బిగుసుకుపోయింది.

8.తామ్ర ఛాయమ మసక పోటు ... గొంతు రవ్వ ... వినిద్ర ద్రోణుల్లో శేష దోషి

త్వమోలోయలోసమాధి..అందిపోసుకున్న .. వెనక వినక బట్టని చింపినా .. చెవిలో దూరి వాన రుబ్బిన.. గొంతులో చేరి గాలి వాచిపోయినా... ఆది మధ్యంతర సమాధి కల్పంలో పుట్టుక .. బోరుమని మంటపాలు మధ్య నిద్ర తానులు చుట్టుకొన్న దేహ విలాస.. ధ్వని ద్రోణుల్లో కదులుతూ శబ్ద మోక్షిత శరణుని నింపిన ఇంటిలో .. పొద్దు గడవదు.. నిద్ర తెగిపడదు.. కల మదించిన చీకటి తర్పణ మలుపుల్లో .. సగం మలచిన నిద్ర ఊపుల కథ .. కలత ముద్దుని అడుగుతుంది.. సమయ నివ్వెర గతి మార్చి.. తలబాదుకొన్న తామ్ర ఛాయమ మసక పోటు.. అంత దూరంలో పొదిగిన హద్దుని వేలాడించిన మాటలని తీసుకొని .. కాస్త ఉరుమిన గొంతు రవ్వతో కలనీ కలుపుకొంటాను.. స్వయోమ వర్ణ కలయిక ఏడుస్తూ .. భూమి సంతాపంలో ఉడికిన దేహ సత్తువని దగ్గర చేసుకొంది..

ఇది ఉంది .. ఇదే ఉంది.. కథలోకి చేరి చుట్టుకొన్న దీర్ఘ మంత్రం చేసిన చప్పుడుతో ఊరేగే నిద్రల మధ్య పట్టుతప్పిన గొంతు రవ్వని ఊది పెద్దది చేశారు.. కలిపి చేసుకొన్నా ఒప్పందాలు.. దూరాలు.. గ్రహణ మార్దన విసుగుని ... టీలోకి చుట్టి .. పొయ్యి వెలిగించిన స్మశానాలు.. దుప్పట్లు తెచ్చారు.. స్నాన గది కట్టుకున్నారు.. చితి లోంచి పడవని తీసి .. పువ్వులతో అలంకరించారు.. మాట తీసుకొన్న భూమి ముఖాలతో నిద్ర ముడిని బిగించి శరణు కోరారు.. భయం వడపోసి .. నలకపడ్డ కన్నుని దాటి .. కాలికి ఏడ్చి .. కన్నుని కప్పిన మంచు కొండకి ఊపిరి ఊది.. అక్కడ చెట్టులో .. నిప్పు తొర్రని కనిపించకుండా చేసి.. బోర్లించిన కుండ పై కూర్చొని పాట మొదలుపెట్టమన్నారు. కాలువలో కొట్టుకొచ్చిన ఇల్లు.. నాచు పట్టిన గొంతు.. చలిమంట మింగిన దోసిలితో చెప్పాలని తెచ్చి ఉడకబెట్టారు.. వాన కుదిపింది.. నరాలు తోడైన చూపు నిడువులో .. దిగదుడిచిన పంతపు మూర్తులు.. అలుముకున్న శ్వాస దీర్ఘంలో కీడుని కప్పిన తెల్ల వీధి పంపకాలు.

అక్కడే నిలబడి.. ఏదీ కాదని ఒప్పుకోక కలబడి.. నిల్చొన్న చోటనే కదలక ..నిద్రసారం విని.. వడపోసి రాల్చుకొన్న దీప సవ్వడి ఊరేగి .. వినిద్ర ద్రోణుల్లో శేష దోషి ... కలిపేసినా తీరుబడని ముసుగు నడకలో ఊదిన హద్దుని ఏకం చేసే కంటి గెలుపు పుప్పొడిని రాల్చి .. చెమట ఊయించిన గాలి దూరాల పట్టుని బిగించి.. తలలోకి దిగిన మేకుల పొదుగుని కొల్చి.. ఉనికి తొందర మాసిపోయిన దీపాల కొరుకుడులో మతి

తప్పిన దేహ కవ్వాలతో చిలికిన నిద్ర ఝూముల కల్లోరం.. మయారంధం.. పూర్ణ విలోమ దర్శన గతి మూడో స్వరంలో పడి తోచిన బరువు రెప్పల సమయ గుండం మరిగించిన దేహ చలన ఊరేగి .. సతమక దొంతిని పేర్చుకొన్న అభయ నిరూప చూపుల్లో పడి ఏకం చేసిన గోళాలు.. తాను కొంచెం మాత్రా జాగారం చేసుకొన్నా ఒప్పంద శ్వాసాల్లోని పూసల సేరు.

అక్కడే ఉండిపోయిన కొన్ని ఇల్లు .. దీపం చక్కబెట్టిన కొన్ని నలక ముడుల బొట్టు చోటుని ఊడదీసి .. కప్పిపోయిన కలలో కన్నుని ఏకం చేసిన రక్షా మహాధారణతో అదిమి.. శ్వాస రాజీతాలు.. మోక్షిత రంజన తీర్మానాలు.. గొడవలు.. రీతులు.. ముఖాలు.. ప్రోక్షాలు.. తిప్పలు.. తేల్చినా వినని రెప్ప మడుగు కందిపోయి.. విచలిత ఛాయా సాధ్యం అప్పగించిన సన్నాహానికి .. కొంచెం కసి మండుతోంది.. రెప్ప ముంచని శరీర మన్నిక.. వినిద్ర రవ్వ.. శ్లేష్మధీర మాయల కైపు... దూర నెయ్యారంలో కలబడే దేహ శకున ముద్దలా చేరుకొన్న గట్లపై ఊరేగే మంచుశాల నాదేనని ఎవరో తీసుకెళ్ళిపోతారు... ఆమె దొరకలేదు.. వర్ష మాలని వెదుకుతూ వెళ్లవలిసిందేనని ఆగి చెప్పుకొన్నారు..

రంగుని తాగి నెట్టుకొచ్చిన దూరాలతో సరిచేసుకొన్న నొప్పిని ఊదుకోని .. ఆయుః తీరికల ఉమ్మతని పట్టి చూసి పెదవి విరిచారు.. తిప్పి చెప్పుకొన్నాం.. మగత జాగారంలో కూరుకు పోయిన కాళ్ళ వంతెన .. తను రమ్మన్నది అక్కడికే. .. ఇల్లు మరి దొరకలేదని చెట్టు కింద కాగడా వెలిగించుకుని కూర్చొని .. ఆ అర్ధరాత్రిలో అక్కడే ఉంది.. చెరి సగపు దూరాల్లో కదిలే వర్తుల నిద్రని కూరుస్తూ నేను కొంచెం అరుస్తాను.

చితి స్నానం చేసిన దేహనిద్ర ... విశ్వాసపు నీటి జోల .. వాంఛిత స్పర్థ ..ఒక వైపుగా ఉడికిన నిద్ర తోమాల ముంపునీ .. కొండలోకి దాచిన గుహల నొప్పి.. తీరురాటనీ.. వీధిని.. కథలోని దేహాన్ని.విరిచిన తొమ్మిది నెలల గడువు.. పెరిగిన బరువు.. కూర్చిన బొట్టుతో పేటిక.. తూలిన నడకతో పల్లకీల రోడ్డు.. కమ్మిన మంచుతో ఏడ్చే నగరము.. తేరుకొని ఉండిపోయిన నటనలు.. దూకిపోయిన మత్తులతో తప్పిపోయిన అడుగులు.. చాప పర్చిన గదుల్లో దేహాలుగా విరుచుకొని సాఫల్య వికర్ష అనుగమించి చలనమూర్తిని కప్పిన మునకల రేవు.. తూర్పు గంభీరాలు చెలరేగిన కథా నిద్రలు కొట్టుకు పోయాక .. అదే దారని ఎవరో ఆ వెనకనే అన్నీ వదిలేసి తెల్లబడిన మునకలతో .. తోడుకు పోయిన నిద్ర రాతల శాసనం ఊడిపోయి.. తలబరువు కదలికల్ని జోడించి మాటలు చెప్పుకొంటారు..

అలుముకున్న పెద్దరాత్రిలో చల్లారి పోయిన నిద్ర తానులని నానబెట్టి.. ఇసుక పేర్చిన సముద్ర దీపాలతో .. చీల్చుకుపెట్టుకొన్న పడవ దారులతో చేరాల్సిన దీవులని .. అల్లుతూ .. స్వధాయ దేహ నికరాలు.. రెప్ప పట్టుకొన్న బరువుని లేపి .. దిగిపోయిన రంగులతో ఇంకిపోయిన చలన మోహరాలు.. మెట్లు పేర్చిన ఇల్లుని వదిలేసి.. తగలబడ్డ దేహాలతో విడిపోయిన.. కథలతో ఒరించి తెగిపెట్టుకొన్న సంహరణ ... తేలిపోయిన కన్ను ..వాడిపోయిన పుట్టుకలు.. ఉప్పని మాటలని వడపోసి... చెలగాటమాడే దీపాల పట్టికని చేర్చి.. తనలోకి తానే ఉండిపోయిన అప్పగింత..అహానితం .. క్షమాజ మన్నికలోని రుణ తాండవ దర్శ మునకల ఊరువు.. సమజ్ఞ మృత్యు గురిని చేర్చి పెట్టిన వికార శోష.. చిక్కబడిన రశ్మి యజ్ఞం..

సందర్భాలు ;

చీకటి మంత్రంతో స్నానాల మడి... ఇంకిపోని మెత్తని సగాల దర్శన విగ్రహాలు

నా స్నాన దేహాన్ని కప్పే బట్ట .. బాత్రూంలోనే కాలిపోయింది.. ఎంత సేపైనా లోపలే..

ఆమె గొంతు .. నీటి దారలోంచి.. ఆ ధ్వనికి నీరంతా శంఖ ధ్వనితో నిండింది .. అది అన్ని రంగుల్లోనూ మెరుస్తూ .. చీకటి మంత్రంతో స్నానాల మడిని ఆరబెట్టి ... దేహజల కూజాలో ఊరుతున్న నిద్ర చూపులు.. గాలి కవ్వింపులు.. గోటి ముడుల ఆరళి..

ఆమె ; బయటకి రాదలుచుకోలేదా? ఏదైనా భయమా?

నేను; దశాబ్దాలుగా సిద్ధమై ఉన్నాను.. కానీ బట్ట..

ఆమె నవ్వు.. ఓ నగ్న మాదక వర్తన కరిగే దేహ ధృవంలోని అలకలు ముట్టడి.. తాను .. నేనని లేని విశ్వ దర్శన కాపలాల పై ఊరేగే శిధిల స్థాపన.. ఉండిపోలేననే తను నన్ను దగ్గరగా చూసి నవ్వింది. మసకపడిన గొంతు.. ఇంకిపోని మెత్తని సగాల దర్శన విగ్రహాలు .. కంటి ముందు కనిపించి మాయం అయ్యాయి ..

ఆవ్య సాఫల్య రుతు భ్రమలోని మాలిన్య పాఠాలు జరిగి పోయాక.. నీ దేహం నిరంతర మగ్న భ్రమణలోకి చేరే .. శుభ దర్శనల ముహూర్తం..

సృష్టి .. నీకు మొట్ట మొదటగా ప్రసాదించిన నీ సస్వరూపమే నగ్నత .. మళ్ళీ నువ్వు అందులోకే చేరాలి.. నీకు విశ్వగర్భంలో మళ్ళీ తొమ్మిది నెలలే.. అణు సందర్శంగా మారి .. అనంతంలో కలిసిపోవడమే.. సంభాలించబడ్డ దేహ నిర్గతి వదులై కూరుకుపోతుంది..

నువ్విక బయటపడు...

9.మృత్యు పూర్ణ గంటలు.. ఉబికిన ఊసులు.. జోడు వెక్కిళ్లు

కౌగిలి విధి దోషాలు.. ఊపిన రుణ కేలింపులు..కదిలి విడిపోయిన దేహయాల ధారలో అల్లుకొని .. అక్కడే నడుము కూలిన నొప్పితో తన ఇల్లుని వాల్చి లోపలి తిరిగి ఏడ్చి వదిలించుకొన్న కల .. వీలు తెలియని మృత్యు సంపద.. గాలి మోసుకొన్న నిద్ర ఊతాలు .. నిచ్చెన కాలిపోయిన చీకటి మెట్లు.. పైకి ఎగరేసినప్పుడు భుజం కలిపినా నిర్ధార తొణికిసలాని వద్దని .. సరిచెయ్యని పగటి రాజీతాలు ఊరుకోక .. వర్ణ కథల గోళంలో తప్పిపోయిన కాళ్ళు.. దళసరి నొప్పిని వేడిచేసి ..సరిక్రమ అవధూపం... అప్పటికి సంధి ఆలన మోసుకొన్న నిద్ర రాట్నాలతో పొడవైన బట్టని నేసి .. మృత్యువుకి అడ్డుపెట్టాక .. ఇంకా అడుగు పాడనీ కౌగిలిని సరిచేసి .. కొంచెం ఘర్షణల నిద్ర తాయిలంతో తవ్వుకొంటారు..

.

కాల్చి పెట్టుకొన్న మృత్యు పూర్ణ గంటలు .. హోరు పెడుతూ .. గాలించినా దొరకని నిద్రని పోసుకొని.. కలదిప్పిన ... అదే రుచులతో నిండిపోయిన సంచీల చప్పుడు.. విరిగిన కథలు దాచి పెట్టిన వంతెన రంగుని దులిపి ..కుదిర్చి పెట్టుకొన్న జోడు వెక్కిళ్లు ..ఒడుపు సంభరాలు .. వేలాడిన ఊయలలో తడి ఎంతకీ ఆరక..వాతం కమ్మిన పడక వాసన.. క్రిమి దాడులు.. విశ్వ మూర్చనలో పాదం కలిపినా వినని దర్శన.. అప్పటికి చెప్పి నిలకడ ముడిని కడిగి ఉబికిన ఊసులు తెల్లార్లు పండుతూ...

వినయ సమయ గున్నంలో కుదువ పెట్టిన పుట్టుకలు.. ఊడిపోయిన సంహరణ సూచీలు.. సమయసారం వడపోసిన చిత్ర ధూపంలో ఆవించి పెట్టుకొన్న నిద్రపాదుల బిగువుని నొక్కి .. తనతో తలపడే దేహమర్ధన ముట్టడిని వెలిగించి.. తనలో తనగా ఉన్న శ్వాస శిఖ మోసిన నడకతో .. కుదురుకుని.. ఇంకా కాస్త తెలివిడి సంధి చేసిన జోడు వెక్కిళ్లు ..

ఏకోప సర్ధన మాయలని ఎక్కు పెట్టి.. దగ దగలాడే నిద్ర కూర్పుని పెళ్ళగించి .. మార్చి పోయిన మృత్యు పూర్ణ గంటలు కప్పిన భయాశ్రయ గుమ్మల్లో .. ఇంకా పాట నలగనే లేదు.. విందుని వడ్డించనే లేదు.. పడవని ముందుకు లాగనే లేదు.. తానే ఉండిపోయిన దేహ గదిలో వాంఛ నిస్సార తాయెత్తుని కట్టుకొని.. ఇంకాస్త దీవి వెలిగే చోటు కావాలని ఏడుస్తూ ... ఆ మహా పాదాలని పట్టుకొని వదలనే లేదు..నోరు తెరిచిన గజ్జెల శబ్దంతో అలుముకొని .. శరీర సంపద పులుముకున్న చిత్ర వీధుల్లో.. తనకేం తెలియదని తిరుగుతూ.. సమీప మూర్తుల వయ్యార క్రమ మిగుల్పుని సరి చేసి నాలోకి నడిచి..

నిమ్మలించాం.. గది మార్చుకొని విశ్వాస ముఖాన్ని చప్పరించి ... కథని తిప్పుకొన్నాం.. అన్నీ కిందా మీదా కానీ కథలే .. అటునుంచి ఇటుకి మార్చి పెట్టుకొన్న చెమట జల్లెడని ఊడదీసి .. కథకి చప్పుడు చెయ్యని దుఃఖ ముద్రని జోడించి చలన గంధంతో మెత్తిన ఆ విగ్రహంలో .. చలన ద్రవం నింపి పరుగులు తీస్తుంది.. అప్పటికే అంతా సిద్ధమయ్యారు.. అడగాలని కాదని ఏడ్చుకొంటూ మాటని పట్టుకొని ఓడిపోతారు.. ఎవరని నిందించాలని అడిగేలోపే .. అక్కడ నాశనం కలబెట్టిన దేహ సాయం .. అలుముకొని .. చిత్రశాలని మాయం చేసింది.

రొమ్ము నడతలు.. నీటి బుడగల్లో చిక్కుకొన్న పడవ.. అలామాన దీవి.. రాక్షస క్లానత .. ఇప్పటికిప్పుడు ఎవరూ లేరనే ఉండిపోయిన జత రాత్రి మంధనలో కూల్చి పెట్టుకొన్న దీపాల గొంతుని.. కుదుపుతూ ..చలన సన్నాయం లోని మరు దీక్ష నిద్రలేని ఒదిల్చిన కథలు.. కూర్చోబెట్టుకొని .. మృత్యువు తాగిన భయ నిరాకరణలో ఊగే ధ్వని దీపాలతో సర్దిన ఆ ఇంట్లో కూర్చోబెట్టి వెళ్ళిపోతారు.. అద్దాన్ని ముక్కలు చేసాము.. టీ కాచి ఇవ్వమని అడిగాం.. ఇంటికి వెనకేమీ లేక .. తాను మాట మార్చిన దుఃఖంతో సీసాని నింపి .. సగం తడిచిన మూర్తుల వెలికితీతని నేర్పి .. ఉబికిన ఊసులు .. సమయ చిందులు అర్ధంలో కదిలి .. నిశ్వాస గతి అంటుపోసుకొన్న మునకలతో గట్టు తెంపుకొన్న నటనలు.. చీరని గుర్తు పట్టలేదు.. చీకటి కప్పుకొని చలిమంటలో కూరుకు పోయిన నిద్ర పునాదులతో తవ్వుకొని.. కొత్త ఇంటి పక్కాగా .. ఓ గుమ్మం ఊడిపడి ఉందని చెప్పుకొని తనతో అన్నప్పుడు ఓ పట్టానా ఒప్పుకోలేదు.. మాటని కప్పెట్టుకోలేదు.. నటనని తెగించి మేకప్ ని తుడుచుకోలేదు..

మొదలైన రెండో ఎక్కం.. పలక పై దిద్దిన మొదటి .. అ.... సమయ చితి ఆరింపు పై మంత్ర చలన చెప్పిన తేట మడుగులు.. కూలిపోవాలనే ఆ కబురుని మనలోకి ఇచ్చి పోయారని తను చెప్పినపుడు నమ్మకుండా .. ఎలా ఉండగలను? తనని నేను కనుక్కొంటూ వెళ్లాను .. ఎటు పోయిన ఆశే కనిపిస్తూ వెళ్లే మహా చలన మార్పుని కప్పి .. జోడించి పోయిన నిద్ర  ధూపాల కంటిసొన కారుతూ.. ఇంకేదో అడగబోతాను.. కానప్పటికే ఆమె నిద్రలో ఉంది.. తనని కదపకుండా లోపలి వెళ్లి చూసేసరికి .. భయం కమ్మిన శత్రు భాషణ మరుగుతుంది. వాల్మీక మాటలకి ఉండరని నేను బలంగా అనుకోని దూకేసాను.. కింద పడవ సిద్ధంగా ఉంది.. బొట్టుని సరిచేసుకొని.. వచ్చేసావా? అంది.చలన సాధ్యత లేని స్వదేహ ఆవార్యంలో కాల్చి పెట్టుకొన్న నమూనా గొంతుల దేహమితి.. సాధ్యత బరువుగా బిగుసుకొన్నాక .. రంగు తీరిపోయిన ఊరుకోక శరణు కోరుతూ దూరంలో ఆగిపోతారు.

సందర్భాలు ;

శాపాల జూలు విదిలించిన నడక... మొండి బాటలో విచలిత ముఖాలు

చూసి పోయిన వికార దర్శనాల నెలల కొండపై దిగబడ్డ యుద్ధాలు సంహరణ ... కథ కానీ వలస ముఖాల మధ్యనే ఉండిపోయిన శ్వాస యజ్ఞ తనిఖీలని దాటి .. కొంచెం మాట తాగిపోయిన దూర మండలంలో .. పోటుపెట్టే శాపాల జూలు విదిలించిన నడక.. కాటుక పేగుని సాగదీసి .. కంటి పొగని ఊదుతుంది... సమయామయ మాయంలో చెలరేగిన సిగ్గు.. కొంచెం చీర తడిచిన మంచం పై కూర్చొని .. బ్రష్ ని రంగుల్లో ముంచి.. కాన్వాస్ కి ఫైనల్ టచ్ ఇస్తూ ఉంది.

ఏదో లోపలి నుంచి దూరం జరిగినట్టు .. నగ్నగానే నిలబడ్డాను.. ఆమె కళ్ళలో ఊరే నీళ్ళని చీకటి తాగుతున్నప్పుడు .. గొంతు చలి మంట కాగిన డప్పులా మోగింది..

ఆమె; నేను నీతో కలిసే రావాలనుకొంటున్నాను.. అదిగో ఆ దూరం వరకు.. ఆ తర్వాత రావడానికి నాకు ఏ అర్హత ఉండదు..  సంక్షోమయ చేతిలో ఉతికిన మాంస ఊడలు ..

ఓ మహా శూన్యం .. నా చుట్టూ ఎన్ని కనిపించని ఊడలు చుట్టిందో.. నీ మస్తిష్కమే ఇప్పుడు ఓ రాజీ లేని ఆలోచనని చిలికి .. నన్ను తీసుకువెళ్లటాన్ని నిర్ణయిస్తుంది.. రా ఇటు పక్కకి వచ్చి నాకు తోడుగా ఉండు.. అదీ ఎంతసేపు.. మళ్ళీ నేను దగ్గరకి జరిగాను.. ఆమె పెదాలని ముందుకి జరిపింది.. ఒక్కసారిగా ఇంటి పై కప్పునుంచి వాన కురవడం మొదలైంది. ..అలా ఆ కళ్ళు మూసుకొన్నప్పుడే ప్రయాణం మొదలైందని నాకు ఏమాత్రం తెలియలేదు..

నేను ఇక రాలేని చోతుని చేరుకున్నాం.. అంది.. అంతే పెద్ద హోరు.. నల్ల బిళం పీల్చుకున్న చప్పుడు ... మరో క్షణంలో..

వేరు పడ్డాం.. కాళ్ళు సర్దుకొన్నాం.. కన్ను తుడుచుకొన్నాం.. ఇంకెవరూ లేరు.. సమయ ఆంధన .. నా నుదిటిలో దీపం పెద్ద చప్పుడుతో పేలింది. .

**మృత్యు సేవలు .. మూడు జన్మల సెలయేరు .. కథ తిప్పిన ఆత్మ భ్రమ**

నేను యదార్థంలోంచి ఆరిపోయిన మరో యదార్ధ సత్యాన్ని.. కొంచెం కూలిపోయి.. కొంచెం మిగిలిపోయి.. కొంచెం మాటని దాటి .. కొంచెం ఆసరా తీసుకొని.. ఉండిపోయిన దేహం .. కలిపి చుట్టిన ఊహనాల వ్యతిరేక దృష్టి చలన ముద్దలని కలిపి.. మృత్యు సేవలు.. ఇది అనూహ్యమూ .. ఇలాగే ఉంది.. ఇక్కడే ఆగి ఉంది.. ఇదంతా ఓ సందర్భంతో కలిసిందని .. కలవద్దని.. విసుగుకోక నిండి ఖాళీగా ఉందని.. ఉండదని.. కనబడి .. కనబడక ..నేల రాలిందని.. నెలలు గడిచిన అక్కడ మెళుకువలకి రంగు అద్దలేదనీ ... తెల్సే తప్పిపోతారు. మంథన చేసిన దేహ ముఖాల రుచిని వడపోసిన దూరంలో నల్లబారిన కొండ అలసి .. కొత్త జన్మ తీరికని చెక్కే చోటులో కనిపించకుండా పోతుంది.

లోపల నుంచి బయటకి.. బయట నుంచి లోపలి జరుగుతూ.. ఇంకాస్త చలన బంధన లేని ఆక్షేప ముద్రగా ఉంది.. నా చలనంలో నిశ్చలంగా ఉంది.. నా భయంలో కనపడని కలగా ఉంది.. కలపడే .. తలపడే .. కంటపడే ... వినపడే .. చేతిలోకి చేర్చిన మాటని ఉనికితో కదిలి .. సరిపడని ముసుగులతో.. మూడు జన్మల సెలయేరు.... అక్కడేదీ సిద్ధంగా లేదని.. మసకబారిన నిద్ర ముదాలని విప్పుకొని.. సరిచెయ్యని దేహ వరుసల మధ్య పట్టు తప్పిన గతి చిత్రాల కదలికనే వద్దని.. ఉంచుకున్న నీటి ధృవాల సలిత చూపుల నిరాశనే దాచిపెట్టి కంటిలో పోసుకొంటారు. కదలడానికి లేదు.. చెప్పుకొని వేరుకావడానికి లేదు.. వెదకమనీ అనరు .. రంగు గురించీ చెప్పరు.. గుణం గురించి మాట్లాడారు.. ఏదో... ఎప్పుడో .. ఎక్కడో .. తూలిన మాటనే గుర్తుచేసి .. నల్ల నవ్వుని .. ఆ తెల్ల దుప్పటి కింద కప్పి వెళ్ళిపోతారు.. బెంబేలు పడి ఎం చేయమంటావని అడిగినప్పుడు తాన్ పేరుని నేను మర్చిపోయానని చెబితే .. తను నమ్మదు.. అదోలా చూసి.. నేను తేరుకొనే లోపే .. ఎదురుగదిలోకి వెళ్లి .. తలుపు గెడ పెట్టుకొంటుంది.

కథ తిప్పిన ఆత్మ భ్రమగా శరీర విన్నపంలో ఒరిగిన మంత్రజలపు నిద్ర దోసిలిలో .. హోరు పెడుతూ .. కథలు.. నివురు కప్పిన ముక్కల భయమూ.. తెలియని ఎత్తుల్లో ముద్ద కట్టిన మగత .. తెల్సుకొని .. ఓ సలపరం చుట్టేసిన ఉద్రేక సముదాయంలో పడి ముక్కలైన చలనగతి ఉద్దీపన దిద్ది రాస్తూ .. సరిపడని మాటలు కొట్టుకుపోతూ .. ఓ విశ్వాసం ఓడిపోయినా మోతాదుల చర్యని కాల్చి పోసుకున్న పై ఎత్తు కట్టాలని అక్కడ గట్టు తెంచేసారు. కిటికీని తిప్పి పెట్టారు.. మంచం మడిచేసి.. వంట ఇంటిలో తన చీర కప్పి.. విందుని దాచి పెట్టి.. గుమ్మంలో వేలాడదీసిన దీపాన్ని .. నీళ్ల కుండలో దాచిపెట్టి.. కంటి సొనలని తాగిన అరుపుని తలగడతో ఆదిమాక.. తను కలని గదిలో దాచి.. ఎవరూ రాక ముందే అక్కడనుంచి తప్పించుకొంది.

తను నడిచే వస్తున్నాడు.. తెలియని నడకని ఊసులాడుతూ .. పెద్ద కథల వీధిలో నిద్రని కడుగుతూ .. శుభ్రత పేర్చిన దేహ మాంసపు ఉనికిని కడిగి .. అక్కడే ఇంటి కట్టుకున్నాడు.. అతనింకా రాలేదని ఆమె చెప్పినపుడు .. కలవని చీకటి ముంపులతో కనబడే ఉన్నాడు.. కలుస్తూనే ఉన్నాడు.. ఆ బాటలు పక్కనే తన నిద్ర గూడుని సరిచేసే భయ రాకాసి ఇల్లు ఉందని.. కొంచెం ఊసూ .. పలుకూ లేని ఓర్పుతో కదిలి .. పై స్నానపు నిద్ర ముడిని కప్పుకొని ఏడ్చిందని ... చెప్పుకొని వదిలేశాక.. ఇంకేం చేయలేమని తెలిసిన .. శరీర శిక్షిత నిద్ర వర్తన ముఖాల్లోకే తప్పిపోయిన మాట సరిచేసుకొంటోంది .. మూడు ముఖాలు .. తొమ్మిది నిద్రలో .. పన్నెండు కలలూ.. మజ్జిగ చిలికిన చప్పుడు.. కాళ్ళకి నూనె రాస్తూ... ఇది ఇలా మాత్రమే స్పష్టమైందని నేననుకోవడం లేదు.. సరీగాథా సరళిని మోసుకొన్న నిద్ర నివాళింపుని మెత్తుతూ... ఆ ఇంటి గోడలన్నీ చెమ్మగిలాక .. అక్కడ ఆగడానికి లేని శుభ్ర ముద్ర మార్చిన కంగారుతో.. జాగ్రత్త చేసిన శాపిత శకునాల నిద్ర స్థలంలో కదిలే అడుగులే మళ్ళీ చేరుతూ .. గమనించని ఆత్మ భ్రమ పరిలయాన్ని తిప్పి రాస్తూంది.

సరి చెయ్యని గతి మండలంలో దీర్ఘ భూమి అలక ,, దూరపు దగ్గరలో ఉండకబెట్టి .. నిస్త్రాణ సూర్య భస్మము తిప్పి చూపించిన పుట్టుకని మూడు జన్మల ఆత్మ భ్రమగా చుట్టి.. చూసీ చూడక ఏడ్చి.. తిరిగి ...అలసి ,, అరిగి .. చిరిగి.. కదిలే నిద్ర పూర్వాల దీప సంధిని వద్దని.. గడ్డకట్టిన సెలయేరుపై నడుస్తూ... జ్ఞాన మూర్ఛన కలిపి తిప్పిన మృతే సేవలు.. వద్దనుకుని.. కావాలనుకొని.. ఇరికించిన చెవి చప్పుడుతో నిల్చి.. కథ తిప్పిన దేహ గోష తిరగబడి .. మళ్ళీ నువ్వు వెళ్ళాసింది అక్కడికేనని హెచ్చరిస్తుంది.. మాటని తెచ్చుకోవాలి.. శరీరం రంపించిన పాటని దాచుకొని.. తలుపులు మూసి ..ఏమి తెలియనట్లు వీధిలో మూకతో కలిసిపోవాలి.. గత బంధనలో యధార్థమవ్వని శరీర జతల కంటి మెరుగుని రుద్ది .. కప్పిన దేహ చలన మూర్తులని సరి చేసి.. ఉందీ లేకపోయినా గమన నిందలు గడ్డకట్టిన సేవలు.. మృత్యువుని లాక్కొచ్చి మన ముందే పడేసాక.. తనకో

పరిచయం చుట్టుకొన్న సరళ భ్రమ .. గొంతులో మోగుతూ.. విరిగిన చిత్ర ధూళి మధ్యంలో పడి ఊగిసలాడే మాటల రంగుని మార్చి పెట్టుకొన్న చీకటి నిందలు పాకుతూ..

విశ్వ జాతరలో .. నిండాలని అమ్ముకొని.. సూటిపోటి మాటలని అద్దంలోకి కూరి.. గొంతుని తడిపి.. విసిగిన నూగుతో చీరని  దులపలేక విప్పేసి రమ్మన్నప్పుడు.. కొంచెం చూపుని సవరించలేని .. నిసుగుడు మూర్ఛనలతో కూరుకుపోయిన .. శరీర జాడలు చిక్కబడ్డ కౌగిలిని దాచుకొని.. నిషాద రవ్వల చలన కృతిని జోడించి ఎగరేస్తారు. ఇంకొకరికి చెప్పాలనే మాటని మర్చిపో.. ఓహో నా తల వెయ్యి ముక్కలవుతుందా ? అని నవ్వాను. తను ఆ నవ్వుని లాక్కొని .. సీసాలో బిగించి .. ఎదురు సముద్రంలోకి విసిరేసింది.. ఆ పడవలు అప్పటినుంచి వెదుకుతూనే ఉన్నాయి. ఇక్కడా ఆ ఇల్లే నిరాకరించిన శరీరంలోని మసకగా మడతపెట్టిన నిద్ర చూరులోని.. వాన బస్తా .. అక్కడ దూరంలో తగలబడుతున్న వారి కుప్ప.. జ్ఞాన దేవుడి మందిరం దగ్గరగా ఉండిపోయిన ఆచూకీలని అడిగి.. పొడవైన వెన్నుని సరి చేసే శూన్యంలో పాడైపోయిన నుదురు.. ఆలస్యం కాని ఊరటని పంచి.. రెండో పేజీలో దొరికే చీకటి అనుకూలనాల చేతుల అల్లిక..మృత్యు భ్రమ తిప్పిన ఆత్మ పేటికలో .. పుట్టుకల ముహూర్తం ఉగ్గు పడుతూ... జోలాలి అని జోకొట్టే ముందు ...శ్వాసని సరిచేసి.. బట్టని కప్పి.. దీపం ఆర్పి.. నంజుకు వడ్డించి.. చెమట తుడిచి.. విసురుతూ.. కాళ్ళని పొడుగ్గా చేసి నొక్కుతూ... లాలపోస్తానంటుంది.

పాత్రలు ;

13 దేహలౌల రూపుడు … 11 తాగి న వీధుల మాంత్రికుడు.. 8 నిశాచర వైణికుడు 7 నల్ల ఉత్తరం

6శేషశయ్య పై నిశ్చింతరుడు ; బెంగుళూరు బ్రహ్మ ; గుడిసేవకి

కథన లయతని సరిచేసి చీకటి ఎడారిలో మసకేసిన శరీర స్పర్ధశాల హడావుడిని వెదికి ... కంట్లో రాలగొట్టిన మహాలయల ధూళి కమ్మేస్తూ.. సదా ఆర్పిత కట్టుబాటుని సరిపెట్టుకోలేక ... విశ్వ ఆదాలాయంతంలోని .. గర్భపొందులు.. నేను కలిసాననే పుట్టుక.. ఋతువుని బిగించిన గది.. శరీర జలానికి చిక్కిన మంచం .. కదిలినా ఊరుకొని నిద్ర రెక్కల నొప్పి.. అక్కడే ఉన్న చలన ముఖంలో కథ చెప్పుకొన్న ఇహేత మాలిన్యంలో కూలిపోయే వరుస ప్రయాణాలు.. చేతక్ కక్కిన నల్ల పొగ .. నీటి చెమట .. మట్టి గొంతులో బిగుసుకు పోయిన హార్న్..

అన్వయ సంధికి కుదురుకుని మృత్యువు.. తేలికపడ్డ ప్రయాణం.. ఆగామిగా పేర్చుకొన్న పరిధిలో .. చితి సముద్రం ముంచేసిన దీవి.. ఆ ఉనికి... పెద్దవైన చెట్లు.. ఆత్మహత్య చేసుకొన్నా అడివి.. నిలబడి చూస్తున్న కొండలు.. దాహం తీరక తిరిగే చీకటి.. వర్షగామి తిరిగి రాలేదని ఏడుస్తూ ..

ఇది అదే పుట్టుకలా లేని ఆసామిత మిళీయ మూర్తిని ప్రతిష్ఠిస్తూ ... సేద్య విహీయతంలో కన్నుని రాల్చుకొన్న కలలా గుచ్చం పట్టుకొన్న చేతక్ .. ఉరామర శూన్యంలో పారబోసుకొన్న నివృపుల దేహ దండన ఎత్తి రాల్చాక .. నిల్చిపోయిన వికారపు నిద్ర మధ్యలో ఊరేగే సందడిని మోసి .. దేహం మార్చుకొంటారు.

బెంగుళూరు బ్రహ్మ ;

ఇదంతా ఇంత హఠాత్తుగా ఇలా జరిగిపోతుందనుకోలేదు.. ఏదో మాయ కమ్మిందా ? లేదా మెదడు స్తంభించిందా? అర్ధమే కాలేదు. అంతా సరిపోయినట్లుగానే లేదు.. ఆ సెమినార్ హాలంతా ఏదో వర్షం కురుస్తున్న హోరు.. చేతక్ నాలోపల తిరుతున్నట్లు అలజడి.. ఉండిపోయిన నిద్ర సూర్యుడి హేళన కప్పిన నులినొప్పి కేకలు..వీడు నాతోపాటు .. ఇడ్లి తిని .. టీ తాగిన వాడేనా ? అని.. అందరూ ఊగిపోతున్నట్లే ఉంది.. చప్పట్లు కొడుతున్నట్లే ఉంది.. ఏదో మహా వైభవం నా లోపల నిండుతున్నట్లే ఉంది.

ఒకానొక సలపత కలిసిపోయిన విపత్తు మండలంలో ఊరేగే కదిలికని సర్దుకొని .. ఈడ్చుకొచ్చిన గంభీర స్థలంలో చేర్చి పెట్టుకొన్న కదలికల్ని నేర్చుకొన్నట్లే ఉంది.. ఎప్పుడూ అదే అనుభవం.. వాడు నా ఒక్కడికే ఏదో మహా వేదికపై నుంచి వినిపిస్తున్నట్లుగా ఉంది.

మాట్లాడుతున్నాడు.. ఆ మాటల అర్థం లోకి వెళ్ళేలోపు.. తల ఒంచి ఆ ఇమాజినేషన్స్లోకి వెళ్ళేలోపు .. మళ్ళీ తల ఎత్తి వాడిని చూసే లోపు అక్కడలేడు .. గుడిసేవకి కనిపించలేదు.. బలమైన నిస్పృహ .. పరుగున వచ్చి .. బయట చేతక్ కోసం చూస్తే అదీ లేదు. నా లోపలంతా ఏదో తెలియని నల్ల నవ్వు నిండిపోయినట్లుగా అయిపోయింది. సమామయ నిద్ర వరదని మోసుకొన్న ఆలాపిడి దృశ్య గమనంలో .. ప్రతీసారి సరిచేసుకోలేని .. కలల ఊపుని పక్కకి లాగి.. అటు..ఇటు ఊపి .. సరిచెయ్యని కథల మధ్య తిరగబడి.. ఉండీలేక ఒప్పుకొని.. శరీర ఊళల పట్టుని దువ్వి.. కళ్ళని కలిపి మాట తీసుకున్నాక ...

కల మడతలు పడి .. దుఃఖ వివర్ణ గతిలోకి మతి తప్పి రాలిపోయినట్లు.. వాడిని ఎలా అందుకోవాలనేది .. నాకు ఎంత ఆలోచించినా అర్థంకావడం లేదు. నిషిద్ధ ఆలోచనల అలజడి అప్పగించిన కినుకని మెలితిప్పి .. దేహ రమింత అడుగుల్లో చేర్చుకొన్న ఇంగితాల ఊర్పుని పొగగా వదిలి .. ఓ మంచు చలన మూర్తుల శ్వాస చిలుమిని దుల్లగొట్టి .. రెండుసార్లుగా విడిపోయిన పుట్టుక..

8 నిశాచర వైణికుడు ;

నా ఎదురుగా నిశాచర వైణికుడు నిలబడి ఉన్నాడు.. ఒక్కసారి నవ్వాడు.. నువ్వీ బెంచ్ మీద నిన్నటి నుంచి నిద్రలో ఉన్నావ్.. నీ లోపలి నా మాటని తీసుకో..

అప్పుడు ఉలిక్కిపడి వింటున్నా.. ఒక స్లిప్ నా చేతిలో పెట్టాడు .. దానిలో స్క్రాప్ ఏజెన్సీ అడ్రస్ ఉంది.. ఇదేంటి ? అన్నా?

వాడు నవ్వి.. నీ మిత్రుడు .. వెళ్తూ వెళ్తూ .. ఈ స్లిప్ నీకివ్వమన్నాడు.

అప్పుడు వాడి ముఖంలో చూసిన వెలుగు నేనెక్కడా .. ఎప్పుడూ .. చూసి ఉండలేదు. కొన్ని కోట్ల తెల్లని కలువలు నిండిన కొండపై .. సూర్యుని ఆశీస్సుని కురిసినట్లు.. మానస సరోవరంలోకి ఓ హిమాలయ గోళం దొర్లినట్లు.. లక్షల వోల్ట్ల పిడుగుని సముద్రం మింగినప్పుడు కెరటాలలోంచి ఎగిసిన నురుగులా ... నేనెప్పటికీ మర్చిపోలేను..

అదో చీకటి .. వాడి లోపల .. ఆ శృతి అర్థం కాకపోయినా .. మరేదో అనంతంతో కలిసి చేస్తున్న ఆత్మ నర్తన అప్పుడు నేను వినే సంగీతం. అదేమీ ఓ instrumental ఒరవడి కాదు...

ఇదే ఇలా లేదు.. కానీ అల్లానే ఎదురై ఎప్పటికైనా మారుతుంది.. వాడు పరిచయస్తుడే.. కానీ కాదు.. వాడు .. ఆ వీధి.. ఆ షాప్ ... ఆ నది.. ఆ పడవలో తిరిగినవాడే..

అంతమాత్రాన నాకు దగ్గరవాడు కాదు..

భయం కడిగిన అర్ధరాత్రి .. నా వీణలోంచి మోగిన అడుగులు వాడివే.. కానీ అడిగానా ? వాడు ఒప్పుకోడు...

మృత్యువుతో తలపడక... ఏదో రాజీ కుదుర్చుకున్న విశ్వాసిలా కనిపించాడు. స్ఫటిక మహాజాలంలో రోజూ పుట్టే .. వెలిగే నిద్ర స్ఫురణ .. ఆనంద తాండవశిలలా ... నా నిశాచర వీణని నేను తాకీతాకగానే అదేదో అద్వితీయతని వినడం ... ఏదో శృతించక ముందే వినపడటం ఇంతకుముందు ఎప్పుడూ లేదు.

7 నల్ల ఉత్తరం ;

తలనుంచి కాలి వేలి వరకు..స్మర మండలం లో పూనిన శ్వాసతో .. నల్లని కెరటాల జూలుని బిగించి కట్టి.. ఓ తూఫాన్ రాత్రి వదిలినప్పటి అలసటగా .. నేను వాడిని చూసినప్పుడల్లా ఐపోతాను.. వాడెక్కడికీ పోడు ... నన్ను వదిలి పోవడం వాడికి అసాధ్యం.. ఏదో వదిలి పెట్టి వెళ్ళాడంటే.. పద వెళదాం .. అక్కడికే వెళ్తే ఏదోకటి తెలియక పోదు..

కాగిపోయిన చిమ్మ చీకటి.. ఒంటరి శత్రువు లేని ఎదురు దాడి.. కంట్లోకి జారిన నిషామిత కేవలం.. పోటు పెట్టే వరద బొట్టు తుడిచినా నల్ల బట్ట. అక్కడ పేర్చిన నల్ల బల్లపై వాడు వదిలి వెళ్ళిన కలువల గుచ్చం.. కొన్ని మాటలు నల్ల సీసాలోంచి పొంగి.. నా కాళ్ళని తడుపుతున్నాయి.. అయినా ఏ చప్పుడూ దగ్గరకి రాలేదు.. కదులుతూనే ఉన్నాయి.. వాడు ఇక్కడే ఎక్కడో దగ్గరగానే ఉన్నాడు.. మాట కలిపి తూలుతున్నాడు.

స్పందమితి అవశేషంలో కూరుకు పోయిన ఆందోళన చేసి పెట్టుకొన్న .. సరాసరి నిద్ర ఉత్సవంలో .. పోటుపెట్టే దేహగృహాల కైపుని వదిలించుకొంటూ.. సరిపడని గత వలయ ముట్టడిని కూర్చుతూ.. ఇక్కడే దిగబడిన నడకలు ... వాటిని దులిపి మొదలవుదాం..

13 దేహలౌల రూపుడు …;

నేను చూసా వాడిని ... ఆ మార్కెట్లోకి వెళ్లడం.. కానీ అది నిన్న .. ఐనా పర్వాలేదు.. అక్కడే వెదుకుదాం.. దొరుకుతాడు.. నాకు తెల్సు.. వాడికి మరీ ఎక్కువ దారులు గుర్తుకి ఉండవు.. అందుకే ఎప్పుడూ ఒకే దారిలో వెళతాడు.. ఎక్కడ ఆగుతాడో అక్కడ ఏదోకటి వడ్డించడానికి జనం ఎగబడతారు.. కానీ ఎక్కడా ఏమీ తినడు .. ఎవరేం చెప్పినా వింటాడు.. అనుకోని రక్షా కవచంలా కనిపిస్తాడు..

ఓ సారి ఓ డాక్టరు మాట్లాడటం చూసాను.. వాడు వెళ్ళిపోయాక .. డాక్టర్ని ఏమైందని అడిగితే .. డాక్టర్ తన అనారోగ్యం గురించి వాడి సలహా అడిగాడట.. నేను విని నవ్వుకొన్నాను.

. లౌలత కరిగి.. లోపలే కదిలి.. సరిపోని ఉపరితల నిద్రగా నిండి.. సరిపోని విశ్వ సార్థత కంటి మూటని వదులు చేసి సరిపోలని నిద్ర కథల తీర్పుని తప్పిస్తూ .. నిండిపోయిన విశ్వలీనతని ఆరజాపి.. పడిపోని దేహ జాగ్రత్తని కలుపుతూ.. ఇంకిపోయిన జాడలేని దాటి .. పొగ కమ్మిన దేహం నాకెంతో దగ్గర.. నా ఇల్లు పక్కనే వాళ్ళు కట్టి వెళ్లారు. మాటని చిత్రిక పట్టి .. ఊసులో మునిగారు.

ఆ మార్కెట్లో చాలాసార్లు చిత్రమైన వస్తువులు కొంటూ కనిపించాడు.. పెద్ధగా మాట్లాడాడు.. ఎప్పుడూ తింటూ కనిపించలేదు.. మాటకి తెలియక సనగా లేదు. ఆ నవ్వు .. చేతక్ చప్పుడులో కలిసి .. ఆ మార్కెట్ అంతా వినిపించేది.. వాడు ఎదురుపడ్డప్పుడల్లా .. ఏం కావాలిక్కడ ? అని అడిగినా .. ఎప్పుడూ నవ్వు తప్ప ఏదీ చెప్పలేదు.. ఉండుండి మాయమైపోయేవాడు.. వాడి వెనకాలే వెళ్లి తెల్సుకొందామన్న... పెద్ధగా గొంతు విప్పడం చూడలేదు. కన్ను కలపడం వినలేదు.. వర్షం .. ఎండా .. చలి లోనూ .. ఆ చేతక్ మీదే...

6శేషశయ్య పై నిశ్చంతరుడు;

మృత్యు గర్భంలో .. శ్వాస మహా ధుని పట్టుకొన్న అసామిత దేహ కాండ .. ఆశీరుత రుణ కవ్వం మునకల ఎద్దడితో నిండి ఊరుతూ... ఆందోళన .. చివరి అంకం లో ఉన్న.. నా ఈ మృత్యు సంప్రోక్ష నిద్రని వదిలి ఎక్కడికీ పోడు.. సరి చెయ్యని సమయ ఊలంలోకి తన తడి చప్పుడుని తెర్చుకొన్న పడవల అలతి లాలల సముద్రంగా నాకు వాడు కనిపిస్తూనే ఉన్నాడు.. ఆముక్తపు స్వరస్పరం.. నిద్ర జోడింపుల కవ్వింత కలశాలు పొంగుతూ .. యజ్ఞ గోళాల తాకిడి .. తందన ఆకస్మిక అయస్కాంత రుణాలు పారబోసుకొన్న చలన నిష్కృతిలోని .. శరీర గరిమిని తాకిన పుట్టుకల సెలయేరు .. మూట కట్టిన తొందరపాటులా ఉండిపోయిన ఎదురు చూపు.. వర్ధనలేని శ్వాసకాపు వాడిపోయినా వదలక..

పదే .. పదే .. వాడి ఆ మాటలే గుర్తుకి వస్తున్నాయి.. తదనంతర కథా గేలానికి చిక్కి .. ఒక సన్నని శ్వాస గుహలో తడి వానల బుట్టని చప్పుడు లేకుండా లాగుతూ మృత్యువు.. అదే అందరిలో ఉంది.. కొంతమందిలో ఆగాగి సందడి చేసినా ..ఆడి అలిసిపోయిన పిల్లల నిద్ర పోతుంది.. కదలికలు ఉన్నంత మాత్రాన తనలోపలికి తీసేసుకొంటుందని కాదు.. కొన్ని కొన్ని సార్లు అది చాలా ఆలస్యంగానూ ఉండొచ్చు..

నేను కంగారుగా ... ఇంకెన్ని రోజులు ఇలా మంచం పై సేవ చేసుకొంటూ .. నువ్వేం చేయలేవా ? అని అడిగాను.. వాడు అదోలా మెత్తని ఆందోళనతో చూసి..

సరే .. రాత్రికి చేతక్ ని రిక్వెస్ట్ చేస్తాను.. ఆ మృత్యు మాయల మహా దీవికి తీసుకు వెళ్ళమని.. నీకోసం అడుగుతాను... అన్నాడు.

11 తాగిన వీధుల మాంత్రికుడు;

వాడు అనేక మంత్రం ధ్వనులకి చాలా దగ్గర .. ఊసూ పలుకూ లేని నిద్రదేహాల బజారులో రెప్ప పడకుండా తిరుగుతాడు.. వాడి లోపల సరోవరాలు ఉన్నాయి,, ముంచేసే పెద్ద కెరటాలూ ఉన్నాయి.. ఎవరినైనా ఏదైనా అనడం నేను ఎప్పుడూ చూడలేదు.. వాడిలో వాడు దేనికో అరుచుకొంటునట్లుగా ఉంటాడు.. పెద్దగా అరవడం చేతకాని వాడిలా ఉన్న.. వాడి ఎర్రని కోపమూ ఓసారి మాత్రం నేను చూసాను.. ఆ తర్వాత నేను భయపడి వెళ్ళక పోతే .. వాడే ఒక రోజు నా దగ్గరకి వచ్చి .. ఏదైనా మాయ చూపించమన్నాడు..

నేను సంభర పడిపోయాను.. అన్ని సిద్ధం చేసుకొని వాడిని పిల్చాను.. నేను వేదిక మీద .. వాడి కింద ప్రేక్షకుడిలా ... గంటలు జరిగిపోయాయి.. చెమటతో నిండిపోయాను.. ఆందోళనలో శ్వాస తీసుకోవడం కూడా మర్చిపోయాను.. వాడు నవ్వుతూ చూస్తున్నాడు.. నీరు పోసిన సన్నాహ సూత్రాలు.. కదలికలేని ఎడారి తంత్రులు.. ఇగిరిపోని ఆపదల ఎదురు పిలుపు.. కదిలిన గొంతులోని దీర్ఘ భాషణ మోగే చీకటి పలవరింపు.. సాయుఅహ్యాతలపై కదిలే గాలి అలల నుదుటిలో మోగే గంటల రేవు.. కన్ను మాసిన పడవ..

వాడి ముందు.. అన్ని గంటల తర్వాత కూడా .. ఒక్కటంటే ఒక్క మాయని కూడా చేయలేకపోయాను.. వాడు నవ్వి.. నా భుజం తట్టి .. నవ్వుతూ వెళ్ళిపోయాడు.. ఆ తర్వాత నేను ప్రయత్నిస్తే అన్నీ సానుకూలంగా ... అనాయాసంగా జరిగిపోయాయి. స్తంభితత ని దాటినా కదలని అయోమయం.. కనపడని కల .. రంగు లేని నవ్వు.. ఉబికిన మృత్యు స్పర్శ కట్టిన తెర.. జ్ఞాత నీదీక్ష కరిగిన వాకిలి.. కంటిపోటు.. నిశ్వాస రార్ధన.. ఒంట్లోని జ్వర మాల తెగిపోయిన చిత్తడి సలపరం.. సంధి చెయ్యని చీకటి ఇంట్లో పొగల గుయ్యారమూ.. పెద్ద నాలిక ఏడ్చిన నవ్వు.. రుచి తెలియని మాయలో గడ్డ కట్టిన సమయ ధూళి..

నన్ను ఇంతకంటే ఏం అడగొద్దు..నువ్వు వెళ్ళు ... అన్ని గమనించు.. అందరికన్నా నిన్ను వాడు వదలడు .. వాడి ప్రతీ ప్రయాణం నీతోనే రాసి పెట్టి ఉంది. నీకోసం ఆగి అక్కడే ఎదురు చూస్తూ ఉంటాడు.. అక్కడా నీకు ఎదురయ్యే ప్రతి అనుభవాన్ని ఆస్వాదించు .. అనుభవించు.. ప్రశ్నలు వద్దు.. అన్ని గమనించు.. నీకొక మహానుభావం సిద్ధంగా ఉంది.. ఆ తర్వాత దానిని మేము నీ ద్వారానే వింటాం.. ఇక్కడ నా మాయకి ఏ నిమిత్తము లేదు.. వాటికి అతీతంగా అది జారుతూ వెళ్తుంది.. అనుగమించు.

సందర్భాలు ;

ప్రార్ధిత సాచివేతలు... కన్నుని జార్చిన చీకటి బొమ్మల వేడుక

కులాసా నీరుని.. నుదిటిపై పసుపు ఛాయల గొడుగుని.. నడకలో వేలాడే సాచివేతల ప్రార్ధిత గతుకుల చుట్టు బాటని.. కలబెట్టిన గాజు సీసాల్లో .. దుప్పటి మాడుగుల సణుగుడులో .. ఉందీ లేకపోయినా స్మర మూర్తి కదలికలో ఊరేగే చిత్ర పల్లపుల ఇంటిలోకి తను సాగుతూ... కన్నుని జార్చిన చీకటి బొమ్మల వేడుక.. అదిమి పెట్టిన నిద్ర.

రొమ్ము సారించిన శ్వాస ధమనుల ముద్దని అరగదీసి .. గొంతులో తోడుకొన్న ఇహేత రాజీలని తోడి.. ఆ చెట్టు గాలించినా నిద్రగా దొరికాక .. మాట వినని నిద్ర రెక్కని ఊడదీసి కునుకుతో.. చెల్లించిన శరీర కూర్పుని సరిచేసి.. ఆ పై గాలి తెమ్మెరలో ఊగే కలని నెట్టుకొని .. జోడింపులు లేని తమక నిందనే కదిలిస్తూ .. ఖాళీగా ఉండిపోయారు.

బొమ్మల చీకటి అలికిన గోడల్లో .. కథ మొత్తం తిప్పి రాస్తూ .. తీరికల మండలంలో సాచివేసిన కదలికల్ని వద్దని.. మృత్యువుని జార్చుతూ.. ఆ పడక గదికీ .. అనుకోని ఉన్న శీతల ద్రోణికి రంగు మార్చానని.. ఒక్క మాటైనా ముందు చెప్పలేదని అలక.. పెద్ద గాలి తొందరలోని కునుకుని నానబెట్టి.. సరిచెయ్యని.. దీర్ఘ భూమిలో వేడుక..

తను పాతి పెట్టి వెళ్ళిపోయిన విగ్రహం దొరకలేదు.. కటి బూజుని తుడిచిన నిద్ర ఆచూకే తెలియని లేదు.. ఊడిపోయిన చలన భ్రాంతి ముద్ర ఇంకా తుడవనే లేదు.. మృతుధీర కనిపోయిందని ఎంత నమ్మించాలని చూసిన .. నమ్మక .. తూలనాడి వెళ్ళిపోతారు.

## 10.శరీర ఆహాయ  సేవలు..  నిందకి పేర్చిన చూపు.. ఏడేడు ముక్తాల ఇల్లు

రస రేపమూ.. కదిలిక అలుముడులో పేరుకొని .. శరీర ఆహాయ  సేవలు ధ్వనించక ముందే .. తన కబురు తెలుసుకొన్న నిద్ర గురుగులు.. ఊడ్చివేతల కంటి దూలం విరిగిన నుదిటిలో .. కల్ప కూడికలు.. ఒళ్ళు పట్టిన తీసివేతలూ.. పులమారిన లెక్కలు.. రాలిపడ్డ నిద్ర క్రమాలని కలిపి పెట్టి .. సుళ్ళు తిప్పి.. ధార చేసి.. ఏడేడు ముక్తాల ఇల్లు .. రెప్పలు అడుగుకంటా నానబెట్టిన గొంతు చీదర అంపకంలో రైలు.. స్టేషన్లో అప్పుడే పుట్టిన పెద్ద లోయ.. తను వాలిన చెట్టు.. కొంచెం వణుకుతున్న వంతెన..కాగడాల వాన .. చెమట సంచీలని కూరి .. గుహల మహాంతర్యా సర్దుబాటుని లేపి.. విశ్వ రాజీత లేని కధనాల కెంపుని సదా అరగదీసి.. సరిగా అతకని పేర్పుడుతో.. కథని వదిలారు.. ఎవరూ పరాయిగా లేరు.. శత్రు శిక్షల పేజీలో అప్పటికే దిద్దిన ఎర్ర పేరాలు..

నిందకి పేర్చిన చూపు..చిక్కబడి .. గొంతులోకి .. ఊగే దాడిని దాచిపెట్టిన నదుల కోలానియత.. అపార్ధ గయనీయత .. తోడు రాణి చీకటి జూలుని దువ్వి.. హయలం.. అటు చేరిన గుసలా మూర్తికి వెనక ఉంచిన గూటిలో ... తాయిల ముంపులు.. ఉంది దూకేస్తూ.. చీలి పట్టేసుకొంటూ.. కాగి ఒలిచేస్తూ... నీలిగి దట్టిస్తున్న ... కల మూగులో జోడించిన చూపుని సరికి చేసి.. చల్లారిన పెదాల నలుపుని రుద్దిన కళ్ళని చెక్కుతూ ... నింపిన గాలి అలల క్రమాన్ని మార్చి పెట్టుకొని.. సరిచేసుకొని .. నిరా కఫం మాటకి అడ్డుపడి .. నాల్కలు చూపుకి చేర్చి పెట్టి.. రుణ తీరుని గాలించే నిద్ర సగంలో .. సమాధి సరిలేదని తను అప్పుడే వెళ్లిపోయింది.. చంచార్య అసమ ధూళి కమ్మికొస్తున్న పుట్టుకలు ఊట.. కాసిన్ని చెట్ల తోపులో నెగిసిన నవ్వు చురకలు .. జిగురు పూతలు..

దీవి గసల చెమటని ఊరబెట్టి .. నుదిటిలో కత్తిని దించిన చీకటి మొక్కుతో .. సరి కాలేక.. వెనక్కి చేరి ఉండలేక.. గంటని సాగదీసి ఆపనూ లేక .. సరిపడే నీటి ఒంపుల్లో.. ఏడేడు ముక్తాల ఇల్లు .. పట్టించి పోయిన గుర్తులని ఇంకా గట్టిగా రుద్దుతూ.. పూర్ణ సరళీత .. రమనింపు.. అక్కడొక పాత నవ్వారుతో నేసిన గుడి .. నది లేని నిద్ర ఊడలతో చీకటి ఏడ్చినా వదలని మడత కొండలు.. అప్పటికే నదిని తవ్వి తిరిగిన ఆమె అరచేతులు.. కథని నింపుకున్న నల్ల కన్నుతో సత్రాల కొరివి.. దేహ సహాలాస రుణ కొండ .. పూసలు తొడుక్కున్న నిండు కడుపు.. శరీర తీగలతో నదిని బంధించి ..వ్యాకుల నిర్ణయాన్ని చేర్చి పెట్టి ...

తన కథని అక్కడే దాచి.. ఇల్లుని రాత్రికి రాత్రే దాటిస్తూ .. ఒకంప మర్దనల కైవళీయ .. ఆర్ద్ర పోలికల శరీర మితిని కప్పుతూ మంచు దోషాలు.. దూర గ్రహణ సంధి.. సంకెలల రొమ్ముని ఉడకబెట్టి ,, శ్వాసలో క్రియాధీరని జోడించే జీరల పోటు.. అక్కడే ఇరుక్కు పోయిన పొడుగు కాళ్లతో సరి లేని ఉపేక్ష భయాల కీడుని తడి చేసి తుడుస్తూ ...   అదో నిరంతరం.. ఎండిపోయిన గొంతు.. తరగలు పట్టిన గాజు తొట్టె .. మాట కలపని సమయ వ్యాకుల మోసుకొన్న గడపలో ఊరుతూ.. పేర్చిన చూపు... త్వరపడి సాధనాల ముద్దగా గడ్డలు కట్టి .. రతీ స్తూపం.. పగగా ఉండిపోయిన లాంతర్ల కింద ఆవిరి కొండల గుహ.. కుండలిని సర్ది పెట్టిన పడవ.. అటు పక్క ఉండిపోయిన నా పోలికల సమాధి.. మృత్యు ఋణం కుదురుకుని .. గాలుల సన్నాహా సంబర మోసుకొన్న ముఖాల సుడి...

ఇంట్లో పట్టి పోయిన .. చీర విడిచిన.. నీరు తుడిచిన .. విందుని బోర్లించిన కల నగుబాటు... ఊరి మరక.. గుడి నిమ్మళించిన దేహ రేఖని చదవక ముందే .. వాడు చదివి మరి కనిపించడు... కదలని గుమ్మాలని ఆహాయ సేవలకి అప్పగించి.. వెనక్కి తిరిగి చూడని మధ్య గదిలో కూరుకుపోయిన ...బయట పాడనీ మృత్యు భాషణ తిప్పి చెప్పుకొని .. వినికిడి నరాల్లో కోలాట ముడులని కాల్చి.. పారబోసుకున్న దోసిలి ముడుపులు.. కలివిడి ముక్తాల ఇల్లు .. బయటకీ .. లోపలికీ తిరిగి .. గుర్తు పట్టక .. అటే వెళ్లిపొమ్మని చెప్పి.. గాలి తీపిని సరిచెయ్యలేక గుక్క పెట్టి.. సరి బొమ్మలు తీర్చి దిద్దిన కలకలంలో మీదకి విసిరినా .. తొణకని పడవలు.

చెమ్మలు రేపిన మెట్లు.. మాటలు మగ్గిపోయిన జత కావడిలో బరువెక్కిన నిద్ర తాఖీదులు... పలకరించే దోసిలి గడ్డల్లో చిక్కిపోయిన నడకలా నశ్యత .. పీల్చి వదిలేసాక... బరువెక్కి .. తిరగబడి .. గొంతు పట్టి .. నిలబడి.. తలకిందులు చేదు బుజం బరువెక్కి.. నీరు పట్టిన కీడుతో గోడలని అలికి.. తన మంచం మీదే ఆ మసక విగ్రహాలని పగలగొట్టి.. నిందలని ..కాదని విసిరి కొట్టి .. చేరమనక  ముందే గాలి సలపరాలతో అంటుగట్టిన ఇల్లు.. అటు పక్క సుమారు దూరంలో పైకీ కిందికీ సర్దిన స్మశాన నివ్వెరగా  ఎగిరే నది..

మరో తెరల శూన్యం లోకి తెల్ల నురుగుల దేహ పూతతో తను .. గాలించాను.. కదిలి మళ్ళీ పిలుచుకొని .. చేరేనా ? అన్నాను. జోడింపులతో కలిపి పెట్టుకొన్న అలసటల కప్పిన నాల్కల నవ్వుతో ... కనబడి అంతలోనే ఏడ్చాను.. ఇప్పటికే నేను గుర్తులని కాల్చుకొని ఒరిగానని .. బయటపడలేక వాళ్ళు కిందా మీదా ఐనా .. ఇంకేం చెప్పుకోలేని .. ఉపరి శిధిలాలతో జోడించిన చీకటి స్వపాయతని కడిగి .. ఇంకా కాస్త చోటుని ఇవ్వమని ఇల్లు సాగదీస్తారు.

నిరా పూనక మొవ్వుని రాత్రంతా ఉడకబెట్టి ... అసహాయ నిరాదాపుల్లో కూరుకుపోయాక కలబడి.. ఊసు కలపని రెప్పల మధ్య చెలరేగి.. శరీర నివ్వెర గంధాలని అరగదీసి.. బొడ్డు చుట్టూ నదిని కప్పి.. అంతలోనే అరిచి.. పగటి రొమ్ముని కోసి పళ్లెంలో పెట్టి.. చల్లబారిన నంజుడు గదిలో .. రాతి విగ్రహాలని చెక్కే చేతి వేళ్ళని జమ చేసి.. తనది కాదని.. తనదే కాకుండా పుట్టలేదని ...స్పృహని వడపోసి ఖాయం చేస్తూ .. తిరగబడ్డాక దీర్ఘ తమళంలోని పొట్టి పొట్టి రేవులు.. మసి దట్టించి పూసిన పడవల రేవుని.. దీపం ఆర్పేసి చేరుకొంటూ ... వాన గుప్పిళ్లలో తాళాల నసకాలు.. ఉండీ లేనివి.. లేకుండా ఉన్నవీ.. గమనించి కాలేనివి.. దగ్గరగా దూరమయ్యేవి..

సందర్భాలు ;

తను నా రెండు గదుల మధ్య కన్ను ... నిశ్వాస సాయుజ్యంలో గడ్డకట్టిన సముద్రం

గడ్డదన కొండల్లోకి ఊడ్చిన మంత్ర ఊద్యం.. తను నా రెండు గదుల మధ్య కన్ను.. రేపి.. పట్టి.. నెట్టి.. కట్టి.. ఊరబోసిన రాత్రి కుండని వేలాడదీసి.. కనుసన్నలపై గుద్దిన నిద్ర పొంగులని చుట్టి.. కదలిక మార్చేసి పోయిన నిరాకార తీర్థంలో ఊరేగే సమాకార నిర్ణయ బందమూర్తుల కైపులు.. తలనీత విసురుడు గాల్పు.. పెద్దదైన వంట ఇంటిలో.. తన కోసం ఏదీ లేదు .. వండానికాని.. అన్నీని విసిరికొట్టింది.. తల పట్టుకొంది.. గొంతు నిమురుకొంది..

ఏం చేద్దామన్నట్లు .. నేను చూస్తే.. నాకు మాత్రం తెలుసా ? అన్నట్లు ఎర్రగా చూసింది.. అలా కలిసినప్పుడే .. కావాలనే .. తను మసక ముడినీ.. నిశ్వాస గుంపుల పరుగునీ .. పడవ కట్టిన చెట్టునీ వదిలించుకొని.. సర్దుకొన్న గొంతుతో .. ఊదుకొన్న శరీర సఫలతల ముట్టడిని చెమరించి.. గదుల మధ్య పుట్టిన కన్నుతో గోడలని జోడించి ..మెత్తని దీర్ఘ బావిలో నీటి తోడుకొంటానే .. అటు ఇటు కదిలిన ముఖాలని అప్పగించి.. భాషణల ముద్దని మరగబెట్టి.. దళసరి ముంపు పేజీలతో.. కాగిన .. పెద్ద దీవి గంటలని పడవలకి ఎత్తి.. వాళ్ళు చేర్చుకొంటారు. ఇప్పటికే చెప్పుకొన్నాను..

విసిగిన కొండనోటితో నల్లబారిన గూటిలో .. భద్ర పేర్చిన చెక్క బొమ్మని నరికి ,, గది చోటిని కప్పుకున్న చేరి సగపు కవ్వాల చిలికిన చిక్కని నలతని వెచ్చజేసి.. కలలో దాచిన ఆత్మ మంటని ..రైలుతో లాక్కుపోయి సముద్రంలో వదిలారు..

సాయుజ్య సామ్య వికరేయంగా ఉండి ... రెండు సంచీలని దులిపి.. రెండు కాళ్ళనీ కలిపి.. ఆ పై గదుల్లో రెండు సమాధులని ఆరబెట్టి.. ఒకే విందుని సిద్ధం చేసి .. దుప్పటి మాత్రమే అడ్డుకడతారు.. పెద్దగా నిద్ర పోరు. కానీ అటు పక్కనుంచి ఊపిరి తీసే చప్పుడు లేదని కబురు పెట్టి పెట్టగానే.. సిద్ధంగా ఉన్న చితిని వెలిగించి.. కాగడాల దారిని తయారు చేసారు. గడ్డ కట్టిన సముద్రంపై ఇరుకున్న పడవ.. రొమ్ముల సంచీ వేలాడుతున్న కొండని చూసి .. తను గుక్కెర పడింది..

చలి పుట్టలో కొప్పుకి చుట్టుకొన్న పాము.. కుబుసం వదిలిన నవ్వులొంచి.. విష జీర బుసకొడుతూ ... నిశ్వాస సాయుజ్యంలో గడ్డకట్టిన సముద్రం .. అక్కడ అలా మాత్రమే ఉంది.. అలానే ఆగిపోతుందని అనుకోలేం.. రావలింతలోని శరీర నొప్పుని ఉడకబెట్టి.. కాళ్ళని అద్దితీసిన దుప్పటి కింద ఇంకా మరో దేహం చల్లబడే ఉంది. కొంచెం ఇక్కడే అయస్కాంత తాడన లేని వివరింపులతో పగిలి .. హెచ్చిన ఆవిరి కణజాల మూర్తులని సంధి చేయించి .. మరి కనబడరు.

11.గాలి మూపురాలు.. పిడుగుల రొమ్ము మునక ... కందిన నిలువు చావు

సర్ది చెప్పుకొన్న అక్కడి గదుల్లో .. ఇంకా కొన్ని గంటలు ఇమ్మని .. తనో మూల విగ్రహ గతిని చేర్చి పెట్టి .. తగలబడి గాలి మూపురాలు .. చేతుల్లోకి పట్టుకొన్న వాన గజ్జెల పంటని ఇంకా కోయనేలేదు.. తాకాలని తను.. మరోలా ఏం చెయ్యాలా? అని నేను.. ఘర్షణని దాటిన నిద్రా ఊగుడు .. కంట్లో దాచుకొన్న నిరూప ముంపుల దేహ మార్పులు.. ఓదార్చి చెప్పుకొన్న నిద్రా వార్తల కంటిసొనలు.. ముగింపులు.. మూలాన పెకిలిన కల నొప్పిని కాల్చే దీపాల గరువు. కంటి విడుపులు .. రవ్వల పూత పెట్టిన మూల పుట్టుకల విందుని సర్దారు. వదులు చేసిన గాలి మూపురాలు ఇళ్లలోకి చొరబడి ..ఉండిపోయిన కథలపై .. కాళ్ళ జఠరని ఆరగించి .. చిత్ర మైధునాల ఒరవడి రక్షా రొమ్ము మునకలు చప్పుడు చెయ్యక .. చేసీ .. పిడుగులా పడిన వీధి.. ఉనికి నిన్నది కాదు.. నిర్గుణ అనుపాత అమాసలో ఊరే కన్నుల కైపు.. సదాను సజ్జరితంలో కొలవబడి.. ఆగుతూ వెళ్లి.. చేర్చుకొని ఆగి.. చీకటికి వదులు చేసిన నిశ్య మడుగుల కిందనే దేహం దొరుకుతుంది.. అక్కడ మాట ఆగిపోదు .. నిండి పోదు.. చెరి సగంగా ఉండిపోదు..

ఊరట పెట్టిన పిడుగుల రొమ్ము మునక .. తన దేహం చెప్పిన పేజీల్లో పడి మసకబారిన కలల మునకనే తను నాకిచ్చి.. చీకటి దొంతర్లోకి దుమ్మెత్తి పోసిన దేహ క్రియలు ఊరేగుతూ.. తడుముకున్న నిద్రా ఊరటాల గాలివాలు కొండల్లో చెమర్చిన ... మహః కమ్మిన శపిత గొంతులో ..కందిన నిలువు చావుని సరిచేసి మెరిసిన నడక.. కన్ను పట్టిన చలి గొడుగులా బూజు.. విరిగిన గుమ్మము .. పొర్లించుకున్న శరీర దాపుల్లో .. కేకని దట్టించిన మృత్యు విపత్తు మునకలని జోడించి .. తనకి కనబడని చూపుతో తలపడి .. ఉండిపోయి.. నిఖార్సైన ఆది మధ్యంలో ఊరడిల్లి .. కప్పుకొని రాల్చిన నటనలని వదిలి.. ఉనికిని దూరం చేసుకొన్నా బోర్లింత ముహూర్తంలో .. తిరుగుతూ.. మాట పోల్చిన కథలని తప్పి రాల్చుకొంటూ కంటి విడుపులు ... విపోల కంగారులోని పోలికల తొందరపాటు. కాకపెట్టిన నిద్ర మండలంలో ఓడిపోయినా ముహూర్త ధ్వనిని కరిగించి.. అనిశ్చయా పాదాల ధృవంలో కదిలే విశ్వ గోష నమిలేసిన ముఖాల చెల్లుబాటు.

తాడు తెగిన నిద్ర ఊసుల గొంతూ.. చలన ముఖాలపై కదిలే నిద్ర విందుల చెరి సాగవు నిరాశ .. కప్పి చూసిన కలతో.. తలా నేతలు.. గుండ్రాల నవ్వులో దోరగా నిండిన కొప్పులని కొట్టి.. పాకు తున్న నది.. గింజుకొంటున్న ఇల్లు.. ఇదే నిధానమూ... దారి కణాలు విచ్చిళ్లిన శరీరగుండాల్లో విస్ఫోట జ్వరాలు.. ఆశని ఘాతంలోని పాటని మరిగించి ... గొంతు ధారలో నెరిసిన పొగల మట్టి.. ఊరికినే ఉండిపోలేను.. కథని దాచుకొని చెప్పుకోలేను.. ఎక్కీ ఎక్కక నడకని ఆలించి పట్టుకోలేను.. పైకే జరిగినా .. కిందే ఆగినా నేనే .. సమయ నిపజంలో ఊడిపోయిన కాళ్ళగా కనిపించి అంతలోనే .. ఊరకుండా ఉండిపోయిన సత్య కథనాల ఆవిరిగట్టు.. జోడించి .. విడదీసి.. కదిలి .. కదలక .. నిండీ నిండక .. తడి చేరిన దేహ తమనంలో పొద్దు గొడుగులా కమ్మిన వాన చిగుళ్ల దేహ ఒంపులో చీకటి గజ గజలాడి .. కన్నులోకి దిగుతుంది.

దమ్ము కొండలు.. అడుగుకి చేరిన ఎడారి నీళ్లు.. కంట్లో చెరిగిన నిద్ర తానుల వర్ష సోదాలు ఆగక .. అదే తిరిగి కావాలని అన్నప్పుడు.. పాములు పట్టిన గుడి బుస కొట్టి .. తిరిగి చుట్టుకొని జోగుతుంది..అంతా మధ్యలోనే వచ్చి వెళ్లిపోయిందని చెప్పినా ఎవరూ నమ్మక .. నీరు పట్టిన రాత్రి గంటల ఊపుతో రెప్ప మూలన పడ్డ నిద్ర .. ఇక్కడనే ఉండిపోవాలని తనకెవరో చెప్పారని ఆయాసపడుతూ.. కదలికలేని విశ్వం చేర్చిన ... చేరక .. నిలదొక్కుకొని.. బిగుతు వసారాలో రొమ్ము పోల్చిన పుట్టుకల సారత .. ఉండీ .. లేదు.. కాదని అన్నా .. పైకైతే ఉంది. తెల్లార్లు చీకినా అదే తమకం చీకుతూ.. నిద్ర కవ్వాలతో చిలికిన ముద్దలా మిగిలిన కన్నుని తాగి.. స్మరిత దుఃఖ దండన ఊగే గాలి రొమ్ములని పోతపోసి .. తాను .. నేనని సరిచెయ్యని మసక కథలని ఆర్పుతూ.. ఉడికిన భూమి పోతల ఋణం తీర్చుకొన్న నిలువు చావు. విశ్వ ఆరామిళిత కంటి వాగులో చిక్కుకొని.. నిండిన కల సంతర్పణతో .. కొండ చుట్టిన నడకల తీరుని దగ్గరకి చేసి .. రెండో నిద్రలో తప్పుకొంటారు.

చీకటి అనుశాసన పొట్లుతూ .. కదిలే నిరాయ రొమ్ములని కాల్చుతూ ... దేహపు సాధ్య ద్రోణి అణుధ్యతలోకి చొరబడి.. చీకటి పొదుగుల కేకాని అనుసరించి.. అనుధరించి.. ఆక్రోశపడి.. కూర్చిన నిందల గుట్టలో తిరుగుతూ.. ఉమ్మరిస్తూ.. కలల నిడివిని సాగదీసి .. అటూ .. ఇటూ కానీ పునాదుల మధ్య తిరుగుతూ .. గేలం వేసిన శ్వాస తమకాలని చేర్చుకొన్న అప ముద్ర శాపాలు... అంతేగా చుట్టుకు పోయిన దీర్ఘ నెలల ఉడకమోత.. దృష్టి చలన మోపుకున్న స్మరణ ఊపులు. కన్ను పల్చని సాధ్య బొంగరాల్లో రేగుతూ .. ఎగురుతూ.. ఇంకిపోయిన స్పర్ధ ముంపుల కౌగిలి రొప్పుని చల్లారబెట్టి .. భూమి పైకి చేర్చిన నిద్ర అనుశాసన

ముప్పులని మర్చిపోతూ .. పిడుగులు దండ కట్టిన ఆయుస్సులో ఆ కథనే తిప్పి రాసారు.. అక్కడే అంతా ఉందని సైగ చేసారు.. ఆ రాళ్ళ ఇంటిపైన కథ దూకి.. తెల్లార్లు అదే పాట .. అదే గంభీరత కప్పుకున్న మృత్యు కలశాల సాగు.. అక్కడే బోర్లించిన చెట్టు ఊసిన గాలి .. పేటికలోకి పోయాకా.. పెళ్ళగించిన ఏడుపుని వింటూ తన చీరని సరి చేసుకొని మాయం అవుతుంది.

ఉండిపోవడానికి ఇక్కడే చెప్పుకొన్న ఏ అనుమానాలు ... దేహ జోరణని సరిచెయ్యని కుచ్చిళ్ళ మడత.. కంటి రశ్మిని నాకేస్తున్న స్ఫుర రంగుల పులుముడుతో కెరటాలు గుచ్చిన నురుగు.. నిత్యంత గురి.. ఉరుముతున్న నీటి ధనుస్సుని ఎక్కుపెట్టి శ్వాస గాంధార తడి నొప్పులు తగలబడుతూ .. నిద్రమితిని కంటిపోటుతో కొల్చి సరిపోని నిద్ర స్థితుల యాసటని కదిలించి ..కొల్చి పోయిన నిరాశ ముద్దలా ఉండిపోయిన కథనాల నుంచి కదులుతూ .. నజ్జు చేసిన దగ్గు నుంచి.. రాలే మరకలు.. ఎంత ఉన్నా .. ఎక్కడ లేకున్నా .. అంతా కప్పుకొని తప్పుకొన్న .. విశ్వ విలాస చీకటి తర్జుమాల గ్రాఫ్ ని చించి .. ఏకబిగిని ఏడ్చినా నిండే కన్నీరు మోసుకొని .. కలిసిపోతారు. కథ జాడించిన కౌగిలిని తాగుతూ.. నదులు కప్పిన శరీర జాగారం ఊరేగే నిద్ర తవ్వకాల మూర్తుల కదలికనే నెత్తిన మోస్తూ .. వాళ్ళు మరి కనిపించరు..

సందర్భాలు ;

విలాస సన్నని కంటి విడుపులు ... చెప్పి చూసిన నిందలు...

గుండ్రాల నవ్వులో దోరగా నిండిన కొప్పులని కొట్టి .. తల నేతలు.. తీర్థ రాతలు.. రసిలిన మధ్య రాత్రి వేడుకలు.. విలాస సన్నని కంటి విడుపులు ... ఆనవేతలు .. కూర్పులు.. కదిలించిన మాటలు.. పాకుతున్న నది.. కురిపించిన నిద్ర వీధుల్లో కలబడే గెంజుకొంటున్న ఇల్లు.. భయం ఒక ఆపద కాదు.. నిద్ర ఒక స్తూపం నింపుకున్న గాలి లయల ముద్దా కాదు.. నిద్రా జరగదు.. విలాస సన్నని నిందలు కురుస్తూ.. తన వీధి మొత్తం మారిపోయాక .. ఇంకేం లేదని నొప్పి తెలియని నడకతో భుజాలని చప్పరించి .. కత్తిరించిన గోడల్లోకి నిండిపోయి .. గరళ గొంతుతో పిలిచినప్పుడు .. వెనక గదిలో ఉండిపోయిన స్నానాల భావిని కదిలించి .. ఇంకో మాట కావాలంటారు.

చెప్పి చూసిన నిందలు ... ఇదే నిదానమూ.. దారి కణం విచ్చిల్లిన శరీర గుండాల్లో విస్ఫోట జ్వరాలు.. తల పెట్టిన క్రియలు ఉండీ .. ఆరిపోక .. లిపి తుడిచిన శరీర నిశానీ నిద్ర మూర్తుల కలబోతతో .. అశనిఘాతంలో పాటని మరిగించి.. గొంతు దారిలో నెరిసిన పొగల మట్టి.. సందర్భ అనునయంలో ఊరిన కన్ను .. దేహ నిఖరపు సర్దుబాట్లని పట్టుకొని .. గడ్డ కట్టిన చెమట గోళాల్లో ఉండిపోయిన దేహ రుజువు.. చెప్పుకొన్నాం .. చేరుకున్నాం .. చేర్చుకొన్నాం .. చిక్కుకొని ..దూరం జరిగిన నిద్ర తోపుడు గుంజలని పాతుకొన్నాం.. పెద్ద అరుపులకి బద్దగించినా పడవల రేవులో ఆ దీప స్తంభం ఇంకా కాలుతూనే ఉంది.. అలారా మంగళపు దీవెనని సరి చేసి .. గలగలలాడే చంద్ర దేవడీలో ముక్కలు .. ముక్కలుగా పడిపోయిన పూర్ణ శకలాల విశ్వ ద్రోణి.. అక్కడే కూర్చునే తను మాయమైంది.. ఎవరికి చెప్పినా వినలేదు.. నా పక్క పడి ఉన్న ఖాళీ సీసాలని చూసి .. పెదాలు తడుపుకొని.. అద్దంలోకి వెళ్ళిపోయి .. నెరిసిన జుత్తుతో బయటకొచ్చారు.. నన్ను మోసుకెళ్తామని అడిగి .. రెండు సంతర్పణా శిధిల నిద్రలేని ఎండబోసి .. అటు తిరిగి నిద్రపోయారు.

టీ పెట్టి లేపినపుడు .. నా కథ తనతోనే ఉందని ఆవలించి .. కథని మార్చి .. అటు పోయి కూలిపోయాను. దేహ జోరణిని సరిచెయ్యని కుచ్చిళ్ళ మడత.. కాళ్ళలోకి రాలిన వాన పంజరాల గుట్ట .. నిద్రా స్థితి పలవరంలో కొట్టుకు పోయే నిద్రా ముడుపులు.. సమయ పూనకంలో నెరిసిన వికారమూ ... సాధ్య నిద్ర విచలిత ముఖాలని కలిపి పెట్టిన రోజుని తాగి.. సీసాల గుట్టలో .. మాట కలిపినా చప్పుడు.. మళ్లించి పెట్టుకొన్న నలుసులా కాళ్ళ సంచీ..

కంటి రశ్మి ని నాకేస్తున్న స్ఫుర రంగుల పులుముడులో కెరటాలు గుచ్చిన... పునాది జోలలు.. కునుకులు.. వరుస తప్పిన నడకలు.. కూర్పులు.. ఐహిత చేర్పులు.. గెంజులాటలు.. కొంచెం వేళ కుదుర్చుకొని సరిపోవాలనుకొంటాం.. మాట తెచ్చుకొని కథ చెప్పాలను కొంటాం.. కన్ను తుడుచుకొని స్నాన లాల ని చప్పరించాలను కొంటాం.. నువ్వు ఏమనుకొంటున్నావో .. ఆది తను వెళ్ళక ముందే చెప్పావా ? అని అడిగితే .. ఖాళీ మునకలు తేలిపోతాయి.

12.ఊరి పేజీల నింద ... సుడి గంటలు ... మృత్యువు వదిలిన దేహ తీరు

నిరాజ్వర ఆగని వర్తులంలో ... ఒడాడిన నడకలా .. పళవిత సర్దుబాటు తెలియని నిషార కంటి తేన్పులో.. పలకరించిన ఊరి పేజీల నిందని కదిల్చి.. మాటి మాటికీ అదే చప్పుడు చేస్తూ.. ఎక్కీ ఎక్కని మత్తుని లోపలి తోసి..కథలోంచి.. కథలోకి పోయే ... దేహ సుడిగుంటల్లో తెల్లారి పోయే స్పృహన వలయ ముంపునీ కాదని.. పడవ బయలుదేరింది... లోపలంతా దేహ సామాన్లు.. ఇంటి అవసరాలు.. స్నానాల గదిలో.. అప్పుడు చూసిన నెమలి.. పడవ ఆగిన రేవుకి దగ్గరగా .. చిన్నప్పుడు ఆడుకున్న వీధి.. శరీరఫలం దక్కని అవసరాన్ని దాటి అటు పక్క కూర్చొన్న నిహిత వర్తుల.. ద్రవనిరాభార ఇహితం.. మృత్యు ఊయమ తాకిడి.. అన్వానిహితం.. విశానిత దేహ సంధిని కూర్చిన కల్లోలమై ఊగే ధ్రువ నిర్జతి.. తీరు.. వికర్ష ఆర్శ్యంలోకి పట్టుకొన్న భాషణ..

ఆ మధ్య దీవిలో ఆగినప్పుడు .. మృత్యువు వదిలిన దేహ తీరుని చూస్తూ .. తన తెరచాపని పోల్చి .. దహన క్రియలు చేసి.. ఆ పెద్ద ఆకులని కోసి... తెరచాపలా కట్టుకొని మల్లి బయలు దేరే ముందు చూసింది.. ఆ చితి బూడిద మీద మాత్రమే కురుస్తున్న వర్షాన్ని.. చూసి.. ఆనందంతో అరిచింది.. ఒక్కసారిగా పడవ అంతెత్తుకు ఎగిరిపడింది. పొటమరించిన శ్వాస సధ్గతి .. నిరూప సయ్యారంలో ఉండీ ఉండక .. నిరాధార కంటి క్షేత్రంలో పునః గతి మలినం వదిలించుకొన్న ఛాయా దీర్ఘపు దేహతీరుని మార్చే గంటలు.. కెరటాల నురుగుని తాగి .. శూన్యం ఆవహించిన నిందలు.. కైపు లల్లాయించిన నిద్ర రేఖని తుడిచి.. జ్ఞాన విలాయంలో .. కాళ్ళు కప్పుకున్న ఇసుక మేటలు.. కన్ను పెట్టుకొన్న రేగడి ముద్దల లస లస .. అవతల ఖాళీల్లోకి కెరటాలని ఒప్పుకోక కిందా మీదా పడి.. కొట్టుకొచ్చిన చీకటి ఒడ్డుల ముడిని తలకి బిగించి .. తలుపు బయట నుంచి గొళ్ళెం పెట్టి మరి కనిపించరు.

కెరటాలని దువ్వుతున్న .. రశ్మీగాలుల ముద్దని బయంలోకి ఒంపి.. తన సరాసరి నిద్ర గతిని సరిచెయ్యని విసుగుతో వేలాడి.. తడి శరీరాల గొంతు కింద సవరించే శ్వాస శ్రుతిని పాటలోకి ముంచి మళ్ళీ తన జోడింపులో పగిలిపోయింది... పొలమార్పు ఆగిపోయిన మంత్రస్థలం.. కీడుని కడిగి కెరటాల్లోకి నిడివిని చుట్టి.. పగలబడిన దేహ వైరాగ్య నిందని కప్పి.. అక్కడా జీర పట్టిన చీర ఎంత ఉతికిన పోక.. సఫలత లేని చీకటి విరిగిన శూన్య మంతనాలు చెలరేగి.. అక్కడే ఒప్పుకోక బయటపడతాయి. పరాలవం .. విషయక నిద్ర ఊర్పులోని కౌగిలి విడిచిన మృత్యు తలంలోకి ఒరిగి .. తన మరకలని తుడుచుకొన్న అద్దం ముందరే కథల నిద్రఊటని చిలికి ... దేహ గ్రహణపు నిందని వద్దని .. అంతలోనే ఒప్పుకొని.. ఆ మూలకి తప్పుకొని .. తనలోకి తానే విన్న నిర్ధార కొండకి తలా కొట్టుకొని స్నాన ముడిని బిగించుకొన్నారు. నల్ల వీధిలో పాముతో కట్టేసిన గుడి.. ఉండిపోయిన సవసరంతో ఏదీ ఆగిపోదు.

సమయం తెలియని విశ్వ కథలో మనమనే ఓ పాత్రగా తెలియక .. నన్ను నేను జోడించుకొనే క్రమంలో .. పెద్ద హోరులు లేని అఖాత నిద్రల బయట ...సరిపోయిన .. సరిపోలేక .. దుఃఖం నిందించుకొని ఉండిపోతూ..అపాశ్రమాల నీలిఖాతం.. వచ్చి తగిలింది.. లోపలి లాక్కొంది.. చెయ్యి విదిలించి.. కన్ను జులిపించి.. రెప్ప కదిలించి.. నడుము ఒప్పించి.. రక్తం చప్పరించిన నవ్వుతో.. ఊరిపేజీలు.. మసక ఆచూకీలు..దండ కడియాలు.. నిష్ఠుర ఒంటి పేటలు అల్లుకొని .. పూసల చమురుతో..శరీరపు భద్ర విలాసన కలిపి చుట్టిన గోడలని .. తన చుట్టూ గుండ్రంగా తిప్పుకొని ఇల్లుని కూల్చాక.. ఇక ఆ పడవ ఒక్కటే దిక్కు..

ఉన్నప్పటి మాట .. నా దగ్గరలోని విశ్రమ స్నాన రేవు.. ఈదుతున్న పడవ.. టీ చప్పరిస్తున్న కొండ తన మంచు దుప్పటిపై దొల్లుతూ ... మొదలు కాలేదుగా ఇంకా వంటని.. తను ఇంకా ఆగక వెక్కిరిస్తుంది.. పడవలోంచి మొదలైన పొగ ... నిరా లేపితం.. మృత్యు కల్పితం.. విశ్వ నీగీతం.. సరస్పర విహామా లిహితం.. నేర ఆకృత సమయ విలేపి.. అనాహత కంటి ఊలం.. తను నడిచింది.. చీకటిని ఒంపి.. చెక్క గూటిలో మాట తప్పిన చావు మూతని విప్పింది.. మాట లేదు... గొంతు వణికింది .. శ్వాస తడిచింది.. తననే దేహ బిగువుని ఊడదీసుకొన్న నిద్ర బరువుతో కదిలే శరీర నిధుల్ని కప్పి .. రెండో మాట లేని దేహవర్షం మొదలై ఇసుక జడని అల్లుకొని.. చీకటి నీరుని తాగి బాగా నల్లబడింది.

చీకటిని అరగదీసి దేహ శిధిలం వణుకుతూ.. కలలోకి వచ్చి.. వద్దన్నా వినిపించుకోకుండా లోపలి చేరిపోతుంది.. వయస్సుని వడపోసిన మహా ముద్ర కప్పిన కలవర శిఖరాల పోటుని ఎవరూ సరి చెయ్యలేక .. ICU లోకి లాక్కుపోతారు.. సమయమొక బరువు మంట .. దోసిలి అండ లేని విపరీత కొండల గొలుసుని

తెంపి.. ఇంకేవో పెద్ద అడుగులు దగ్గరైన కదలిక .. మహా కంపనలో శరీర ఊళన.. అపార్ధ విహీపు తోడిపోతల్లో ఊగుతూ.. చలన నిరాభ్రాంతి లేని సమక్ష ఊపిరిని నింపి పోయిన జీర్ణ కౌగిలి తలలో .. పోతపోసిన వాన నీరుని వడపోసి.. కాసింత దాహానికి ఇచ్చాక .. మృత్యువు వదిలి తిరిగిన సుడి...

భస్మ గాహన .. ఆది సమయాకంధన .. విశ్వ నిరాః గమనంలో దంచి పెట్టుకొన్న నిద్ర ఊటలు.. కట్టి పోయిన నడకలు.. ఎటూ పోవడానికి లేని సూత్రం నిందలు .. కదిలిపోయాం.. మార్చుకొన్నాం.. ఊసులు కప్పుకొన్నాం.. చెలరేగిన ఊరి చెట్లని కట్టిన పడవ .. గాల్లో ఎగిరి కొమ్మల్లో చిక్కుకొంది.. అంత నవ్వుతున్న చప్పుడు .. దుఃఖంలో పండి .. శ్వాస రమింత కాలిన సాధారణ ముఖాలు పేనుకొన్న కెరటాల్లో ఇంకా వదలని ఆశ్రిత కట్టురాటాలు.. ఇంకా కాస్త నిద్ర జోడింపులు .. శూన్య విగ్రతి సంబరాలు..చెదర గొట్టిన శ్వాస భూముల్లో పట్టి తెచ్చుకొన్న జ్ఞాన విస్మృతి కలయికనే దాటి .. అక్కడా మాటలే తూచుకొంటూ గంటలని ఆర్పుతారు. విరిగిన శరీర దాపుల్లో .. కరిగే చప్పుడు తెలిసిన .. కంటి ముందుకి రాక .. నిద్ర గుంజలని తవ్వి నిలబెట్టిన ఇంటిలో .. ఆ మధ్య హాలులో దీపాన్ని కల మింగాలని చూస్తున్న .. ఎందుకో తొందర పడటం లేదు.. నిద్ర ముంచుకొస్తుందని నేను.

పాత్రలు ;

3త్రిపుర ముడుల మో   1బెంగుళూరు బ్రహ్మ ...2 గుడి సేవకి.. ..8 నిశాచర వైణికుడు.. 9 సమయ సేకరుడు

3త్రిపుర ముడుల మో :

విశ్వం ఒక సాధారణ జాగ్రత్తని వదిలిసిన మహా జ్వర గోళం. అంతు దొరకని దేహం.. ప్రాణ లాయని జోడించే దుఃఖ రేవు.. సలీల నిద్ర ద్వీపంలోకి మోసుకొన్న చీకటి తర్జుమా.. అక్కడే మతిని వదిలేసినా మృత్యు వర్తమానం. సమయ గర్భంలోకి సాన పట్టిన రంగు నలత .. కాపాడుకోలేని నిద్ర ముడి బిగువులా వర్తన దేహ చిందులు.. ఒప్పించుకోలేని నడకలు ఓదారుస్తూ నిండిన కథలు .. కలతలు.. కప్పుకొని తిరిగి అటు ఇటు పోతున్న కలభారం పోసుకున్న అడుగులు.. పిన్నులు గుచ్చుకొని ఉండిపోయిన కపట పేజీలపై.. నిలబడి పోయిన కథలు.. నింది పెట్టుకొన్న పగటి పొగతో.. కమ్మేసిన ఉంచుకొని నిరాశలో కదిలే ఆశలు.. తలపట్టుకున్న మెలికలు పగటి ద్రోణుల్లో నిండి.. ఉపయోగం లేని ఆచూకీ లతో నిండి కొత్త కథని పరిచయం చేస్తుంది.. శబ్ద భూమిలో చప్పుడు లేకుండా రాలే రంగులు..

1బెంగుళూరు బ్రహ్మ ;

వాడీ చర్య నిజంగానే నన్ను చాలా బాధ పెట్టింది.. అంత నిర్దయగా ఎందుకు ప్రవర్తించాడో .. నాకు తర్వాత గాని అర్థం కాలేదు.. మధ్య దారిలో ఎదో ఆటో ఎదురుస్తుంటే ఆపి.. వాడు నన్ను చేతక్ నుంచి దింపి.. ఆ ఆటోలో ఇంటికి వెళ్లి పొమ్మన్నాడు.. నేను కొంచెం మూల్గినా .. వాడి కళ్ళలో ఎరుపు చూసాక ... ఏం అనలేక పోయాను..

ఆ రాత్రంతా వాడు ఒక్కడే ఎక్కడ గడిపాడో తెలియదు.

తెల్లవారు ఝామున మల్లి వచ్చాడు.. అప్పటి ఆ రూపం ఎప్పటికీ మర్చి పోలేను .. పూర్తిగా వెలుగుతూ ఉన్నాడు.. రెడీ అవ్వు .. మనం వెళ్ళాలి అన్నాడు.. నేను తల ఊపి... అరగంటలో బయలుదేరాం.. ఎక్కడెక్కడో తిప్పాడు.. బెంగుళూరు స్క్రాప్ మార్కెట్ ఓపెన్ ఐయ్యే టైం కి మార్కెట్లో ఓ షాప్ ముందు ఆపాడు. నేను దిగాను..

వాడు అతనితో... ఏ భూమికి .. నాకూ .. వస్తు రూప భండన ఏద్దైనా ఉందంటే ఇదొక్కటే..

వాడు చేతక్ ని  చూసి ( మాటలు అర్థం కాక పోయినా ) ...

ఇది అమ్మడమంటే... ( అని అనబోయాడు..) వీడే ఎదురు మాటతో.. మీరేం రేటు చెప్పొద్దూ.. ముందు అమ్మండి.. ఎంతొస్తే అంత .. మా వాడి నెంబర్కి ఫోన్ చేస్తే .. వాడొచ్చి తీసుకెళ్తాడు. అన్నాడు.. షాప్ వాడు తల ఊపాడు.

నేనేదో అనబోయాను.. వాడు నా వేపు చూసి .. తల అడ్డంగా ఊపాడు.

మెం మార్కెట్లో నడుచుకొంటూ వెళ్తున్నాం.. ఎండా మండిపోతుంది.. గొంతు ఆర్చుకుపోతుంది.. వాడు జేబులోంచి ఓ బాటిల్ తీసి ఇచ్చాడు.. అది చాలా చిన్నది.. నేను తాగుతున్నా .. చాలా దాహంగా గట గట తాగుతుంటే.. నీళ్లు అయిపోవడం లేదు.. వస్తూనే ఉన్నాయి.. తిరిగి వాడికి బాటిల్ ఇచ్చేప్పుడు .. మళ్ళీ అన్ని నీళ్ళే ఉన్నాయి .. దానిలో... అక్కడ ఎండిపోయిన ఓ చెట్టు మూడు కింద కూర్చున్నాం.. ఏళ్లగా ఎండిపోయిన చెట్టు.. బోడి కొమ్మల నుంచి కొంచెం నీడ.. పక్కన ఓపెన్ డ్రైనేజీ వాసన.. ఇరుకు.. చెమట కంపు.. జనం పరుగులు.. అరుపులు.. కేకలు.. హడావుడి.. అప్పుడే పరిగెత్తుకొంటూ ఆ షాప్ వాడు మా వైపు వస్తున్నాడు.

వాడి కాళ్ళ మీద పడ్డాడు.. నాకేం అర్ధం కాలేదు.. వాడు ముందు నడుస్తుంటే నేను వెనక.. సడన్గా చల్ల గాలి తగిలితే వెనక్కి చూసాను.. చిత్రం.. ఆ చెట్టు నిండా ఆకులూ.. నీడా.. తడి.. జీవలాలస..నేనలా చూస్తూనే .. షాప్కి వెళ్లాం. వాడి షాప్ అంతా చిత్రం మైన పరిమళం.. మంచు.. గోడలన్నీ పూలతో నిండి..

అయ్యా.. మీ బండిని అలా సైడ్ కి పెడదామని చెయ్యి వేస్తే .. ఏదో సల సల కాగే నూనెలో చెయ్యి పెట్టి నట్లయింది.. మళ్ళీ చూసా మళ్ళీ అంతే.. మా పనివాడికి చెప్పా.. వాడు అలానే .. ఒక్కసారిగా వెనక్కి దూకాడు.. ఆతర్వాత హార్న్ ఆగకుండా మోగడం మొదలైంది.. ఆ తర్వాత షాప్ అంతా ఇంతందంగా మారిపోయింది.. ఏం జరిగిందో అర్ధం కావడం లేదు.. అన్నట్లు చెప్పడం మార్చా.. రెండు సైడ్ మిర్రర్స్ లోనూ .. మీ ముఖమే కనిపించింది..

మీకు కావాలంటే ఎంత డబ్బైనా ఇస్తా.. నాకీ బండి మాత్రం వద్దు.. తీసుకెళ్లిపోండని.. కాళ్ళు వదలలేదు.. వాడు మాలి బండి స్టార్ట్ చేసాడు .. నేను వెనక.. వాళ్ళు మా ఇద్దరి వేపు ఆశ్చర్యంగా చూస్తూనే ఉన్నారు.

8 నిశాచర వైణికుడు;

స్వజామర దేహ కల కళ్ళలో పండుతుంది.. నిజ సత్తువలు లేని పూనకంతో ఓలలాడిన నొప్పిని సర్దుకొంటూ .. దేహం భీష్మించి అనుకువలో దాటుతూ వెళ్లిన చీకటి గొంతుకని లాగి .. తనో శరీరంగా కనిపిస్తాడు. చప్పుడు వినిపించని నిద్రని పరుచుకొని ఆ పక్కనే కనిపిస్తాడు. సమబంధన తీరికల్లో .. నిండిపోయిన నడకలు.. లొంగిపోని విశ్వాస సాయుజ్యలో పొర్లలాడి.. దుఃఖం దగ్గరగా తెలియని .. విధా కను తీర్ధాల్లో కదిలే రథాల పొట్టుని మోసే అవరాలన.. లొంగిపోని నటనల మధ్యనే కూలిపోయిన వేదికలు..

వాళ్లిద్దరూ .. ఆ డొక్కు చేతక్ పై .. ఎన్నో ఏళ్ళ గా అంతకంటే ముందుకే వెళ్లలేక ఎదురు చూస్తున్నా .. ఆ తెల్లఇసుక ఎడారిలోకి వచ్చారు.. ఆ రెండు ఇసుక పర్వతాల మధ్య చోటులో చేతక్ ని ఆపారు.. వాడు .. బెంగుళూరు బ్రాహ్మణి చూసి .. గట్టిగా కౌగలించుకొని.. దూరంలో ఉన్న నన్ను చూపించి .. వాడితో వెనక్కి వెళ్ళిపో.. ఇక్కడ నుంచి .. నేను ఒక్కడినే వెళ్ళాలి అన్నాడు.. బ్రహ్మ ఒప్పుకోక అరుస్తున్నాడు.. నేను వస్తానని మారాం చేస్తున్నాడు.. వాడు మళ్ళీ గట్టిగా కౌగిలించుకొన్నాడు.. వాడు కౌగిలిలోనే స్పృహ తప్పాడు.. నన్ను దగ్గరకి పిల్చి .. బ్రహ్మని అప్పగించి.. వీడు జాగ్రత్త .. నీకిక్కడ ఏ పనీ లేదు .. ఇద్దరూ వెళ్లిపోండి .. అన్నాడు.. వాడిని నా ఆటోలో వేసుకొని ఇంటి దారి పట్టాను..

9 సమయ సేకరుడు;

నిష్పత్తి రాశులని మార్చి పెట్టుకొన్న దేహశాల ఊరట పెట్టిన కథలతో నిండి.. కాళ్ళని కత్తిరించే .. మడుగులో పదే పదే తిరుగుతూ.. నిందలు గాలించినా వదలని భయం మూగి .. రెండో స్మృతి ముఖాన్ని కోరుకొంది.. శాపిత వర్తులాల గమనం ఊడ్చిన నిద్రలోనే కల కొత్త నటనల తీరికని కదిలించి పైకి చేరుకొంది.. అలసట ఎలానూ లేదు.. మసక మూటల్లో మొలచిన తిమ్మిరి .. మాంస తీవ్రాల బిగువుని పట్టి .. వివాలాప సంగీత తమకంతో పడి ఊగిపోతారు. వార్చిన నిద్రపోటు.. తాళాలు మార్చిన చీకటి మునక

సమయాన్ని అటు ఇటుగా సర్దినా .. ఏదో అతకని ఆందోళన చెలరేగి .. చలానాలు నిద్ర లోయని కదిలించే వంతెనపై తనతో కనిపిస్తాడు. తాపిత సంధి సూత్రాల అనుగమ .. నిద్ర తుడిచినా ఉండిపోని అతుకుల గుమ్మం.. సమ సాయపు పూడికలతో.. తోడులేని గుడి బయట నిద్ర భావులూ.. చెప్పని అతిధి ఉండిపోయిన గది.. వర్ణ సాక్షి చెప్పుకొన్న నిద్రచూలుని దాటించి పెట్టుకొన్ననిర్మాణ రీతులు.. ఒంటికి పట్టుకొన్న చెమటని

ఊదుతూ.. పోలికలని అందిపుచ్చుకొన్న శరీర దిగులుని వడపోసి.. నాలిక రుచుల మధ్యనే తిరిగే శూన్యప్రమేయంగా నిండిపోయిన ఒంటరి కబురు... chetak ని .. కళ్ళకి అతుకు పెట్టి .. దోసిలి భూమిలోకి గుచ్చిన చావు కావెడ. సంబంధ నిఖితాల శరీర నిడివి....

నేనిక్కడ .. ఈ తెల్ల ఇసుక .. ఆకలీ .. దాహమూ .. నిద్ర .. వాంఛ .. ఏదీ పలకని.. కేవలం నా వీణ తప్ప.. ఎన్ని ఏళ్ళగా ఎదురుచొస్తున్నానో అదీ తెలియదు.. వాళ్ళవేవో చిత్ర మైన జంతు రూప వాహనాలు తప్ప .. ఇలా చేతక్ మీద వచ్చిన వాడిని ఎవరినీ చూడలేదు..

వాడి వైపు చూసాను.. ఏదో అనబోయాను..

కానీ వాడు తల ఎత్తడు.. విన్నాడో లేదో తెలియదు.

దాచుకోడు .. చెప్పుకోడు .. మాట అడగడు.. మత్తు పీల్చడు.. మంచం పట్టదు.. మగత ముట్టడు.. తన చుట్టూ తిరగడమూ మానడు .. కదలికనే దాచి పెట్టి రెండో తెర వెనక పుట్టుకని పిలుస్తాడు.

అభయసాయం చెయ్యడానికి అల్లాడినట్లుగా తను చెప్పుకొంది.. మాట తీసుకొంది.. నాకప్పుడు అదే గుర్తుకి వచ్చింది.. తనని పీల్చాను.. వెంటనే వచ్చింది..

విరమిత స్వజేల తీర్చుకొన్న అనుమతిని వడపోసి.. దీప నటనల ఇంటి తాఖీదుని వేలాది దీసి.. శత్రు సంజనీయాం కప్పుకున్న దేహ నటనని కాదని .. పొగిలిన పొగరు పోలికలని దాటి కన్నుని వడపోసుకొని విశ్వం దాటాలంటారు..

2 గుడి సేవకి :

. ద్రవ విహర్ణ గాడిని చేసి .. ఉప్పుని పెదాల మధ్య ఒప్పందం….

ఇది తెలియని పర పరాగ మితి.. కొల్చిన దూరాలు.. కనపడని నీలాస దూరంలోని తలుపులు.. ఒరిగిపోయిన విశ్వం .. తీరిక చేసుకొన్నా ఒప్పంద మృత్యువులా పోలియిక.. నీలానే ఉందని కప్పుకున్న నిద్ర ఒణీలు.. పాటలు.. ప్రమిద కప్పిన నిరాశ శ్రుతుల సల్లోలత.. కథ మొత్తం కప్పి పెట్టుకొన్న నిద్ర రీతుల విపత్తు.. అక్కడే అంతా కనబడుతూనే ఉంది.. తీరుబాటు పుడుతూనే ఉంది...

విరూప సాధ్యంలోని పెదువుల కంపన .. ఆది పరామర్శలోని కొత్త పీడన .. దేహం చక్కబెట్టిన గోడలకి అనుకోని .. ఇరుక్కుపోయిన విశ్వ ధారాయలు... మితి రాలిన దేహ సంబరం చెప్పుకొన్న ఆఖరి మాట ఎవరో విన్నారని కంగారు పడుతుంది.. ఆ మాట కొండ చరియల్ని దోపుకొన్న భూకంపం.

ఆమె మొదటిసారిగా వాడికై ఏడవడం చూస్తున్నాను. అల్లాడి పోతుంది..

ఏమంత వయసుని .. ఇప్పుడే ఇక్కడకి రావడం.. నీ చేతక్ ఇంకా చైతన్యంగానే ఉందిగా? అని..

వాడు; నీ ఆచూకీ కోసమే వచ్చాను.. ఇప్పుడు ఇక్కడ నుంచి వెనక్కి మాత్రం వెళ్ళమని అనకు.. అన్నాడు

రంగు దులిపారు.. మందు కలిపారు.. చూపుని మోసారు. సృష్టి. రొమ్ముని గుద్దారు.. కలని కడిగి చావుని చుట్టూ తిప్పి మృత్యు బొంగరంలా నవ్వి అంతలోనే కూలిపోయి మంచు దుప్పటిలా మాయం అవుతారు.

నీరు కప్పిన జలమంట.. వర్ష సాగులో చీకట్లో లేచిన కొండలు..చెట్లకి వేలాడే దేహాలు.. కదలికలో .. కట్టురాతలూ ...తప్పిపోయిన నిద్ర మూకల అరుపులూ.. దండ కట్టిన విలాస ద్రవాల కుండలు.. పొత్తు దువ్విన గండాలు.. నిద్ర సాగని మాటల మధ్య గిలికిన హూరులు.. వడ్డించని సంతర్పణలు.. గుడిని బోర్లించినప్పుడు లేచి పొగ స్తంబాలు.. సగం నరికిన మోట శరీరాలు.. ఇంకిన నీటి రాతల కంటి మోత .. కలబాటు బొమ్మల నిద్ర కూర్పులు.. నేను మరి సగంలో తన ఇంటిని సాగదీసి దూరంలో ఉండిపోయాక..

దేహ సుగంధి మార్చుకున్న అగ్రిమెంట్ ... ఆరాకార నిర్గతి పట్టుకొన్న దీప గొంతులో తమాలిక .. సాధ్య నిద్రలో కదిలిన స్థితిని దాటించి.. కదిలి ఉండిపోయిన .. కదలిక ఆగిపోయిన స్మర గుర్తులతో పండిపోయిన అనామక దాడులు.. దేహసడి గుండ్రాల్లో చప్పరించిన నిద్ర మెరుగులు...

పోతపోసుకున్న నిద్ర కవ్వాళింపుని జోడించి.. కలని అమర్చి పెట్టిన రంగుల పొదలో .. గాలి బొమ్మలు దొరకక మృత్యు కందకంలో పడిపోయిన చిహ్న మోడులు .. ముడి బిగించిన కంటి రాల్పులు.. కౌగిలి మోగించిన దండన.. తడి పోసుకున్న నీటి నడకలా చుట్టుకున్న అనుభవ మమేక ఊహ్యతలో పట్టుకొన్న పలవర ఒర్పులు.. చెరి సగపు దేహాలతో .. అనేక రుచులని .. ముఖాలని.. ఇరికించి పెట్టుకొన్న పెదాలతో .. సరి చేసిన గాలింపులు .. కలబడే నిద్ర రుచులతో కలని సర్ది .. రంగు చేసుకొన్న దేహాలతో సగం ఉండిపోయిన ఒప్పంద తీర్ధాలతో .. నిలబడే రెప్పల కూర్పుని వద్దనుకుని చేర్చుకొని గంటలని దాటించి అవతల పారబోసిన నాల్కల తోడు..

నాకు కొంచెం తెలిసేలా .. కొంచెం తెలియనట్లు కలవరిస్తున్నాడు.. నా దగ్గర మరో మాట లేదు.. వాడు నాకూ అందకుండా ఇంకా ఎక్కడికో వెళ్ళిపోతున్నాడని తెలిసిన .. నేను ఆపలేనని అర్ధమౌతుంది..

3త్రిపుర ముడుల మో :

యుగాల నిద్ర దేహం పికిలిన చప్పుడు అలానే ఉంటుంది.. అర్ధం కాదు..స్పష్టత మసక బారుతుంది... కన్నుని కనికరించలేం.. ఎవరి యాత్రకి వాళ్ళని వదిలేయాల్సిందే.. అక్కడంతా ఇక ఒంటరి యాత్రే.. తాపత్రయపడి ప్రయోజనం లేదు..

దేహ కంపిత శరీర దర్శి.. కదలికలేని ఉపేక్ష కలిపినా ఉంచుకోలేను .. అది అలాగే జరుగుతూ వెళ్ళింది. నాలుగు ముఖాల ఇంటిలో గానుగ తిప్పిన మృత్యువు.. కనబడని కంగారు. నేను లేనని తన కన్నుని పండించుకొని ..

బయటకు జరిగిన నల్ల తేదీలు. విడిపోయి అంతా కలుసుకొని చెప్పలేని చప్పరింపుతో తోడుకొన్న శరీర వీధులు.. మాటలు నానబెట్టిన మంత్ర గదులు.. మన్ననలు.. చూపుకి ఎర్ర నిప్పుని ముంచుకొని .. సాధింపులు లేని నిగర్భ స్థలి. కదులుతున్న నిశ్చలనంలో రేవులు చుట్టిన పడవ పడకలు .. గుడి చేసుకొన్న తలస్నానంతో ఊరట లేని మట్టి ఇల్లు.. కాలు కదపని యాత్రతో తన కల వాడిని చేరి .. ఆయాసం సర్దుకొని ... ముఖాన్ని మార్చుకొని .. పాటకి తెగని పొగని చప్పరించి ఆనక తేరుకొని.. విశ్వ నిజం పారబోయిన మెట్ల కిందుగా వస్తున్నాడనే.. అలమట తీరికలు ఇచ్చిపోయిన కబురుతో కల తేలి చేరుతుంది తన కబురుని ఆ కుర్చీలోనే ఉంచి నవ్వు గిలికించి పోయింది..

అక్కడ ఆ పైన .. ఆ ఇల్లు నాకు అవసరమా ? అని అడిగితే .. లేదనే అంటాను.. నేనది వాడికే వదిలి పెట్టాను.. ఆ వలస తాత్కాలికమే .. ఇంకా ఆ దూరం లోకి ఎక్కడికో.. ఆ చేతక్ వాడిని తీసుకుపోతుంది..

గుడిసేవకి ;

చుట్టుకొన్న ద్వనికోసని పెనవేసి.. త్వరపడని నిద్ర రసాయనాలతో కలబెట్టి అదే టేబుల్ చుట్టూ ..చావు గాలించిన పరామర్శ.. ఆది శ్రేయం .. పొడవైన ఆందోళన కప్పిన నాటకం సగంలో ఆపి .. వాడిని తీసుకెళ్లి పోవాలని.. మకిలి తుడిచిన కలలో రంగులు కలిపి ఊపి చూయించుకొన్న కథనాల శాసనం మోసుకొచ్చిన కబురు.. చిత్ర వలసల తెల్లవారు ఝాములో ఊడిపోయిన ఝాము ముఖాల సంతర్ప చలన మతి.. తీరుబాట్లు ఊగిన నీటి నిడివి పంపకాల దూరంలో ఇల్లుని కాపాడమని కబురు పెడతారు.. నిషా ఋణం .. పల్చని కాటుకని చీరంతా పులిమింది.. రక్షా నీలోమాన్ని కడుపులోకి దాచింది. ఋణం విప్పుకున్న పడవ ఒడిలో .. చల్లబడని కొండని దులిపి నిద్ర పంచుకొంటారు. మృత్యువుని కొంచెం ఆగమని సీసాని పగలగొడతారు ....

8 నిశాచర వైణికుడు;

వాడి ఇప్పటి ప్రయాణ దశని .. మాటల్లో చెప్పలేను.. కానీ నా వీణ .. ఈ సంగీతమై .. నా వేళ్ళలోంచి ప్రసవిస్తోంది..

గమన త్రిలోమ .. మాయా శరణు మోసిన వెదురు కొండ.. రెప్పసాయం లేని చూపు నిండుతూ దేహం ఊరబెట్టిన చీకటి గొడుగు.. తను దగ్గర లేదని .. ఉంటె కనబడలేదని వాడు చెప్పుకొని .. వంతెన పై నుంచి

పడవలోకి దూకి రంగు కెరటాలని దువ్వుతాడు.. దీవించి రమ్మని ఏడుస్తున్న కబురుతో.. వేదికని దిద్ది మెడలోతు కలని సర్దుకొని .. తాళ్ళని పురితిప్పి కాళ్ళకి బిగించి కిందికి దిగిపోతారు. ఊరట పొందాం .. కన్నుని తాగాం.. కలని చేరదీసి దేహం పోసుకొన్నాం..మైకపు మంతనాల మధ్య జంట రెప్పల నిషామి.. నిర్జమిత కలలో పూడుకు పోయిన నొప్పిని అరగదీసి ఇల్లుని మళ్ళీ కడిగి పెడతారు.

నిమకర శూలదాటు.. కన్ను పొడిచిన చీకటి ముప్పు.. గాలి పట్టిన శరీర కల్వత .. నిప్పు చేర్చిన అడవి కొండల్లో ముళ్ళు పోసుకున్న శరీర లయానత.. గుర్తుకొచ్చిన సమాధిలోంచి మొలిచిన అరచేతులు.. వెన్నుని కాలుస్తున్న నల్ల సవరపు పొడి దగ్గు.. కాల్చిన నిద్ర తీరులని సర్ది.. గతుకుల గంటని మోసే ఇనుప కంచంలో మంచు కాల్చిన పొగతో శరీర దీప నూనెలు.. అనుకోని చెలరేగడానికి రాలేదు.. కథని సరిచెయ్యక దూరం జరిగి.. నిద్ర శూలం దించుకున్న అవపాతాలు.. అనుకంప దిగుళ్ళలో కదిలే ఉమ్మడి గది పోలికలు.. నీరు పట్టిన పడవ తుమ్ముతూ .. వలస పాటలని వినలేదని అలిగి సముద్రంలోకి దూకింది.. మంత్ర పురాపంలో నీటి జోల .. జోలె మోసిన భుజాల కిందుగా తెల్సిన ఊరిలోని గుడి పెదాలని నాటుతుంది.

గుడిసేవకి ;

ఆ సంగీతంలో పడి కరిగిపోతూ ... వాడికై ఇలా పలవరిస్తోంది…..

ఇది ఇప్పటిలో ఆగేది కాదని తను చెప్పుకొంటాడు. నీళ్లు నమిలిన కంటి శ్రద్ధని తుడిచి ఇంకొక నడక తీరుని క్రమాల్లోకి సర్ది .. కథని వదిలిపెట్టి శాసనం రాసుకొని .. విడిపోయిన దీక్ష రుణాలని చెప్పుకొన్న దేహంతో కరిగిపోతారు.. గాలిపట్టుని దులిపిన నంజుడు నవ్వులు ఆటపట్టిస్తూ .. వీధి మాయమౌతుంది. కథలు లేవు.. కథనాలు సర్దుకోవు.. కల్పిత నిందలు కరగవు.. కంటి తోపులు నిండిపోవు.. తీరిక చేసుకొన్న కల కింద వంతెనలు కబురు చేర్చుకోవు..

నడుం కదిలించిన మాటల సాయంలో ఉమ్మడి వడపోత చీరలని విప్పి పదవికి వేలాడదీస్తారు. కథ మరో చోటుని చేరుకొని ఊరుకోదు.. నలస ముడుల ఏకసారంలో కప్పుకున్న ఒంటరి తగువులా మిగిలిన హద్దులు.. ఇది ఇప్పుడే ఆగేదీ కాదు.

***************************

**పారదర్శక దీర్ఘ దేహం.. హొటల్ లో సెమినార్.. .. మాంత్రికుడితో వెళ్లిపోవడం,. బ్రహ్మకి అతని టీవీ స్క్రీన్ పై రాబోతాయని చెప్పడం .. ఇంటి భావిలో దొరికిన కొన్ని వాయిస్ రికార్డ్స్.. కానీ  వాటిని చేతక్ కి కనెక్ట్ చేస్తేనే వినిపిస్తాయనడం.. కానీ కొన్ని రోజులు కనిపించక పోవడం..**

**మృత్యు పాటని రికార్డు చేసిన కాటికాపరి .. తన దగ్గరకి ఎలా వస్తుందో చెప్పి .. తాను కాలిపోతాడు.**

**నివాళి సభలో బ్రహ్మ మాట్లాడటం .. గుడి సేవకి గొంతు అతనిలోంచి వినిపించడం.. కానీ కేవలం శబ్దాలుగా .. మాటలుగా మారడానికే ఏం చెయ్యాలో తెలుసుకోవడం..**

**నల్ల బిళంలో .. అతనెప్పటికీ అందుకోలేని సంగీతం వైణికుడు వినేలా వాడు చెయ్యడం.. దాని తర్జుమాని చెయ్యడానికి బ్రహ్మ అతనిని .. ఓ పాడుబడ్డ ఇంటికి చేతక్ పై తీసుకెళ్లడం**

నల్ల ఉత్తరం .. అతని ఆఖరి మాటలని .. ఇంటిలోని చీకటిని పిండి తెస్తానని బయలు దేరడం..

దీనినంతటినీ కథ చేస్తానని .. త్రిపుర ముడుల మో .. చెప్పి .. కనిపించకుండా పోవడం.. అతనిని వెదకడం.